ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
గుంటూరు
fb.com/vaartha
Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
14-12-2024 శనివారం సంపుటి: 30 సంచిక: 316 పేజీలు: 12 వెల: 6.50



నిర్మలా సీతారామన్ రోష్నీ నాడార్ కిరణ్ మజుందార్ షా
ముగ్గురు శక్తిమంతమైన భారతీయ మహిళలు 9

# 'పుష్ప' అరెస్టు.. బెయిలు



శుక్రవారం హైదరాబాద్‌లో అల్లు అర్జున్‌ను అరెస్టు చేసి తీసుకెళుతున్న పోలీసులు

## అల్లు అర్జున్‌కు 14 రోజుల రిమాండ్ విధించిన నాంపల్లి కోర్టు

## తెలంగాణ హైకోర్టు ఇచ్చిన మధ్యంతర బెయిలుతో నేడు విడుదల

## రోజంతా నాటకీయ పరిణామాలతో చంచల్‌గూడ జైలువద్ద కొన్ని గంటలపాటు తీవ్ర ఉత్కంఠ

## హైకోర్టు నుంచి బెయిలు ఉత్తర్వుల కాపీ ఆలస్యం కావడంతో రాత్రంతా జైలులోనే అల్లు అర్జున్

## అండర్ ట్రయల్‌గా పరిగణించి మంజీరా క్లాస్-1 బ్యారక్‌లో ఉంచిన అధికారులు

## సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట ఘటనలో అర్జున్‌ను ఎ11గా పేర్కొన్న పోలీసులు

**హైదరాబాద్, (చిక్కడపల్లి. సైదాబాద్) డిసెంబరు 13, ప్రభాతవార్త:** పుష్ప 2 సినిమా ప్రీమియర్ షో సందర్భంగా సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటకు సంబం ధించిన కేసులో శుక్రవారం మధ్యాహ్నం అరెస్టయిన టాలీవుడ్ హీరో అల్లు అర్జున్‌కు హైకోర్టు మధ్యంతర బెయిల్ ఇచ్చినా ఈ ఉత్తర్వులు జైలు అధికారులకు ఆలస్యం గా అందడంతో చంచల్‌గూడ జైలులో రిమాండు ఖైదీగా వుండిపోయారు. అల్లు అర్జున్ విడుదలపై రాత్రి 11 గంటల వరకు సస్పెన్స్ కొనసాగినా చివరకు హైకోర్టు ఉత్తర్వులు ఆలస్యమవడంతో ఆయన విడుదల శనివారం ఉదయానికి వాయిదా పడింది. దీనిపై జైలు అధికారులు హోం శాఖకు సమాచారం అందించారు. మరోవైపు అల్లు అర్జున్‌ను చంచల్‌గూడ జైలు అధికారులు అండర్ ట్రయల్ ప్రిసినర్‌గా గుర్తించి మంజీరా క్లాస్ 1 స్పెషల్ బ్యారక్‌లో విడిది ఏర్పాటు చేశారు. కాగా అల్లు అర్జున్ అరెస్టు, చిక్కడపల్లి పోలీసు స్టేషన్, గాంధీ ఆసుపత్రికి, నాంపల్లి కోర్టుకు, అనంతరం చంచల్‌గూడకు తరలించిన సందర్భంలో ఆయనను చూసేందుకు ప్రజలు భారీగా తరలిరావడం తో పోలీసులు భారీగా పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. జూబ్లీహిల్స్ లోని ఆయన నివాసంలో అరెస్టు చేయడం తెలుగు రాష్ట్రాల్లో సంచలనం రేపింది. ఈ నెల నాలుగవ తేదీ రాత్రి సంధ్య థియేటర్‌లో పుష్ప ప్రీమియర్ షో సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో రేణుక అనే మహిళ చనిపోగా ఆమె కుమారుడు ఇప్పటికీ చావుబతుకుల మధ్య పోరాడుతున్న సంగతి తెలిసిందే. ఈ ఘటన తరువాత సంధ్య థియేటర్ యజమాని సహా 11 మందిపై చిక్కడపల్లి పోలీసు లు కేసు నమోదు చేయడం విదితమే. ఈ కేసులో ఇప్పటి వరకు ఏడుగురు అరెస్టయ్యారు. వీరంతా జైల్లో వున్నారు. ఇక ఇదే కేసులో ఎ11గా వున్న అల్లు అర్జున్ తనపై నమోదైన కేసుతో పాటు సంధ్య థియేటర్‌పై నమోదైన కేసును కొట్టి వేయాలని హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై హైకోర్టులో విచారణ జరుగుతుండగానే చిక్కడపల్లి ఎసిపి రమేష్ కుమార్, ఇన్‌స్పెక్టర్ రాజు నాయక్‌లు తమ బృందంతో శుక్రవారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో జూబ్లీహిల్స్ లో గల అల్లు అర్జున్ ఇంటికి చేరుకున్నారు. ఆ సమయంలో ఇంట్లో టీ షర్ట్, షాట్ నిక్కర్‌తో అల్లు అర్జున్ టీ తాగుతున్నారు. పోలీసులు తన ఇంటికి రావడంతో అల్లు అర్జున్ షాక్‌కు గురై ఎందుకు వచ్చారని అడిగారు. సంధ్య థియేటర్‌లో జరిగిన తొక్కిసలాట కేసుకు >>2



శుక్రవారం స్వర్ణాంధ్ర విజన్ 2047 డాక్యుమెంట్‌ను ఆవిష్కరిస్తున్న సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్, మంత్రులు నారా లోకేష్, సత్యకుమార్ యాదవ్, సిఎస్ నీరబ్ కుమార్

## 10 సూత్రాలతో

# స్వర్ణాంధ్రవిజన్-2047

### ప్రభుత్వం, ప్రజలు, ప్రైవేటు భాగస్వామ్యంతో పేదరిక నిర్మూలన

### సంపన్న, ఆరోగ్య, సంతోషకరమైన ఆంధ్ర ఆవిష్కరణే ఆశయం

### ప్రతి ఇంటికి ఓ పారిశ్రామికవేత్త తయారయ్యేలా చేస్తాం

### ఆరు నెలల్లోనే ప్రణాళికను రూపొందించి అంకితం చేస్తున్నాం

### డాక్యుమెంట్ విడుదల సందర్భంగా సిఎం చంద్రబాబు

**విజయవాడ,డిసెంబరు13,ప్రభాతవార్తప్రతినిధి:** సంపన్నమైన,ఆరోగ్యవంతమైన,సంతోషకరమై ఆంధ్రా ఆవిష్కరణే తమ ప్రభుత్వ కీలక ఆశయమని ఏపీ సీఎం చంద్రబాబునాయుడు తెలిపారు. ఆ లక్ష్యంతోనే స్వర్ణాంధ్ర విజన్ 2047 -10 సూత్రాలు రూపొందించామని స్పష్టం చేశారు. పేదరికం లేని సమాజం అనేది మంత్రంగా తయారు కావాలని, ఆర్థిక అసమానతలు తగ్గించాలని అన్నారు. ప్రభుత్వం, ప్రజలు, ప్రైవేటు భాగస్వామ్యంతో (పీ4 విధానంలో) పేదరిక నిర్మూలన చేయాలని సూచించారు. నాడు విజన్ 2020 సంకల్పంలో భాగంగా ప్రతి ఇంటి నుంచీ ఓ ఐటీ ఉద్యోగి తయారయ్యాడని సీఎం చంద్రబాబు విజన్ 2047- పది సూత్రాలులో భాగంగా ఇప్పుడు ప్రతి ఇంటి నుంచి ఓ పారిశ్రామికవేత్త తయారు కావాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరికీ ఉద్యోగ, ఉపాధి కల్పనే రెండో సూత్రమని తెలిపారు. స్వర్ణాంధ్ర విజన్2047 కార్యక్రమానికి విజయవాడ నగరం వేదిక అయింది. శుక్రవారం స్వర్ణాంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్‌ను ఇందిరా గాంధీ స్టేడియంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆవిష్కరించారు. అంతకుముందు ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం లో స్వర్ణాంధ్ర 2047 -10 సూత్రాలపై ఏర్పాటు చేసిన స్టాల్‌లను సీఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్, మంత్రులు సందర్శించారు. స్వచ్ఛాంధ్ర స్టాల్ వద్ద సీఎం చంద్రబాబు ఛలోక్తులు విసిరారు. స్వచ్ఛాంధ్ర అంటే స్వచ్ఛమైన ఆలోచనలు ఉండాలని సూచించారు. పరీక్షలకు ఎలా సిద్ధమవుతున్నారంటూ విద్యార్థులతో ఆయన ముచ్చటించారు. మహిళా రైతులతో ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. మహిళా ఆర్థికాభివృద్ధికి అందుతున్న తోడ్పాటుపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. స్వర్ణాంధ్ర 2047 విజన్‌ను 10సూత్రాలతో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆవిష్కరించారు. స్వర్ణాంధ్ర విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరణ కార్యక్రమంలో >>2



# మోహన్‌బాబు ముందస్తు బెయిలు పిటిషన్ డిస్మిస్

### వచ్చే గురువారానికి వాయిదా వేసిన హైకోర్టు

**హైదరాబాద్, డిసెంబరు 13 ప్రభాతవార్త:** తనపై నమోదైన హత్యాయత్నం కేసులో ముందస్తు బెయిల్ కోరుతూ మోహన్‌బాబు దాఖలు చేసిన ఈ పిటిషన్‌ను శుక్రవారం హైకోర్టు తిరస్కరించింది దీనికి సంబంధించిన పిటిషన్‌ను హైకోర్టు డిస్మిస్ చేసింది. దీనికి సంబంధించిన తదుపరి విచారణను వచ్చే గురువారానికి హైకోర్టు వాయిదా వేసింది. మోహన్‌బాబు ముందస్తు బెయిల్ పిటిషన్ డిస్మిస్ అయిన విషయం తెలియడంతో పహాడిషరీఫ్ పోలీసులు ఆయనను అరెస్టు చేసేందుకు జల్‌పల్లిలోని ఫాంహౌజ్‌కువెళ్లారు. అక్కడ మోహన్‌బాబు కనిపించలేదు. ఆయన పెద్ద కుమారుడు విష్ణుకూడా లేకపోవడంతో >>2

### నా ముక్కుసూటితనం వల్ల

# రాష్ట్రానికి మంచే జరగాలి

### సిఎం చంద్రబాబు కర్తవ్యదీక్షను ఎంతమెచ్చినా సరిపోదు: డి.సిఎం పవన్



విజన్ 2047 ఆవిష్కరణ సభలో ప్రసంగిస్తున్న డి.సీఎం పవన్

**విజయవాడ,డిసెంబరు 13,ప్రభాతవార్తప్రతినిధి:**ఏ విషయమైన నేను నిక్కచ్చిగా మాట్లాడతాను, నిజాయితీగా మాట్లాడతానని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు.తనకు అన్ని అంశాలపై అవగాహన కల్పిస్తున్న సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలన్నారు.స్వర్ణాంధ్ర విజన్2047 ఆవిష్కరణ వేదికగా సీఎంపై పవన్ ప్రశంసల వర్షం కురిపించారు. సీఎం దగ్గర పనిచేయడం ఎంతో గర్వంగా ఉందని చెప్పుకొచ్చారు. సైబరాబాద్ రూపకర్త, శిల్పి, చీఫ్ ఆర్కిటెక్ట్ చంద్రబాబే అంటూ పవన్ కొనియాడారు. విజయవాడలోని ఇందిరాగాంధీ స్టేడియంలో స్వర్ణాంధ్ర విజన్2047 ఆవిష్కరణ కార్యక్రమంలో పవన్ మాట్లాడుతూ నా ముక్కుసూటితనం వల్ల రాష్ట్రానికి మంచే జరగాలి అని అన్నారు. ప్రజల జీవితాలు బాగుపడాలంటే సరైన సారధ్యం వహించే మహానాయకుడు సీఎం చంద్రబాబు అని ఉప ముఖ్యమంత్రి అన్నారు. విజన్ స్వర్ణాంధ్ర డాక్యుమెంట్ కోట్లాది మంది కలలను సాకారం చేసే మహాసంకల్పమన్నారు. పార్టీ పెట్టి తాను నలిగిన తర్వాతే చంద్రబాబు విలువేంటో మరింత తెలిసి ఆయనపై అపార గౌరవం పెరిగిందని చెప్పుకొచ్చారు. పార్టీ నడపటం అంటే ఆత్మహత్యా సాదృశ్యంతో సమానమన్నారు. ప్రతీ ఒక్కరికీ దిక్సూచీ అవసరమన్నారు. 2047 విజన్ అంటే ఇప్పుడు హాస్యాస్పదంగా ఉండొచ్చు కానీ, 2047 నాటికి ఆ ఫలాలను అందుబాటులోకి వచ్చినప్పుడు దాని విలువ అర్థమవుతుందని పవన్ అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు విజన్ 2020 అని ప్రారంభించారు. అప్పట్లో మేమంతా మాదాపూర్, దాని చుట్టుపక్కల ప్రాంతాల్లో ట్రైనింగ్ కోసం వెళ్లి కొండలు చూడటానికి వెళ్లేవాళ్లం. కానీ, చంద్రబాబు నాయుడు అప్పట్లోనే అక్కడ సైబర్ సిటీని చూశారని పవన్ కల్యాణ్ కొనియాడారు. 2020 విజన్ అంటే అప్పట్లో కొందరు అపహాస్యం చేశారు. కానీ, ఇప్పుడు వాళ్లే అక్కడ స్థలాలు కొనుక్కొని, బిల్డింగ్స్ కట్టుకున్నారు. వాళ్లకు ఉపాధి అయిపోయిందని పవన్ అన్నారు. విజన్ 2020నాడు తన స్థాయికి అర్థం కాలేదని తెలిపారు. లక్షల మందికి ఉపాధి కల్పిస్తున్న సైబరాబాద్ రూపకర్త, శిల్పి, చీఫ్ ఆర్కిటెక్ట్ చంద్రబాబే అంటూ కొనియాడారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మరోసారి పొగడ్తలతో ముంచెత్తారు సిఎం రూపొందించిన డాక్యుమెంట్‌ను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత ఉన్నతాధికారులదే అని వెల్లడించారు.

# 'ఇవి'లపై 5శాతం రాయితీ

## ఎలక్ట్రిక్ మొబిలిటీ పాలసీని ప్రవేశపెట్టిన రాష్ట్ర ప్రభుత్వం

**విజయవాడ,డిసెంబరు 13,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో విద్యుత్ వాహనాల వినియోగాన్ని పెంచడం ద్వారా పర్యావరణ అనుకూల రవాణా వ్యవస్థను అభివృద్ధిపరిచే ఉద్దేశంతో సుస్థిర ఎలక్ట్రిక్ మొబిలిటీ పాలసీని 4.0ను ప్రభుత్వం రూపొందించింది. 2024-29 సంవత్సరానికి ఈ పాలసీ అమల్లో ఉంటుంది. విద్యుత్తు వాహనాల తయారీ దారులతోపాటు కొనుగోలుదారులకూ రాయితీలను ప్రకటించింది. విద్యుత్తుతో నడిచే ద్విచక్రవాహనాలు, ఆటోలు, బస్సులు, రవాణా వాహనాలు, ట్రాక్టర్లకు ఎక్స్‌షోరూం ధరలో 5 శాతం రాయితీ వర్తిస్తుంది. ఆర్‌వీఎస్ఎస్ ఆపరేటర్ నుంచి సర్టిఫికెట్ ఆఫ్ డిపాజిట్ తీసుకుంటే ధరలో 10శాతం రాయితీ ఇస్తుంది. 2027 మార్చి వరకు మాత్రమే ఈ ప్రోత్సాహకం వర్తిస్తుంది. రాష్ట్రంలో రిజిస్ట్రేషన్ చేసుకున్న అన్ని విద్యుత్ వాహనాలకు ఐదేళ్లపాటు రోడ్డు ట్యాక్స్ మినహాయింపు. హైబ్రిడ్ వాహనాలకు ఈ మినహాయింపు వర్తించదని పాలసీలో తెలిపింది. ఎక్స్ షోరూమ్ ధరకు కూడా పరిమితి విధించింది. ద్విచక్రవాహనానికి గరిష్ఠంగా రూ.లక్ష, త్రిచక్రవాహనానికి రూ.2 లక్షలు, సరకు రవాణా వాహనానికి రూ.5 లక్షలు, ట్రాక్టర్‌కు రూ.6 లక్షలు, విద్యుత్ బస్సుకు రూ.2 కోట్ల వరకు పరిమితిగా తీసుకుని రాయితీ వర్తింపజేస్తారు. మొదటి 5 వేల ఛార్జింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసే వారికి ఖర్చులో 25 (గరిష్ఠంగా రూ. 3లక్షల) వరకు రాయితీ ఇస్తుంది.

**విధానపరమైన లక్ష్యాలు:** 2029 లోగా 2 లక్షల విద్యుత్ వాహనాలను రిజిస్టర్ చేయడం, 2029 నాటికి కనీసం 10 వేల త్రిచక్ర వాహనాలు, 2029 నాటికి 20 వేల కొత్త కార్లను తీసుకురావడం, ఆర్టీసీలో నూరు శాతం విద్యుత్ బస్సుల వినియోగం, 30 కి.మీ.లకు ఒక విద్యుత్ ఛార్జింగ్ స్టేషన్ అందుబాటు, ఈమొబిలిటీ నగరాల నిర్మాణానికి రూ.500 కోట్లతో కార్పస్ నిధి, ఈమొబిలిటీ స్టార్టప్‌లను ప్రోత్సహించేందుకు 100 ఇంక్యుబేషన్ సెంటర్ల ఏర్పాటు

**పరిమితులు:** ఈవీ రంగంతో అనుసంధానమై ఉన్న భాగస్వామ్య పక్షాల నుంచి వచ్చిన అభిప్రాయాలపై పాలసీ విధానాలను ప్రభుత్వం రూపొందించింది. ఉత్పత్తిలోకి వచ్చిన తేదీ నుంచి వార్షిక టర్నోవర్‌లో 5 శాతం చొప్పున మూడేళ్లపాటు గరిష్ఠంగా రూ.10కోట్లు బీసీ/ఎస్సీ/ ఎస్టీ/ మైనారిటీ/ దివ్యాంగులు/ ట్రాన్స్‌జెండర్లకు, ఎఫ్‌సీఐలో 45 శాతం. గరిష్ఠంగా రూ.7 కోట్లు లేదా ఉత్పత్తిలోకి వచ్చిన తేదీ నుంచి వార్షిక టర్నోవర్‌లో 15 శాతం చొప్పున మూడేళ్లపాటు చెల్లింపు.. గరిష్ఠంగా రూ.10 కోట్లు. యూనిట్‌కు రూపాయి చొప్పున ఆరేళ్లపాటు విద్యుత్ రాయితీ. ఏడాదికి గరిష్ఠంగా రూ.15 లక్షలు, జీఎస్టీ పూర్తిగా తిరిగి చెల్లింపు (ఏసీఐగా చూపిన మొత్తానికి మించనప్పుడు మాత్రమే), ఆరేళ్లపాటు విద్యుత్ సుం కంలో 50 శాతం రాయితీ (ఈవీల్లో వినియోగించే బ్యాటరీ తయారీ యూనిట్లు ఏర్పాటు చేసిన వారికి మాత్రమే), పేటెంట్ హక్కులు పొందేందుకు చేసిన ఖర్చు గరిష్ఠంగా రూ.2లక్షలు, పారిశ్రామిక అవసరాలకై కొనుగోలు చేసిన భూములకు రిజిస్ట్రేషన్ ఛార్జీలు పూర్తిగా మినహాయింపు భూముల వినియోగ మార్పిడి ఛార్జీలు పూర్తిగా మినహాయింపు. ఉద్యోగి తరఫున యాజమాన్యం చెల్లించాల్సిన ఈపీఎఫ్ పూర్తిగా మూడేళ్లపాటు తిరిగి చెల్లింపు.. ఒక్కో సంస్థకు గరిష్ఠంగా రూ.లక్ష జీఎస్టీతో కలుపుకుని ప్రోత్సాహకాల కింద ఎంఎస్ఎంఈలకు చెల్లించే మొత్తం ఎఫ్‌సీఐలో 75 శాతానికి దాటకూడదు రవాణా రంగంలో వినూత్నమైన విధానానికి రూ. 250 కోట్ల నిధులు అందుతాయి.


**పీఎల్‌ఐ స్కీం కింద ప్రోత్సాహకం:** ఈ ప్రోత్సాహకం పెట్టుబడి రాయితీకి అదనంగా ఉంటుంది. ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహక (పీఎల్‌ఐ) పథకం కింద కేంద్రం ఆమోదించిన ప్రాజెక్టులకు.. రాష్ట్రం ఎప్పటికప్పుడు నోటిఫై చేసే ఏదైనా కేంద్ర పథకం కింద వర్తిస్తుంది. ఈ ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం కేటాయించిన ప్రోత్సాహకల్లో 10శాతం రాష్ట్రం అందిస్తుంది. రాష్ట్రంలో పెట్టిన ఎఫ్‌సీఐలో గరిష్ఠంగా 5శాతానికి మించకూడదు. డీసీపీ నుంచి 5ఏళ్లపాటు ప్రోత్సాహకమొత్తం సమాన వాయిదాల్లో చెల్లింపు డీకార్బనైజ్డ్ సబ్సిడీ, నికర జీఎస్టీ పూర్తిగా మినహాయింపునిస్తుంది.

# అర్జున్‌పై క్రిమినల్ కేసులు సరికాదు

### మాజీ సిఎం జగన్

**విజయవాడ,డిసెంబరు13,ప్రభాతవార్తప్రతినిధి:** జాతీయ ఉత్తమ నటుడు అవార్డు గ్రహీత అల్లు అర్జున్‌ను పోలీసులు అరెస్ట్ చేయడాన్ని ఏపీ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఖండించారు.ఆయనపై క్రిమినల్ కేసులు బనాయించడం సరికాదన్నారు. హైదరాబాద్ సంధ్య థియేటర్ వద్ద అల్లు అర్జున్ నటించిన పుష్ప-2 విడుదల సందర్భంగా జరిగిన తొక్కిసలాట ఘటనలో ఒక మహిళ ప్రాణాలు కోల్పోవడం వల్ల ఆ కుటుంబానికి జరిగిన నష్టం ఎవ్వరూ తీర్చలేనిదన్నారు. అదే సమయంలో దీనిపై అల్లు అర్జున్ జరిగిన ఘటనపై తన విచారాన్ని వ్యక్తం చేసి, ఆ కుటుంబానికి అండగా ఉంటా నంటూ బాధ్యతాయుతంగా వ్యవహరించారు. అయితే ఈ ఘటనకు నేరుగా అతడ్ని బాధ్యుడ్ని చేయడం ఎంతవరకు సమంజసం? తొక్కిసలాట ఘటనలో తన ప్రమేయం లేకపోయినా అర్జున్‌పై క్రిమినల్ కేసులు >>2

# పులివెందులలో 'నీటి'యుద్ధాలు



శుక్రవారం వైఎస్సార్సీ నాయకులతో మాట్లాడుతున్న ఎంపి అవినాష్ రెడ్డి

### వేములలో నామినేషన్‌ను అడ్డుకున్న టిడిపి నేతలు


### తహశీల్దార్ కార్యాలయం వద్దకు వెళ్లడానికి ప్రయత్నించిన ఎంపి అవినాష్ రెడ్డి

### అరెస్ట్ చేసి ఇంటికి తరలించిన పోలీసులు

### అన్ని మండలాలలో వైఎస్సార్సీకి నో ఛాన్స్ అంటున్న టిడిపి

### ఎన్నికలను బహిష్కరిస్తున్నట్లు ప్రకటించిన మాజీ సిఎం జగన్

**పులివెందుల, డిసెంబరు13, ప్రభాతవార్త :**పులివెందుల నియోజవర్గంలో నీటి యుద్ధాలు ప్రారంభమయ్యాయి.రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న నీటి సంఘాల ఎన్నికలు పులివెందుల నియోజవర్గంలో ఘర్షణకు దారితీశాయి. దీనితో పులివెందుల నియోజక వర్గం అంతటా టెన్షన్ వాతావరణం నెలకొంది. వేముల తాసిల్దార్ కార్యాలయానికి నామినేషన్ వేయడానికి వచ్చిన వైసిపి నాయకులను టిడిపి నేతలు అడ్డుకొని పన్ను చెల్లింపు పత్రాలను చించివేశారు. ఈ సంఘటనను కవరేజీ చేస్తున్న మీడియా ప్రతి నిధులను చితకబాదారు.అంతే కాకుండా వారి కెమెరాలను మొబైల్స్‌లను పగల కొట్టారు. విషయం తెలుసుకున్న కడప పార్లమెంటు సభ్యుడు వైఎస్ అవినాష్ రెడ్డి వేముల పోలీస్ >>2



# దగాపాలనపై రైతన్నల తొలిపోరు సక్సెస్

### మాజీ సిఎం జగన్

**విజయవాడ,డిసెంబరు 13,ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి చంద్రబాబు చేస్తున్న మోసాలను నిలదీస్తూ, అన్యాయాలను ప్రశ్నిస్తూ రైతన్నలు ఇవాళ రోడ్డెక్కారని వైకాంగ్రెస్‌పార్టీ అధినేత,మాజీ సీఎం జగన్ వ్యాఖ్యానించారు. రైతులకు తోడుగా నిలిచిన వైయస్సార్‌సీపీ కార్యకర్తలు, నాయకులు అందరికీ అభినందనలన్నారు.ప్రభుత్వ రైతాంగ విధానాలను నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా వైకాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులు ఆందోళన చేసారు.ధాన్యం కొనుగోలు,పంటలకు గిట్టుబాటు ధరల చెల్లింపుపై,పంటలబీమా వారు ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా తీవ్రంగా విమర్శించారు. కలెక్టరెట్లు,ఆర్డీవో కార్యాలయాల్లో వినతి పత్రాలను అందించారు.ఈ ఆందోళన సందర్భంగా పలువురు వైకాంగ్రెస్ పార్టీ నేతలను పోలీసులు గృహనిర్బంధం చేసారు.పలువురిని అదుపులోకి తీసుకున్నారు.ఈ ఆందోళనను ఉటంకిస్తూ మాజీ సీఎం జగన్ "ఎక్స్" వేదిక ప్రభుత్వంపై విమర్శలు చేసారు. ఆరునెలల కాలంలోనే చంద్రబాబుపై ప్రజావ్యతిరేకతకు ఇవ్వాళ్టి కార్యక్రమం అద్దంపట్టింది. దీన్ని అడ్డుకోవడానికి చంద్రబాబుగారు పోలీసులను ఉపయోగించుకుని పార్టీ నాయకులపైన, రైతులపైన హౌస్ అరెస్టులకు, బెదిరింపులకు దిగినా ఎక్కడా వెనకడుగు వేయకుండా, వారు తమ డిమాండ్లు వినిపించడం హర్షణీయం. చంద్ర బాబు గారూ ప్రజలకు మీరు ఇస్తానన్న సూపర్ సిక్స్‌ను గుర్తుచేస్తూ అందులో భాగంగా ప్రతిఏటా పెట్టుబడి సహాయం కింద రూ.20వేలు ఎందుకు ఇవ్వడంలేదని రైతన్నలు ప్రశ్నించడం తప్పా? ఆర్బీకే వ్యవస్థను నిర్వీర్యంచేసి,ఇక్రాప్‌ను గాలికి వదిలేసి, దళారీ వ్యవస్థను ప్రోత్సహించి, ధాన్యం కొనుగోళ్లను మధ్య వర్తులకు, మిల్లర్లకు అప్పగించడంవల్ల ఇవాళ ప్రతి బస్తాకు రూ.300, >>2



రాజ్యసభకు జరిగిన ఉప ఎన్నికల్లో ఎన్డీఏ అభ్యర్థులుగా ఆర్.కృష్ణయ్య,బీదా మస్తాన్‌రావు,సానా సతీష్‌లకు ధృవీకరణ పత్రాలు అందిస్తున్న రిటర్నింగ్ అధికారి

## రాజ్యసభకు ఎన్డీఏ అభ్యర్థులుగా ఆర్.కృష్ణయ్య, బీదా మస్తాన్‌రావు, సతీశ్ ఎంపిక

**విజయవాడ,డిసెంబరు13,ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ అసెంబ్లీ నుంచి రాజ్యసభకు జరిగిన ఉప ఎన్నికల్లో ఎన్డీఏ అభ్యర్థులు ముగ్గురు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఎన్డీఏ భాగస్వామ్య పక్షమైన టీడీపీ నుంచి సానా సతీష్,బీదా మస్తాన్‌రావులు నామినేషన్ దాఖలు చేసారు.బీజేపీ తరుపున ఆర్. కృష్ణయ్యలు నామినేషన్ దాఖలు చేసారు.వీరికి పోటీగా ఎవ్వరు నామినేషన్ వేయలేదు.ఎన్నికల ప్రక్రియను అనుసరించి నామినేషన్లకు ఉప సంహరణ గడువు ముగియడంతో ఈ ముగ్గురిని ఎంపీలు ఎంపికైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి,అసెంబ్లీ వ్యవహారాల డిప్యూటీ కార్యదర్శి ప్రకటించారు.అంతే కాకుండా వారి ముగ్గురికి శుక్రవారం గెలుపు ధృవీకరణ పత్రాలు అందజేసారు.

## దగాపాలనపై రైతన్నల తొలిపోరు సక్సెస్

>> 400లు నష్టపోతున్నామని రైతులు నిలదీయడం తప్పా? తమకు కనీస మద్దతు ధర ఇవ్వమని అడగడం నేరమా? దేశంలో ఎక్కడాలేని విధంగా ఉచిత పంటల బీమా పథకాన్ని వైయస్సార్‌సీపీ ప్రభుత్వం తీసుకు వస్తే, ఆ ఉచిత పంటలబీమా పథకాన్ని పూర్తిగా ఎత్తివేసి తమపై అదనపు భారం వేస్తున్నారని రైతులంతా నిలదీయడం తప్పా? ఈ అంశాలపై కలెక్టర్లకు డిమాండ్ పత్రాలు అందించకూడదా? తీవ్రంగా నష్టపోతున్న నేపథ్యంలో రైతులు ఇది కూడా చేయకూడదని అడ్డుపడడం చంద్రబాబు జులుం రాజ్యం నడుస్తున్నదనికి నిదర్శనం.ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికలు నిర్వహించామని ఓవైపు డప్పాలు కొట్టుకుంటూ మరోవైపు పోలీసులను దన్నుగా పెట్టుకుని దాడులు చేస్తున్నది నిజం కాదా? అందుకే అప్రజాస్వామికంగా జరుగుతున్న ఈ నీటి సంఘాల ఎన్నికలను బహిష్కరిస్తున్నాం. బహిష్కరించాలని వైయస్సార్‌సీపీ నిర్ణయం తీసుకుంది. రైతుల తరుపున ఎప్పుడూ వారికి అండగా ఉంటూ వైయస్సార్‌సీపీ పోరాటం కొనసాగిస్తుందని జగన్ స్పష్టం చేసారు.

## గ్రామాల్లోను అన్న క్యాంటీన్లు
### మార్చి నెలాఖరు లోగా ప్రారంభం

**విజయవాడ డిసెంబరు 13 ప్రభాతవార్త ప్రతి నిధి:** గ్రామీణప్రాంతాల్లోనూ 63 అన్న క్యాంటీన్లను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది.తొలుత మేజర్ పంచాయతీల్లో వీటిని అందుబాటులోకి తీసుకుని వచ్చే దిశలో ఆలోచనచేస్తోంది. 2025 మార్చి నెలాఖరులోగా వీటిని ప్రారం భించనున్నారు.ఇందుకు సంబంధించిన ప్రతి పాదనను ఆర్థికశాఖ ఆమోదించింది. క్యాంటీన్లు ఎక్కడెక్కడ ఏర్పాటు చేయాలన్న విషయమై ప్రజాప్రతినిధులతో చర్చించి నిర్ణయం తీసుకోవాలని కలెక్టర్లకు ప్రభుత్వం సూచించింది. జనసాంద్రత ఎక్కువ గా ఉండే ప్రాంతాలతో పాటు 40 అడుగుల రోడ్డు సదుపాయం ఉన్న చోట్ల ప్రాధాన్యమివ్వాలని ఆదేశించింది.పుర,నగరపాలక సంస్థల పరిధిలో 203 క్యాంటీన్లు ఏర్పాటుచేయాలన్న లక్ష్యంలో ఇప్పటికే199ప్రారంభమయ్యాయి.మిగతావి నెలాఖరులోగా రానున్నాయి.


## అనుచిత పోస్టుల కేసు: శివశంకర్ రెడ్డికి ముందస్తు బెయిలు

**విజయవాడ డిసెంబర్ 13 ప్రభాతవార్త ప్రతినిధి:** ముఖ్యమంత్రి చంద్రబాబు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌పై సామాజిక మాధ్యమాల్లో అనుచిత పోస్టులు పెట్టిన వ్యవహారంలో వైకాపా సానుభూతిపరుడు పెనలు శివశంకర్‌రెడ్డికి హైకోర్టు ముందస్తు బెయిలు మంజూరు చేసింది. రూ.10 వేల వ్యక్తిగత బాండ్‌తో రెండు పూచీకత్తులు సమ ర్పించాలని, దర్యాప్తునకు సహకరించాలని స్పష్టం చేసింది. ఈ మేరకు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్.హరినాథ్ ఈ నెల 10నఉత్తర్వులిచ్చారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పై సోషల్ మీడియాలో నెల్లూరు జిల్లాసింహపురానికి చెందిన పెనలు శివధశంకరరెడ్డి అనుచిత పోస్టులు పెట్టారంటూ పులి శ్రీనివాసరావు కృష్ణా జిల్లా కంకిపాడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేయగా ముందస్తు బెయిలు కోసం శివశంకరరెడ్డి హైకోర్టును ఆశ్రయించారు.

# 10 సూత్రాలతో స్వర్ణాంధ్రవిజన్-2047

>> వివిధ వర్గాల ప్రజలు తమ అభిప్రాయాలు పంచుకున్నారు. ఆక్వాఉత్పత్తుల రవాణాలో ఇబ్బందులు పరిష్కరించాలని ఆక్వా రైతులు కోరారు. మహిళా ఆర్థికాభివృద్ధికి ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకుంటామని డ్వాక్రా మహిళ సుహాసిని అన్నారు. 2047 నాటికి ఏపీ దేశంలోనే అగ్రస్థానంలో నిలవాలని ఇంటర్మీడియట్ విద్యార్థిని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విజన్ స్వర్ణాంధ్ర 2047పై ప్రత్యేక వీడియో విడుదల చేశారు. పెద్దఎత్తున నిర్వహించే ఈ కార్యక్రమానికి కృష్ణా, గుంటూరు, ఎన్టీఆర్ జిల్లాల నుంచి దాదాపు 25వేల ప్రజలు హాజరయ్యారు. ప్రైవేటు భాగస్వామ్యంతో (పీ4 విధానంలో) పేదరిక నిర్మూలన చేయాలని సూచించారు. నాడు విజన్ 2020 సంకల్పంలో భాగంగా ప్రతి ఇంటి నుంచి ఓ ఐటీ ఉద్యోగి తయారయ్యాడన్న సీఎం, విజన్ 2047లో భాగంగా ఇప్పుడు ప్రతి ఇంటి నుంచి ఓ పారిశ్రామికవేత్త తయారు కావాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరికీ ఉద్యోగ, ఉపాధి కల్పనే రెండో సూత్రమని తెలిపారు.ఇందులో భాగంగా పరిశ్రమల ఏర్పాటును ప్రోత్సహిస్తూ నాణ్యత కలిగిన ఉద్యోగాలిప్పించే దిశగా కృషి చేస్తున్నామన్నారు. తాగడానికి, వ్యవసాయానికి, పరిశ్రమలకు అవసరమైన నీటిని అందిస్తూ, నీటిభద్రతకు ప్రాధాన్యమివ్వాలనే నాలుగో సూత్రంతో కరవు రహిత ఆంధ్రప్రదేశ్ కు శ్రీకారం చుడుతున్నామని వెల్లడించారు. రైతుకు వ్యవసాయ ఖర్చులు తగ్గించి సాంకేతికత పెంచి, గౌరవంగా జీవం చేలా చేసేందుకు వ్యవసాయానికి సాంకేతికతను అనుసంధానిస్తూ ఆరో సూత్రంగా విజన్‌లో చేర్చామని చంద్రబాబు వివరించారు.స్వర్ణాంధ్ర విజన్ 2047 రాష్ట్ర దశ దిశను మారుస్తుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. రాష్ట్రంలో విధ్వంసం నాడు ఊహించిన దానికంటే ఎక్కువ జరిగిందని నేడు పని చేస్తుంటే తెలుస్తోందని అన్నారు. పరిపాలన ప్రారంభించిన 6 నెల్లలోనే విజన్ డాక్యుమెంట్ రూపొందించి దేశానికి అంకితం చేశామంటే, అది ప్రజల పట్ల తమకున్న బాధ్యతకు నిదర్శనమని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. తెలుగుజాతి ప్రపంచంలోనే నెంబర్1గా, ఆంధ్రప్రదేశ్ దేశంలోనే అగ్రగామిగా నిలవాలనే సంకల్పంతో ముందుకెళ్తున్నామన్నారు. నేడు 3 వేల డాలర్లకంటే తక్కువగా ఉన్న తలసరి ఆదాయం 2047 నాటికి 42 వేల డాలర్లకు పెరగాలన్నది లక్ష్యమని తెలిపారు. విజన్ డాక్యుమెంట్ కోసం 17 లక్షల మంది ప్రజలు తమ ఆలోచనలు పంచుకున్నారన్నారు. స్వర్ణాంధ్ర అంటే స్వర్ణమైన ఆలోచనలు ఉండాలంటూ స్వర్ణాంధ్ర విజన్ డాక్యుమెంట్ కార్యక్రమ స్టాల్స్ వద్ద ముఖ్యమంత్రి చంద్రబాబు ఫోటోలు దిగారు. పరిశ్రమలకు ఎలా సిద్ధమవుతున్నారంటూ విద్యార్థులతో సీఎం ముచ్చటించారు. మహిళా రైతులతో ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి ముఖాముఖి మాట్లాడారు. మహిళా ఆర్థికాభివృద్ధికి అందుతున్న తోడ్పాటుపై నేతలు వివరాలు అడిగి తెలుసు కున్నారు. విజయవాడ మున్సిపల్ స్టేడియంలో స్వర్ణాంధ్ర విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది.

ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, కలెక్టర్లు, ఎస్పీలు, హెచ్‌ఓడీలు తదితరులు పాల్గొన్నారు.



శుక్రవారం స్వర్ణాంధ్ర విజన్ 2047 -10 సూత్రాలు డాక్యుమెంట్‌పై సంతకం చేస్తున్న చంద్రబాబు

# అర్జున్‌పై క్రిమినల్ కేసులు సరికాదు

>> బనాయించి, అరెస్టు చేయడం సమ్మతంకాదు. అల్లు అర్జున్ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నాను "ఎక్స్" సామాజిక వేదికలో అల్లు అర్జున్ అరెస్ట్‌పై జగన్ పోస్టు పెట్టారు,

# పిటిషన్ డిస్మిస్

>> పనివారితో మాట్లాడి వివరాలను సేకరించారు. మోహన్‌బాబు ఆయన పెద్ద కుమారుడు విష్ణులతో మాట్లాడేందుకు పోలీసులు ప్రయత్నించగా వారు అందుబాటులోకి రాలేదని తెలిసింది. మోహన్ బాబు కోసం పహాడిషరీఫ్ పోలీసులు జూబ్లీహిల్స్ నివాసం వద్దకు కూడా వెళ్లి వాకబు చేశారని, అక్కడ కూడా సమాచారం లేదని తెలిసింది. మరోవైపు దీనిపై పహాడిషరీఫ్ పోలీసులు మీడియాతో మాట్లాడుతూ మోహన్‌బాబు ముందస్తు బెయిల్ డిస్మిస్ అయిన మాట వాస్తవమే అయనా ఆయన పరారీలో లేరని తెలిపారు. ఈ విషయమై సోషల్ మీడియాలో వస్తున్న వార్తలను వారు ఖండించారు. మోహన్‌బాబు తమతో మాట్లాడారని తుపాకిని రెండు మూడు రోజుల్లో తమకు అప్పగిస్తానని చెప్పారని పోలీసులు వెల్లడించారు.

# గౌతమ్‌రెడ్డి నివాసంలో పోలీసుల సోదాలు

**విజయవాడ,డిసెంబరు 13,ప్రభాతవార్త ప్రతినిధి:** వైకాపా నేత గౌతంరెడ్డి నివాసంలో పోలీసులు తనిఖీలు నిర్వహించారు. విజయవాడకు చెందిన గండూరి ఉమామహేశ్వర శాస్త్రిపై హత్యాయత్నం కేసులో గౌతంరెడ్డి దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటీషన్‌ను కోర్టు కొట్టేసిన నేపథ్యంలో పోలీసులు ఆయన నివాసంలో తనిఖీలు చేశారు.హైకోర్టులో ముందస్థు బెయిలు పిటీషన్‌ను కొట్టేయడంతో అరెస్ట్ చేస్తారనే ప్రచారంతో ఆయన ఇప్పటికే పరారీలో ఉన్నారు. తమ భూమిని కబ్జా చేసి భవనాన్ని నిర్మించారని గండూరి ఉమామహేశ్వర శాస్త్రి గతంలో గౌతంరెడ్డిపై కేసు పెట్టారు. కోట్ల విలువైన స్థలం కొల్లగొట్టేందుకు వైకాపా నేత మరికొందరితో కలిసి తనపై కిరాయి హత్యకు ప్రణాళిక వేశారని ఆరోపిస్తూ విజయవాడ సత్యన్నారాయణపురం పోలీస్ స్టేషన్‌లో ఉమామహేశ్వర శాస్త్రి ఫిర్యాదు చేశారు. ఇప్పటికే పలుమార్లు పోలీసులు నోటీసులిచ్చి విచారణకు పిలువగా ఆయన కోర్టులో ముందస్థు బెయిలు పిటీషన్‌ను దాఖలు చేశారు. బెయిల్ పిటీషన్‌ను కోర్టు కొట్టేసింది.

# 'నీటి' యుద్ధాలు

>> స్టేషన్ వద్దకు వెళ్లి సంఘటన పై ఫిర్యాదు చేసిన అనంతరం తాసిల్దార్ కార్యాలయానికి వెల్లడానికి ప్రయత్నించగా పోలీసులు అడ్డుకొని అరెస్టు చేసి పులివెందులలోని వైసీపీ కార్యాలయానికి తరలించారు.అక్కడ హౌస్ అరెస్ట్ చేసి పోలీస్‌లు పహారా కాశారు.శుక్రవారం పులివెందుల నియోజకవర్గం వేముల మండలంలోని గొల్లల గూడూరు గ్రామానికి చెందిన వైఎస్సార్సీపీ నాయకుడు ఈసీ మహేశ్వర్ రెడ్డి నీటి సంఘాల ఎన్నికలలో పోటీ చేసేందుకు వేముల తాహసిల్దార్ కార్యాలయంలో నీటి పన్ను కట్టేందుకు వెళ్లగా టీడీపీ నేతలు దౌర్జన్యంచేశారు. పన్ను కట్టేందుకు వెళ్లిన మహేశ్వర్ రెడ్డిని టీడీపీ మద్దతు దారులు అడ్డుకుని బయటకు పంపించారు. మహేశ్వర్ రెడ్డి చేతిలోని కాగితాల ను కూడా లాక్కొని చించేశారు. మీడియాపై దాడి చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని ఎంపీ అవినాష్ రెడ్డి వేముల పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.

**సంఘటనల పై వైసిపి జిల్లా నాయకులు ఆరా :** పులివెందుల నియోజకవర్గంలోని వేముల మండలంలో జరిగిన సంఘటనపై వైసిపి జిల్లా నాయకులు ఆరా తీశారు. కడప పార్లమెంటు సభ్యుడు ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డిని హౌస్ అరెస్ట్ చేసిన విషయం తెలిసిన వెంటనే జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథ్ రెడ్డి, మాజీ మంత్రి అంజద్ భాష, కడప మేయర్ సురేష్ బాబు తదితర నాయకులతో పాటు పులివెందుల నియోజకవర్గంలోని వైసీపీ నాయకులు, కార్యకర్తలు పులివెందులలోని వైసీపీ కార్యాలయానికి చేరుకుని కడప ఎంపీ అవినాష్ రెడ్డితో సుదీర్ఘ చర్చలు నిర్వహించారు. అలాగే వైసిపి రైతు ధర్నా పిలుపులో భాగంగా జిల్లా వ్యాప్తంగా పలువురి వైసిపి నాయకులను పోలీసులు హౌస్ అరెస్టు చేయడం జరిగింది. ఈ ఘటనపై న్యాయపోరాటం చేయడానికి సిద్ధమవుతున్నట్టు తెలుస్తుంది. **ఎన్నికలను బహిష్కరిస్తున్నట్లు ప్రకటించిన అధినేత జగన్:** నీటి సంఘాలు ఎన్నికలలో రాష్ట్రవ్యాప్తంగా టిడిపి వారు వైఎస్సార్సీని వారిని అడ్డుకొని ఘర్షణలకు పాల్పడుతుండంతో వైకాపా కార్యకర్తల సంక్షేమం కొరకు ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికలు జరగలేదని అటువంటి ఎన్నికలను వైకాపా ప్రోత్సహించదని అందుకే ఎన్నికల నుంచి బహిష్కరిస్తున్నట్లు అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రకటించారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ ఎన్నికల్లో ఎవరు కూడా వైకాపా వారు పాల్గొన వద్దని పార్టీ అధిష్టానం సందేశం పంపించింది.

# పుష్ప అరెస్టు.. బెయిలు

>> సంబంధించి నమోదైన కేసులో అరెస్టు చేస్తున్నట్లు చెప్పి, ఇందుకు సహకరించాలని కోరారు. దీని తరువాత దస్తులు మార్చుకుని వస్తానని అల్లు అర్జున్ బెడ్ రూంకు వెళ్లగా పోలీసులు ఆయన వెంట వెళ్లడంతో ఇదేంటి మీరు ఇంట్లోకి వస్తున్నారని అర్జున్ అసహనం వ్యక్తం చేశారు. దీని తరువాత అల్లు అర్జున్‌ను మధ్యాహ్నం రెండు గంటల సమయంలో చిక్కడపల్లి పోలీసు స్టేషన్‌కు తరలించి అరెస్టు ప్రక్రియను చేబట్టారు. అనంతరం 2.50 గంటల సమయంలో అల్లు అర్జున్‌ను వైద్య పరీక్షల నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించి అక్కడ వైద్యుల చేత పరీక్షలు నిర్వహించి ఆ తరువాత నేరుగా మధ్యాహ్నం 3.20 గంటల సమయంలో నాంపల్లి కోర్టుకు తరలించారు. ఈ సందర్భంగా పలుచోట్ల అల్లు అర్జున్‌ను చూసేందుకు ప్రజలు భారీగా తరలిరావడంతో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. కాగా నాంపల్లి కోర్టులో అల్లు అర్జున్ బెయిల్ పిటిషన్‌పై రెండు గంటలకు పైగా వాడిగా వాదనలు జరిగాయి. అల్లు అర్జున్‌పై నమోదు చేసిన 105, 118 (1) సెక్షన్లు అన్యాయమని ఆయన తరపు న్యాయవాది కోర్టును కోరారు. సంధ్య థియేటర్‌లో ప్రీమియర్ షో గురించి పోలీసులకు ముందుగానే సమాచారం ఇచ్చామని, ఇందుకు వారు సరేనని సమాచారం ఇచ్చారని అల్లు అర్జున్ తరపు న్యాయవాది తెలిపారు. అయితే దీనిని ప్రభుత్వ తరపు న్యాయవాది ఖండించారు. ప్రీమియర్ షోకు అనుమతి ఇచ్చినప్పటికీ అల్లు అర్జున్ సహా ప్రముఖులు వస్తున్న విషయమై సమాచారం ఇస్తే వారెవరూ రావద్దని పోలీసులు నిర్వాహకులను పోలీసులు ముందుగానే చెప్పారని ఆయన తెలిపారు. పోలీసుల సూచనలను నిర్వాహకులు పెడచెవిన పెట్టి ప్రీమియర్ షోకు అల్లు అర్జున్ సహా మరి కొందరు వచ్చారని ప్రభుత్వ తరపు న్యాయవాది తెలిపారు. ప్రీమియర్ షోకు అల్లు అర్జున్ రావడం వల్లే తొక్కిసలాట జరిగిందని, ఇందుకు నిర్వాహకులతో పాటు అల్లు అర్జున్ కూడా కారణమని పోలీసుల విచారణలో తేలిందని ఆయన వాదించారు. ఈ కేసులో ఇప్పటికే ఏడుగురు అరెస్టయ్యారని ఆయన తెలిపారు. ఇరువర్గాల వాదన లు వాడి వేడిగా రెండు గంటల పాటు సాగాయి. ఓవైపు అల్లు అర్జున్ క్వాష్ పిటిషన్‌తో పాటు బెయిల్ పిటిషన్లపై హైకోర్టులో వాదనలు జరుగుతుండగానే నాంపల్లి కోర్టు అల్లు అర్జున్‌కు రెండు వారాల రిమాండు విధించింది. దీని తరువాత అల్లు అర్జున్‌ను పోలీసులు భారీ బందోబస్తు మధ్య చంచల్‌గూడ జైలుకు తరలించారు. సాయంత్రం ఐదు గంటల తరువాత అల్లు అర్జున్ చంచల్‌గూడ జైలులోపలికి వెళ్లిన తరువాత ఆయనకు నాలుగు వారాల మధ్యంతర బెయిల్‌ను హైకోర్టు మంజూరు చేసింది. ఈ సందర్భంగా హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. అల్లు అర్జున్‌పై నమోదు చేసిన 105 118 (1) సెక్షన్లు ఎంతవరకు సబబని హైకోర్టు పోలీసులను ప్రశ్నించింది. ఈ సెక్షన్లు అల్లు అర్జున్‌కు వర్తించవని హైకోర్టు పేర్కొంది. అల్లు అర్జున్ సినిమా హీరో అయినప్పటికీ ఆయనకు కూడా జీవించే హక్కు వుందని, సంధ్య థియేటర్‌లో జరిగిన ఘటనలో ఆయన పాత్ర వుందని ఎలా అంటారు...? అని హైకోర్టు ప్రశ్నించింది. ఈ సందర్భంగా దేశ వ్యాప్తంగా జరిగిన పలు ఘటనలకు సంబంధించిన కేసుల వివరాలను హైకోర్టు ఉదహరించింది. ఈ కేసులో ఆయన పోలీసుల విచారణకు సహకరించలేదా..? ఇంకేమైనా కారణాలు వున్నాయా.... అని హైకోర్టు ప్రశ్నిం చింది. ఈ కేసులో ఇదే సెక్షన్లపై అరెస్టయిన మిగతా ముగురిని కూడా విడుదల చేయాలని ఆదేశించింది. ఈ కేసులో మరణించి రేణుక విషయంలో అల్లు అర్జున్ సా నుభూతి వ్యక్తం చేశారని, అటువంటి సమయంలో మొత్తం కేసును అల్లు అర్జున్‌పై మోపడం సరైంది కాదని హైకోర్టు వ్యాఖ్యానించింది. ఇదే సమయంలో ప్రభుత్వ త రపు న్యాయవాది తన వాదనలను వినిపించగా హైకోర్టు వాటిని పట్టించుకోలేదు. అల్లు అర్జున్‌కు నాలుగు వారాల మధ్యంతర బెయిల్‌ను మంజూరు చేసింది. 50 వేల రూపాయల వ్యక్తిగత పూ చీకత్తుతో విడుదల చేయాలని చంచల్‌గూడ జైలు అధికారులను హైకోర్టు ఆదేశించింది. ఈ కేసులో రెగ్యులర్ బెయిల్ కోసం అల్లు అర్జున్ నా ంపల్లి కోర్టును ఆశ్రయించాలని హైకోర్టు పేర్కొంది. హైకోర్టు మధ్యంతర బెయిల్‌కు సంబంధించిన ఉత్తర్వులు అందిన వెంటనే అల్లు అర్జున్‌ను విడుదల



పోలీసులతో వెళ్లే ముందు భార్యను చుంబిస్తున్న అర్జున్

చేసేందుకు వీ లుగా చంచల్‌గూడ జైలు అధికారులు ఆయనను జైలు సూపరింటెండెంట్ కార్యాలయంలోనే కూర్చునేందుకు అవకాశం కల్పించారు. ఇదే సమయంలో అల్లు అర్జున్ జైలు నుంచి విడుదల అయితే ఇంటికి తీసుకువెళ్లేందుకు కుటుంబ సభ్యులు, ఫ్యాన్స్ బయట వేచిచూడసాగారు. అయితే రాత్రి పదిన్నర గంటల సమయంలో మధ్యంతర బెయిల్ ఉత్తర్వుల కాపీ జైలు అధికారులకు అందడంతో ఆలస్యం అయిన కారణంగా అల్లు అర్జున్‌ను జైలు అధికారులు విడుదల చేయలేదు. శనివారం ఉదయం ఆయన ను విడుదల చేయనున్నట్లు జైలు అధికారులు తెలిపారు. అనంతరం అల్లు అర్జున్ కోసం జైల్లో మంజీరా క్లాస్ 1 స్పెషల్ బ్యారక్‌లో ప్రత్యేకమైన గదిని సిద్ధం చేసి అందులో వస తి కల్పించారు. ఇదే సమయంలో ఆయనకు అండర్ ట్రయల్ ప్రిసినర్ నంబర్‌ను కే టాయించారు. రాత్రి బాగా ఆలస్యం కావడంతో జైలు అధికారులు అల్లు అర్జున్‌కు మొదట టీ, స్నాక్స్ అందించారు. రాత్రి భోజనంలో చపాతి, పప్పు అందించారని సమాచారం. మరోవైపు అల్లు అర్జున్ తండ్రి ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ రాత్రి 10 గంటల వరకు చంచల్‌గూడ జైలు బయట ఎదురుచూసి చివరకు క్యాబ్ బుక్ చేసుకుని ఇంటికి వెళ్లిపోయారు. ఆయనతో పాటు జైలు బయట వున్న మరికొందరు సినీ ప్రముఖులు కూడా 11 గంటల సమయంలో వెనుదిరిగారు.

# మరో అల్పపీడనం

**విజయవాడ,డిసెంబరు 13,ప్రభాతవార్తప్రతినిధి:** దక్షిణ అండమాన్ సముద్రం మీదుగా శనివారం నాటికి ఉపరితల ఆవర్తనం విస్తరించే అవకాశం ఉందని బారత వాతావరణ విభాగం తెలియచేసింది. డిసెంబరు 15 నాటికి ఇది అల్పపీడనంగా మారే సూచనలు ఉన్నట్లు ఐఎండీ అంచనా వేస్తోంది. ఆ తదుపరి 48 గంటల్లో పశ్చిమ వాయువ్య దిశగా తమిళనాడు తీరం వైపు కదిలే అవకాశం ఉందాని స్పష్టం చేసింది. దీని ప్రభావంతో సోమవారం ప్రకాశం, నెల్లూరు,రాయలసీమ జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు నుండి భారీ వర్షాలు కురిసే సూచనలు ఉన్నట్లు తెలియచేసింది. మంగళవారం కోస్తా, రాయలసీమలో విస్తారంగా మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది.

## వారం - వర్జ్యం

తేది : 14-12-2024, శనివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
మార్గశిరమాసం, దక్షిణాయనం,
హేమంత ఋతువు, శుక్లపక్షం,
చతుర్దశి సా.4.59
రోహిణి రా.3.54
వర్జ్యం : రా.8.32-10.00
దు.ఉ.6.37-8.09
శుభసమయం : ఉ.8.05-8.40
సా.5.40-6.15
రాహుకాలం - ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం :** సోదరుల నుండి ఆస్తి, ధన వస్తులాభాలు పొందుతారు. ఉద్యోగ యత్నాలు ఫలిస్తాయి.

**వృషభం :** భాగస్వామ్య వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి. ఉద్యోగాలలో ప్రోత్సాహకరంగా ఉంటుంది.

**మిథునం:** పారిశ్రామిక రంగాల వారికి సన్మానయోగం ఉంటుంది. షేర్లు, క్రయ విక్రయాలలో లాభాలు.

**కర్కాటకం :** గృహసంబంధమైన విషయాలు అనుకూలంగా, ప్రోత్సాహకరంగా ఉంటాయి.

**సింహం:** కొత్త పరిచయాలు ఏర్పడతాయి. ఎంతగానో ఉప కరిస్తాయి. దీర్ఘాలోచనలు చేస్తారు.

**కన్య:** ప్రజా సంబంధాలను విస్తృత పరచుకోవడానికి అధిక ప్రాధాన్యత నిస్తారు. వివాహ ప్రయత్నాలు ఫలిస్తాయి.

**తుల :** సాఫ్ట్‌వేర్ రంగంలోని వారికి, చిన్న తరహా పరిశ్రమల వారికి అనుకూలంగా ఉంటుంది.

**వృశ్చికం:** వివాదాస్పద అంశాలను సామరస్యంగా పరిష్కరించు కోగలుగుతారు. ధన లాభం పొందుతారు.

**ధనుస్సు:** కీలక విషయాలలో జీవిత భాగస్వామి సలహాలను పాటిస్తారు. సాంకేతిక విద్యలపై ఆసక్తి చూపుతారు.

**మకరం:** స్త్రీ సంతానపట్ల విశేష ప్రేమాభిమానాలు కనబరుస్తారు. వాహనాలు కొనుగోలు చేస్తారు.

**కుంభం:** వ్యవహారాలలో పురోగతిని సాధిస్తారు. పాత మిత్రులను కలుసుకొని ఆనందంగా గడుపుతారు.

**మీనం:** చిరకాల కోరిక నెరవేరుతుంది. కార్యాలయంలో మీ శ్రమకు తగిన ప్రతిఫలం లభిస్తుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## THE GOVERNMENT OF BODOLAND
### Results of 13/12/2024
M.R.P. ₹.2/-

**FUTURE SERIES Dr No:24**
1st Prize Rs.100000/- 523201
2nd Prize Rs.7000/- 18114
3rd Prize Rs.3500/-
11685 13087 18264 28197 28956
36387 60439 69365 77164 99989
4th Prize Rs.200/-
0253 3232 3303 3529 7510
7558 7857 8341 9565 9616
5th Prize Rs.100/-
0594 1266 1465 1836 2694
3831 3934 5878 6402 9906
6th Prize Rs.50/-
0051 1648 3963 6055 7429 8769
0147 1967 4034 6182 7572 8944
0705 2074 4378 6212 7658 9006
0826 2221 4380 6322 7714 9027
0835 2818 4469 6362 7795 9029
0902 2882 4528 6384 7871 9085
0904 2933 4777 6432 7991 9711
0915 3130 4810 6610 8051 9721
0949 3353 4940 6624 8054 9784
1053 3374 5006 6884 8104 9822
1206 3457 5211 7037 8138 9844
1401 3614 5225 7048 8226 9869
1414 3663 5375 7096 8304 9901
1421 3688 5517 7275 8309 9969
1493 3775 5643 7375 8333 9995
1584 3843 5669 7390 8454
1636 3951 5956 7413 8734

**SINGAM SERIES Dr No:24**
1st Prize Rs.100000/- 867989
2nd Prize Rs.7000/- 58114
3rd Prize Rs.3500/-
09649 15072 21290 29030 31323
43414 45021 48790 55730 71854
4th Prize Rs.200/-
0280 2083 2323 3575 6101
6478 6839 7379 9143 9362
5th Prize Rs.100/-
3143 3896 4365 4505 5633
6827 6834 8164 8616 9551
6th Prize Rs.50/-
0018 2050 3961 5724 6973 8450
0085 2142 4041 5748 7081 8460
0171 2182 4113 5834 7185 8735
0424 2383 4126 5853 7339 8765
0766 2425 4136 5967 7578 8778
0797 2707 4635 6058 7631 8817
0893 2849 4663 6260 7635 9169
0899 2851 4768 6266 7727 9260
0957 2964 4854 6504 7740 9342
1023 3126 4895 6530 7759 9531
1204 3131 5068 6644 7866 9622
1280 3133 5319 6718 7946 9623
1390 3153 5497 6753 8019 9634
1427 3579 5514 6761 8140 9708
1544 3664 5573 6783 8210 9714
1727 3849 5590 6854 8322
1801 3869 5641 6880 8437

## THE GOVERNMENT OF BODOLAND
### Results of 13/12/2024
M.R.P. ₹.2/-

**ABBLE SERIES Dr No:24**
1st Prize Rs.100000/- 469398
2nd Prize Rs.7000/- 65410
3rd Prize Rs.3500/-
07702 28889 35453 36536 40878
51401 80776 87140 94046 99417
4th Prize Rs.200/-
0570 0580 1427 1527 2179
2363 2464 7373 7917 8177
5th Prize Rs.100/-
0011 1581 2259 3437 3455
3654 3988 4544 7846 8613
6th Prize Rs.50/-
0015 1778 2815 4603 6780 8782
0128 1860 2838 4725 6885 8784
0218 1908 2931 4975 7099 8944
0440 1925 2952 5071 7412 9090
0589 1964 3093 5082 7708 9144
0731 2193 3110 5171 7772 9229
0779 2201 3149 5360 7828 9232
0801 2257 3197 5427 7870 9400
1125 2277 3506 5578 7950 9487
1161 2286 3541 5779 7962 9511
1232 2387 3706 5839 8086 9609
1241 2486 3821 6097 8094 9711
1437 2499 3981 6163 8262 9719
1438 2593 4298 6458 8430 9801
1492 2643 4358 6501 8480 9814
1547 2650 4415 6537 8639
1719 2769 4486 6547 8722

**NALLANERAM SERIES Dr No:24**
1st Prize Rs.100000/- 163349
2nd Prize Rs.7000/- 85892
3rd Prize Rs.3500/-
13855 51447 58410 60742 61632
66132 70381 75428 93629 98336
4th Prize Rs.200/-
0439 0865 2157 2402 2419
7040 7595 7809 8440 9597
5th Prize Rs.100/-
0599 3941 4984 7481 7803
8218 8747 8985 9274 9374
6th Prize Rs.50/-
0062 1250 2764 3726 5805 6771
0116 1418 2769 3907 6073 6878
0354 1425 2844 4053 6129 6972
0578 1476 2848 4271 6238 7044
0660 1554 2894 4327 6263 7140
0700 1617 2896 4377 6274 7258
0783 1636 2906 4461 6292 7494
0796 1691 3069 4476 6330 8174
0803 1703 3071 4569 6363 8310
0818 1853 3093 4588 6400 8377
0838 2349 3102 4646 6530 8522
0848 2399 3151 5164 6574 9368
1194 2460 3214 5489 6581 9428
1204 2493 3560 5661 6601 9843
1211 2528 3625 5677 6671 9943
1213 2577 3656 5745 6698
1215 2582 3657 5762 6739

**KUIL SERIES Dr No:24**
1st Prize Rs.100000/- 211379
2nd Prize Rs.7000/- 91097
3rd Prize Rs.3500/-
01991 20455 23923 34330 35439
55698 64736 86783 89522 98942
4th Prize Rs.200/-
0799 1533 5207 6385 6916
7582 8759 9277 9924 9946
5th Prize Rs.100/-
0563 0697 1352 1904 2463
3325 3992 7486 9637 9751
6th Prize Rs.50/-
0045 2268 3454 4772 6390 8324
0065 2277 3618 4912 6401 8553
0090 2391 3780 4925 6446 8749
0199 2460 3795 5177 6694 8862
0548 2595 3888 5199 6975 8869
0594 2601 3904 5304 7068 8906
0849 2603 4025 5319 7184 8940
0920 2791 4095 5328 7398 9119
1072 2803 4269 5412 7502 9260
1128 2876 4284 5764 7518 9337
1223 2957 4367 5912 7521 9393
1225 3008 4402 5997 7717 9414
1487 3242 4409 6072 7722 9738
1624 3269 4421 6098 7733 9749
1872 3331 4464 6148 8222 9945
1958 3390 4583 6279 8268
2174 3410 4627 6309 8294

**ROSA SERIES Dr No:24**
1st Prize Rs.100000/- 293453
2nd Prize Rs.7000/- 19653
3rd Prize Rs.3500/-
16209 21763 45019 46124 46239
66790 69878 78740 82359 88994
4th Prize Rs.200/-
1434 1936 2628 3017 3890
5256 6331 6893 8044 9615
5th Prize Rs.100/-
0031 1589 2058 2629 2674
3474 3756 4114 6606 9786
6th Prize Rs.50/-
0019 2042 3742 5007 7076 8393
0076 2289 3814 5187 7241 8396
0116 2325 3835 5224 7405 8510
0289 2507 4040 5242 7443 8684
0306 2679 4075 5295 7464 8693
0317 2841 4238 5488 7569 8855
0391 2954 4296 5507 7596 8965
0438 2968 4306 5529 7693 9031
0525 3093 4374 5568 7719 9141
0542 3095 4377 5610 7748 9550
0716 3205 4482 5829 7809 9597
0792 3334 4575 5856 7836 9708
1075 3571 4582 5988 7930 9731
1484 3601 4613 6017 8073 9768
1539 3628 4736 6413 8183 9899
1639 3641 4884 6944 8193
1714 3663 4914 7039 8333

**KUMARAN SERIES Dr No:24**
1st Prize Rs.100000/- 922222
2nd Prize Rs.7000/- 56138
3rd Prize Rs.3500/-
02394 06625 14662 40185 41573
43156 46942 78121 86319 96079
4th Prize Rs.200/-
2106 2112 3337 4879 5979
6149 6417 6432 6857 7480
5th Prize Rs.100/-
1589 1891 2441 2581 3485
4819 5683 8060 8338 9072
6th Prize Rs.50/-
0098 2770 4171 5720 6864 8208
1032 2780 4202 5768 6897 8315
1106 2786 4209 5778 6925 8463
1196 2798 4492 5780 6934 8534
1228 2853 4560 6014 7022 8916
1409 2875 4780 6071 7115 8918
1504 2985 4890 6104 7241 8994
1531 3192 4936 6145 7273 9146
1594 3227 5058 6184 7423 9197
1772 3427 5095 6223 7650 9218
2010 3708 5214 6299 7713 9241
2031 3764 5310 6388 7862 9410
2065 3774 5325 6511 7899 9520
2195 3947 5532 6518 7966 9532
2406 4052 5610 6767 8057 9712
2675 4149 5647 6788 8085
2733 4155 5699 6838 8104

**VISHNU SERIES Dr No:24**
1st Prize Rs.100000/- 536523
2nd Prize Rs.7000/- 62533
3rd Prize Rs.3500/-
12610 28453 43936 54122 56418
70522 72774 88453 90560 91825
4th Prize Rs.200/-
3060 3742 4374 4526 4625
5709 6278 6755 8188 9345
5th Prize Rs.100/-
1506 2816 2875 3124 4008
4235 6573 6667 7397 9286
6th Prize Rs.50/-
0152 2154 3328 4822 7234 8801
0271 2263 3484 4936 7242 8875
0326 2266 3750 5034 7370 9043
0345 2279 3765 5069 7417 9079
0389 2281 3888 5110 7426 9324
0523 2311 3966 5208 7431 9392
0680 2317 4023 5752 7501 9442
0861 2381 4072 5759 7521 9489
0862 2382 4094 5901 7529 9593
0998 2703 4372 6081 7860 9714
1349 2853 4460 6193 7863 9720
1519 2964 4468 6631 7992 9764
1633 3030 4609 6686 8003 9911
1647 3039 4695 6719 8177 9933
1682 3097 4698 6784 8320 9946
1700 3138 4799 7092 8467
2140 3238 4820 7222 8729

**DEAR SERIES Dr No:24**
1st Prize Rs.100000/- 817229
2nd Prize Rs.7000/- 31712
3rd Prize Rs.3500/-
06370 16689 25693 29401 36607
47869 61288 66528 94111 98693
4th Prize Rs.200/-
1318 1412 2229 3363 5201
5767 8134 8375 8921 9797
5th Prize Rs.100/-
0520 0716 1307 1377 2253
2702 2757 4066 7076 7095
6th Prize Rs.50/-
0037 2520 4561 6009 7331 8759
0562 2725 4564 6088 7468 8953
0577 2780 4619 6108 7478 9093
0827 2786 4743 6136 7591 9133
0832 2876 4788 6182 7831 9165
1282 2924 4858 6318 7853 9316
1376 3194 5048 6544 7895 9349
1432 3198 5118 6577 8038 9353
1492 3272 5165 6734 8147 9538
1601 3362 5327 6889 8230 9599
1604 3448 5403 6940 8278 9744
1765 3564 5551 6942 8323 9755
1896 3584 5568 6998 8342 9764
2050 3591 5797 7025 8363 9891
2055 3637 5893 7133 8542 9979
2482 4196 5947 7287 8647
2497 4518 5964 7298 8703

**THANGAM SERIES Dr No:24**
1st Prize Rs.100000/- 334337
2nd Prize Rs.7000/- 55988
3rd Prize Rs.3500/-
13000 17684 18299 22894 36031
43363 53500 56858 64237 73341
4th Prize Rs.200/-
1330 3586 3831 4365 5197
5404 6213 6414 6545 7628
5th Prize Rs.100/-
0340 3018 4215 7233 8129
8627 8683 8993 8999 9023
6th Prize Rs.50/-
0122 1978 3529 5289 6871 8522
0143 2036 3758 5326 6882 8534
0203 2231 3830 5335 6949 8572
0253 2370 3932 5341 7184 8589
0569 2402 4048 5827 7331 8878
0618 2444 4180 5861 7369 8937
0650 2659 4267 5944 7637 9130
0715 2726 4315 6145 7738 9204
1162 2758 4338 6364 8067 9226
1245 2772 4451 6381 8114 9238
1415 2823 4487 6442 8187 9286
1507 2939 4573 6463 8235 9407
1509 3007 4862 6556 8327 9586
1550 3129 4895 6565 8362 9758
1604 3311 5110 6653 8454 9892
1716 3354 5196 6740 8463
1848 3381 5264 6798 8517

**SWARNALAXMI SERIES Dr No:24**
1st Prize Rs.100000/- 697681
2nd Prize Rs.7000/- 86792
3rd Prize Rs.3500/-
18570 29549 31413 42128 53333
53652 64280 75214 86407 97540
4th Prize Rs.200/-
0979 1794 3478 4135 4637
4849 5468 8175 8346 9448
5th Prize Rs.100/-
1784 2616 3196 3691 5220
7495 7842 9051 9118 9854
6th Prize Rs.50/-
0034 1985 3234 4591 6578 8532
0091 1989 3320 4622 6600 8713
0106 2081 3439 4656 6673 8909
0161 2082 3623 4966 6682 8915
0166 2117 3648 5156 6919 9005
0342 2133 3694 5352 6940 9020
0472 2145 3779 5402 7201 9052
0532 2162 3804 5458 7310 9102
0687 2220 3887 5521 7500 9143
0735 2479 3909 5577 7567 9185
0774 2484 3937 5625 7590 9252
0780 2899 3952 5792 7625 9524
0864 2930 3997 5987 7848 9699
0894 3035 4058 6094 8043 9812
1363 3087 4240 6218 8286 9863
1585 3089 4385 6219 8418
1914 3217 4526 6489 8520

**LION SERIES Dr No:24**
1st Prize Rs.100000/- 139962
2nd Prize Rs.7000/- 96913
3rd Prize Rs.3500/-
17565 17910 28843 39170 41635
52444 63195 63852 74637 85547
4th Prize Rs.200/-
1439 2243 2401 3803 4440
4528 4965 5896 9239 9349
5th Prize Rs.100/-
1564 2408 4796 5170 6392
8381 8464 8792 8839 9438
6th Prize Rs.50/-
0146 2410 3705 5602 7586 8534
0153 2476 3737 5612 7736 8585
0308 2489 3822 6007 7750 8725
0524 2493 4012 6024 7789 8795
0610 2538 4163 6046 7856 9016
0625 2616 4290 6233 7879 9024
0679 2626 4496 6384 7885 9041
1262 2702 4524 6576 7940 9104
1379 2768 4565 6769 8113 9355
1552 2859 4750 7048 8131 9409
1721 2881 4932 7071 8168 9460
1746 2989 5013 7107 8182 9493
1790 2990 5105 7152 8399 9744
1940 3020 5144 7299 8452 9760
1952 3194 5280 7362 8479 9799
2201 3400 5300 7417 8499
2323 3487 5522 7468 8511

# ఆత్మస్థైర్యం.. విజయానికి చిహ్నం



## స్వర్ణాంధ్ర 2047 ఆవిష్కరణలో నున్న హైస్కూల్ విద్యార్థులతో ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి మాటామంతి

**విజయవాడ,డిసెంబరు13,ప్రభాతవార్తప్రతినిధి:** "ఏమ్మా బాగున్నారా.. ఏం చదువుతున్నారు.. ఎక్కడ నుంచి వచ్చారు.". అంటూ విజయవాడ రూరల్ మండలం నున్నలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రివర్యులు కొణిదల పవన్ కళ్యాణ్ ముచ్చటించారు. విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ కార్పొరేషన్ స్టేడియంలో స్వర్ణాంధ్ర2047 విజన్ డాక్యుమెంట్ విడుదల కార్యక్రమంలో భాగంగా శుక్రవారం స్టేడియం ఆవరణలో ప్రత్యేకంగా పది సూత్రాలు ఒక విజన్ పేరుతో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ తదితరులు సందర్శించారు. విజన్ డాక్యుమెంట్ విడుదలకు ముందు స్టాళ్లను సందర్శించిన వారు అక్కడ పది సూత్రాలు ఒక విజన్ స్టాల్‌లో నైపుణ్యం, మానవ వనరుల అభివృద్ధి స్టాళ్లలో నున్న హైస్కూల్ పదో తరగతి విద్యార్థినులు గాజుల సంధ్య, పానకాల భవ్యశ్రీతోపాటు పటమట జీడీఈటీ మున్సిపల్ హైస్కూల్ విద్యార్థిని జ్ఞానప్రసూనతో కొద్దిసేపు వారు మాట్లాడారు. ఎక్కడ నుంచి వచ్చారు, ఏం చదువుతున్నారని ప్రశ్నించగా, తాము నున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్నట్లు సంధ్య, భవ్యశ్రీ తెలిపారు. వచ్చే ఏడాది మార్చి 17వ తేదీ నుంచి జరగనున్న పరీక్షలపై చంద్రబాబు వారిని ఆరా తీశారు. పరీక్షలకు బాగా ప్రిపేర్ అవుతున్నామని, పాఠశాలలో ఉపాధ్యాయులు తమకు ప్రత్యేకంగా శిక్షణ ఇస్తున్నారని వివరించారు. అందుకు ప్రతిగా ముఖ్యమంత్రి చంద్రబాబు పరీక్షలంటే భయం వేయడం లేదా అని ప్రశ్నించగా, ఏమాత్రం భయంలేదని విద్యార్థినులు సమాధానం ఇవ్వడంపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. పదో తరగతి పరీక్షల గురించి అక్కడే ఉన్న విద్యాశాఖ ఉన్నతాధికారులను కూడా చంద్రబాబు ఆరా తీశారు. అనంతరం ఆ విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ చెప్పి చంద్రబాబు, పవన్ కళ్యాణ్ విజన్ డాక్యుమెంట్ విడుదల కార్యక్రమానికి వెళ్లారు. ఇదిలావుండగా, తొలిసారిగా ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ను ప్రత్యక్షంగా చూడటంపై నున్న హైస్కూల్ విద్యార్థినులు సంధ్య, భవ్యశ్రీ ఆనందం వ్యక్తం చేశారు. ఇటీవల నున్న జిల్లాపరిషత్ పాఠశాలలో జరిగిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశానికి హాజరైన జిల్లా కలెక్టర్ లక్ష్మీశ విద్యార్థుల ప్రతిభను గుర్తించి కార్యక్రమంలో భాగస్వాములను చేశారు. ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ సహకారం వల్లే తాము గౌరవ ముఖ్యమంత్రి ప్రారంభించిన విజన్ డాక్యుమెంట్ 2047 కార్యక్రమంలో పాల్గొన్నట్లు తెలిపారు. పాఠశాల స్థాయి నుంచే నైపుణ్యం, మానవ వనరుల అభివృద్ధిపై ప్రత్యేకంగా శిక్షణ ఇచ్చేలా విజన్ డాక్యుమెంట్ రూపొందించడం భవిష్యత్‌లో తమకు ఉపయుక్తంగా ఉంటుందన్నారు., ఫిజికల్ సైన్స్ అధ్యాపకులు భవ్యశ్రీ వెంట పాఠశాల ఫస్ట్ అసిస్టెంట్ సూరపనేని రవి ప్రసాద్, ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయుడు పి.నాగేశ్వర రావు, సుబ్బారావు ఉన్నారు.

## ఎన్టీఆర్ జిల్లా ముప్పాళ్ల గ్రామపంచాయతీకి రాష్ట్రపతి అవార్డు

**విజయవాడ డిసెంబర్ 13 ప్రభాతవార్త ప్రతినిధి:** ఎన్టీఆర్ జిల్లాలోని చందర్లపాడు మండలం ముప్పాళ్ళ గ్రామ పంచాయతీకి రాష్ట్రపతి అవార్డు లభించింది. ఢిల్లీలో రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము చేతుల మీదుగా ఉత్తమ పంచాయతీ అవార్డును అందుకుని ఇండిగో విమానంలో గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్నారు గ్రామపెద్దలు. నందిగామ నియోజకవర్గం చందర్లపాడు మండలం ముప్పాళ్ళ గ్రామ సర్పంచ్ కుసుమ రాజు వీరమ్మ, ఉప సర్పంచ్ నల్లాని రవి, పంచాయతీ కార్యదర్శి సాయిరాం ఢిల్లీలో రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. జాతీయ స్థాయిలో ముప్పాళ్ళ గ్రామాన్ని సామాజిక న్యాయం సోషల్ సెక్యూరిటీ పంచాయతీ విభాగంలో అవార్డుకు ఎంపిక చేశారు. అలాగే అనకాపల్లి జిల్లా న్యాయంపూడి, అనకాపల్లి జిల్లా తగరం పూడి పంచాయతీలు కూడా జాతీయ ఉత్తమ పంచాయతీ అవార్డులను అందుకున్నాయి. ఈ సందర్భంగా సర్పంచ్ కుసుమరాజు వీరమ్మ మాట్లాడుతూ గ్రామానికి రాష్ట్రపతి చేతుల మీదుగా వార్డు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఇప్పటికే మా గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృదింద చేశామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ముప్పాళ్ళ గ్రామపంచాయతీని ఎన్నుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ నెల 11 తారీకునే కోటి రూపాయలు పంచాయతీ అకౌంట్‌లో జమయ్యాయి. ఈ నగదుతో గ్రామ పంచాయతీకి అవసరమైన వసతులు సమకూర్చి గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తామని సర్పంచ్ కుసుమరాజు వీరమ్మ అన్నారు.

## కానిస్టేబుల్ అభ్యర్థులకు ప్రభుత్వం శుభవార్త

### 30 నుంచి ఫిబ్రవరి 1వ తేదీ వరకు ఫిజికల్ టెస్టులు

**విజయవాడ,డిసెంబరు 13,ప్రభాతవార్తప్రతినిధి:** కానిస్టేబుల్ అభ్యర్థులకు ఏపీ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. గత ప్రభుత్వంలో నిలిచిన పోలీసు కానిస్టేబుల్ భర్తీ ప్రక్రియ చేపడుతున్నట్లు పోలీసు రిక్రూట్ మెంట్ చైర్మన్ రవి ప్రకాశ్ తెలిపారు. గతంలో కానిస్టేబుల్ రాత పరీక్షలో 95,208 మంది అభ్యర్థులు అర్హత పొందారు. అయితే, వీరంతా ఫిజికల్ టెస్టుల కోసం ఎదురు చూస్తున్నారు. తాజాగా ఏపీ ప్రభుత్వం నిర్ణయంతో వారంతా ఆనందం వ్యక్తం చేస్తున్నారు. రాత పరీక్షలో అర్హత పొందిన వారికి ఈనెల 30 నుంచి ఫిబ్రవరి 1వ తేదీ వరకు ఫిజికల్ టెస్టులు నిర్వహించనున్నట్లు రవి ప్రకాశ్ పేర్కొన్నారు. అర్హత పొందిన అభ్యర్థుల్లో ఫిజికల్ టెస్టు కు హాజరయ్యే వారు ఈనెల 18వ తేదీ మధ్యాహ్నం 3గంటల నుంచి 29వ తేదీ మధ్యాహ్నం 3గంటల వరకు సంబంధిత వెబ్ సైట్ నుంచి కాల్ లెటర్లు డౌన్ లోడ్ చేసుకోవాలని సూచించారు. 2022లో వైసీపీ ప్రభుత్వం హయాంలో కానిస్టేబుల్ ఉద్యోగాల భర్తీ కోసం 6,100 కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ అయింది. 2023 జనవరి 22న ప్రాథమిక పరీక్ష నిర్వహించింది. ఈ పరీక్షకు 4,59,182 మంది హాజరయ్యారు. వీరిలో 95,208 మంది అర్హత సాధించారు. వీరిలో 77,876 మంది పురుషులు కాగా.. 17,322 మంది మహిళలు ఉన్నారు. వీరందరికీ వెంటనే రెండో దశలో దేహదారుఢ్య, శారీరక సామర్థ్య (పీఎంటీ, పీఈటీ) పరీక్షలు నిర్వహించాల్సి ఉంది. కానీ, గతేడాది మార్చి 13 నుంచి 20వ తేదీ వరకు నిర్వహిస్తామని మొదట షెడ్యూల్ విడుదల చేసి హాల్ టికెట్లు జారీ చేశారు.

## రాష్ట్రంలో రక్తహీనతను నియంత్రించడానికి పూర్తి స్థాయిలో చర్యలు

### - మంత్రి సత్యకుమార్ యాదవ్

**విజయవాడ,డిసెంబరు 13,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో రక్తహీనతను నియంత్రించడానికి పూర్తి స్థాయిలో చర్యలు తీసుకున్నట్లు ఏపీ వైద్య ఆరోగ్యశాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు.ఆయన కార్యాలయం నుంచి మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో భారతదేశంలో 52.2 మంది గర్భిణీ స్త్రీలు రక్త హీనతతో బాధపడుతున్నారన్నారు. ఆంధ్ర ప్రదేశ్‌లో ఈశాతం 33.4కు తగ్గింది.కేరళలో ఈ శాతం 31.4 గా ఉందన్నారు.క్షయ వ్యాధిని నియంత్రించేందుకు చర్యలు తీసుకుంటు న్నామన్నారు. భారతదేశంలో ప్రతి లక్ష జనాభాకు 210 మంది క్షయతో బాధపడు తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఈ రేటు 174కి తగ్గింది.కేరళలో ఈ రేటు 68కి తగ్గిందన్నారు...క్యాన్సర్ విషయంలోను పలు నివారణ చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఏటా 70,000 కంటే ఎక్కువ కొత్త క్యాన్సర్ కేసులు నమోదవు తున్నాయి.40,000 మంది మరణిస్తున్నారు. నివారణ చర్యలు ముమ్మరం చేసామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యాధుల నివారణ కోసం రూ. 45 000 విలువ చేసే టెనెక్టెప్లాస్ వంటి ప్రాణ రక్షకాలను ఉచితంగా అందుబాటులో వుంచడం వంటి నివారణ చర్యలపై దృష్టి సారిస్తోంది. ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డులను అభియాన్‌కు అనుసంధానించడంలో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే అగ్రగామిగా నిలిచింది .డిజిటల్ ఆరోగ్యం విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసు కుంటున్నామన్నారు.

## తిరుమలలో నిండుగా జలాశయాలు

### - గోగర్భం, పాపవినాశనం డ్యామ్ గేట్లు ఎత్తివేత

**తిరుమల, డిసెంబర్ 13, ప్రభాతవార్త ప్రతినిధి :** శేషాచలంకొండల నడుమ వెలసిన సప్తగిరులపై నెలవైన ప్రధాన జలాశయాలకు జలకళ సంతరించుకుంది. వరుసగా కురుస్తున్న భారీ వర్షాలకు గోగర్భం, పాపవినాశనమ్, ఆకాశగంగ, కుమారధార, పసుపుధార జలాశయాలు పూర్తిగా నీటితో నిండిపోయాయి. అన్నీ జలాశయాలు పొంగి పొర్లుతున్నాయి. ఇప్పటికే నీటిసామర్థ్యం పూర్తిగా నిండిపోయి ప్రవహిస్తుండటంతో అత్యవసరంగా గురువారం ఉదయం గోగర్భం,పాపవినాశనమ్ డ్యామ్ గేట్లు తెరిచారు. కొన్ని లక్షలగ్యాలన్ల నీటిని దిగువప్రాంతాలకు విడుదల చేశారు. ఇప్పటికే గత వారంక్రిందట ఫెంగల్ తుఫాన్‌తో కురిసిన భారీ వర్షాలకు పూర్తిస్థాయిలో జలాశయాలకు నీరు చేరగా మళ్ళీ మూడురోజులు కురిసిన కుండపోత వానలకు అన్నీ డ్యామ్‌లు పొంగి పొర్లుతున్నాయి. ఇప్పటికే ఉన్న నీరు 365రోజులకు సరిపడేలా చేరింది. తిరుమలలోని ఐదు జలాశయాలైన గోగర్భమ్‌డ్యామ్ 2,894 అడుగులు కాగా నీటి నిల్వసామర్థ్యం 2,833లక్షల గ్యాలన్ల నీరు. ప్రస్తుతం పూర్తిస్థాయిలో నీరునిల్వఉంది. పొంగిపొర్లుతున్నాయి. పాపవినాశనమ్ డ్యామ్ పూర్తిస్థాయి 697మీటర్లు కాగా నీటినిల్వసామర్థ్యం 5,20లక్షల గ్యాలన్లు. శుక్రవారం సాయంత్రానికి నిండిపోయి పొంగిపొర్లుతోంది. ఆకాశగంగ డ్యామ్ పూర్తిస్థాయి 865మీటర్లు కాగా నీటినిల్వసామర్థ్యం 685లక్షల గ్యాలన్లు, కుమారధార ప్రాజెక్టు 898.15మీటర్లు పూర్తిస్థాయి లోతుకాగా నీటినిల్వసామర్థ్యం 4,258.98లక్షల గ్యాలన్లు ఇదీ కూడా పూర్తిగా నిండి పొంగిపొర్లుతోంది. పసుపుధార ప్రాజెక్టు 898.15మీటర్లు కాగా నీటినిల్వసామర్థ్యం 1,287.51లక్షల గ్యాలన్లు.శుక్రవారం సాయంత్రానికి 1,267.48లక్షల గ్యాలన్లు నీరు నిల్వఉంది.



## అవగాహనతో పరిశ్రమల్లో భద్రత

### -సిఐఐ సమావేశంలో పారిశ్రామికవేత్తలు

**తిరుపతి, డిసెంబర్ 13ప్రభాతవార్తప్రతినిధి:** పరిశుభ్రమైన వాతావరణంలో కొన్ని మెళకువలు పాటిస్తూ పరిశ్రమల్లో పనిచేస్తే భద్రత ఉంటుందని సిఐఐ ప్రతినిధులు తెలిపారు. ముఖ్యంగా రసాయనాల తయారీ, రసాయనాలతో కూడిన ఉత్పత్తులు తయారుచేసే ఫ్యాక్టరీల్లో ఉద్యోగులు, సిబ్బంది జాగ్రత్తలతో పనిచేసుకోవాలని సూచించారు. కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ(సిఐఐ) ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో కార్మికుల భద్రత, పనిచేసే విధానంపై మెళకువలను తిరుపతిలో రెండవవిడత అవగాహన సమావేశం నిర్వహించారు. శుక్రవారం తిరుపతిలో జరిగిన ఈ సమావేశంలో పుష్పిత్‌స్టీల్స్ లిమిటెడ్ అధ్యక్షుడు (ఆపరేషన్స్)హరీష్‌చంద్ర పట్నాయక్, చెన్నైకి చెందిన ఫ్లావర్ ప్రాగ్రన్స్ కార్పొరేట్ సంస్థ ఇహెచ్‌ఎస్ మేనేజర్ ఎం.ఓంకార్ విద్యుత్ పరికరాల వినియోగం సమయంలో, అగర బత్తీలు, సువాసనలు ఫర్‌ఫ్యూమ్స్ తయారీ ఫ్యాక్టరీల్లో కార్మికులు అప్రమత్తంగా ఉండాలన్నారు.

## కృష్ణా జిల్లాలో ఆరోగ్య సంస్థలు, నేషనల్ హెల్త్ మిషన్ కింద ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులకు ఆహ్వానం

**విజయవాడ,డిసెంబరు 13,ప్రభాతవార్తప్రతినిధి:** కృష్ణా జిల్లాలోని వైద్య, ఆరోగ కార్యాలయంలో జిల్లా ఆరోగ్య సంస్థలు, నేషనల్ హెల్త్ మిషన్ కింద ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. దరఖాస్తు చేసేందుకు జిల్లా ఆరోగ్య సంస్థ పోస్టులకు డిసెంబర్ 16న, ఎన్‌హెచ్‌ఎం పోస్టులకు డిసెంబర్ 17న ఆఖరు తేదీగా నిర్ణయించారు. జిల్లా వైద్య, ఆరోగ, కుటుంబ సంక్షేమ కార్యాలయంలో ఖాళీగా ఉన్న 27 ఉద్యోగాలకు.. అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. ఈ పోస్టులను కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ పద్దతిలో భర్తీ చేస్తున్నారు. మొత్తం 27 పోస్టులను భర్తీ చేస్తున్నారు. జిల్లా ఆరోగ్య సంస్థల్లో 18 పోస్టులు, ఎన్‌హెచ్‌ఎం 9 పోస్టులు భర్తీ చేస్తున్నారు. జిల్లా ఆరోగ్య సంస్థల్లోని 18 పోస్టుల్లో ల్యాబ్ టెక్నిషియన్ గ్రేడ్॥ 4 పోస్టులు (కాంట్రాక్ట్), మహిళా నర్సింగ్ ఆర్డర్లీ 8 పోస్టులు (ఔట్ సోర్సింగ్), శానిటరీ అటెండెంట్ కమ్ వాచ్‌మెన్ 6 పోస్టులు (ఔట్ సోర్సింగ్) భర్తీ చేస్తున్నారు. ఎన్‌హెచ్‌ఎం కింద ఫిజిషియన్ అండ్ మెడికల్ ఆఫీసర్ 1 పోస్టు (ఫిజిషియన్ లేకపోతే మెడికల్ ఆఫీసర్‌ను భర్తీ చేస్తారు), స్టాఫ్ నర్స్ 5 పోస్టులు, డీఈఐసీ మేనేజర్ 2 పోస్టులు, ఆడియోలజీస్టు అండ్ స్పీచ్ లాంగ్వేజ్ పెథాలజిస్టు 1 పోస్టును భర్తీ చేస్తున్నారు. ఈ పోస్టులన్నీ కాంట్రాంక్ట్ పద్దతిలో భర్తీ చేస్తారు.జిల్లా ఆరోగ్య సంస్థల్లో పోస్టులకు ల్యాబ్ టెక్నిషియన్ గ్రేడ్॥ రూ.32,670, మహిళా నర్సింగ్ ఆర్డర్లీ రూ.15,000, శానిటరీ అటెండెంట్ కమ్ వాచ్‌మెన్ రూ.15,000 ఉంటుంది.

ఎన్‌హెచ్‌ఎం పోస్టులకు ఫిజిషియన్ అండ్ మెడికల్ ఆఫీసర్ రూ.1,10,000 (ఫిజిషియన్), రూ.61,960 (మెడికల్ ఆఫీసర్), స్టాఫ్ నర్స్ రూ.27,675, డీఈఐసీ మేనేజర్ 36,465, ఆడియోలజీస్టు అండ్ స్పీచ్ లాంగ్వేజ్ పెథాలజిస్టు రూ.30,000 ఉంటుంది.

## ఉమ్మడి అనంతపురం జిల్లాలో వైఎస్సార్సీ నిరసన

### అనంతపురం, పుట్టపర్తిలో భారీగా తరలివచ్చిన వైసిపి శ్రేణులు



**అనంతపురం, డిసెంబర్ 13, (ప్రభాతవార్త బ్యూరో)** రైతు సమస్యలపై వైసిపి రాష్ట్రవ్యాప్తంగా శుక్రవారం నిరసన కార్యక్రమాల పిలుపుమేరకు ఉమ్మడి అనంతపురం జిల్లాలోని అనంతపురం, పుట్టపర్తిలో గ్రాండ్ సక్సెస్ అయ్యాయి. భారీ ఎత్తున వైసీపీ శ్రేణులు తరలివచ్చారు. పలు నియోజకవర్గాల నుంచి వైసిపి నాయకులు, క్రియాశీల కార్యకర్తలు, రైతులు స్వచ్ఛందంగా తరలివచ్చారు. కార్యకర్తల్లో ఉత్సాహం చూసి నియోజకవర్గ నేతలు తబ్బిబ్బి అయిపోయారు. ధర్మవరం వైసీపీ సమన్వయకర్త కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి, లాంటి ఒకరు ఇద్దరు మినహా రెండు జిల్లాల్లోని అన్ని నియోజకవర్గాల సమన్వయకర్తలు హాజరు కావడం విశేషం. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధరలు కల్పించాలి. పెట్టుబడి సాయం అందించాలి. రైతు భరోసా కేంద్రాల ద్వారానే రైతులు పంటను కొనాలి తదితర డిమాండ్లతో వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపు మేరకు ఆ పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో అన్నదాతలకు అండగా వైఎస్ఆర్‌సీపీ నినాదంతో శుక్రవారం అనంతపురం నగరంలో భారీ నిర్వహించారు. ముందుగా జెడ్పీ ఎదురుగా ఉన్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్, డాక్టర్ వైఎస్ఆర్ విగ్రహాలకు పూలమాల వేసి నివాళి అర్పించారు. అక్కడి నుంచి ర్యాలీ ప్రారంభించి సప్తగిరి సర్కిల్, సూర్య నగర్ రోడ్డు, సంగమేష్ సర్కిల్ మీదుగా కలెక్టరేట్ వరకు కొనసాగించారు. జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, నియోజకవర్గాల సమన్వయకర్తలు విశ్వేశ్వరరెడ్డి, తలారి రంగయ్య, మెట్టు గోవిందరెడ్డి, కేతిరెడ్డి పెద్దారెడ్డి, వీరాంజనేయులు, ఎమ్మెల్సీలు శివరామిరెడ్డి, మంగమ్మ, జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ, మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్, మేయర్ వసీం, గుంతకల్లు మున్సిపల్ ఛైర్మన్ నైబుతిరెడ్డి,ఇతర వైసీపీ నేతలు ఉమామహేశ్వర్ నాయుడు, చాకలి రంగన్న, వెన్నపూస రవీంద్రారెడ్డి, వీరాంజనేయులు, నార్పల సత్యనారాయణ రెడ్డి, కోవటం విజయభాస్కర్ రెడ్డి, వెంకట్ రెడ్డిపల్లి పుల్లారెడ్డి,ఇతర ప్రజాప్రతినిధులు పార్టీ శ్రేణులతో కలిసి ర్యాలీగా వచ్చారు. కలెక్టరేట్ వద్ద నేతలు ప్రసంగించాక జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణ్ శర్మకు వినతిపత్రం అందజేశారు. అదేవిధంగా శ్రీ సత్య సాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో శుక్రవారం వైసీపీ జిల్లా అధ్యక్షురాలు , మాజీమంత్రి ఉషశ్రీ చరన్ ఆధ్వర్యంలో రైతు సమస్యలపై నిర్వహించిన ర్యాలీ లో వైసీపీ శ్రేణులు భారీ ఎత్తున పాల్గొన్నారు. వరిగడ్డి, కంది చెట్లు, మిరప చెట్లు తదితర వాటిని చేతుల్లో పట్టుకొని గిట్టుబాటు ధర కలిగించాలని ఉషశ్రీ , తదితర నేతలు నినదించడం విశేషం. శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తిలో రైతుల కోసం వరినాట్లను చేటపట్టి కాడెద్దులపై కలెక్టరేట్ కు వైసీపీ నేతలు వెళ్లారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్యసాయి జిల్లా వైసీపీ అధ్యక్షురాలు కే.వి.ఉషాశ్రీచరణ్ , రాప్తాడు నియోజకవర్గం సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి ,పుట్టపర్తి నియోజకవర్గం సమన్వయకర్త దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి, హిందూపురం నియోజకవర్గం సమన్వ యకర్త దీపిక ,కదిరి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వజ్రాభాస్కర్ రెడ్డి ,రాష్ట్ర మాజీ వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ వాల్మీకి సంఘం అధ్యక్షులు పొగాకు రామచంద్ర రాష్ట్ర దినిది సభ్యులు పూల శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల సమాచారం

## రేపు కొండపై కార్తీకదీపం

### - పౌర్ణమి గరుడసేవ రద్దు



**తిరుమల,డిసెంబర్ 13ప్రభాత వార్తప్రతినిధి:** పవిత్రమైన పౌర్ణమి ఘడియల్లో కలియుగ వైకుంఠ వాసుడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో 15వతేదీ (రేపు)ఆదివారం సాయంత్రం కార్తీకదీపోత్సవాలు వెలిగిస్తారు. ప్రతి ఏటా కార్తీకదీపాలను శ్రీవారి ఆలయంలో ఆగమోక్తంగా వేడుకగా జరిపిస్తారు. సాయంత్రం నిత్యకైంకర్యాలు ముగిసిన తరువాత ఆలయంలో నేతిదీపాల వత్తులతో ఆలయ అర్చకులు,అధికారులు శాస్త్రోక్తంగా ఛత్రచామర ,మంగళ వాయిద్యాల నడుమ ఈ నేతిదీపాలు వెలిగిస్తారు. తొలుత ఆలయంలోపల సన్నిధి నుండి బంగారువాకిలిలోపల కులశేఖరపడి, రాములవారిమేడ, ద్వారపాలకులు, బంగారువాకిలి, వెండివాకిలి, యోగనరసింహస్వామి ఆలయం, వరదరాజస్వామి సన్నిధి, ధ్వజస్తంభం, మహద్వారం, రంగనాయకుల మండపం, అఖిలాండం, బేడి ఆంజనేయస్వామి ఆలయం, పుష్కరిణి పరిసరాల్లో నేతి దీపాలు వెలిగిస్తారు. అనంతరం ఆలయంలోపల స్వామివారికి విశేష పూజలు, హారతి ఇస్తారు. ఈ సందర్భంగా ఆదివారం సాయంత్రం సహస్రదీపాలంకార సేవ రద్దయ్యింది. గరుడసేవ కూడా రద్దుచేశారు.

## మొదటిఘాట్‌లో అక్కగార్లకు కార్తీకపూజలు



**తిరుమల,డిసెంబర్ 13ప్రభాత వార్తప్రతినిధి:** పుణ్యక్షేత్రం తిరుమల కొండపై నుండి తిరుపతికి దిగే మొదటిఘాట్‌లో అవ్వాచారికోన ప్రాంతం లో కొలువైన అక్కగార్లకు శుక్రవారం ఉదయం కార్తీకమాస పూజలు నిర్వహించారు. కనుమరహదారిలో రోడ్డుకు ఆనుకునే ఉన్న ఏడుగురు అక్కగార్లకు టిటిడి రవాణా విభాగం ఆద్వర్యంలో ప్రతి ఏటా కార్తీకమాస సారె సమర్పించడంత, విశేష అభిషేకాలు, పూజలు చేసి అలంకరించడం ఆనవాయితీ. టిటిడి రవాణా విభాగం డ్రైవర్లు, స్థానికులు కలసి ఈ పూజలు అక్కగార్లకు ఘనంగా జరిపిస్తారు. కనుమరోడ్డులో భక్తులు సురక్షితంగా ప్రయాణాలు సాగించాలని, భక్తులను కాపాడాలని వేడుకుంటారు. అక్కగార్లు అనుగ్రహం కలిగి భక్తులు ప్రశాంతంగా సాఫీగా ప్రయాణిస్తారు. ఈ వేడుకల్లో టిటిడి లా అధికారి వరప్రసాదరావు, డిప్యూటీ ఇఒలు రాజేంద్ర, ఆశాజ్యోతి,రవాణా విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్ర అభివృద్ధికి సిఎం చంద్రబాబు అవిశ్రాంత కృషి : ఆర్థిక మంత్రి పయ్యావుల

**విజయవాడ డిసెంబర్ 13 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రతిఒక్కరి భవిష్యత్తు బాగుండాలనే లక్ష్యంతో ఎంతో మేధోమదనంతో స్వర్ణాంధ్ర డాక్యుమెంట్‌ను రూపొందించినట్లు ఏపీ ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు.స్వర్ణాంధ్ర విజన్-2047 డాక్యుమెంట్ రూపకల్పన వెనక సీఎం చంద్రబాబు అవిశ్రాంత కృషి ఉందన్నారు. దేశంలో విజన్ డాక్యుమెంట్‌కు సీఎం చంద్రబాబు శ్రీకారం చుట్టారని విజన్ 2020 ఫలాలు నేడు కళ్ల ముందు కనిపిస్తున్నాయన్నారు. పరిపాలన అంటే పారిశ్రామికవేత్తలను తరిమేసి ప్రజావేదికలు కూల్చటం కాదని ప్రతిఒక్కరూ తెలుసుకోవాలని హితవు పలికారు. విశ్వనగరంగా మారిన హైదరాబాద్ నాడు విజన్ 2020ఆలోచనల నుంచి పుట్టిందేనని పయ్యావుల గుర్తుచేశారు. అదే విధంగా రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలో నడిపేందుకు సీఎం అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు,


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
పంచాయతీరాజ్ శాఖ
టెండరు నోటీసు
నెం.14/2024-25, తేది: 12.12.2024
పంచాయతీరాజ్ సర్కిల్, గుంటూరు పరిధిలోని నరసరావుపేట నియోజకవర్గములో One Stop Centre భవనము నిర్మాణము చేయు పనికి స్ట్రక్చరల్ డిజైన్లు, సాయిల్ టెస్ట్ మరియు డ్రాయింగ్స్ తయారు చేయుటకు కన్సల్టెన్సీ వారి టెండర్లు కోరడమైనది. పని అంచనా విలువ: 0.60/60.00 లక్షలకు టెండర్లు కోరడమైనది. అప్లికేషన్ స్వీకరించుటకు ఆఖరు తేది: 27.12.2024, మ.3.30 గం.ల వరకు. ఇతర వివరాలను ఈ కార్యాలయములో పొందగలరు.
సం/- పర్యవేక్షక ఇంజనీరు, పంచాయతీరాజ్ సర్కిల్, గుంటూరు
DIPR.No.14869/CL/Advt/1/1/2022-23, తేది: 13.12.2024



భారత ప్రభుత్వము, మినిస్ట్రీ ఆఫ్ ఫైనాన్స్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫైనాన్షియల్ సర్వీసెస్
డెట్స్ రికవరీ ట్రిబ్యునల్
రికవరీ ఆఫీసర్-II కార్యాలయం: 31-31-21, నారాయణ భవనం, సాయిబాబా వీధి, దాబాగార్డెన్స్, విశాఖపట్నం - 530020. ఇ-మెయిల్ ఐడి: ro2.drtvpatnam@gmail.com. ఫోన్: 0891-2957045
ప్రొక్లమేషన్ ఆఫ్ సేల్ - కమ్ - ఇ-వేలం అమ్మకపు నోటీసు
(ఆదాయపన్ను చట్టం 1961 యొక్క రెండవ షెడ్యూలు రూల్ 52(2) చూడుము)
RP/456/2018 in OA/531/2017

(1) కెనరా బ్యాంక్, చంద్రమౌళీ నగర్ బ్రాంచ్, గుంటూరు (ఎఆర్ఎమ్‌బి, విజయవాడ ద్వారా) వర్సెస్ M/s. టచ్ టెక్స్‌టైల్స్ మరియు ఇతరుల మధ్యనున్న ఒ.ఎ. నెం.531/2017 నకు సంబంధించి బ్యాంకులు మరియు ఫైనాన్షియల్ సంస్థలు ఋణబకాయిల వసూలు చట్టం 1993 యొక్క సెక్షన్ 19(22) పరిధిలోని గౌరవనీయ ప్రిసైడింగ్ అధికారి, డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం వారిచే రికవరీ సర్టిఫికెట్ 23.05.2018 తేదిన జారీచేయబడినది & దానిని అమలు పరచు నిమిత్తం క్రింద సంతకందారునికి పంపటమైనది.
(2) రికవరీ సర్టిఫికెట్‌లో సూచించిన రూ.1,03,41,901/- (అక్షరాల ఒక కోటి మూడు లక్షల నలభై ఒక్క వేల తొమ్మిది వందల ఒక్క రూపాయలు) తో తేది. 27.07.2017 నుండి 13.15% చొప్పున నెలవారి తదుపరి వడ్డీ, ఖర్చులు వగైరా ఈ క్రింది సర్టిఫికెట్ డెటార్స్ నుండి వసూలు చేయుటకు ఆర్.పి.నెం.456/2018 నందలి తీర్మానములు అమలుపరచుటకు క్రింది సంతకందారు చర్యలు చేపట్టినారు.
(CD-1) M/s టచ్ టెక్స్‌టైల్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్, ఆఫీస్ చిరునామా: డి.నెం.3-18-41/9, కుందుల రోడ్డు, కృష్ణా నగర్, గుంటూరు.
(CD-2) శ్రీ జి.వి. కృష్ణ వర్మ, తండ్రి: జి. మురళీ వర్మ, ఫ్లాట్ నెం. 413, మై హోమ్ అపార్ట్‌మెంట్స్, నవోదయ కాలనీ, గణపతి కాంప్లెక్స్ ప్రక్కన, గుంటూరు.
(CD-3) శ్రీ కె.జె.ఎ.ఎ.ఆర్. ప్రసాద్, తండ్రి: కన్యానర కస్పరాజు, డి.నెం. 3-33-54, ఎన్‌జిఒ కాలనీ ఏరియా, నరసరావుపేట, గుంటూరు జిల్లా.
(CD-4) శ్రీ చింతమళ్ల పలంకయ్య, తండ్రి: గోపయ్య, డి.నెం. 5093-30, 6/13, బ్రాడీపేట, గుంటూరు జిల్లా.
(3) తేది 06.05.2023 నాటికి బకాయి రూ. 2,97,75,079.00 (తేది 06.05.2023 వరకు వడ్డీ లెక్కించబడినది) - రూ. 34,45,000/- తీసివేయగా (తేది 17.11.2023న జరిపిన ఇ-వేలం అమ్మకం ద్వారా షెడ్యూలు-బి లోని ఐటెం నెం.2 అమ్మకం ద్వారా రాబట్టుకోబడినది) మిగిలిన మొత్తం + భవిష్య వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు పొందుటకు రికవరీ ప్రొసీడింగ్స్ ప్రారంభించడమైనది.
(4) సర్టిఫికెట్ డెటార్స్‌కి చెందిన షెడ్యూలు ఆస్తులు, క్రింద తెలిపిన సర్వీస్ ప్రొవైడర్ ఏర్పరచిన వెబ్‌సైట్ https://www.bankeauctions.com ద్వారా ఆన్‌లైన్ ఇ-వేలం అమ్మకంచే రికవరీ సర్టిఫికెట్ సంతృప్తి మేరకు విక్రయించుటకు నిర్ణయించడమైనది. వేలం తేది, సమయం, బిడ్ ఫామ్ దాఖలు చేయు ఆఖరి తేది, రిజర్వు ధర, బయానా, బిడ్ పెంచు మొత్తం మొ॥నవి ప్రతి ఐటమ్ / షెడ్యూలు దిగువ సూచించడమైనది.

బిడ్లు సమర్పించుటకు చివరి తేది: 22.01.2025, సా॥ 4 గం.ల వరకు వేలం తేది: 24.01.2025

| షెడ్యూలు & ఐటమ్ నెం. | ఆస్తి యొక్క విస్తీర్ణం | రిజర్వు ధర | ధరావత్తు సొమ్ము | బిడ్ పెంపుదల | వేలం సమయం* |
|---|---|---|---|---|---|
| షెడ్యూల్-బి ఐటమ్ నెం.1 | ఎ. 0.55 సెంట్లు (2662 చ॥గ॥) ఖాళీ స్థలం | రూ. 53,35,000/- | రూ. 5,33,500/- | రూ.50,000/- | ఉ॥11.00 - మ॥ 12.00 గం.వరకు |

* ఇ-వేలం సమయం - ఆటో ఎక్స్‌టెన్షన్ పద్ధతిలో ప్రతి సారి 5 నిమిషములు పొడిగించబడుతుంది అనగా ఇ-వేలం సమయం ముగిసేముందు బిడ్ వేసినచో వేలం 5 నిమిషములు పొడిగించబడుతుంది.
(5) సర్వీస్ ప్రొవైడర్ వెబ్‌సైట్ https://www.bankeauctions.com ద్వారా ఆన్‌లైన్ ఇ-వేలం నందు పాల్గొనవలసిందిగా ప్రజలను ఆహ్వానించడమైనది. సర్వీస్ ప్రొవైడర్ వివరములు: మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, సంప్రదించవలసిన వ్యక్తి పేరు: శ్రీ ధరణి కృష్ణ, ఫోన్: 9948182222, ఇ-మెయిల్: andhra@c1india.com
(6) ఆసక్తి గల బిడ్డర్లు / పాల్గొన్నువారు ఇ-వేలం అమ్మకానికి సంబంధించిన నియమ నిబంధనలు, పూర్తి వివరాలు కొరకు వెబ్‌సైట్ https://www.bankeauctions.com ద్వారా పరిశీలించవలసినదిగాను మరియు బిడ్‌ఫారమ్‌లు దాఖలు చేయుటకు మరియు ఇ-వేలం నందు పాల్గొనుటకు అవసరమైన ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, యూజర్ ఐడి, పాస్‌వర్డ్ సహాయం, విధానం, ఆన్‌లైన్ శిక్షణ కొరకు సర్వీస్ ప్రొవైడర్‌ను సంప్రదించవలసినదిగా సలహా సూచించడమైనది.
(7) ఆసక్తి గల బిడ్డర్లు / పాల్గొనువారు ఇ.ఎమ్.డి. సొమ్ము ఆర్.టి.జి.ఎస్. / నెఫ్ట్ / ఫండ్ ట్రాన్స్‌ఫర్ ద్వారా కెనరా బ్యాంక్, ఎఆర్ఎమ్ బ్రాంచ్, విజయవాడ వారి అకౌంట్ నెం. 209272434, IFSC Code:CNRB0006682 వారికి క్రెడిట్ చేయవలెను మరియు బిడ్ ఫారమ్‌లు పైన తెలిపిన టేబుల్ నందు గల ఆఖరితేదీలోగా సమర్పించవలెను మరియు పూర్తిచేసిన బిడ్ ఫారమ్స్‌ను, ఆధార్ కార్డు, పాన్‌కార్డు కాపీ, ఐడి ప్రూఫ్, ప్లాట్ నెంబరు, అడ్రస్ ప్రూఫ్ మరియు ఇఎమ్‌డి డిపాజిట్ ప్రూఫ్ మొదలగునవి దిగువ సంతకందారునికి రిజిష్టర్డు పోస్టు / స్పీడ్ పోస్టు / కొరియర్ ద్వారా 23.01.2025 సాయంత్రం 4 గంటల లోపు అందేటట్లు పంపవలెను. పోస్టల్ ఆలస్యమునకు బాధ్యత వహించబడదు.
(8) వేలంలో పాల్గొనుటకు ఆసక్తిగలవారు వేలం నియమ నిబంధనలు, విచారణలు, షెడ్యూలు ఆస్తి తనిఖీ, షెడ్యూలు ఆస్తి వివరాలు తెలుసుకొనుటకు శ్రీ లీలా మోహన్ బావట్ల, మేనేజర్ (మొబైల్ నెం.8331011695), ఇ-మెయిల్ ఐడి:armvij@canarabank.com వారిని సంప్రదించవలసినదిగా కోరడమైనది. ఔత్సాహిక బిడ్డర్లు బిడ్ సమర్పించేముందు స్వయంగా ఆస్తి ఎన్‌కంబరెన్సు సర్టిఫికెట్‌లు మరియు ఆస్తి టైటిల్ గురించి పరీక్షించుకొని తృప్తి చెంది వేలంలో పాల్గొనవలెను. దిగువ సంతకందారు ధృవీకరించిన విజయవంతమైన బిడ్డర్‌కు ఆస్తి మరియు సంబంధిత టైటిల్ డీడ్ డాక్యుమెంట్లను బ్రాంచ్ హెడ్ గారు అందచేస్తారు.
షెడ్యూలు ఆస్తి వివరములు
షెడ్యూల్ "బి": ఐటమ్ నెం-1: పిడుగురాళ్ల ఎస్ఆర్ఒ, డాక్యుమెంట్ నెం. 2901/2011 తేది. 20.05.2011 ప్రకారం సి.హెచ్. పలంకయ్య పేరునగల ఆస్తి: గుంటూరు జిల్లా, పిడుగురాళ్ల ఎస్ఆర్ఒ పరిధి, నరసరావుపేట, పిడుగురాళ్ల పంచాయితీ మరియు గ్రామం, డి.నెం. 898/1C1, ఎ. 0.75 సెంట్లులో ఎ. 0.55 సెంట్లు విస్తీర్ణం గల భూమి. హద్దులు: తూర్పు: జి. మార్కు భూమి, దక్షిణం: ఎమ్. చంద్రయ్య భూమి, పడమర: డొంక, ఉత్తరం: జి. వెంకటేశ్వర్లు భూమి.
Location Co-ordinates: 16.462922, 79.913519
(నేను స్వయంగా మరియు ఈ ట్రిబ్యునల్ ముద్రికతో విశాఖపట్నం వద్ద తేది.02-12-2024 న జారీచేయడమైనది)
సం/- బి.ఎన్.ఎస్.వి.ఎస్.కె. బంగార్రాజు, రికవరీ ఆఫీసర్-II

వార్త

ప్రతి ఒక్కరికీ తనని గురించి బహుకొద్దిగా మాత్రమే తెలుస్తుంది. మనిషికి తనని తాను తెలుసుకోవడం చాలా కష్టమైన పని.

-సిసిరో

# 'జమిలి'కి మరో ముందడుగు

ఏ మైతేనేం 'జమిలి' ఎన్నికల కోసం ఎన్డీఏ కూటమి సర్కారు ముందుకెళ్లేందుకు నిర్ణయించుకుంది. గత లోక్‌సభ ఎన్నికల మేనిఫెస్టోలోనే బిజెపి 'జమిలి' ఎన్నికపై ప్రస్తావన తెచ్చింది. ఇప్పుడు సానుకూల పరిస్థితులొచ్చాక దూకుడు ప్రదర్శిస్తోంది. దేశంలో ఎన్నికల సమూల మార్పుల కోసం చేపట్టిన సంస్కరణలని మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఈ అంశంపై నివేదికను సమర్పిస్తూ అన్న మాటలివి. ఐతే జమిలిని ఆమోదించే ప్రక్రియలో అసలు సిసలైన మరో అంకం ఇప్పుడు మొదలైంది. ఇటీవల కాలంలో ఓటమి చవిచూసిన రాజకీయ పార్టీల్లో చాలాపార్టీలు జమిలి ఎన్ని కలపై ఆశలు పెట్టుకున్నాయి. 'ఈసారి మేమే' అనే ధోరణి లో అంతర్గత సమావేశాల్లో బహిరంగంగానే చెప్పుకుం టున్నారు. 'జమిలి' ఎన్నికలు త్వరలోనే వచ్చేస్తాయన్న భావనలో వారున్నందున, అధికారం లేకుండా ఖాళీగా ఉన్నందున అలా అనుకోవడంసహజం. కాని ఇప్పుడు రాజకీయాల్లో చక్రం తిప్పుతున్న ఏపార్టీ కూడా ఉన్న ట్టుండి మరో అగ్నిపరీక్షకు సిద్ధమవ్వాలని కోరుకోవడం లేదు. ఆ తంతంగంలో ఎన్ని ఆటంకాలు, మరెన్ని అవరోధాలు ఏర్పడతాయో అవన్నీ ఇప్పుడు చెప్పగలిగేవి కాదు. ఈ విధానాన్ని ప్రవేశపెట్టేందుకు, బిల్లు ముసాయిదాను కేంద్ర కేబినెట్ ఆమోదించింది. దీంతో లోక్‌సభ, అసెంబ్లీలు, స్థానిక సంస్థలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించేందుకు వీలైన రాజ్యాంగ సవరణ బిల్లును శీతాకాల సమావేశాల్లో ప్రవేశపెట్టేందుకు అన్ని అడ్డంకులు తొలిగాయి. ఎన్డీయే ప్రభుత్వం 'వన్ నేషన్-వన్ ఎలక్షన్' పార్లమెంటులో ప్రవేశపెట్టే ముందు జెపిసికి అప్పగించే సంప్రదాయాన్ని పాటించే అవకాశం కన్పడ్తోంది. ప్రస్తుతం పార్లమెంటులో ఎన్డీయేకు 545 స్థానాలుండగా 2/3 మెజారిటీ అంటే 364 సభ్యుల బలం. కానీ అంతలేవు అందుకే జెపిసి యోచన చేస్తున్నారు. ఇదంతా కాలయాపన ప్రక్రియల లాగానే కన్పిస్తోంది. 'జమిలి' బిల్లు తతంగంలో ఆరు రాజ్యాంగ సవరణలు తప్పని ప్రతి సవరణ ఆమోదించబడాలంటే మూడింట రెండువంతులు మెజారిటీ అవసరం. వాటి విషయంలో రాజకీయ పార్టీల ఆలోచనలు ఎటువైపు మొగ్గుతాయన్నది కాలగమనంలోనే తెలుస్తుంది. లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీలు ఎన్నికలు ఏక కాలంలో నిర్వహించాలంటే రాజ్యాంగంలోని 83,172 ఆర్టికల్స్‌ను సవరించాల్సి ఉంటుంది. ఆర్టికల్స్ 85, 174, 356 లలో కూలంకషంగా చర్చించాలంటే ప్రస్తుత చట్టసభల పదవీకాలాన్ని కుదించడం, వేరే విధంగా మార్పు చేయాలనుకోవడం వంటి అంశాలకు సంబంధించినవి. ఇన్నాళ్లూ రాజ్యసభలో బలం కోసమే ఎన్డీయే ప్రభుత్వ ఈ సవరణల జోలికి పోలేదు. ఇప్పుడు కూడా కొన్ని రాష్ట్రాలు ఈ బిల్లును ఆమోదించేందుకు ముందుకు రాకపోవచ్చు. నిన్నమొన్నటి జార్ఖండ్, మహారాష్ట్ర ఎన్నికల్లో చెరొకటి గెలుపొందాకనే 'జమిలి' కోసం ముంద డుగు వేసే ఆలోచన ఫలవంతమయ్యింది. దాదాపు ఈ అంశంపై లోతుగా అధ్యయనాలన్నీ పూర్తయినట్లే. తరచు ఎన్నికలు రావడం, ఆయా ప్రాంతాల అభివృద్ధి పనుల్లో కుంటుపడడం, ఆర్థికంగా ప్రభుత్వం మీద భారం పడడం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకున్న తర్వాతనే ఈ ఆలోచన చేసినట్లు బిజెపి ఏనాడో చెప్పింది. ఇక కోవింద కమిటీకి 47 రాజకీయ పార్టీలలో 32 రాజకీయ పార్టీలు మాత్రమే ఈ విధానాన్ని సమర్థించాయి. కాగా కొన్ని అంశాల్లో లోక్‌సభ, అసెంబ్లీ పదవీకాలం అయిదేళ్లు పూర్తిగా నిలబడలేనప్పుడు ఆయా ప్రభుత్వాలను రద్దు చేసినప్పుడు ఎలాంటి చర్యను తీసుకోవాలనే విషయంలో ఇంకా ఓ నిర్ధారణ లేదు. స్పష్టతకు రాలేదు. సభలో చర్చించినప్పుడే వాటిపై ఓ క్లారిటీ వస్తుంది. అన్ని న్యాయ సాంకేతిక అంశాలు ప్రభుత్వ సరళిలో యోచించినప్పటికీ, చర్చలో పాల్గొన్న సభ్యులు చెప్పిన సూచనలు ఎలా ఉంటాయో వేచి చూడాలి. ఏది ఏమైనా 'జమిలి' ఎన్నికల ప్రక్రియ మొదలయ్యేసరికి ఎంతకాలం పడ్తుందో ఇప్పటికిప్పుడు తేలుతుందని అధికారంలో ఉన్న పార్టీలు ఏవీ భావించడం లేదనే చెప్పాలి. 'జమిలి' ప్రతిపాదనను వ్యతిరేకించే పార్టీలలో కాంగ్రెస్, ఎంఐఎం పార్టీలు ప్రధానంగా ఉన్నాయి. కాగా తాజాగా 'జెపిసి' ద్వారా ఏకాభిప్రాయ సాధన ద్వారా త్వరలో ఎన్నికల కోసం ఎదురుచూసే పార్టీల మద్దతును కూడకట్టే ప్రయత్నం చేయవచ్చునని కేంద్రం అభిలషిస్తోంది. 'జమిలి'కి ఒకడుగు ముందుకు పడినా రెండడుగులు వెనక్కి లాగే అవకాశాలు లేకపోలేదు. వీటన్నిటినీ అధిగమించడానికి పరిస్థితులు సానుకూలంగా ఉన్నా ఆమోదం ప్రక్రియకు ఎంతకాలం పడుతుందో చెప్పే పరిస్థితిలేదు. ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ పార్టీ దీని విషయంలో పూర్తిస్థాయిలో వ్యతిరేకించేందుకు సర్వశక్తులు ఒడ్డేపరిస్థితి కనపడుతోంది. ఈలోగా జనాభా గణన కార్యక్రమం పూర్తవ్వాల్సి ఉంది. అది పూర్తయితే అసెంబ్లీ, లోక్‌సభ స్థానాల పరిధులు మార్చే ప్రక్రియ ఉంటుంది. ఇవన్నీ జరిగితే రాష్ట్రాల వారీ లోక్‌సభ సీట్లు ఖరారు, వాటి పరిధులుమార్పు. 'జమిలి' కి సగంకన్నా ఎక్కువ రాష్ట్రాల ఆమోదం లేకుండా ముందుకు సాగదు. అవసరముంటుంది. ఏకకాలపు ఎన్నికల వలన పారదర్శకత పెరుగుతుందని, సుపరి పాలన, ఆర్థిక వనరుల ఆదా తగ్గించుకోవచ్చునన్న ఏకైక లక్ష్యంతో కేంద్రం ముందుకు కదులుతున్నందున అదే జరిగితే ఈ విధానానికి పూర్తి ఆమోదం లభించినట్లే, ఇదిలా ఉండగా ఈ వ్యవస్థ అమల్లోకి వస్తే జిడిపికి 1 నుంచి 1.5 శాతం వృద్ధి కన్పిస్తుందని ఆర్థిక నిపుణులు అంచనా వేసారని కూడా నివేదికలో పేర్కొన్నారు. ఏదిఏమైనా జమిలి ఎన్నికలకు మరో ముందడుగు పడినట్లే.

దిగజారడం ప్రారంభించనేకూడదు. ఒక్కసారి దిగజారితే ఇక దానికంతే ఉండదు.



హెచ్. లాంగ్‌ఫెలో

పుస్తకం విలువ దాని ఖరీదుతో వెలకట్టకండి. ఆ పుస్తకం ఇచ్చే అపార విజ్ఞానంతో వెలకట్టండి.



ఆస్కార్ వైల్డ్

## ప్రజావాక్కు



### ఇలా అయితే జనం మెచ్చరు!

జనం మెచ్చేలా మనంనచ్చేలా పాలన అని ముఖ్యమంత్రి గారు అంటున్నారు!ప్రజలు కేవలం ఏవో కొన్ని సంక్షేమ పథకాల అమలుతో, రోడ్లపై గుంతలు పూడ్చటంతోనో మెచ్చుకుంటారనుకుంటే భంగపాటు తప్పదు.గత పాలకులు కూడాఅలాగే భ్రమల్లో ఉండి మట్టికరిచారు. పనికి మాలిన వాళ్లకి, క్రిమినల్ కేసులు ఉన్న వారికి, పక్క రాష్ట్రాలవారికి ఏనాడు ప్రజలకు పైసా సహాయం చేయని వారికికండువాలు కప్పిపదవులు కట్టబెడుతుంటే ప్రజలు, పార్టీ కార్యకర్తలు కూడా మెచ్చరు. ప్రజలు ఈ తప్పుడు విధానాలుపట్టించుకోరు అనుకోవడంఆత్మవంచన! 2019 ఎన్నికల్లో ఓటమితర్వాత కూడా ముఖ్యమంత్రి వ్యవహార శైలిలో ఏ మాత్రం మార్పు రాలేదని పార్టీ కార్యకర్తలు వాపోతున్న మాటనిజం.ముఖ్యమంత్రిలోమార్పు ఆశించడం అత్యాశే అన్న నిర్ణయానికి కార్యకర్తలు వచ్చేశారు.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణా జిల్లా.

### మొబైల్స్‌పై పరిమితి విధించాలి

రాష్ట్రంలో ప్రభుత్వ కార్యాలయాల్లో విద్యాసంస్థల్లో మొబైల్ ఫోన్ల వినియోగం పరిమితిపై ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకోవాలి.కొంతమంది గంటలతరబడి మొబైల్స్ ఉపయోగిస్తున్నారు. వీటివల్ల విద్యాసంస్థల్లో విద్యార్థులకు ప్రభుత్వ కార్యాలయాల్లో పనుల నిమిత్తం వచ్చే సాధారణ పౌరులకు పనులుకాకుండా అసౌకర్యంగాఉంటుంది.కావున మొబైల్స్ పై పూర్తి స్థాయిలో నిషేధంకానున్న పరిమితిసమయంపై ప్రభుత్వంనిర్ణయం తీసుకోవాలి.పరిమితి విధిస్తే ఉద్యోగులు వారి పనిపై పూర్తి స్థాయిలో దృష్టి సారించే అవకాశం ఉంటుంది.

-రావుల రామ్మోహన్ రెడ్డి, హైదరాబాద్

### మంట గలుస్తున్న మానవత్వం

ఇటీవలికాలంలో సమాజంలో అనేకరకాలనేరాలు జరుగుతున్నాయి. వాటిల్లో హత్యలు ఆత్మహత్యలు ఎక్కువగా ఉన్నాయి.క్షణికావేశంలో కొందరు ఉన్మాదంతో అనుమానంతో అప్పులతో నేరాలకు పాల్పడుతున్నారు. అనవసర ఆడంబరాలు అత్యాశకుపోయి డబ్బు పోగొట్టుకున్నవారు. షేర్లు చిటీలలో వ్యాపారంలో నష్టాలు వచ్చి ఇంకొందరు, అసువులుతీసుకుంటున్నారు.చిన్నపిల్లలువృద్ధులను కూడా చూడకుండా హత్యలకు పాల్పడుతున్నారు.అలాగే అస్తుల కోసంతల్లిదండ్రులనుతోబుట్టువులను హతమరుస్తున్నారు.

-శ్రేష్ఠ శేషగిరి, సికింద్రాబాద్

### కఠిన చట్టాలు అవసరం

పేదదేశాల్లో కూడా ప్రస్తుతంఇంటర్నెట్ కారుచౌకగా లభిస్తుంది. ఇంటర్నెట్ వినియోగం పెరుగుతున్న కొద్దీ సోషల్ మీడియా ప్రభావం మరింతగా పెరుగుతూ వస్తుంది. సామాజిక మాధ్యమాల బారినపడి మైనర్లు కూడా తీవ్ర ఆకృత్యాలకు పాల్పడుతుండడం మనం నిత్యం చూస్తూనే ఉన్నాం. 16 ఏళ్లలోపు మైనర్లకు సోషల్‌మీడియా ప్లాట్‌ఫామ్‌లు అందుబాటులో లేకుండాఆస్ట్రేలియా తాజాగాచట్టం అమల్లోకితెస్తుంది. మన దేశంలో ఐటీ చట్టం అమలు అంత ప్రభావశీలంగాలేదు. మన ప్రభుత్వాలు ఈదిశగా కఠినమైన చట్టాలు చేయాల్సి న అవసరం ఉంది.

-ఎం.ముత్యంరెడ్డి, అందె, సిద్దిపేట జిల్లా

### అడుగంటుతున్న ప్రజాస్వామ్య విలువలు

అదానీపై వచ్చిన ఆరోపణల మీద విపక్షాలు మాట్లాడేందుకు అనుమతించని కారణంగా రాజ్యసభ ఛైర్మన్ ఉప రాష్ట్రపతి అయినజగదీప్ ధన్‌ఖడ్‌పై ఇండియాకూటమి తరపున కాంగ్రెస్ నేతలు జైరాంరమేష్, నసీర్ హుస్సే న్ లు నోటీసులు ఇచ్చారు. సంతకం కేవలం అరవైమంది మాత్రమే చేసారు. మరి కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఛైర్‌పర్స న్ సోనియా గాంధీ,ఇంకా చాలామంది సంతకాలు చేయలేదెందుకో. ఈఅవిశ్వాసం ఎలాగూ వీగిపోతుందని తెలిసే చేయలేదా? మరెందుకీ తీర్మానం? ఏమయినా స్వతంత్ర భారత దేశ చరిత్రలో ఇదొక చెరగని అధ్యాయంగా మిగిలిపోతుంది. ప్రజాస్వామ్య విలువలు నానాటికి అడుగంటి పోతున్నాయనటంలో సందేహం లేదు. భవిష్యత్ ఎలా ఉండబోతోందో.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

### ప్రభుత్వ పాఠశాలల తీరు మారాలి

ప్రభుత్వాలు విద్యారంగం అభివృద్ధి కోసం వందల కోట్లు ఏటా ఖర్చు చేస్తున్నాయి. అయినాప్రభుత్వ బడులలో ఎప్పటిలాగానే అనేకసమస్యలు తిష్టవేసుకొని కూర్చున్నాయి. ప్రభుత్వ పాఠశాలలలో సౌకర్యాలను మెరుగుపరిచి ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దుతామన్న విద్యాశాఖ ప్రకటనలు కేవలం నీటి మీద రాతలుగా మారిపోయాయి.పాఠశాలలతీరు ముఖ్యంగా ప్రైవేటు బడుల పద్ధతి మారలేదు. పిల్లలపై పుస్తకాల బరువు తగ్గడం లేదు. తల్లిదండ్రులకు ఫీజుల మోత ఆగడం లేదు. ఈ విద్యా సంవత్స రం నుండిపిల్లల పుస్తకాల బ్యాగుల మోతను తగ్గించాలన్న సుప్రీంకోర్టు ఆదేశాలను తప్పనిసరిగా అమలుచేస్తామని రెండు తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలు ఘనంగా ప్రకటించాయి.

-సి.హెచ్.ప్రతాప్. కోటి వీధి, శ్రీకాకుళం

మనవి — ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# పెరుగుతున్న వేగం తరుగుతున్న భద్రత

**మద్యం వల్ల జరుగుతున్న ఈ అనర్థాలను పాలకులు గుర్తించడం లేదు. గుర్తించినా మహాప్రసాదంగా మారిన మద్యాదాయం ముందు ఈ ప్రాణాలు లెక్కలోకి రావడం లేదు. ఫలితంగా లక్షలాది కుటుంబాలు ఆత్మీయులను కోల్పోయి తల్లడిల్లిపోతున్నాయి. కోట్ల సంఖ్యలో అంగవైకల్యంతో జీవనాధారం కోల్పోయి జీవచ్ఛవాలుగా బతుకు ఈడుస్తున్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కళ్లు తెరవాలి. ఈ మారణహోమాన్ని ఆపాలి. ప్రధానంగా మద్యం సేవించో, లేక అలక్ష్యంతో వాహనాలు నడిపి ఎంతమందిని చంపినా జరిమానా చెల్లిస్తే సరిపోతుందనే భావన పోగొట్టాలి. కొన్ని పాశ్చాత్య దేశాల్లోగా మరణాలకు కారణమైన వాహన చోదకుల జీవితకాలంలో మళ్లీ స్టీరింగ్ పట్టకుండా పటిష్టమైన చట్టానికి రూపకల్పన చేయాలి.**

దామెర్ల సాయిబాబ

వేగం కన్నా ప్రాణం మిన్న రహదారి భద్రతలో ప్రధాన సూత్రమిది. వినడానికి, ప్రచారానికి బాగానే ఉంటుంది. కానీ పట్టించుకునేవారేరీ. ఉరుకుల, పరుగుల యుగంలో ప్రయాణం కాలహరణను తగ్గించేందుకు రహదారులను ఎప్పటికప్పుడు అభివృద్ధి చేస్తూనే ఉన్నారు. గత పదేళ్లలో దేశవ్యాప్తంగా రహదారుల అభివృద్ధికే లక్షలాది కోట్ల రూపాయలు వెచ్చించారు, వెచ్చిస్తూనేఉన్నారు. మరొకపక్క అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో అత్యంత వేగంగా గంటకు నూటయాభై కిలోమీటర్ల నుంచి రెండువందల కిలోమీటర్లు దాటి స్పీడుతో దూసుకువెళ్లే వాహనాలను అందుబాటులోకి తెచ్చారు. వాహన చోదకులు రహదారి నిబంధనలను, భద్రతా చర్యలను గాలికివదిలేస్తున్నారు. మితిమీరిన వేగం రహదారిని దాటేందుకు సరైన మార్గాలు లేకపోవడం, ప్రభుత్వాల అలసత్వం తోడుకావడంతో నిండు ప్రాణాలు రోడ్లకు బలైపోతున్నాయి. వేగనియంత్రణ పర్యవేక్షణ లేకపోవడంతో పాటు మద్యం మత్తులో వాహనాలను నడపడంతో వేలాది మంది అమాయకులు బలైపోతున్నారు. ఒకరుకాదు, ఇద్దరు కాదు వందల వేల సంఖ్యలో రోడ్డు ప్రమాదాల్లో అసువులు బాస్తున్నారు. కట్టుదిట్టమైన చర్యలు చేపట్టామని పాలకులు ఎంతగా చెబుతున్నా ఎన్ని సమీక్షలు జరుపుతున్నా ప్రమాదాలు పెరుగుతున్నాయే తప్ప ఏమాత్రం తగ్గడంలేదు. గత రెండున్నర దశాబ్దాలుగా జరిగిన ప్రమాదాలు బాధితుల వివరాలను పరిశీలిస్తే ఆవేదన కాదు,ఆందోళన కలుగుతుంది. 2020 వరకు రెండు దశాబ్దాల్లో జరిగిన తొంభైఆరు లక్షల అరవైరెండువేల ప్రమాదాల్లో దాదాపు ఇరవైమూడు లక్షల ఇరవైఐదువేల మందికిపైగా మృత్యువాతపడినట్లు అధికారగణాంకాలే వెల్లడిస్తున్నాయి. క్షతగాత్రుల సంఖ్య కోట్లలో ఉండొచ్చు. రోడ్లపై గుంటలు ఏర్పడిన కారణంగా గత నాలుగేళ్లలో ఇరవై తొమ్మిది వేలకుపైగా ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. ప్రమాదాలకు గురై ప్రాణాపాయస్థితిలో సకాలంలో ప్రాథమిక చికిత్స అందించక మృత్యువుతో పోరాడి రోడ్లపైనే ప్రాణాలు వదిలినవారు వేల సంఖ్యలోనే ఉన్నారు. అమెరికాలో రోడ్డుప్రమాదాలకు గురైన ప్రతి రెండువందల మందిలో ఒకరు మరణిస్తుంటే భారత్‌లో ప్రతి ఆరుగురిలో ఒకరు మరణిస్తున్నట్లు గణాంకాలే స్పష్టం చేస్తున్నాయి. ప్రమాదాల వల్ల ఆర్థికంగా భారీనష్టమే జరుగుతున్నది. దేశంలో 2019లో జరిగిన రోడ్డు ప్రమాదాల కారణంగా దాదాపు రెండు లక్షల కోట్ల రూపాయల మేర నష్టం వాటిల్లినట్లు ఒక అధ్యయనంలో వెల్లడయింది. ఇది దేశ జిడిపిలో 1.3శాతమని పేర్కొన్నారు. ఇక దేశంలోనే రెండు తెలుగు రాష్ట్రాలు ఈ ప్రమాదాల్లో అగ్రస్థానంలో ఉన్నట్టు చెప్పొచ్చు. మితిమీరిన వేగంతోపాటు మద్యంమత్తులోకూడా ఈ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. కొన్నిసార్లు వేగం 120కిలో మీటర్లకుపైగా ఉండి బెలూన్‌లు తెరుచుకున్నా ఫలితం లేకుండాపోతున్నది. ఇలా నిత్యం రోడ్లు రక్తసిక్తం అవుతున్నాయి. అసలు పోలీసు రికార్డులోకి రాని మరణాలు ఎన్ని ఉన్నాయోచెప్పలేం. ఈ చనిపోయిన వారిలో 60శాతం మంది పద్దెనిమిదేళ్ల నుంచి ముప్ఫైనాలుగేళ్లలోపు వయసు ఉన్నవారే.సంపాదన చేస్తున్న భర్తో, కుమార్తెనో,చేతికి అందివస్తున్న కుమారుడినో కోల్పోయిన కుటుంబాల పరిస్థితి ఒక్కసారి మనసుపెట్టి పెద్దలు ఆలోచించాలి. ఒకటికాదు, రెండు కాదు దేశవ్యాప్తంగా లక్షలాది కుటుంబాలు బజారునపడుతున్నాయి. వారిపరిస్థితి ఎలా ఉంటుందో ఒక్కసారి ఆ కుటుంబ సభ్యుల విషాద గాథలు వింటుంటే ద్రవించని హృదయం ఉండదు.ప్రకృతి బీభత్సాలతో వందో, రెండువందల మందో అసువులుబాస్తే, భూమి, ఆకాశం దద్దరిల్లేటట్లు కేకలు వేసే నాయకులు ఈ ప్రమాదంలోఇంత పెద్దఎత్తున మరణించినా, మరణిస్తున్నా వారి గురించి ఏ మాత్రం పట్టించుకోకపోవడం దురదృష్టకరం. ప్రకృతి బీభత్సానికి గురవుతున్నవారిని ఆదుకోవద్దని చెప్పడంలేదు. ఆపన్నహస్తం అందివ్వొద్దని అనడం లేదు. యేటా వేలాది మంది రోడ్డుప్రమాదాల్లో అసువులుబాస్తుంటే పట్టించుకోక పోవడం క్షంతవ్యంకాదు. ఈ ప్రమాదాల గూర్చి పాలకులకు తెలియంది కాదు. ప్రముఖులు ఎవరైనా చనిపోయినప్పుడో పెద్దఎత్తున ప్రాణనష్టం జరిగినప్పుడో ప్రమాదాలను నివారిస్తామని బాధ్యులైన వారిపై చర్యలు తీసుకుంటామని, భవిష్యత్తులో అవి జరగకుండా చూసుకుంటామని పెద్దపెద్ద ప్రకటనలు ఇవ్వడం, ఆతర్వాత మరచిపోవడం సంప్రదాయంగా మారింది. విజయవాడలో రోడ్డు ప్రమాదంలో ఆనాటి ముఖ్యమంత్రి ఎన్టీరామారావు ముఖ్య కార్యదర్శి స్కూటర్‌పై వెళుతుండగా ప్రైవేట్ బస్సు ఢీకొనడంతో మరణించినప్పుడు దాదాపు రాష్ట్రయంత్రాంగం అంతా విజయవాడకు తరలివెళ్లింది. సమీక్షలు,సమావేశాలు చేశారు. అక్కడే నిర్ణయాలు తీసుకునేందుకు అంకురార్పణ జరిగింది. రోడ్డుభద్రతా సంస్థను ఏర్పాటు చేశారు. పోలీసు డైరెక్టర్ జనరల్ హోదా కలిగిన అధికారిని ఆ విభాగానికి అధిపతిగా నియమించారు. రాష్ట్ర విభజన తర్వాత కూడా అదే రెండుగా ఏర్పడి ఇద్దరు అధికారులను నియమిస్తున్నా పనిచేయకుండా కేవలం సంతకం పెట్టివెళ్లే పరిస్థితి కల్పించారు. ఆ విభాగానికి నేటికీ వనరులు కానీ, సిబ్బందికానీ ఏమీలేవనే చెప్పొచ్చు. దశాబ్దాల తరబడి ఉన్నతాధికారి జీతభత్యాల రూపంలో లక్షలాది రూపాయలు ప్రజాధనం చెల్లిస్తూ మూలన కూర్చోబెడుతున్నారు. వ్యక్తుల మీద కోపంతో వ్యవస్థలను నిర్వీర్యం చేశారనేందుకు ఇదొక ప్రత్యక్ష ఉదాహరణ.తమకు నచ్చని, తమ మాట వినని, అధికారులకు పనిష్మెంట్‌గా ఈ పోస్టుల్లో కూర్చోబెడుతున్నారు. సమర్థులుగా పేరు తెచ్చుకున్న ఎందరో అధికారులు రాష్ట్రంలో అధికారంలో పార్టీ మార్పులు జరగగానే అలాంటి పోస్టులకు బదలీ అవుతున్నా రు. సిబ్బంది ఉండరు, వాహనాలు లేవు. అసలు అలాంటి విభాగం ఉందని తెలియని పరిస్థితులు ఏర్పడ్డాయి.రోడ్‌సేఫ్టీ అథారిటీ ప్రమాదాల నివారణకు ఇప్పటివరకు ఒక్క టంటే ఒక్కచర్య తీసుకున్న దాఖలాలులేవు. అయితే ఒకటి,రెండుసార్లు ఈ రోడ్‌సేఫ్టీ అథారిటీని బలోపేతం చేయాలని ప్రయత్నాలు చేశారు.ప్రధానంగా కొణిజేటి రోశయ్య ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఈవిషయంపై దృష్టిసారించారు. సచివాలయంలో ఇందుకు సంబంధించిన అన్ని శాఖలతో సమావేశం ఏర్పాటు చేశారు. కొన్నిప్రతిపాదనలు వచ్చాయి. కానీ ఎవరికివారు తమ అధికారాలకు, ప్రధానంగా ఆదాయాలకు గండిపడుతున్నదేమోనని ఎలాంటి నిర్ణయాలు తీసుకోకుండా వాయిదా వేయించగలిగారు. కేంద్ర ప్రభుత్వం కూడా ఎన్నోసార్లు ప్రయత్నాలు చేసింది.ఎన్నోకమిటీలు, అధ్యయనాలు, చట్టాలు తీసుకు వచ్చారు. 2005లో కేంద్ర కేబినెట్ కమిటీ సూచన మేరకు రహదారి భద్రత, ట్రాఫిక్ నిర్వహణ అంశంపై ఎస్. సుందరం నేతృత్వంలో ఒక కమిటీని నియమించింది. దేశ వ్యాప్తంగా ఆ కమిటీ పర్యటించి అధ్యయనం చేసి 2007లో ఒక నివేదిక సమర్పించింది. 80 శాతం ప్రమాదాలు డ్రైవర్ల నిర్లక్ష్యం, మద్యం సేవించడం ద్వారా జరుగుతున్నాయని పేర్కొంది. చాలా మంది డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలు తెలియడం లేదని, కొన్ని రాష్ట్రాల్లో డ్రైవింగ్ లైసెన్సు జారీ ఒక పెద్ద ప్రహసనంగా మారిందని, కనీసం సంతకం చేయలేనివారు లైసెన్సులు పొందుతున్నారని ఆ నివేదిక వెల్లడించింది. ఆ తర్వాత కూడా ఎన్నో కమిటీలు వచ్చాయి. చట్టాల్లో కూడా కొన్ని మార్పులు చేశారు. నిబంధనలు రూపొందించారు. భారీగా జరిమానాలు విధిస్తున్నారు. అయినా ఇవేమీ ఈ ప్రమాదాలను ఆపలేకపోతున్నాయి. చట్టాల్లో ఉన్న లొసుగులను ఉపయోగించుకుంటున్నారు. వీటన్నింటి కంటే మించి మద్యం వాడకం ఈ ప్రమాదాల్లో కీలకపాత్ర వహిస్తున్నది. మద్య నిషేధాన్ని అమలు చేయలేని పాలకులు మద్యం ద్వారా వచ్చే ఆదాయాన్ని పెంచుకునేందుకు ఎక్కడపడితే అక్కడ షాపులకు అనుమతిస్తున్నారు. రహదారుల వెంట ఉన్న మద్యం షాపులు, వాహన డ్రైవర్లను మత్తులో ఉంచుతున్నాయి. మద్యం వల్ల జరుగుతున్న ఈ అనర్థాలను పాలకులు గుర్తించడం లేదు. గుర్తించినా మహాప్రసాదంగా మారిన మద్యాదాయం ముందు ఈ ప్రాణాలు లెక్కలోకి రావడం లేదు. ఫలితంగా లక్షలాది కుటుంబాలు ఆత్మీయులను కోల్పోయి తల్లడిల్లిపోతున్నాయి. కోట్ల సంఖ్యలో అంగవైకల్యంతో జీవనాధారం కోల్పోయి జీవచ్ఛవాలుగా బతుకు ఈడుస్తున్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కళ్లు తెరవాలి. ఈ మారణహోమాన్ని ఆపాలి. ప్రధానంగా మద్యం సేవించో, లేక అలక్ష్యంతో వాహనాలు నడిపి ఎంతమందిని చంపినా జరిమానా చెల్లిస్తే సరిపోతుందనే భావన పోగొట్టాలి. కొన్ని పాశ్చాత్య దేశాల్లోగా మరణాలకు కారణమైన వాహన చోదకులు జీవితకాలంలో మళ్లీ స్టీరింగ్ పట్టకుండా పటిష్టమైన చట్టానికి రూపకల్పన చేయాలి. •

## ఒక్క మాట

# ఆరోగ్య భద్రత అందని ద్రాక్షేనా!

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

పౌర సమాజ శ్రేయస్సు, స్థిర జీవనం, ఉత్పాదకత, సంపాదన లాంటి అంశాలకు వ్యక్తిగత ఆరోగ్యాలు ఆధారపడి ఉన్నాయి. ఐరాస గుర్తించిన సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు 2030 సాధనకు ఆరోగ్యకర ప్రపంచ జనాభా అత్యవసరం. గత రెండు దశాబ్దాలుగా కుటుంబాల వైద్య ఆరోగ్యఖర్చులు విపరీతంగా పెరగడం గమనించారు. ప్రపంచ జనాభాలో 2 బిలియన్ల ప్రజలు వైద్య ఖర్చులతో నలిగిపోతున్నారని, అనారోగ్య కారణాలతో 1.3 బిలియన్ల ప్రజలు ఆర్థికంగా చితికిపోయి నిరుపేదలుగా మారారని గణాంకాలు వివరిస్తున్నాయి. ముఖ్యంగా తల్లులు, పిల్లల ఆరోగ్య సమస్యలు కుటుంబాల ఆర్థిక స్థితిని దిగజార్చడం, రోగ నిర్ధారణతో పాటు వైద్య ఖర్చులు భరించలేక కొన్నిసందర్భాల్లో ప్రాణాలు సహితం కోల్పోవడం కనిపిస్తున్నది. వైద్య ఆరోగ్య అభద్రత కారణంగా ప్రపంచ మానవాళి ఆర్థిక స్థితులు తీవ్రంగా ప్రభావితం కావడాన్ని గమనించిన ఐరాసతో కూడిన అంతర్జాతీయ సమాజం ఈవిషయం పట్ల అవగాహన కల్పించాలి. ఆరోగ్య భద్రతలో భాగంగా నాణ్యమైన అత్యవసర వైద్య సదుపాయాల కల్పన, దీర్ఘకాలిక ఆరోగ్య భద్రత కల్పన, ఔషధాల అందుబాటు, సకాలంలో టీకాలను వేయించడం ప్రపంచ జనాభా ముంగిట ఉచితంగా అందించాలి. పేదరికం, పోషకాహార లోపాలతో ఆరోగ్య సమస్యలు నేరుగా సంబంధాలను కలిగి ఉంటాయని, ఈ ప్రాథమిక సమస్యలకు సమాధానాలను వెతకడం మన కనీస ధర్మమని ప్రభుత్వాలు తెలుసుకోవాలి. సార్వత్రిక ఆరోగ్య అభద్రతకు కారణాలుగా అరకొర వైద్య సిబ్బంది, వైద్య వసతుల లేమి, వైద్య ఆరోగ్య శాఖల్లో నిధుల కొరత,



విపరీతంగా పెరుగుతున్న ప్రైవేట్ ఆసుపత్రులు, ప్రభుత్వ పని తీరు నిరాశాజనకంగా ఉండడం లాంటివి పేర్కొనబడ్డాయి. 2015లో ప్రపంచ ఆరోగ్యసంస్థ సర్వేవివరాలప్రకారం 38 శాతం ప్రపంచ జనాభాకు ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలతో పాటు సురక్షిత నీటి వనరులు అందుబాటులో లేవని, 35శాతం జనాభా తమ చేతులను శుభ్రంగా కడుక్కోవడానికి అవసర సబ్బు లాంటి పదార్థాలు లేదని తెలుస్తున్నది. ఇలాంటి దయనీయ దుస్థితిలో అంటువ్యాధులు కమ్ముకోవడం, అనారోగ్యాలు ముసురుకోవడం జరుగుతుంది. నేటి అభాగ్య పేదరిక ప్రపంచ జనాభాకు ఆరోగ్య భద్రత కల్పించడం ప్రభుత్వాల కనీస బాధ్యత. సార్వత్రిక ఆరోగ్య భద్రత కల్పనకు ప్రభుత్వాలు రోగనిర్ధారణ కేంద్రాలు, వైద్య ఆరోగ్య కేంద్రాలు నెలకొల్పి నిరుపేదల వైద్య ఖర్చులను తగ్గించడం ద్వారా పేదరికం కూడా తగ్గిపోవడం, ఆర్థికంగా బలోపేతం కావడం, కుటుంబంలో సంతోషాల జల్లులు కురవడం, మొత్తంగా ప్రపంచ శాంతి నెలకొనడం ఫలిస్తుంది. అందరికీ సమానంగా వైద్య ఆరోగ్య వసతులు కల్పించిన సమాజంలో సార్వత్రిక ఆరోగ్య భద్రత కల్పించినట్లు అవుతుంది. వ్యక్తిగత, కుటుంబ వైద్య ఆరోగ్య ఖర్చులను తగ్గించినా సమాజంలో పేదరిక నిర్మూలన వేగం పుంజుకుంటుంది. ప్రపంచవ్యాప్తంగా నలుమూలల వైద్య సదుపాయాలు, అవసరమైన వైద్య సిబ్బంది నియామకాలు, ఔషధాల అందుబాటు, చవకైన ఆరోగ్య భీమా అవకాశాలు లాంటి సకారాత్మక చర్యలు తీసుకున్న సమాజంలో ప్రజారోగ్యభద్రత వర్ధిల్లుతుందని గమనించాలి. ఆరోగ్యకర కుటుంబాల నెలవుగా ప్రపంచం మారాలి.ఆసుపత్రులు అందుబాటులో ఉండాలి. మన ఆరోగ్యం మన చేతుల్లో ఉండడానికి ప్రతి ఒక్కరు కనీస పరిశుభ్రతను పాటించాలి. •

# ఇంధన పొదుపుపై అవగాహన అవసరం

రామ కిష్టయ్య సంగన భట

మండించినప్పుడు శక్తిని ఉత్పత్తి చేసే పదార్థాన్ని ఇంధనం అంటారు. ఇంధన వాడకం నిత్యకృత్యం. వాహనాలు నడవడానికి, విద్యుత్ ఉత్పత్తి చేయడానికి, వంట చేయడానికి ఇలా ఇంధనం ఎన్నో రకాలుగా ఉపయోగపడుతున్నది. ఇంధనాన్ని పొదుపు చేయాల్సి న ఆవశ్యకతపై ప్రజల్లో అవగాహన కలిగించడానికి ప్రతి సంవత్స రం డిసెం బరు 14న జాతీయ ఇంధన పరిరక్షణ దినోత్స వం జరుపు కుంటారు. 1991లో జాతీయ ఇంధన పరిరక్షణ దినోత్స వం ప్రారంభించబడింది. 2001వ సంవత్స రంలో భారత ప్రభుత్వ బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియన్సీ ఇంధన పొదుపు చట్టాన్ని తీసుకురావడమే కాకుండా, ప్రతి సంవత్స రం జాతీయ ఇంధన పరిరక్షణ దినోత్స వం నిర్వహిస్తున్నది. మనం ప్రతిక్షణం ఎన్నోరకాల ఇంధనాలపై ఆధారపడి జీవిస్తున్నాం. అను నిత్యం గృహోపకరణాలు అయిన లైటు, ఫ్యాను,టీవీ, సెల్‌ఫోన్, మిక్సీ, గ్రైండర్, పొయ్యి మొదలు రైలు, బస్సు, విమానం, రాకెట్ ఇలా ప్రతీది ఇంధనంపై ఆధారపడే నడుస్తోంది. ఇంధనం లేకుండా ఒక్కక్షణం కూడా జీవనయానం సాగదంటే అతిశయోక్తి కాదు. నీరు,పెట్రోల్, డీజిల్, బొగ్గు, విద్యుత్, కట్టెపుల్లలు సహా ఎన్నో రకాల ఘన, ద్రవ, వాయు ఇంధనాలు, యురేనియం, థోరియం వంటి అణు రసాయన ఇంధనాలు నిత్య జీవితంతో పెన వేసుకుని పోయాయి. నిత్యజీవితంలో ఇంధనాలుగా ఉప యోగపడుతున్నాయి. వృథాను అరికట్టడంపై అవగాహన పెంపొందించడం ప్రపంచ ఇంధన రక్షణ దినోత్స వంలక్ష్యం. ఇష్టారాజ్యంగా, ఇబ్బడి ముబ్బడిగా ఇంధన వనరుల వినియోగం భవిష్యత్ అవసరాలను ప్రశ్నార్థకంగా మారుస్తున్నది. ఈ నేపథ్యంలో ఇంధన వనరుల రక్షణ అనివార్యంగా ప్రతి ఒక్కరి బాధ్యతగా మారింది. అవసరాలకు మించి వినియోగం చేస్తూ, పొదుపుపై అదుపు లేకుంటే భవిష్యత్తు అంధకారమే. అందుకే సంప్రదాయేతర ఇంధన వినియోగం ప్రత్యామ్నాయ మార్గంగాచేసుకోవాల్సి న సమయం ఆసన్న మైంది. శక్తిరహితంగా ఏ పనీ సాధ్యం కాదు. అందుకు తగిన సాధనం ఇంధనమే. మనకు తెలియకుండానే మనం ప్రతిక్షణం ఎన్నోరకాల ఇంధనాలపై ఆధారపడి జీవిస్తున్నాం. మనం ఇంట్లో వాడుకునే లైటు, ఫ్యాను, టీవీ, సెల్‌ఫోన్, మిక్సీ,గ్రైండర్, పొయ్యిమొదలు రైలు, బస్సు,బైక్, విమానం, రాకెట్ ఇలా ప్రతీది ఇంధనంపై ఆధారపడే నడుస్తుంది. ఇంధనంలేకుండా ఒక్క క్షణం కూడా గడవదంటే అతిశయోక్తి కాదు. నీరు, పెట్రోల్, డీజిల్, బొగ్గు, విద్యుత్, కట్టెపుల్లలు సహా ఎన్నోరకాల ఘన, ద్రవ, వాయు ఇంధనాలు, యురేనియం, థోరియం వంటి అణు రసాయన




ఇంధనాలు మనకు నిత్య జీవితంలో ఇంధనాలుగాఉపయోగపడుతున్నాయి. అలాంటి ఇంధనాలే లేకపోతే ముందు ముందు ఇబ్బందికర పరిస్థితులు నెలకొంటాయి. ఇబ్బడి ముబ్బడి ఇంధన వనరుల వినియోగం భవిష్య అవసరాలను ప్రశ్నార్థకం చేస్తోంది. ఈ నేపథ్యంలో ఇంజధన వనరుల రక్షణ ప్రతిఒక్కరి బాధ్యతగా మారింది. జనాభా రోజు రోజుకూ భారీగా అడ్డూఅదుపూ లేకుండా పెరుగుతున్నది. జనాభా పెరుగుదలతో పాటే పెట్రోలు, డీజిల్, గ్యాసు, విద్యుత్ వంటి ఇంధన వనరుల వినియోగం విపరీతంగా పెరుగుతోంది. రానురాను ఇంధనాలు సరిపోని క్లిష్టతర పరిస్థితులు రాబోతున్నాయి. ఒక రకంగా దేశ ఆర్థిక పరిస్థితులను ప్రభావితం చేసే పారిశ్రామిక రంగ ప్రగతిని నిర్దేశించేవే ఇంధన వనరులు. అందుకే అభివృద్ధి చెందుతున్న దేశంగా మన దేశంలో ఇంధన వనరుల వినియోగం ఇటీవల కాలంలో విపరీతంగా పెరిగింది. ఫలితంగా సంప్రదాయ ఇంధన వనరులు హరించుకుపోతున్నాయి. ఇలాంటి ఇంధన వనరులను రక్షి ంచడమే నేడు ప్రధాన కర్తవ్యంగా మారింది. సంప్రదాయ ఇంధన వనరులైన బొగ్గు, పెట్రోల్, డీజిల్, అణు ఇంధనాలు ప్రకృతిలో పరిమితంగా మాత్రమే లభిస్తాయి. వాటిని ప్రస్తుతం వినియోగిస్తున్నట్లుగా విపరీతంగా వినియోగిస్తే ప్రమాదం తప్పదు. ప్రస్తుతం మనం చేస్తున్న వృథా, భవిష్యత్తు తరాలకు అంధకారాన్ని మిగులుస్తుంది. దీనికి మనమే బాధ్యత వహించాలి. అందుకోసం సాంప్రదాయేతర ఇంధన వనరులైన సౌర, పవన, టైడల్ (సముద్ర కెరటాలు) విద్యుత్ వనరులపై ఆధారపడాలి. పెట్రోల్ డీజిల్ గ్యాసులకు బదులుగా బయో ఇంధన వనరులను, బయోడీజిల్, బయోగ్యాస్ వంటి ఇంధన వనరులపై ఆధారపడడం వల్ల భవిష్యత్తు తరాలకు మేలు చేసిన వారం అవుతామని ఇకనైనా గ్రహించాలి. పునరుత్పాదక ఇంధన పథకాలకు నరేంద్రమోడీ ప్రభుత్వం ఇటీవలి కాలంలో విశేషకృషి చేస్తున్నది. స్వచ్ఛమైన శిలాజ ఇంధనాలను, పర్యావరణ హితమైన ఇంధనాలను తగిన పరిమాణంలో అందుబాటులో ఉంచుకోవడానికి, అవి అందుబాటు యోగ్యంగా ఉండేలా చూడటానికి ప్రాధాన్యం ఇస్తున్నది. దేశంలో సులభతర వాణిజ్య నిర్వహణకు ఎంతోచేయూత అందిస్తున్నది. స్వదేశీ, విదేశీ పెట్టుబడిదారులకు సదుపాయంగా ఉండేలా, అన్ని మంత్రిత్వ శాఖల్లో ప్రాజెక్ట్ అభివృద్ధి విభాగాలను విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల విభాగాలను ఏర్పాటు చేసింది. ఇంధన పేదరికాన్ని అంతంచేసే దిశగా, స్వచ్ఛమైన శిలాజ ఇంధనాలను, పర్యావరణ హితమైన ఇంధనాలను తగిన పరిమాణంలో అందుబాటులో ఉంచుకోవడానికి మార్గ నిర్దేశం చేస్తున్నది. స్వచ్ఛందంగా శిలాజఇంధన వినియోగం, స్వదేశీ ఇంధనాలపై మరింత ఎక్కువగా ఆధారపడటం, విద్యుత్ సేవలను పెంచడం,తాజాగా ఆవిర్భవిస్తున్న హైడ్రోజన్ వంటి ఇంధనాలవైపు మరలడం,అన్ని ఇంధన వ్యవస్థల్లో డిజిటల్ సృజనాత్మక పరిజ్ఞానాన్ని ప్రోత్స హించడం తదితర అంశాలపై ప్రభుత్వ దృష్టి కేంద్రీకృతమై ఉంది. •

# బందోబస్తు ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించిన డిజిపి ద్వారకా తిరుమలరావు

**విజయవాడ క్రైం,డిసెంబరు 13,ప్రభాతవార్త:** రాష్ట్ర డిజిపి సిహెచ్ ద్వారకా తిరుమలరావు స్వర్ణాంధ్ర-2047 విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరణ కార్యక్రమ బందోబస్తు ఏర్పాట్లను స్వయంగా శుక్రవారం ఇందిరాగాంధీ స్టేడియంలో పరిశీలించారు. ఈ క్రమంలో స్టేడియంలో ఏర్పాటు చేసిన మినీ కమాండ్ కంట్రోల్(పోల్మాన్ వాహనం) నుండి పార్కింగ్ ప్రదేశాలు,ట్రాఫిక్ మళ్లింపులు,రూట్ బందోబస్తు,ట్రాఫిక్ బందోబస్తు,స్టేడియం పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన బందోబస్తు గురించి నగర పోలీస్ కమీషనర్ రాజశేఖరబాబు ఆయనకు వివరించారు. ఈ సందర్భంగా దానిని పరిశీలించి డిజిపి



అధికారులకు పలు సూచనలిచ్చారు. అనంతరం స్వర్ణాంధ్ర-2047 విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో కీలకంగా వ్యవహరించిన పోలీసు అధికారులను ఆయన అభినందించారు. టెక్నాలజీని వినియోగించుకొని స్మార్ట్‌గా,పకడ్బందీగా బందోబస్తు ఏర్పాటు చేసినందుకు సిపి రాజశేఖరబాబును ఆయన ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో ఐజిలు జివిజి అశోక్‌కుమార్,రవి ప్రకాష్,డిఐజిలు గోపీనాథ్ జెట్టి,సిహెచ్ విజయారావు,కమాండెంట్ కెవి మురళీకృష్ణ,మల్లిగా గార్గ్,ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలు జరుగకుండా ఉండాలంటే బ్యాంకు అధికారుల సహకారం అవసరం : సిపి రాజశేఖరబాబు

**విజయవాడ క్రైం,డిసెంబరు 13,ప్రభాతవార్త:** సైబర్ నేరాలు జరుగకుండా ఉండాలంటే బ్యాంకు అధికారుల సహకారం ఎంతో అవసరమని, ప్రతి



బ్యాంకు అధికారి తన బ్యాంకుకు ఖంగారుగా వచ్చిన వ్యక్తులు తమ ఖాతాల నుండి వేరొకరి కరెంటు ఖాతాలకు అధిక మొత్తంలో డబ్బులు పంపమన్న సమయంలో పోలీసు వారిచ్చిన ప్రశ్నావళిని చదివి వినిపించడం ద్వారా సైబర్ నేరాలను అరికట్టవచ్చని విజయవాడ సిపి రాజశేఖరబాబు పేర్కొన్నారు. సైబర్ క్రైం,డిజిటల్ అరెస్ట్ జరుగకుండా నిరోధించిన ప్రజాశక్తినగర్ బ్రాంచి మేనేజర్ రమేశ్వర్, బ్యాంకు సిబ్బంది పిచ్చయ్యను శుక్రవారం ఆయన సత్కరించారు. వారిద్దరికి అభినందనలు తెలియచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో బ్యాంకర్లు అందరూ భాగస్వాములు కావాలని భవిష్యత్తులో మరెవ్వరూ మోసపోకుండా బ్యాంకు అధికారులు అందరూ పైన తెలిపిన విధంగా పోలీసు వారితో సమన్వయంగా ఉంటూ సైబర్ నేరాలు జరుగకుండా పాటుపడాలన్నారు. మీ బ్యాంకు, వ్యక్తిగత వివరాలను ఎవరితోనూ పంచుకోవద్దని ఈ సందర్భంగా ఆయన విజ్ఞప్తి చేశారు. ఎవరైనా డిజిటల్ అరెస్ట్ చేసామని, నీ పేరు మీద నిషేధిత పదార్థాలు కొరియర్ చేశారని,మీరు వెంటనే డబ్బులు కట్టాలని బెదిరిస్తే,వెంటనే కంగారుపడకుండా సదరు విషయమై దగ్గర లోని సైబర్ క్రైం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని ఆయన సూచించారు.

# అనధికార వాంటర్‌ప్లాంట్‌పై బిఐఎస్ దాడులు

**- విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌తో చేసిన సంయుక్త దాడుల్లో వాటర్‌బాటిళ్ళ స్వాధీనం**

**విజయవాడ, డిసెంబర్ 13, ప్రభాత'వార్త' :** బిఐఎస్ విజయవాడ శాఖాధికారులు, విజిలెన్స్ ఎన్‌ఫోర్స్ మెంట్ అధికారులతో కలిపి అనధికార వాటర్‌ప్లాంట్‌పై సంయుక్తంగా చేసిన దాడుల్లో అక్రమంగా తయారుచేస్తున్న వాటర్‌బాటిళ్ళను బుధవారం స్వాధీనం చేసుకున్నారు. అనంతపురం లోని నందిని వాటర్‌ప్లాంట్‌పై దాడులు నిర్వహించారు. ఆ దాడుల్లో వేద, ఆక్సిజన్ వంటి పలు బ్రాండ్లకు చెందిన పేర్లతో కూడిన ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్ బాటిళ్ళను బిఐఎస్ బృందం స్వాధీనం చేసుకుంది. బిఐఎస్ లైసెన్స్ లేకుండానే ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్‌ను ఉత్పత్తి చేయడం, విక్రయించడం చేస్తున్నారని వెల్లడైంది. నందిని మినరల్ వాటర్‌ప్లాంట్ యాజమాని జి వేదవర్దన రెడ్డిపై కేసు నమోదు చేసినట్లు విజయవాడ బిఐఎస్ శాస్త్రవేత్త డి రమాకాంత్‌సాగర్, బిఐఎస్ స్టాండర్డ్స్ ప్రమోషన్ ఆఫీసర్ డి కృష్ణవీర్ వర్మ లు తెలిపారు. బిఐఎస్ మొబైల్ యాప్ ద్వారా బిఐఎస్ లైసెన్స్ పొందిన ఉత్పత్తులను తనిఖీ చేయవచ్చని, బిఐఎస్ అనుమతి లేని ఉత్పత్తులు, మరియు పేలవమైన ఉత్పత్తులకు సంబంధించి బిఐఎస్ కేర్ యాప్ ద్వారా మరియు 1915 హెల్ప్‌లైన్ నంబర్ కు వినియోగదారులు ఫిర్యాదు చేయాలన్నారు.



# సిఎం సహాయనిధి చెక్కులు పంపిణీ

**వెల్దుర్తి, డిసెంబరు 13 ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రతిఒక్కరికీ వైద్యసేవలు అందించేందుకు ఎన్డీయే కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. శుక్రవారం వెల్దుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 14 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ.19,46,096 విలువ కలిగిన చెక్కులను వారికి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అనారోగ్యానికి గురైన వారు ఆర్థిక లేమితో ఇబ్బంది పడకుండా ఉండేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి వారికి ఎన్డీయే కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని నాయకులు పాల్గొన్నారు.



# ఎన్‌హెచ్-30 రహదారి ప్రమాదాలను పట్టించుకోని అధికారులు

**ఎ కొండూరు, డిశంబరు 13, ప్రభాతవార్త :** ఇబ్రహీంపట్నం జగదల్‌పూర్ తిరువూరు జాతీయ రహదారి -30పై ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం కంభంపాడు గ్రామంలో పెదవాగు బ్రిడ్జి సమీపంలో కొందరు వ్యాపారులు హైవే రోడ్డు మార్జిన్ నిబంధనలకు విరుద్ధంగా ఆక్రమించుకొని షాపింగ్ కాంప్లెక్స్‌లు నిర్మించడంతో ఈ వంతెన సమీపంలో మార్జిన్ ఇరుకుగా తయారవడంతో పలువురు ద్విచక్ర వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ జాతీయ రహదారి-30 విస్తరణ సమయంలో కొందరు వ్యాపారులు ఈ జాతీయ రహదారి సూపర్ వైజర్‌కు గుమాస్తాలకు కొంత డబ్బు లంచంగా ఇచ్చి విస్తరణ మార్జిన్ ఎలైన్‌మెంట్ సక్రమంగా జరగలేదని దీనికి తోడు ఈ జాతీయరహదారి అక్రమాల పర్వం ఎ కొండూరు క్రాస్ రోడ్డు, కంభంపాడు, గోపాలపురం, పోలిశెట్టిపాడు గ్రామాల్లో సైడ్ మార్జిన్ ఆక్రమించుకుని రేకుల షెడ్డులు వేసుకొని వ్యాపారాలు నిర్వహిస్తున్నా రహదారి ప్రమాద ఘంటికలు ఎన్‌హెచ్-30 మోగిస్తున్నా ఎన్‌హెచ్ అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం అలాగే కంభంపాడు వంతెనవద్ద సిఎస్ఐ చర్చి సమీపంలో జాతీయ రహదారి మార్జిన్‌లో జంపింగ్ కేంద్రాలుగా వ్యర్థపదార్థాలు, చెత్తవేయడం వల్ల దుర్గంధం వెదజల్లుతుండడంతో ప్రజలు అసౌకర్యానికి గురవుతున్నారు. ఇకనైనా ఈ జాతీయ రహదారిపై ఆక్రమణదారులను తొలగించి ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని పలువురు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.



## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

**నరసరావుపేట క్రైం, డిసెంబర్ 13 ప్రభాతవార్త :** రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి దుర్మరణం చెందిన సంఘటన మండలంలోని ఉప్పలపాడు గ్రామం వద్ద శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ములకలూరు గ్రామానికి చెందిన వినుకొండ నాగేశ్వరరావు (55) ఉప్పలపాడు గ్రామం వద్ద ద్విచక్ర వాహనంపై వచ్చే సమయంలో కారు ఢీ కొంది. ఈ సంఘటనలో నాగేశ్వరరావు అక్కడికక్కడే మృతిచెందారు. మృతుని తల్లి మేరీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# అమరావతి వార్త

## ఒప్పంద ఉద్యోగుల సమస్యలను పవన్‌కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్తా : సామినేని ఉదయభాను

**జగ్గయ్యపేట, డిసెంబర్ 13, ప్రభాతవార్త :** మంగళగిరి జనసేన పార్టీ కార్యాలయంలో గత రెండు రోజుల నుండి ప్రజల సమస్యల ప్రత్యేక సత్వర పరిష్కార వేదిక జనసేన-జనవాణి కార్యక్రమంలో పాల్గొంటున్న ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభానును శుక్రవారం ఒప్పంద ఉద్యోగుల సమస్యలను ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరించే విధంగా కృషిచేస్తానని వారికి హామీ ఇచ్చారు. ఏపి ఎంపిహెచ్ఏ(ఎం) ఒప్పంద ఉద్యోగులు కలిసి ఐదవ తేదీన నాడు తెలంగాణా హైకోర్టు వారు ఇచ్చిన ఉత్తర్వుల ప్రకారం జీఓ.నెం.1207ను రద్దు చేయటం జరిగిందని, దీని ద్వారా 2002లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో డిఎస్‌సి ద్వారా ఎంపికైన దాదాపు 1200ల మంది ఏపి ఎంపిహెచ్ఏ(ఎం) ఒప్పంద ఉద్యోగుల భవితవ్యం ఆందోళనలో పడిందని, గత 22 సంవత్సరాల నుండి వైద్యశాఖలో ఒప్పంద ఉద్యోగం చేస్తున్న వారికి న్యాయం చెయ్యాలని వారు కోరారు. ఇందుకు ఉదయభాను స్పందిస్తూ ఒప్పంద ఉద్యోగులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, వారి సమస్యలను పవన్‌కళ్యాణ్ ద్వారా కూటమి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామని, వీలైనంత త్వరగా ఈ సమస్యకు పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు.

# విద్యుత్తు ఛార్జీలు పెంచడానికి వైకాపా పాలనే కారణం : ఇన్‌ఛార్జి మంత్రి గొట్టిపాటి

**నరసరావుపేట, డిసెంబర్ 13 ప్రభాతవార్త :** రాష్ట్రంలో విద్యుత్ ఛార్జీలను కూటమి ప్రభుత్వం పెంచలేదని, గత వైకాపా ప్రభుత్వం విద్యుత్ రంగానికి సంబంధించి తీసుకున్న నిర్ణయాల వలనే పెంపు పరిస్థితి వచ్చిందని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. శుక్రవారం స్థానిక జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో విలేకర్లతో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబుతో కలిసి ఆయన మాట్లాడారు. పెరిగిన విద్యుత్ అవసరాలకు అనుగుణంగా ప్రభుత్వరంగ సంస్థలకు సంబంధించి విద్యుత్ ఉత్పత్తి గత ప్రభుత్వం చేయలేదన్నారు. కమిషన్ల కోసం ఇష్టానుసారంగా ప్రైవేట్ విద్యాసంస్థల నుండి అధిక ధరలకు విద్యుత్ కొనుగోలు చేయడం జరిగిందన్నారు. ఇటువంటి తప్పుల వలనే డిస్కంలకు నష్టాలు వాటిల్లి డిమాండ్‌కు తగ్గట్లు విద్యుత్‌ను సరఫరా చేయడానికి ఛార్జీలను పెంచాల్సి వస్తుందన్నారు. అదే విధంగా ధాన్యం కొనుగోళ్ళకు సంబంధించి మాట్లాడే హక్కు వైకాపాకు లేదన్నారు. రైతును ఏ నాడు గత ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. ప్రస్తుతం పౌరసరఫరాలశాఖామంత్రితో కలిసి స్వయంగా తాము రైస్ మిల్లులను తనిఖీ చేసి ధాన్యం కొనుగోళ్ళు క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తున్నామన్నారు. రాష్ట్రంలో సిఎం చంద్రబాబునాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అన్ని రంగాలలో ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధితో ముందుకుపోతుందని, ప్రజల ఆశీస్సులు అందిస్తున్నారని ఇన్‌ఛార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు.



# వైకాపా ఆధ్వర్యంలో రైతు ర్యాలీ

**- పట్టణంలో ద్విచక్ర వాహనాల ర్యాలీ**
**- భారీగా హాజరైన నాయకులు, కార్యకర్తలు**
**- కలెక్టరేట్ వద్ద తోపులాట**

నరసరావుపేట, డిసెంబర్ 13 ప్రభాతవార్త : వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో రైతు ర్యాలీ కార్యక్రమం శనివారం జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో నిర్వహించారు. ర్యాలీ సందర్భంగా గుంటూరురోడ్డులోని పార్టీ కార్యాలయం నుండి ద్విచక్ర వాహనాలతో కలెక్టరేట్ వరకు పార్టీ శ్రేణులు ప్రదర్శన నిర్వహించారు. ఎస్పీ కార్యాలయం ఎదుట ఉన్న వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ జిల్లా ఆఫీస్ నుండి పల్నాడు జిల్లా పార్టీ అధ్యక్షులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, మాజీమంత్రి విడుదల రజిని, మాజీ ఎమ్మెల్యేలు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, కాసు మహేష్‌రెడ్డి, బొల్లా బ్రహ్మనాయుడు, నంబూరు శంకరరావులు ర్యాలీని ప్రారంభించారు. కలెక్టరేట్ ఎదుట తమను లోపలికి అనుమతించాలంటూ పార్టీ శ్రేణులు పోలీస్ అధికారులతో వాగ్వివాదానికి దిగారు. నేతలను మాత్రమే లోపలకు పంపుతామని అధికారులు స్పష్టం చేయడంతో వారి మధ్య తోపులాట జరిగింది. పార్టీ నాయకుల సూచనలతో మాజీ ఎమ్మెల్యేలు, ముఖ్య నేతలు


జేసికి వినతిపత్రం అందజేస్తున్న వైకాపా నేతలు

మాత్రమే కలెక్టరేట్ లోపలికి వెళ్ళారు. జేసి సూరజ్‌గనోరేకు వినతిపత్రం అందజేసి రైతు సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్ళారు. పల్నాడు జిల్లాలో ధాన్యం రైతుల దయనీయ పరిస్థితిని వివరించి పరిష్కరించాలని పార్టీ నేతలు కోరారు.

**కక్ష్యసాధింపు మాని ... రైతులకు ఇచ్చిన హామీలపై శ్రద్ధ చూపాలి : వైకాపా నేతలు**

కూటమి ప్రభుత్వ వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలపై కక్ష్యసాధింపు చర్యలు మాని రైతులకు ఇచ్చిన హామీలపై శ్రద్ధ చూపాలని వైకాపా నేతలు డిమాండ్ చేశారు. కలెక్టరేట్‌లో వినతిపత్రం ఇచ్చిన అనంతరం విలేకర్ల సమావేశంలో పల్నాడు జిల్లా పార్టీ అధ్యక్షులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, మాజీమంత్రి విడుదల రజిని, మాజీ ఎమ్మెల్యేలు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, కాసు మహేష్‌రెడ్డి, బొల్లా బ్రహ్మనాయుడు, నంబూరు శంకరరావులు మాట్లాడారు. వైకాపా హయాంలో రైతులకు ఏడాదికి రూ.13500లు పెట్టుబడి సాయం అందించామన్నారు. సిఎం చంద్రబాబు ఎన్నికల హామీలలో భాగంగా ఏడాదికి రూ.20 వేలు ఇస్తామని చెప్పి నిలువున ముంచారన్నారు. రూపాయి కూడా రైతులకు ఇవ్వకపోగా కనీసం రాష్ట్ర బడ్జెట్‌లో నిధుల కేటాయింపు కూడా చూపకపోవడం దారుణమన్నారు. సూపర్ సిక్స్ హామీలన్నీ



బూటకంగా మార్చారన్నారు. అమ్మఒడి ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి రూ.15 వేల చొప్పున ఇస్తామన్న మాట నిలబెట్టలేదన్నారు. విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తామని చెప్పి రూ.15 వేల కోట్లకు పైగా జనవరి నుండి బారాలు మోపేందుకు నిర్ణయించారన్నారు. 18 ఏళ్లు నిండిన ఆడ పిల్లలకు రూ.20 వేలు ఇస్తామన్న మాట పాలకులు మర్చిపోవడం సిగ్గుచేటన్నారు. ఉచిత బస్సు ఫ్రీ ఊసే లేదన్నారు. ఏ రాష్ట్రంలోని లేని విధంగా హామీలు అమలు చేయండి అని అడిగిన ప్రతిపక్ష పార్టీ నాయకులు, కార్యకర్తలపై ఐదు నుండి పది పోలీస్‌స్టేషన్‌లలో కేసులు పెట్టి తిప్పుతూ వేధిస్తున్నారన్నారు. జిల్లాకు ఒక ఎయిర్‌పోర్ట్, బుల్లెట్ ట్రైన్, ఒలంపిక్స్ క్రీడలు, సాఫ్ట్‌వేర్ కంపెనీలు తీసుకువస్తామని చెప్పిన బడాయిమాటలు ఒక్కటి కూడా నిజం చేయలేదన్నారు. ఎన్ని కేసులు పెట్టి వేధించినా ప్రజల పక్షాన పోరాటం చేస్తామన్నారు. వైకాపా హయాంలో ఏర్పాటు చేసిన విలేజ్ క్లినిక్‌లు, ఆర్‌బికేలు, సచివాలయాలు పూర్తిగా నిర్వీర్యం చేశారన్నారు. రైతులను ఆదుకోవాలని, దళారీల మోసానికి బలవుతున్న ధాన్యం రైతులకు గిట్టుబాటు ధర ఇవ్వాలని పల్నాడు జిల్లా పార్టీ అధ్యక్షులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, మాజీమంత్రి విడుదల రజిని, మాజీ ఎమ్మెల్యేలు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, కాసు మహేష్‌రెడ్డి, బొల్లా బ్రహ్మనాయుడు, నంబూరు శంకరరావులు డిమాండ్ చేశారు.

# అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించండి : కమిషనరు

**గుంటూరు కార్పోరేషన్, డిసెంబర్ 13 ప్రభాతవార్త :** నగరపాలక సంస్థ పరిధిలో అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, పనులు జరిగే సమయంలో దశలవారీగా క్వాలిటీ కంట్రోల్ సిబ్బంది, ఎమినిటీ కార్యదర్శులు పర్యవేక్షణ చేయాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు కార్యదర్శులను ఆదేశించారు. శుక్రవారం కమిషనర్ శ్రీనివాసులు నల్లపాడు, విద్యానగర్, రెడ్డిపాలెం, ఎల్ఆర్ నగర్ ప్రాంతాల్లో పర్యటించి అధికారులకు తగు ఆదేశాలు



జారీ చేశారు. కమిషనర్ మాట్లాడుతూ ప్రజలు స్థానిక సమస్యల పరిష్కారం కోసం చేపట్టే అభివృద్ధి పనుల్లో కాంట్రాక్టర్లు నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, పనులు జరిగే సమయంలో దశలవారీగా క్వాలిటీ కంట్రోల్ సిబ్బంది రికార్డు చేయాలన్నారు. ఎమినిటీ కార్యదర్శులు క్షేత్రస్థాయిలో పనులను ప్రతి రోజు పరిశీలించాలని, నాణ్యతలో లోపం గురిస్తే తక్షణమే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. నల్లపాడు రైల్వేస్టేషన్ రోడ్డు కల్వర్ట్ పనులు వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే అభివృద్ధి పనులకు సిద్ధం చేసే అంచనాలను ఇంజనీరింగ్ అధికారులు పరిశీలించాలన్నారు. పర్యటనలో ఈఈ కోటేశ్వరరావు, డిఈఈ మధుసూదన్, ఏఈలు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

## 2047- విజన్‌లో పేదరికం లేని సమాజమే మొదటిది కావడం హర్షణీయం

**ఎ కొండూరు, డిశంబరు 13, ప్రభాతవార్త :** పేదరికం లేని సమాజంతో అపార అవకాశాలు అందించే అద్భుత ఆవిష్కరణలు వినూత్న ఆలోచనలకు నైపుణ్యాలకు కేంద్రంగా 2047 నాటికి స్వర్ణాంధ్రాను కూటమి ప్రభుత్వంలో సిఎం చంద్రబాబు ఆవిష్కరించడం చంద్రబాబు విజనరీ గల సిఎంగా గొప్ప పరిపాలన దక్షతకు నిదర్శనమని ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం ఎ కొండూరు మండల టిడిపి బిసి లీడర్, చీమలపాడు టిడిపి ప్రెసిడెంట్ బెజవాడ శంకర్ పేర్కొన్నారు. దీనికోసం సిఎం చంద్రబాబు రూపొందించిన రూట్ మ్యాప్ స్వర్ణాంధ్రఎట్‌దరేట్2047 విజన్ డాక్యుమెంట్ వికసిత్ భారత్ దిశగా ఎపి స్టేట్‌ను 2047 నాటికి దేశంలో నెంబర్-1 రాష్ట్రంగా నిలిపేందుకు స్వర్ణాంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్ 10 మార్గదర్శకాలను ఎంచుకోవడం వాటిలో మొదటిది పేదరికం లేని సమాజం కావడం హర్షించదగ్గ విషయమని సిఎం చంద్రబాబు నాయుడు గొప్ప రాజనీతికి నిదర్శనమని బెజవాడ శంకర్ ప్రశంసించారు.

# అనధికార నిర్మాణాలపై కఠిన చర్యలు : కమిషనరు

**గుంటూరు కార్పోరేషన్, డిసెంబర్ 13 ప్రభాతవార్త :** నగరంలో అనుమతులు తీసుకోకుండా నిర్మాణం చేసే నిర్మాణాలను తొలగిస్తామని నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు స్పష్టం చేశారు. కమిషనర్ ఆదేశాల మేరకు శుక్రవారం నగర పరిధిలోని ఇన్నర్ రింగురోడ్డు, వాసవినగర్ మెయిన్‌రోడ్డులో అనధికార కట్టడాలను పట్టణ ప్రణాళికా అధికారులు తొలగించారు. ఈ సందర్భంగా


ఆక్రమణలను తొలగిస్తున్న దృశ్యం

కమిషనర్ మాట్లాడుతూ అనధికార కట్టడాలను పట్టణ ప్రణాళికా అధికారులు జేసిబిలతో పోలీస్ సహకారంతో పూర్తిగా తొలగించారన్నారు. నగరంలో అనధికార కట్టడాలపై ఇప్పటికే పలు ఫిర్యాదులు అందుతున్నాయని, పట్టణ ప్రణాళిక అధికారులు వార్డు, సచివాలయాల వారీగా వివరాలు తీసుకొని, వాటిని తొలగించడానికి యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తున్నారన్నారు. భవన నిర్మాణదారులు కూడా ప్రభుత్వ నిర్దేశిత చెక్ లిస్టు మేరకు భవన నిర్మాణాల కోసం దరఖాస్తు చేస్తే వేగంగా అనుమతులు మంజూరు చేస్తామని, తగిన అనుమతులు తీసుకొని నిర్మాణం చేసుకొని నగరపాలక సంస్థకు సహకరించాలని కమిషనర్ కోరారు.

## జిఎంసిలో పట్టణ ప్రణాళిక ఓపెన్ ఫోరం : కమిషనరు

**గుంటూరు కార్పోరేషన్, డిసెంబర్ 13 ప్రభాతవార్త :** నగరపాలక సంస్థ పరిధిలో పట్టణ ప్రణాళిక అంశాలపై అర్జీలు, ఫిర్యాదులు, సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ప్రతి శుక్రవారం జిఎంసి ప్రధాన కార్యాలయంలోని సిటిప్లానర్ చాంబర్‌లో ఓపెన్ ఫోరం నిర్వహిస్తున్నామని కమిషనర్ పులి శ్రీనివాసులు తెలియజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ సిటి ప్లానర్ రాంబాబు ఓపెన్ ఫోరం నిర్వహించి మాట్లాడుతూ పట్టణ ప్రణాళిక విభాగానికి సంబంధించిన అధికారులు పాల్గొంటారన్నారు. నగర ప్రజలు, లైసెన్స్ ఇంజనీర్లు తమ సమస్యల పరిష్కారానికి ఏర్పాటు చేసిన ఫోరంను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో డిసిపి సూరజ్‌కుమార్, ఏసిపిలు రెహ్మాన్, వెంకటేశ్వర్లు, టిపిఎస్ సత్యనారాయణ, టిపిబిఓలు పాల్గొన్నారు.




# భారత రాష్ట్రపతి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టరు

**గుంటూరు కలెక్టరేట్,డిసెంబర్ 13,ప్రభాతవార్త :** భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మంగళగిరిలోని ఎయిమ్స్ ప్రథమ స్నాతకోత్సవ కార్యక్రమానికి డిసెంబర్ 17వ తేది పాల్గొంటున్న నేపథ్యంలో చేపట్టాల్సిన ఏర్పాట్లపై ఎయిమ్స్ ఆడిటోరియంలో శుక్రవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి,ఎయిమ్స్ డైరెక్టర్ డాక్టర్ మాదభనందకర్,జిల్లా సంయుక్త కలెక్టర్ ఏ.భార్గవ్ తేజ,తెనాలి సబ్‌కలెక్టర్ సంజనా సింహాతో కలసి ఎయిమ్స్ అధికారులు,జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పాల్గొంటున్న ఎయిమ్స్ మొదటి స్నాతకోత్సవ కార్యక్రమం ప్రణాళికా బద్దంగా ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు చేయాల్సి ఉందన్నారు. రాష్ట్రపతితోపాటు రాష్ట్రం నుంచి అతిముఖ్యులు కూడా పాల్గొంటున్నందున వారి పర్యటన ఏరా ్పట్లతో పాటు భద్రత ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలన్నారు. వాహనాల పార్కింగ్,సైన్ బోర్డుల ఏర్పాటుతో పాటు ఎయిమ్స్ క్యాంపస్ ను సుందరీకరణ చేయాలన్నారు. కార్యక్రమం జరిగే ప్రధాన ఆడిటోరియాన్ని పరిశీలించి అందులో పాల్గొంటున్న ఆహుతుల వివరాలను ఎయిమ్స్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.రాష్ట్రపతి మినిట్ టు మినిట్ కార్యక్రమాలపై ఎయిమ్స్ అధికారులు,జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించి సూచనలు చేశారు. విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని, జనరేటర్ ను కూడా ఏర్పాటు చేసుకోవాలని విద్యుత్ అధికారులకు సూచించారు. రాష్ట్రపతి విజయవాడ నుండి ఎయిమ్స్‌కు రోడ్డు మార్గాన వస్తున్నందున రహదారుల బ్యూటిఫికేషన్, శానిటేషన్ మరియు హోర్డింగ్స్‌ను ఏర్పాటు చేయాలని ఎంటిఎంసి కమీషనర్ అలీమ్ భాషను ఆదేశించారు.ఫైర్ సెఫ్టీ వెహికల్ ను ఏర్పాటు చేయాలని అగ్నిమాపక సిబ్బందికి సూచించారు. అధికారులకు కేటాయిం చిన డ్యూటీలు సక్రమంగా నిర్వహించి కార్యక్ర మాన్ని విజయవంతం చేయాలన్నారు.పబ్లిక్ అడ్రస్ సిస్టమ్,ఎల్ఈడి లను ముందుగానే అమర్చి వాటి కండిషన్లు సరిచూసుకోవాలన్నారు. కార్యక్రమంలో అకాడమీ డీన్ శ్రీమంతకుమార్ దాస్,డిసిహెచ్ ఎస్ మయానా మజీదాబి,ఆర్ అండ్ బి ఇఇ విశ్వనాథ్‌రెడ్డి,జిల్లా రెవెన్యూ అధికారి ఎన్ఎస్‌కె ఖాజావలి,రెవెన్యూ డివిజనల్ అధికారి కె.శ్రీనివాస్ రావు,డిఎంహెచ్ఓ డాక్టర్ కె.విజయలక్ష్మి,డిఎస్ఓ పి.కోమలి పద్మ,పౌర సరఫరాల శాఖ డిస్ట్రిక్ట్ మేనేజర్ జి.లక్ష్మి, ఎయిమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ నటరాజ్,అడిషనల్ ప్రొఫెసర్ శంకరన్,ఐ అండ్ పిఆర్ ఆర్జేడి ఐ.సూర్యచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.




## స్వర్ణాంధ్ర -2047 సభకు భారీగా తరలివెళ్ళిన జగ్గయ్యపేట ప్రాంతవాసులు

**జగ్గయ్యపేట, డిసెంబర్ 13, ప్రభాతవార్త :** విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో జరుగుతున్న స్వర్ణాంధ్ర 2047 సభకు జగ్గయ్యపేట నియోజకవర్గం నుండి శుక్రవారం భారీ సంఖ్యలో తరలివెళ్తున్న వాహనాలకు ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు నెట్టెం రఘురామ్, జగ్గయ్యపేట ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్ జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో జగ్గయ్యపేట మండల టిడిపి అధ్యక్షులు కట్టా వెంకటనరసింహారావు, అధికారులు, పలు గ్రామాల నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్దసంఖ్యలో తరలివెళ్ళారు.



# భక్తిశ్రద్ధలతో హనుమద్వ్రత వేడుకలు



**పొన్నూరు, డిసెంబర్ 13,ప్రభాతవార్త:** శ్రీ సహస్రలింగేశ్వరస్వామి వారి దేవాలయ ప్రాంగణంలో కొలువై ఉన్న శ్రీ వీరాంజనేయస్వామివారికి శుక్రవారం హనుమద్వ్రత మహోత్సవ వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. స్వామివారికి ఉదయం 4.30గంటలకు పంచామృత స్నపన నిర్వహించారు. 10గంటలకు సామూహిక శ్రీ హనుద్వ్రత వేడుకను నిర్వహించారు. మధ్యాహ్నం 12గంటలకు లక్ష తమలపాకుల పూజ చేశారు. సుమారు 25మంది రుత్విక్కులు పాల్గొని హనుమాన్ చాలీసా, తదితర పారాయణలను నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ముందుకు రుసుము చెల్లించిన దంపతులు వ్రతాన్ని నిర్వహించారు.ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికపైకి స్వామివారిని వేంచేపుచేసి ఉభయదాతల సమక్షంలో ప్రత్యేక వత్రాన్ని నిర్వహించారు. అర్చకస్వాములు ఉభయ దాతల గోత్ర నామాలతో పూజలు నిర్వహించారు. ప్రత్యే కాలంకరణలో ఉన్న స్వామివారిని తిలకిం చేందుకు పొన్నూరు పరిసర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు హాజరయ్యారు. భక్తులు తీర్ధ ప్రసాద వినియోగం జరిగింది. రాత్రికి స్వామివారి గ్రామోత్సవం నిర్వహించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా కార్యనిర్వహణాధికారి గద్దె వెంకట అమర్నాధ్ నేతృత్వంలో సిబ్బంది ఏర్పాట్లు చేశారు.

# ఉన్నవ రెవెన్యూ సదస్సుకు 7అర్జీలు



**యడ్లపాడు, డిసెంబర్ 13, ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఉన్నవ గ్రామంలో శుక్రవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో 7 అర్జీలురావటం జరిగిందని తహశీల్దార్ విజయశ్రీ తెలిపారు. రైతులు తమ భూములకు సంబంధించి మ్యూటేషన్‌కొరకు 6అర్జీలు, భూమి మరియు డాక్యుమెంటేషన్ పరిశీలన నిమిత్తం ఒకటి వచ్చాయన్నారు. వీటిని అన్నీ త్వరిత గతిన పరిశీలించి వారికి తెలియజేయటం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు మరియు ఎండోమెంట్ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# ఇన్నర్ వీల్ క్లబ్ ఆధ్వర్యంలో బున్నీనగర్ వాసులకు దుస్తులు పంపిణీ

**యడ్లపాడు, డిసెంబర్ 13, ప్రభాతవార్త :** మండల పరిధిలోని చెంఘీస్కాన్‌పేట పంచాయితీ పరిధిలో ఉన్న బున్నీనగర్ వాసులకు ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ చిలకలూరిపేట వారు శుక్రవారం క్రిస్మస్ పురస్కరించుకొని డాక్టర్ గట్టురంగారావు అధ్వర్యంలో దుస్తుల పంపిణీ నిర్వహించారు. ముందుగా పాస్టర్ కృష్ణ ప్రేయర్ చేసి క్రిస్మస్ సందేశాన్ని వినిపించారు. తదుపరి క్లబ్ సభ్యులు క్రిస్మస్ కేక్‌ను కట్‌చేసి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. తదుపరి ముఖ్యఅతిధులుగా విచ్చేసిన పట్టణ విద్యాసంఘం కరెస్పాండెంట్ అండ్ సెక్రటరీ మైలవరపు శివానందరావు,



భువనేశ్వరి దంపతులను క్లబ్ సభ్యులు ఘనంగా సత్కరించారు. గతంలో కాలనీనుండి క్లబ్ సహకారం పొంది డాక్టర్‌గా విధులు నిర్వహించుతున్న నిరీక్షణ క్లబ్‌కి పేద విద్యార్థుల సహాయార్ధం పదివేల రూపాయలు అందజేయటం అభినందనీయమని సభ్యులు కొనియాడారు. కాలనీవాసులకు దుస్తులు అందజేసిన హైదరాబాద్ నందలి బిట్రా నాగమల్లేశ్వరరావు మనమడు చిరంజీవి నిఖిల్ జన్మదినం సందర్భంగా 150మందికి దుస్తులు అందజేసారు. గాత్రం అజయ్ సహకారంతో అందరికీ భోజన ఏర్పాట్లు చేయటం జరిగిందన్నారు. డాక్టర్ రాజేష్, హిమబిందు దంపతులు, నూరి అనుపమ తదితరులు అర్ధిక సహకారం అందజేయటం జరిగిందన్నారు. కార్యక్రమంలో టెలికామ్ విశ్రాంత ఎఇ శివయ్య, ఇన్నెర్వీల్ సెక్రటరీ నార్నె జయలక్ష్మీ, పాస్ట్ ప్రెసిడెంట్ తియ్యగూర రమాదేవి, సీనియర్ మెంబర్ కరణం విజయ తదితరులు పాల్గొన్నారు.

# హిందూ ఫార్మసీలో స్త్రీ ఆరోగ్య సమస్యలపై సదస్సు

**గుంటూరు విద్య,డిసెంబర్ 13,ప్రభాతవార్త :** స్థానిక అమరావతిరోడ్డులోని హిందూ ఫార్మసీ కళాశాల్లో సాధారణ స్త్రీ ఆరోగ్య సమస్యలు,వాటి నివారణ చికిత్సలపై అవగాహన సదస్సు నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వి.నాగభూషణం తెలిపారు.కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన గుంటూరులోని విజయశ్రీ హాస్పటల్ గైనకాలజిస్ట్ డాక్టర్ పద్మిని మాట్లాడుతూ సాధారణంగా స్త్రీలు ఎదుర్కొనే రుతుక్రమ సమస్యలు రక్తహీనత తదితర సమస్యలకు గల కారణాలు,లక్షణాలు నిర్ధారణ పరీక్షలు,వాటి నివారణ చికిత్సల గురించి తెలియజేశారు.అనంతరం కళాశాల యాజమాన్యం ముఖ్యఅతిధిని దుశ్శాలువా,జ్ఞాపికలతో సత్కరించారు.కార్యక్రమంలో కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు,కార్యదర్శి డాక్టర్ ఎస్.మధుసూదనరావు,ముఖ్యఅతిధికి అభినందనలు తెలియజేశారు.విజయశ్రీ హాస్పటల్ పిఆర్వో పంతంగి శంకర్,ఫార్మసీ ప్రాక్టీసు డిపార్ట్ మెంట్ అధ్యాపకులు,విద్యార్థులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# మంద కృష్ణ మాదిగపై అనుచిత వ్యాఖ్యలు తగదు

**గుంటూరు విద్య,డిసెంబర్ 13,ప్రభాతవార్త :** మాదిగలకు సామాజిక న్యాయం జరిపే అంశాల్లో గత 30సంవత్సరాల నుండి మందకృష్ణ మాదిగ,మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ద్వారా పోరాటం చేస్తున్నారని అలాంటి కృష్ణమాదిగ పై



కొందరు స్వార్ధపూరిత మైన మాల నాయకులు అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదని స్వారాంధ్ర ఎమ్మార్పిఎస్ గుంటూరు జిల్లా అధ్యక్షులు మక్కెన ప్రభాకర్ మాదిగ తదితరులు పేర్కొన్నారు.స్వర్ణాంధ్ర ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఏసుబాబు మాదిగ ఆదేశాల మేరకు జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు మాట్లాడారు.అన్నదమ్ముల్లా ఇంతకాలం కలసి ఉన్నా మాల మాదిగలను విడగొట్టే ప్రయత్నంలో వర్గీకరణ అంశాన్ని తీసుకొచ్చి,ఒకర్ని ఒకరు కొట్టుకొని చచ్చే విధంగా ప్రయత్నం చేస్తున్నాడు మందకృష్ణ మాదిగ అని,అనుచిత వ్యాఖ్యాలు చేస్తున్న వారికి హెచ్చరికలు జారీ చేస్తున్నామని పేర్కొన్నారు.మంద కృష్ణ మాదిగ పై అవాకులు చవాకులు పేలితే ఊరుకునేది లేదని నాయకులు తెగేసి చెప్పారు.డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అందించిన రిజర్వేషన్ ఫలాలు ఎస్సీ కులాల్లోని అందరికి అందానే ఏకైక లక్ష్యంతో మంద కృష్ణ మాదిగ పోరాట చేస్తున్నారనే విషయాన్ని ప్రతిఒక్కరూ గుర్తుపెట్టుకోవాలన్నారు. ఇప్పటికైనా మంచి జ్ఞానం కలిగి మాదిగలతో ప్రేమ కల్గి వర్గీకరణకు ఆయా మాల నాయకులు సహకరిస్తారని ఆశిస్తున్నామన్నారు. ప్రభుత్వం చేసే సర్వేలో మాదిగల ఐక్యత చూపించి,మాదిగల బాధను వినిపించి,త్వరగా వర్గీకరణ జరిగి రిజర్వేషన్ ఫలాలను మాదిగ మరియు మాదిగ ఉపకులాల వారు పొందుకునే విధంగా మన బలగాన్ని ఐకమత్యాన్ని చూపించాలని పిలుపు నిచ్చారు.కార్యక్రమంలో స్వరాంధ్ర ఎమ్మార్పిఎస్ గుంటూరు జిల్లా అధ్యక్షులు మక్కెన ప్రభాకర్ మాదిగ, గుంటూరు సిటి గౌరవ అధ్యక్షులు పేరుపోగు చంద్రశేఖర్ మాదిగ,గుంటూరు నగర అధ్యక్షులు సుబ్బయ్య మాదిగ,ఉపాధ్యక్షులు గూడూరి ఎజ్రా మాదిగ,వన్ టౌన్ అధ్యక్షులు బల్లారపు శ్యామ్ మాదిగ,టూ టౌన్ అధ్యక్షులు సురేష్ మాదిగ,చెంచు మాదిగ,విజయ్ మాదిగ, చంద్రయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# 15న అవగాహనలో 321వ ఆరోగ్యసభ

**గుంటూరు కల్చరల్,డిసెంబర్ 13,ప్రభాతవార్త :** అవగాహన సంస్థ గత 15సంవత్సరాలుగా క్రమం తప్పకుండా నిర్వహిస్తున్న ఆరోగ్యసభలో భాగంగా ఈవారం దంత వ్యాధులు,ఫిజియోథెరఫీలపై ఆరోగ్యసభ నిర్వహించనుందని సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి తెలిపారు.సంస్థ కార్యాలయంలో డిసెంబర్ 15వ తేది ఆదివారం జరిగే 321వ ఆరోగ్యసభలో ప్రముఖ దంతవైద్యులు డాక్టర్ టి.హర్షవర్ధన్,ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ సుజాత వక్తలుగా పాల్గొంటారన్నారు.ఆరోగ్యాభిలాషులందరూ ఈ ఆరోగ్యసభకు హాజరుకావాలని డాక్టర్లతోజరిగే ఇష్టాగోష్టి కార్యక్రమాలను ఉపయోగించుకోవాలని అవగాహన సంస్థ విజ్ఞప్తి చేస్తుంది.

# టెక్ బి కోర్సుకు దరఖాస్తుల ఆహ్వానం

**గుంటూరు విద్య,డిసెంబర్ 13,ప్రభాతవార్త :** ప్రముఖ అంతర్జాతీయ టెక్నాలజీ కంపెనీ హెచ్‌సిఎల్ టెక్, తమ టెక్ బి ప్రోగ్రామ్ కోసం అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని ప్రకటించింది.12వ తరగతి తర్వాత విద్యార్థులు తమ కేరీర్లను ప్రారంభించేందుకు ఈ కోర్సు ఎంతగానో దోహదపడుతుందన్నారు.ఎంపికైన అభ్యర్థులు హెచ్‌సిఎల్ టెక్‌లో 12నెలల శిక్షణ పొందుతారు.విజయవంతంగా శిక్షణ పూర్తి చేసినవారికి కంపెనీతో ఫుల్ టైమ్ ఉద్యోగాలు అందజేయబడతాయి.ప్రతిష్టాత్మకమైన సంస్థలైన బిట్స్ పిలాని,ఐఐటి కొట్టాయం,శస్త్ర,అమిటి యూనివర్సిటీ వంటి సంస్థల నుంచి ఆన్‌లైన్ ద్వారా పార్ట్‌టైమ్ లో ఉన్నత విద్యను అభ్యసించవచ్చున్నారు.ప్రాతినిధ్యం వహించబడని నేపధ్యాలకు చెందిన విద్యార్థులకు అందుబాటులో ఉండడానికి,చేరికను నిర్ధారించడానికి హెచ్‌సిఎల్ టెక్ నేషనల్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్,వివిధ రాష్ట్రాల స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్లతో భాగస్వామ్యం చెందింది.

# పంచారామ ప్రధమ క్షేత్రము అమరావతిలో హనుమత్ వ్రత ప్రత్యేక పూజలు



**అమరావతి, డిసెంబర్ 13 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లా అమరావతి సుప్రసిద్ధ పుణ్యక్షేత్ర మైన శ్రీ బాల చాముండికా సమేత అమరేశ్వర స్వామి దేవస్థానంలో ఉపాలయమైన ప్రసన్న ఆంజనేయస్వామి దేవస్థానంలో శుక్రవారం స్వామి వారికి అత్యంత భక్తి శ్రద్ధలతో పంచామృతా భిషేకాలు జరిపి తదనంతరం స్వామివారిని విశేష అలంకరణ చేశారు. అర్చకులు కృష్ణకేశవ ఆచార్యులు భక్తులకు స్వామివారి దర్శన భాగ్యం కల్పించారు. మార్గశిర శుద్ధ త్రయోదశి ని పురస్కరించుకొని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దర్శనం చేసుకున్నారు. ఆలయ కార్య నిర్వహణ అధికారి సునీల్‌కుమార్ భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. భక్తులు అందరూ స్వామివారి పూజల్లో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొంది తీర్థ ప్రసాదాలు స్వీకరించి తన్మయత్వం పొందారు.

# దేవాలయ అభివృద్ధికి దాతలు ముందుకు రావాలి

## -కార్యనిర్వహణాధికారి నిడమానూరి శ్రీనివాసరావు

**బ్రాహ్మణకోడూరు(పొన్నూరు), డిసెంబర్ 13,ప్రభాతవార్త:** మండల పరిధిలోని బ్రాహ్మణ కోడూరు గ్రామంలో వేంచేసియున్న శ్రీ రుక్మిణి సత్యభామా సమేత శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయ ప్రాంగణంలో కొలువై వున్న శ్రీ



దాసాంజనేయస్వామివారికి భక్తులు వెండి ఆభరణాలను సమర్పించారు. దాతలు గ్రామానికి చెందిన పొట్టి సీత, బ్రాహ్మణకోడూరు సేవా సంఘం సభ్యులు స్వామివారికి కానుకగా వెండి తమలపాకులు-110, వెండి కర్పూర హారతి-1, వెండి సాంబ్రాణి కడ్డీల స్టాండ్స్-2(మొత్తం 1.250కిలోల) సమర్పించారు. వీటిని కార్యనిర్వహణాధికారి నిడమానూరి శ్రీనివాసరావు చేతుల మీదుగా స్వామివారికి అందజేశారు. దాతలు కార్యనిర్వహణాధికారి వద్ద నుంచి రశీదు పొందారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ దేవాలయంలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలకు దాతలు ముందుకు రావాలని కోరారు. దాతల సహాయంతోనే దేవాలయాలు మనుగడ సాగిస్తాయన్నారు. ప్రభుత్వ భాగస్వామ్యం ఉన్నప్పటికీ భక్తుల భాగస్వామ్యం అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో అర్చకస్వామి ఎస్.పార్ధసారథి, చక్రపాణి తదితరులున్నారు.

# గుర్తు తెలియని వ్యక్తి మృతి



**మాచర్ల, డిసెంబరు 13 ప్రభాతవార్త:** చికిత్స పొందుతూ గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన గురువారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బుధవారం మాచర్ల పట్టణంలోని కూరగాయల మార్కెట్ వద్ద ఓ వ్యక్తి అపస్మారక స్థితిలో పడి ఉండగా, అతనిని మాచర్ల ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మెరుగైన వైద్యం కోసం అతనిని నరసరావుపేట ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ గురువారం మృతి చెందినట్లు పోలీసులు పేర్కొన్నారు. వ్యక్తి వయసు సుమారు 45 సంవత్సరాలు. వైట్ టీషర్టు ధరించి ఉన్నాడు. అతని దగ్గర ఎలాంటి గుర్తింపు కార్డులు లేకపోవడంతో ఎవరనేది గుర్తించలేకపోయారు. మృతదేహాన్ని ఎవరైనా గుర్తించగలిగితే మాచర్ల పట్టణ పోలీసు స్టేషన్ 9440796240 నంబర్లో సంప్రదించాలని పోలీసులు తెలిపారు.

# వైభవంగా కొనసాగుతున్న సామూహిక హోమాలు

**నిజాంపట్నం, డిసెంబరు 13, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన నిజాంపట్నంలో వేంచేసి యున్న శ్రీవేణుగోపాలస్వామి, శ్రీ ప్రసన్నాంజ



నేయస్వామి ఆలయ ప్రాంగణంలో బ్రహ్మశ్రీ సద్గురు జగన్నాధస్వామి అనుగ్రహంతో స్వామి ఆశ్రమ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నవకోటి జప నవ వింశతి 29వ పూర్ణాహుతి మహాయజ్ఞం సామూహిక హోమాలు 3వ రోజు కొనసాగాయి. ఈ సందర్భంగా శుక్రవారం విఘ్నేశ్వరపూజ, పుణ్యాహవచన, సామూహిక హనుమాన్ హోమాలను భక్తులు వైభవంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు, బ్రహ్మశ్రీ సద్గురు జగన్నాధస్వామి ఆశ్రమ సేవాసమితి, బ్రహ్మశ్రీ శివకేశవ జగన్నాధస్వామి పీఠం అధ్యక్షుడు కనిగల్పుల మోహన్‌కృష్ణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన సౌకర్యాల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యత

రేపల్లె(నిజాంపట్నం), డిసెంబరు 13, ప్రభాతవార్తః ప్రజలకు మెరుగైన సౌకర్యాలు, కనీస వసతుల కల్పనే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తున్నదని టిడిపి నాయకుడు మంత్రి సోదరుడు అనగాని శివప్రసాద్ అన్నారు. శుక్రవారం రేపల్లె పట్టణంలోని 13వ వార్డులో సిసి రోడ్ నిర్మాణానికి ఆయన శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రజలకు తాగునీటి సౌకర్యంలో ఎలాంటి ఇబ్బందిలేకుండా చూస్తామన్నారు. అరవపల్లి వద్ద ఉన్న ఎంఎల్‌డి



ఫిల్టర్ పాయింట్‌ను, చంద్రమౌళిపార్కులో శిధిలావస్థలో ఉన్న మున్సిపాలిటి భవనాలను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ కట్టా మంగ, కమీషనర్ కాకర్ల సాంబశివరావు, పంతాని మురళీధరరావు, కొలసాని రాము, పంతానిసాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వీరవల్లి గోపాలకృష్ణమూర్తి మృతి బాధాకరం



**రేపల్లె(నిజాంపట్నం), డిసెంబరు 13, ప్రభాతవార్తః** మృధుస్వభావి వీరవల్లి గోపాలకృష్ణమూర్తి మృతి బాధాకరమని గుడివాడ శాసనసభ్యుడు వెనిగండ్ల రాము అన్నారు. శుక్రవారం స్థానిక వీరవల్లి కోటయ్య ఫంక్షన్ హాలులో వీరవల్లి గోపాలకృష్ణ మూర్తి సంతాపసభలో ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మంత్రి సోదరుడు అనగాని శివప్రసాద్, కొలసాని రాము తదితరులు పాల్గొన్నారు.

# 400 లీటర్ల బెల్లంఊట ద్వంసం



**నగరం(నిజాంపట్నం), డిసెంబరు 13, ప్రభాతవార్తః** నాటుసారా తయారీ కోసం నిల్వ ఉంచిన 400 లీటర్ల బెల్లంఊట ద్వంసం చేశామని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ నగరం సిఐ ఎం శ్రీరామ్‌ప్రసాద్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ నిజాంపట్నం మండలం దిండి అదవల దక్షిణ ప్రాంతంలో సుమారు 3 కిలో మీటర్ల దూరంలోని అడవులలో నాటుసారా తయారీ కోసం నిల్వ ఉంచిన 400 లీటర్ల బెల్లంఊట కనుగొని ద్వంసం చేశామని తెలిపారు. నాటుసారా తయారీ కోసం ఏర్పాటు చేసిన బట్టీని ద్వంసం చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఇఎస్‌టిఎఫ్ ఎస్ఐ ఎ శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారన్నారు.

# డివైడర్‌ను ఢీకొన్న కారు

## -త్రుటిలో తప్పిన పెను ప్రమాదం



**పొన్నూరు, డిసెంబర్ 13,ప్రభాతవార్త:** పట్టణంలోని జీబిసి రోడ్డు తహశీల్దార్ కార్యాలయం సమీపంలో ఓ కారు డివైడర్‌ను ఢీ కొట్టింది.పట్టణంలో రోడ్ల వెడల్పు చేపట్టిన అధికారులు ఆ తర్వాత రోడ్డును నిర్మాణం చేశారు కానీ, ఎలాంటి సూచకలను ఏర్పాటు చేయలేదు. రూరల్ పోలీస్ స్టేషన్ నుంచి కూరగాయల మార్కెట్ వరకు విస్తరణ చేపట్టిన అధికారులు డివైడర్‌ను మాత్రం రూరల్ పోలీస్ స్టేషన్ నుంచి భావనారాయణస్వామి దేవాలయం దక్షిణపు వైపు వరకు మాత్రమే నిర్మాణం చేశారు. ఈ డివైడర్ మలుపులో ఉండడంతో బాపట్ల వైపు నుంచి గుంటూరు వైపుకు వెళ్ళేవారికి డివైడర్ సక్రమగంగా కనపడక తరుచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇప్పటికే ఓ ట్రావెల్ బస్సు డివైడర్‌ను ఢీ కొట్టింది. ఇటీవల మరో రెండు కార్లు ఈ డివైడర్‌ను ఢీ కొట్టడం జరిగింది. తాజాగా శుక్రవారం రాత్రి సుమారు 7గంటల ప్రాంతంలో బాపట్ల వైపు నుంచి గుంటూరు వైపుకు వెళ్ళ కారు మలుపులోని డివైడర్ కనపడకపోవడంతో ఢీ కొట్టింది. కారులోని బెలూన్లు ఓపెన్ కావడంతో కారులోని వారికి ఎలాంటి ప్రమాదం జరగలేదు. ఇప్పటికైనా ఆర్‌అండ్‌బి అధికారులు రోడ్డుపై జీబ్రా లైన్లు వేయించాలని సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని ప్రజానీకం కోరుతున్నారు.

# రెవెన్యూ సదస్సుకు 24 అర్జీలు

**పొన్నూరు, డిసెంబర్ 13,ప్రభాతవార్త:** మండల పరిధిలోని బ్రాహ్మణ కోడూరు గ్రామంలో శుక్రవారం రెవెన్యూ సదస్సుల్లో భాగంగా గ్రామ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ మహమ్మద్ జియావుల్ హక్ పాల్గొని మాట్లాడుతూ



రైతులు భూ సమస్యలతో అనేక ఇబ్బందులు పడుతున్నట్లు కూటమి ప్రభుత్వం దృష్టికి వచ్చిన నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రెవెన్యూ సదస్సులను నిర్వహించేందుకు శ్రీకారం చుట్టారన్నారు. ఈ సదస్సుల ద్వారా చాలా వరకు సమస్యలు పరిష్కరామయ్యే అవకాశం ఉందన్నారు. గతంలో కూడా ప్రభుత్వం అనేక పర్యాయాలు రెవెన్యూ సదస్సులను నిర్వహించి కుప్పలు తెప్పలుగా ఉన్న భూ సమస్యలను పరిష్కరించిందన్నారు. అయితే కొన్ని చోట్ల సమస్యలు పెండింగ్‌లో ఉండటానికి కారణం కొంత మంది కోర్టులను ఆశ్రయించడం, మరి కొంత మంది సమస్యల పరిష్కారానికి శ్రద్ధ చూపకపోవడం వల్లే ఇంకా సమస్యలు ఉన్నాయన్నారు. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన అర్జీలకు 30రోజుల్లో పరిష్కారాన్ని చూపిస్తామన్నారు. ఈ రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామంలో గ్రామ సభ ద్వారా మ్యుటేషన్ కోసం-15, పట్టాదారు పాసుపుస్తకాలు మార్పిడి కోసం-4, ఎఫ్‌లైన్ కోసం-2, అడంగల్ సరిచేసేందుకు-2, డిజిటల్ సిగ్నేచర్ కోసం ఒక దరఖాస్తు కలిపి 24అర్జీలు అందినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కార్యాలయ సూపరింటెండెంట్ కుంచకర రాజా రమేష్ మోహన్, మండల సర్వేయర్ అడపాల సత్య నారాయణ, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ మొగ సాటి శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ రామారావు, కార్యనిర్వహణాధికారులు నిడమానూరి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# నేడు మండలంలో కరెంటు కోత

**పెదకూరపాడు, డిసెంబర్ 13 ప్రభాతవార్త :** మండలంలో విద్యుత్ లైన్ల మరమ్మత్తులు, తీగలకు అడ్డంగా ఉన్న చెట్లు తొలగింపు కార్యక్రమం శనివారం చేపడుతున్నట్లు విద్యుత్‌శాఖ ఏఈ రామకృష్ణ తెలిపారు. మరమ్మత్తుల కారణంగా ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందన్నారు. ఈ అసౌకర్యాన్ని వినియోగదారులు గమనించి ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఏఈ కోరారు.

# రైతుల సమస్యలపై కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన మాజీ ఎమ్మెల్యే



**పెదకూరపాడు, డిసెంబర్ 13 ప్రభాతవార్త :** ధాన్యం కొనుగోలు విషయంలో దళారీ వ్యవస్థ ఎక్కువగా నడుస్తుందని మాజీ ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. శుక్రవారం కలెక్టర్‌ను కలిసి రైతుల సమస్యలపై ఆయన వినతిపత్రం అందించారు. ధాన్యం బస్తా ధర రూ.1700లు ఉంటే రూ.1400లకు కొనుగోలు చేస్తూ రూ.400లను దళారి వ్యవస్థ నొక్కేస్తుందని ఆయన మండిపడ్డారు. రైతులకు మద్దతు ధర అందించాలని దళారీ వ్యవస్థకు దూరంగా ఉంచాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వైకాపా నాయకులు పాల్గొన్నారు.

# పురుగుల మందు సేవించి యువకుడు ఆత్మహత్యాయత్నం



**దుర్గి, డిసెంబర్ 13, ప్రభాతవార్త :** పురుగు మందు త్రాగి యువకుడు ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన దుర్గిలో శుక్రవారం చోటుచేసుకుంది. కారంపూడి మండలం మిరియాల గ్రామానికి చెందిన కందుల విజయ(27) దుర్గి గ్యాస్‌గూడెం సమీపంలో పురుగు మందు త్రాగి అపస్మారకస్థితికి చేరాడు. డెలివరీ బాయ్‌గా పనిచేస్తున్న విజయ్ రూ.30వేలు అప్పు అయ్యాడు. దానికితోడు ఉద్యోగం లేకపోవటం ఇంట్లో కలహాలు దీంతో మనస్థాపం చెందిన విజయ్ దుర్గికి వచ్చి మద్యం సేవించి పురుగుమందు సేవించాడు. సమాచారం అందుకున్న పోలీసులు అపస్మారక స్థితిలో ఉన్న విజయ్‌ను 108 వాహనంలో వైద్య చికిత్సకు మాచర్లకు తరలించారు. మెరుగైన చికిత్సకు నర్సరావుపేటకు తరలించారు. విజయ్‌కు భార్య అనిత, ఇద్దరు పిల్లలున్నారు.

# నీటి సంఘాల ఎన్నికల ప్రక్రియపై క్షేత్రస్థాయి సిబ్బంది దృష్టిపెట్టాలి

**రెంటచింతల, డిసెంబరు 13 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం నీటి సంఘాల ఎన్నికల నిర్వహణకు నిర్ణయించిన నేపథ్యంలో స్థానిక ఎంపీడీఓ



కార్యాలయంలో తహశీల్దారు కె.నగేష్ ఆద్వర్యంలో క్షేత్రస్థాయి సిబ్బందికి శుక్రవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించి నీటి సంఘాల ఎన్నిక నిర్వహణపై అవగాహన కల్పించారు. నీటి సంఘాల ఎన్నికల ప్రక్రియలో భాగస్వామ్యమయ్యే సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ త్వరలో జరగనున్న నీటి సంఘాల ఎన్నికల ప్రక్రియపై క్షేత్రస్థాయి సిబ్బంది ప్రతి అంశం మీద దృష్టిపెట్టి అవగాహన పెంపొందించుకుని ప్రశాంత వాతావరణంలో ఎన్నికల జరిగేందుకు కృషి చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో ఏ సమస్య, వివాదం తలెత్తకుండా ఎన్నికలు నిర్వహించేలా సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. సున్నితమైన ప్రక్రియ కావున ప్రతిఒక్కరూ బాధ్యతగా ఉంటూ పారదర్శకంగా విదులు నిర్వర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సరోజినీదేవి, ఆర్ఐ పల్లా రామకృష్ణ, మండలస్థాయి సచివాలయ ఉద్యోగులు, అంగన్‌వాడీ సిబ్బంది, పోలింగ్ అధికారులు పాల్గొన్నారు.

# రెండు ట్రాన్స్‌ఫార్మర్లు ధ్వంసం, రాగి వైరు చోరీ



**రెంటచింతల, డిసెంబరు 13 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన రెంటచింతల పంట పొలాల్లోని రెండు విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మర్లను గత రాత్రి దుండగులు ధ్వంసం చేసి రాగివైరును అపహరించారు. రెంటచింతల పరిధిలోని నెం.167 జాతీయ రహదారికి సమీపంలో ఉన్న రైతు ముత్తయ్య పంట పొలంలోని 16 కేవీ, దైద రోడ్డులోని వెంకటరెడ్డి పొలంలో ఉన్న 25 కేవీ వ్యవసాయ ట్రాన్స్‌ఫార్మర్లను గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేసి అందులోని విలువైన రాగి తీగెలను అపహకరించారు. మిగిలిన భాగాలను ఆయా పొలాల్లో వదిలివెళ్లారు. ఉదయం పొలాల వద్దకు వెళ్లిన రైతులు ట్రాన్స్‌ఫార్మర్లు చోరీకి గురైనట్లు గుర్తించి విద్యుత్తు అధికారులకు సమాచారం అందించారు. వీటి విలువ రూ.40 వేల వరకు ఉంటుందని అంచనా. దీనిపై స్పందించిన విద్యుత్తు అధికారులు చోరీకి గురైన వ్యవసాయ ట్రాన్స్‌ఫార్మర్ల స్థానంలో నూతన ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేసే దిశగా ఉన్నతాధికారులకు నివేదిస్తామన్నారు.

# ఘనంగా నిర్వహించిన హనుమత్ వ్రతం



**యడ్లపాడు, డిసెంబర్ 13, ప్రభాతవార్త :** మండలంలోని బోయపాలెం ప్రసన్నాంజనేయస్వామి దేవస్థానంలో 20వ హనుమత్ వ్రతం వేడుకలు ఘనంగా శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అలయ ప్రధాన అర్చకులు పరాంకుశం హనుమాచార్యులు వివరిస్తూ ఈ నెల 12వ తేదీ గురువారం ఉదయం 6 గంటల నుండి రామనామ సంకీర్తనతో ప్రారంభమైన కార్యక్రమాలు శుక్రవారం ఉదయం 8 గంటలకు సుదర్శన హోమం, 11 గంటల నుండి 12.30 గంటల వరకు హనుమత్ వ్రతం వ్రత యాజ్ఞికులు నిర్వహించటం జరిగిందన్నారు. ఈ పూజా కార్యక్రమాలలో దంపతులు పాల్గొని స్వామివారికి పూజా కార్యక్రమాలు నిర్వహించటం జరిగిందన్నారు. అనంతరం దేవాయల ప్రాంగణంలో దంపతులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# సుస్థిరాభివృద్ధి లక్ష్యాల స్థానికీకరణపై ముగిసిన శిక్షణ

**యడ్లపాడు, డిసెంబర్ 13, ప్రభాతవార్త :** సుస్థిరాభివృద్ధి లక్ష్యాల స్థానికీకరణ పై మండలస్థాయిలో నిర్వహించుతున్న రెండవ బ్యాచ్ నాలుగు రోజుల శిక్షణా కార్యక్రమం శుక్రవారం పూర్తిఅయ్యిందని ఎంపీడివో హేమలత తెలిపారు.



ఈ శిక్షణా కార్యక్రమంలో సుస్థిరాభివృద్ధి లక్ష్యా స్థానికీకరణ అవశ్యకత, పేదరికం లేని మెరుగైన జీవనోపాదులు కలిగిన గ్రామము, అరోగ్యవంతమై, బాలహిత గ్రామము, పచ్చదనం, పరిశుభ్రత, సామాజిక న్యాయము మరియు భద్రత కలిగిన గ్రామము, సుపరిపాలన స్నేహపూర్వక గ్రామము, మొదలగు అంశాలపై శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ఈశిక్షణ కార్యక్రమానికి గుంటూరు జిల్లా పరిషత్ డిపిఆర్‌సి నుండి నిరంజన్ రావు రావటం జరిగిందన్నారు. ఈ శిక్షణాకార్యక్రమాలలో మండల స్థాయి, గ్రామ స్థాయి అధికారులు పాల్గొన్నారని తెలిపారు.

# నీటి సంఘాల ఎన్నికలకు సర్వం సిద్ధం

**-మండలంలో పది సంఘాలకు ఎన్నికలు - నేడే ఎన్నికల ప్రక్రియ పూర్తికి కసరత్తు**

**-దాదాపుగా అన్నీ ఏకగ్రీవాలకే అవకాశం..?**

**పొన్నూరు, డిసెంబర్ 13,ప్రభాతవార్త:** మండలంలో నీటి సంఘాల ఎన్నికలకు అధికారులు సర్వం సిద్ధం చేశారు. మండలంలో పది నీటి సంఘాలు ఉన్నాయి. ఒక్కో సంఘానికి



12టీసీలు ఉంటాయి. అయితే పొన్నూరు మండలంలోనే 102టీసీలు ఉన్నట్లు అధికారులు చెప్తున్నారు. ఈ నెల 14వ తేదీన ఉదయం 8గంటలకల్లా అసాధారణ సమావేశం నిర్వహిస్తారు. టీసీల వారీగా ఒక్కో ప్రాదేశిక నియోజకవర్గం నుంచి సభ్యులు ఒకరిని ఎన్నుకుంటారు. ఈ విధంగా 12మంది కలిసి నీటి సంఘాల అధ్యక్షులను ఎన్నుకొంటారు. ఒకటి నుంచి ఆరు టీసీల వరకు ఒక భాగంగాను, ఆరు నుంచి 12 వరకు ఒక భాగంగాను విభజిస్తారు. ఒకటి నుండి ఆరు టీసీలలో అధ్యక్షుడిని ఎన్నుకొంటే మిగిలిన ఆరు టీసీల నుంచి ఉపాధ్యక్షుడిని ఎన్నుకోవాల్సి ఉంటుంది. ఒకే భాగం నుంచి ఇరువురిని ఎన్నుకునేందుకు అవకాశం లేదు. పొన్నూరు మండలంలో 315-మామిళ్ళపల్లి(7టీసీలు), 317-దండమూడి(12టీసీలు),309-నిడుబ్రోలు(9టీసీలు),310-మాచవరం(10టీసీలు),319-పొన్నూరు(10టీసీలు), 320-మునిపల్లె(12టీసీలు), 321- జూపూడి (11టీసీలు), 322-మన్నవ(10టీసీలు), 323-ఉప్పరపాలెం(9టీసీలు), 326-వల్లభరావు పాలెం(12టీసీలు) ఉన్నట్లు అధికారులు చెప్తున్నారు. 309టీసీకి ఎన్నికల అధికారిగా తహశీల్దార్ మహమ్మద్ జియావుల్ హక్, 320-మునిపల్లె ఎన్నికల అధికారిగా డిప్యూటీ తహశీల్దార్ కుంచకర రాజా రమేష్ మోహన్‌లు వ్యవహరించనున్నారు. ఇప్పటికే ఎన్నికల అధికారులు వారి సిబ్బందితో ఆయా పోలింగ్ కేంద్రాలకు వెళ్ళారు. అక్కడ ఏర్పాట్లు చేస్తున్నారు. ఒకే రోజు నామినేషన్లు, పోలింగ్ నిర్వహించడం, ఫలితాలు ప్రకటించడం కూడా జరిగిపోయేవిధంగా నిబంధనలున్నాయి. అయితే దాదాపుగా అన్ని నీటి సంఘాలు ఏకగ్రీవం అయ్యే అవకాశాలు మెండుగా ఉన్నాయి. ప్రతిపక్ష వైకాపా కనీసం పోటీకి కూడా నోచుకోకపోవచ్చని చెప్తున్నారు. ఇప్పటికే వైకాపా అధినేత వైఎస్ జగన్మోహనరెడ్డి నీటి సంఘాల ఎన్నికలను బహిష్కరిస్తున్నట్లు ప్రకటించినట్లు తెలుస్తుంది. నిడుబ్రోలు మునిసిపల్ హైస్కూల్‌లో పోలింగ్ బూత్‌లను అధికారులు పరిశీలించారు. తహశీల్దార్ మహమ్మద్ జియావుల్ హక్, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ మొగసాటి శ్రీనివాస్, ఎఎస్ఓ నల్లాని ప్రసాద్, ఎన్నికల సీనియర్ అసిస్టెంట్ ఎండి హసన్ అహమ్మద్ ఉన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె.సరస్వతి ఎన్నికల అధికారులకు అక్కడ పాఠశాలలోని వసతుల గురించి వివరించారు.

# రైతులను నట్టేట ముంచిన కూటమి ప్రభుత్వం

**-అన్నదాతలకు అండగా వైకాపా**

**బాపట్ల, డిసెంబర్13, ప్రభాతవార్త :** రైతుల అభ్యున్నతే ధ్యేయంగా వైఎస్ఆర్‌సిపి పార్టీ పని చేస్తుందని తాము అధికారంలోకి వస్తే ఏడాదికి రూ.20వేలు చొప్పున అన్నదాత సుఖీభవ చెల్లిస్తామని




వైఎస్ఆర్‌సిపి జిల్లా అధ్యక్షుడు మెరుగ నాగార్జున అన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు శుక్రవారం జిల్లాలోని ఆరు నియోజకవర్గాల నుంచి రైతుల వేలాదిగా తరలివచ్చి పట్టణంలో ర్యాలీ నిర్వహించి కలెక్టర్ కార్యాలయంకు చేరుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ ప్రస్తుత అధికార పార్టీ తెలుగుదేశం పార్టీ పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తామంటూ ఎన్నికల ముందు ఉపన్యాసాలు ఇచ్చి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రైతులను విస్మరించిందన్నారు. అన్నదాత సుఖీభవ పథకం దేవుడేరుగు కనీసం పండించిన పంటలకు కూడా గిట్టుబాటు ధరలేక రైతులు రోడ్డేకాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. అన్నదాతల కష్టాన్ని దళారులు దోచుకుంటున్న ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు. నిరసన ర్యాలీ స్థానిక వైసిపి కార్యాలయం నుంచి ప్రారంభమై ర్యాలీగా గడియారస్థంభం, పాత బస్టాండ్, చీలురోడ్డు మీదుగా కలెక్టర్ కార్యాలయంకు చేరుకున్నారు. పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని, దళారుల వ్యవస్థ వద్దంటూ రైతులు చేసిన నినాదాలతో పట్టణ పురవీధులు మారుమోగాయి. రైతుల అభ్యున్నతి కొసం రైతులు పండించిన పంటకు గిట్టు బాటు ధర కల్పించాలంటూ కలెక్టర్‌కు వినతి పత్రం అందజేసేందుకు వెళుతున్న వైసిపి పార్టీ నాయకులను, కార్యకర్తలను, రైతులను పోలీసులు అడుగడున అవాంతరాలు సృష్టించారు. అయినప్పటికి ఏమాత్రం వెనకు తగ్గని రైతన్నలు తమ సమస్యలను కలెక్టర్‌కు విన్నవించుకోవాలంటూ కలెక్టర్ కార్యాలయంకు చేరుకున్నారు. మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి మాట్లాడుతూ ఇటీవల సంబవించిన వాయుగండాల ప్రభావంతో రైతులు తీవ్రనష్టానికి గురైయారన్నారు. నష్టానికి గురైన రైతులు ప్రభుత్వ సహాయం కోసం ఎదురు చూస్తున్న ప్రభుత్వం వారిని పట్టించుకోవడంలేదన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో నాటు వేసినప్పటి నుంచి ధాన్యం కోనుగోలు వరకు రైతులకు అండగా ఉందన్నారు. రైతులకు గిట్టు బాటు ధర కల్పించి రైతులను ఆదుకున్న ప్రభుత్వం వైసిపి ప్రభుత్వమేనన్నారు. అనంతరం జెసి ప్రఖర్ జైన్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అద్దంకి నియోజకవర్గ సమన్వయకర్త పాన్నెం చిన్న హనిమిరెడ్డి, రేపల్లె నియోజకవర్గ సమన్వయకర్త ఈవూరి గణేష్, వేమూరి నియోజకవర్గ సమన్వయకర్త వరికూటి అశోక్, జిల్లా నలుమూల నుండి వచ్చిన రైతులు, పార్టీనాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# రెడ్‌క్రాస్ బ్లడ్ బ్యాంక్ పల్నాడు జిల్లా ప్రజలకు వరం

**- ఇన్‌చార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్**

**నరసరావుపేట, డిసెంబర్ 13 ప్రభాతవార్త :** రెడ్‌క్రాస్ బ్లడ్ బ్యాంక్ పల్నాడు జిల్లా ప్రజలకు ఒక వరం అని జిల్లా ఇన్‌చార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. శుక్రవారం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన బ్లడ్ బ్యాంక్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి జిల్లా




ఛైర్మన్ డాక్టర్ కంజుల జగన్‌మోహన్‌రెడ్డి అధ్యక్షత వహించారు. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు, దర్శి టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మితో కలిసి ఇన్‌ఛార్జి మంత్రి రవికుమార్ బ్లడ్ బ్యాంక్‌ను ప్రారంభించారు. రెడ్‌క్రాస్ ప్రతినిధులు పి.వి.ఎం. శరత్‌బాబు, బత్తుల మురళి, డాక్టర్ సృజన, జి.వి.ఎస్.రామ, వెంకటేశ్వర్‌రెడ్డి, బి.వి.ఐ కుమార్, హాస్పటల్ డెవలప్‌మెంట్ కమిటీ ఛైర్మన్ డాక్టర్ లక్కిరెడ్డి వెంకటేశ్వర్‌రెడ్డి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇన్‌చార్జ్ మంత్రి గొట్టిపాటి రవి మాట్లాడుతూ రాష్ట్రంలో రెడ్‌క్రాస్ బ్లడ్ బ్యాంక్‌లకు విద్యుత్ సబ్సిడీని అందిస్తున్నాను. రెడ్‌క్రాస్ వంటి సంస్థలు చేసే సేవలు అమూల్యమైనవన్నారు. పల్నాడు జిల్లాలో అత్యవసర రక్తం అవసరమైన వారికి అందుబాటులో బ్లడ్ బ్యాంక్ ఉండటం సంతోషమన్నారు. రూ.2.50 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసిన బ్లడ్ సెంటర్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఇన్‌చార్జ్ మంత్రి గొట్టిపాటి రవికుమార్ జిల్లా ప్రజలను కోరారు.

# విక్టరీ డిగ్రీ కళాశాలలో బాలికల ఖోఖో పోటీలు

**నకరికల్లు, డిసెంబర్ 13 ప్రభాతవార్త :** విక్టరీ డిగ్రీ కళాశాలలో బాలికల ఖోఖో పోటీలను ఈ నెల 17,18 తేదీలలో నిర్వహిస్తున్నట్లు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ వి.సుబ్బారెడ్డి, డైరెక్టర్ మైనీడి శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ వేణుగోపాల్ తెలిపారు. యూనివర్శిటీ పరిధిలో నిర్వహించే పోటీలకు ఆయా కళాశాలల నుండి క్రీడాకారులు తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. క్రీడాకారుల యొక్క వివరాలతో పాటు పదవ తరగతి ధృవీకరణపత్రం, ఇంటర్, కళాశాల ఐడి కార్డు వెంట తెచ్చుకోవాలన్నారు. వివరాలకు : 8886865700 ఫోన్ నెంబర్‌ను సంప్రదించాలని వారు కోరారు.

# ప్రజలను చల్లాగా కాపాడండి స్వామీ : ఎమ్మెల్యే నరేంద్ర

**పొన్నూరు, డిసెంబర్ 13,ప్రభాతవార్త:** లోకం సుభిక్షంగా ఉండేవిధంగాను, ప్రజలను చల్లగా పాడేవిధంగా దయ,కరుణ భక్తులపై కురిపించాలని ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ సిద్ధి, బుద్ధి సమేత వినాయకస్వామివారిని వేడుకొన్నారు. పట్టణంలోని 26వ వార్డులో వేంచేసియున్న శ్రీ లక్ష్మీ గణపతి



దేవాలయం స్వామివారి కళ్యాణ మహోత్సవంలో ఎమ్మెల్యే ధూళిపాళ్ళ పాల్గొన్నారు. ప్రత్యేక పూజలు చేశారు. అన్న సంతర్పణ నిర్వహించారు. దేవాలయం నిర్వాహకులు ఎమ్మెల్యే నరేంద్రకుమార్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో విజయ్‌కుమార్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దత్తాత్రేయ స్వామి వారి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి


**చిలకలూరిపేట, డిసెంబర్13, ప్రభాతవార్త:** పట్టణంలోని అగ్నిమాపక కార్యాలయం ఎదురుగా ఉన్న దత్తాత్రేయ స్వామి వారి దేవస్థాన 23వ వార్షికోత్సవాన్ని కమిటి సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీమంత్రి, నియోజకవర్గ శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి వారి తీర్ధప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త తోట



రాజరమేష్, బిజెపి సీనియర్ నాయకులు పోట్రు పూర్ణచంద్రరావు, నియోజకవర్గ కన్వీనర్ తాటిపర్తి జయరామిరెడ్డి తదితర టిడిపి నాయకులు పాల్గొని పూజలు నిర్వహించారు.

# ప్రపంచం మొత్తం జరుపుకునే పండుగ క్రిస్టమస్

**పిట్టలవానిపాలెం, డిసెంబర్13, ప్రభాతవార్త :** ప్రపంచం మొత్తం జరుపుకునే పండుగ క్రిస్టమస్ అని బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ అన్నారు. క్రీసునత నిరీక్షణ ప్రార్ధన మందిరము



మరియు మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు డాక్టర్ గ్లోరి యానెట్ సొపాటి ఆధ్వర్యంలో నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిధిగా విచ్చేసిన ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ మాట్లాడుతూ ప్రపంచంలో మొత్తంలో ఎక్కువ దేశాలలో జరుపుకునే అతి ముఖ్యమైన పండుగ క్రిస్మస్ అని ఏసుక్రీస్తు రక్షకుడని తన యొక్క సందేశంలో తెలియజేశారు. ఈ కార్యక్రమం సొపాటి ఎజ్రా శాస్త్రీ అధ్యక్షత వహించారు. ముఖ్య ప్రసంగీకులుగా గాయ వారిపాలెం నుంచి పి దావీదు, ఎల్ ఆనంద్‌రావు వాక్యసందేశం అందించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల పార్లమెంట్ క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు జంగం ప్రవీణ్, రిటైర్డ్ ఐజి రమేష్, రిటైర్డ్ ప్రొఫెసర్ డానియేల్, తదితరులు క్రిస్టమస్ గ్రీటింగ్స్ అందించారు. ఈ కార్యక్రమంలో దుస్తులు పంపిణీ చేశారు. తుఫానుకు ఇల్లు కోల్పోయిన కుటుంబానికి ఆర్థిక సహాయం చేశారు. ముఖ్యంగా గ్రామ పంచాయితీలో వెలుగులు విరజిమ్మలని శాసనసభ్యులు చేతుల మీదుగా స్థానిక ఎంపిటిసి గంగయ్య స్ట్రీట్ లైట్స్ ఎల్ఈడీ బల్బులు అందించడమైంది. నేషనల్ టాక్వోండ్ సెలక్షన్ నందు మొదటి విజేతగా నిలిచిన గ్రామానికి చెందిన మట్లపూడి ఆశీష్‌ను అభినందించి సత్కరించారు. డాక్టర్ గ్లోరి యానెట్ కుటుంబ సభ్యులు శాసనసభ్యులు ఘనంగా సత్కరించారు. అనంతరం శాసన సభ్యులు క్రిస్మస్ కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి చెన్నూబోయిన గంగయ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు కడియాల ప్రసాద్, మండల ముఖ్యనాయకులు వెంకటపతి రాజు, సాంబమూర్తి రాజు, నిజాం. మీరా. శంకర్ రెడ్డి, కిషోర్ రెడ్డి, కర్లపాలెం మండల పార్టీ అధ్యక్షులు భూపతిరావు మరియు గ్రామపార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# ప్లోరినేటెడ్ సమ్మేళనాలతో వ్యవసాయ రసాయనాల అభివృద్ధి

**-ప్రొఫెసర్ అనీస్ టిల్లీ**

**పొన్నూరు, డిసెంబర్ 13,ప్రభాతవార్త:** పురుగు మందులు, గడ్డి నిర్మూలన ఉత్పత్తుల్లో ఫ్లోరినేటెడ్ సమ్మేళనాలు ఉండటం వల్ల ఎక్కువ కాలం నిల్వ ఉండే సామర్థ్యాన్ని పొందటంతో పాలు వ్యవసాయ రసాయనాల అభివృద్ధి జరుగుతుందని ఫ్రాన్స్-లయోన్లఓని క్లాడే బెర్నార్డ్ యూనివర్సిటీ ప్రొఫెసర్ అనీస్ టిల్లీ అన్నారు. చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ అప్లైడ్ సైన్స్ అండ్ హ్యూమానిటీస్ విభాగంలో నిర్వహించిన జాయింట్ ఇండో ఫ్రెంచ్ ఇంటర్నేషనల్ సెమినార్ ఆన్ ఎక్స్‌ప్లోరింగ్ కాంటెంపోరరి విస్తాస్ ఇన్ అప్లైయింగ్(ఆర్గానో) కాటలిసిస్ ఫర్ ఫార్మా



ఇండస్ట్రీ ఫర్ సస్టేయినింగ్ ఫ్యూచర్ అనే అంశంపై మూడు రోజుల పాటు నిర్వహించిన ఇంటర్నేషనల్ సెమినార్‌ను శుక్రవారం ఘనంగా ముగించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ అనీస్ టిల్లీ మాట్లాడుతూ ఫ్లోరినేటెడ్ సమ్మేళనాలు ఔషధ పరిశ్రమ, వ్యవసాయ రసాయనాలు, మెటీరియల్స్ సైన్స్ వంటి అనేక రంగాలలో ప్రధానమైన పాత్రను పోషిస్తాయన్నారు. ఫ్లోరినేటెడ్ సమ్మేళనాలు ఔషధాల్లో సమర్థవంతమైన జీవక్రియాపరమైన లక్షణాలను అందిస్తాయన్నారు. సాంప్రదాయ పద్ధతులతో పోలిస్తే, క్యాటలైజ్డ్ వ్యూహాలు చాలా తక్కువ వ్యర్థాలను ఉత్పత్తి చేస్తాయన్నారు. కొత్త రసాయన సమ్మేళనాలు తయారు చేయడంలో ఈ వ్యూహాలు సహాయపడతాయని, ముఖ్యంగా ఔషధ పరిశ్రమ, మెటీరియల్ సైన్స్‌లో వినియోగం రోజు రోజుకు పెరుగుతుందన్నారు. మరో ముఖ్య అతిథి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆలైన్ సమ్మేళనాలు తయారీకే కాకుండా మరెన్నో రసాయన, బయోటెక్నాలజీ, మెడిసిన్, యాంటీ-వైరల్, యాంటి బ్యాక్టీరియల్ సమ్మేళనాల తయారీ రంగాల్లో విస్తృతంగా ఉపయోగపడుతుందన్నారు. సహజ ఉత్పత్తుల నిర్మాణంలో కూడా ఆలైన్ నిర్మాణాలు కీలకపాత్ర పోషిస్తాయన్నారు. ఇంకొక అతిథి ఢిల్లీ యూనివర్సిటీ ప్రొఫెసర్ పి.వెంకటేశు మాట్లాడుతూ ఫారామస్యూటికల్ పరిశ్రమలో ఐనిక్ లిక్విడ్స్, డీప్ యుటెటిక్స్ సాల్వెంట్స్ ఉపయోగం ద్వారానే పర్యావరణ అనుకూలత, ఆర్థిక లాభాలు, మెరుగైన ఔషధ నాణ్యత సాధ్యం అవుతున్నాయన్నారు. అనంతరం అతిథులను ఘనంగా సన్మానించారు. ఇంటర్నేషనల్ సెమినార్‌లో భాగంగా ప్రదర్శించిన పోస్టర్‌లలో మొదటి బహుమతి రోహిత్ ఫణీంద్ర బండారు, ద్వితీయ బహుమతి అజిత, తృతీయ బహుమతి భవ్యకు అందజేశారు. కార్యక్రమంలో ఐఐటీ ప్రొఫెసర్ జి.రమేష్, ఐఐటి ఖరగ్‌పూర్ ప్రొఫెసర్ ఎం.మధుసూధన్, విజ్ఞాన్స్ వీసి పి.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఆయా విభాగాలడీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ముగిసిన నెట్‌బాల్ టోర్నమెంట్ పోటీలు

**చిలకలూరిపేట, డిసెంబర్13, ప్రభాతవార్త:** ఆచార్య నాగార్జున యూనివర్సిటి నెట్‌బాల్ టోర్నమెంట్ పోటీలు శుక్రవారం స్థానిక డిఆర్ఎన్ కళాశాలలో జరిగాయి. ఈ కార్యక్రమానికి



డిఆర్ఎన్ఎస్‌సివిఎస్ కళాశాల ప్రిన్సిపల్ బైరా సుజాత అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యక్షులు తేళ్ల సుబ్బారావు, ఉపాధ్యక్షులు కందిమళ్ల సాంబశివరావు, కార్యదర్శి మైలవరపు శివానందకుమార్‌లు మాట్లాడుతూ క్రీడారంగంలో భారతదేశ కీర్తిని అంతర్జాతీయ స్థాయిలో చాటే విధంగా క్రీడాకారులు తయారవ్వాలని పిలుపునిచ్చారు. అనంతరం జరిగిన పోటీలలో యూనివర్సిటి ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాల జట్టు విన్నర్‌గా గెలుపొంది ట్రోఫిని కైవసం చేసుకుంది. ద్వితియ స్థానంలో డిఆర్ఎన్ఎస్‌పివిఎస్ కళాశాల జట్టు, తృతియస్థానంలో ధనలక్ష్మీ కాలేజి ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ జట్టులు గెలుపొందారు. ఉత్తమ ప్రతిభను చూపిన క్రీడాకారులను యూనివర్సిటి నెట్‌బాల్ జట్టుకు ఎంపికచేశారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ బచ్చు రామలింగేశ్వర రావు, సంయుక్త కార్యదర్శి బేతంచర్ల రామకోటేశ్వరరావు, అడ్మినిస్ట్రేటివ్ అధికారి సిహెచ్ వెంకన్నారావు, ఫిజికల్ డైరక్టర్ ప్రవీణ్, అద్యాపక, అద్యాపకేతరులు పాల్గొన్నారు.

# కాశీ అన్నపూర్ణ సత్రం ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు ఉపకారవేతనాలు పంపిణీ

**చిలకలూరిపేట, డిసెంబర్13, ప్రభాతవార్త:** ప్రముఖ స్వచ్ఛంద సేవాసంస్థ కాశీ అన్నపూర్ణ సత్రం ఆధ్వర్యంలో ఇరువురు పేద విద్యార్దులకు చదువు నిమిత్తం ఉపకార వేతనాలను పంపిణీ చేశారు. శుక్రవారం పట్టణంలోని చౌత్రా సెంటర్‌లో గల పట్టణ ఆర్యవైశ్య సంఘం కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో విద్యార్దుల తల్లి కందకట్ల శ్రీదేవికి రూ 31,000 విలువగలిగిన చెక్కును పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కొప్పురావూరి నాగేశ్వరరావు చేతులమీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భర్త చనిపోయి ఎవరి అండా లేకుండా ఉన్న తనకు తన పిల్లల చదువులు భారంగా మారయని, దానితో ఎంతో ఇబ్బందులు పడుతున్నానని, ఈ సమయంలో తన కుమారుల చదువు నిమిత్తం ఆర్ధిక



సహాయం అందించిన కాశీ అన్నపూర్ణసత్రం చైర్మన్ టిజి వెంకటేష్‌కు, అధ్యక్షులు బి వాసుకు, కార్యదర్శి విలాస్‌రావుకు, కోశాధికారి గాదేవర్‌కు, ఆర్యవైశ్య విద్యానిధి కార్యదర్శి పొట్టి శ్రీరాములుకు ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘ నాయకులు పాల్గొన్నారు.

# అబ్దుల్ కలాం ఫౌండేషన్ కర్లపాలెం ద్వారా ప్రతి శుక్రవారం సేవలు

**కర్లపాలెం, డిసెంబర్13, ప్రభాతవార్త :** అబ్దుల్ కలాం ఫౌండేషన్ కర్లపాలెం ద్వారా ప్రతి శుక్రవారం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని ఫౌండేషన్ ప్రెసిడెంట్, గ్రామ ఉప సర్పంచ్ పఠాన్ అహ్మద్ బాష తెలిపారు. కర్లపాలెం అబ్దుల్ కలాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎంవిరాజుపాలెం గ్రామానికి చెందిన పేద మహిళకు 10కేజీల బియ్యం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ



సందర్భంగా పఠాన్ అహ్మద్ బాష మాట్లాడుతూ పేదలకు ప్రతి శుక్రవారం బియ్యం, నిత్యావసర సరుకులు, దుప్పట్లు, అనారోగ్యంగా ఉన్న వారికీ ఆర్థిక చేయూత అందించడం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో షేక్ మస్తాన్ వలీ(ఆర్మీ), బహదూర్ బాష, షేక్ ఇబ్రహీం, షేక్ హబీబ్, షేక్ జిలానీ, ఉప్పాలపాటి వెంకటేశ్వరరాజు తదితరులు పాల్గొన్నారు.

# అవకతవకలపై ఉద్యోగులను విచారించిన డిఎల్‌పిఓ లక్ష్మీనారాయణ

**నాదెండ్ల, డిసెంబర్13, ప్రభాతవార్త:** మండలంలోని చందవరం గ్రామ పంచాయితీలో పలు అవకతవకలు జరిగాయని సామాజిక కార్యకర్త రమణారెడ్డి ఉన్నతాధికారులకు పిర్యాదు చేశారు. ఆయన చేసిన పిర్యాదుపై స్పందించిన ఉన్నతాధికారులు సంబందిత అధికారులను ఆదేశించడంతో శుక్రవారం డివిజన్ పంచాయితీ అధికారి లక్ష్మీనారాయణ చందవరం గ్రామ



సచివాలయంలో విచారణ చేపట్టారు. ఈ సందర్బంగా గతంలో పనిచేసిన పంచాయితీ కార్యదర్శులు గడ్డం లక్ష్మీ కాంతారావు, జె జరీనా, సాహిదా, మారుతీ బాబులను ఆయన విచారించి వారి నుంచి వివరణ తీసుకున్నారు. సమగ్ర నివేదికను ఉన్నతాధికారులకు అందచేసామని ఆయన తెలిపారు.

# స్వచ్ఛమైన తాగునీరు తాగాలి

**కర్లపాలెం, డిసెంబర్13, ప్రభాతవార్త :** క్లోరినేషన్ చేసిన మంచినీటిలో లవణాలు, ఖనిజాలు, పుష్కలంగా ఉంటాయిని ఈటిసి ప్రాంతీయ శిక్షణా కేంద్రం ప్రిన్సిపాల్ డి వెంకటరావు అన్నారు. గ్రామాల సుస్థిరాభివృద్ధి శిక్షన కార్యక్రమంలో ఆయన



పాల్గొన్నారు. కర్లపాలెం మండల పరిషత్ కార్యాలయంలో జరుగుతున్న సుస్థిరాభివృద్ధి, లక్ష్యాల స్థానికీకరణ సర్పంచ్‌లు, మండల స్థాయి అధికారులకు శిక్షణ తరగతులు ముగిశాయి. ఈ సందర్భంగా వెంకటరావు మాట్లాడుతూ మనం త్రాగే నీటిలో టిడిస్100 నుంచి 150పిహెచ్ వాల్యూ 7.5 ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో అద్దూరి శ్రీనివాసరావు, ఈఓఆర్‌డి ఐనంపూడి శ్రీనివాసరావు, ఏఓ సుమంత్ కుమార్, పశువైద్యాధికారి రేచల్ దివ్య, ఏపిఎం శ్రీనివాసులు రెడ్డి, సర్పంచ్‌లు, కార్యదర్శులు, పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులపై దాడి దుర్మార్గం

**- నిందితులపై హత్యాయత్న కేసు నమోదు చేయాలి**

**నరసరావుపేట టౌన్, డిసెంబర్ 13 ప్రభాతవార్త :** జర్నలిస్టులపై దాడి దుర్మార్గమని



పులివెందుల నియోజకవర్గంలోని వేముల తహశీల్దార్ కార్యాలయం ఎదుట జర్నలిస్టులపై దాడి చేసిన నిందితులపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలని ఏపియుడబ్ల్యూజే నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం పల్నాడు కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి జేసి సూరజ్‌కు నాయకులు వినతిపత్రం అందజేశారు. ఎంఐఎం, పిడియం, పికెఎస్ నాయకులు జర్నలిస్టుల ఆందోళనకు సంఘీభావం తెలిపారు. నాయకులు సాక్షి రమణారెడ్డి, టీవీ-9 ప్రసాద్, వార్త జగన్‌మోహన్‌రెడ్డి, ఐ న్యూస్ నాగరాజు, రమేష్, లవ్‌కుమాం రెడ్డి, ప్రజా సంఘాల నాయకులు మాట్లాడారు. వార్త సేకరణకు వెళ్ళిన విలేకర్లపై పోలీసుల ఎదుటే కర్రలు, రాళ్ళు, రాడ్డులతో దాడికి అధికారపార్టీ నాయకులు పాల్పడ్డారన్నారు. వీడియోలు, ఫోటోలతో సాక్ష్యాలు ఉన్న ఈ సంఘటనపై నిందితులకు సంబంధించి హత్యాయత్నం కేసు నమోదు చేయాలని జర్నలిస్ట్ నాయకులు డిమాండ్ చేశారు. బాధిత విలేకర్లకు రక్షణ కల్పించాలన్నారు. తొలుత నిరసన ర్యాలీ నిర్వహించి నిందితులను శిక్షించాలని నినాదాలు చేశారు.

# డిసెంబర్ 15న జగ్గయ్యపేటలో ఆత్మీయ సమ్మేళనం

**విజయవాడ, డిసెంబర్ 13, ప్రభాతవార్త :** ఈనెల 15వ తేదీన జగ్గయ్యపేటలో గంటల శకుంతలమ్మ కళాశాల గ్రౌండ్లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు జీ తెలుగు ప్రతినిధులు తెలిపారు. ఆర్‌పి పట్నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొనే ఈ కార్యక్రమంలో అభిమానులు తమ అభిమాన నటీనటులను కలిసే అవకాశం కల్పించేందుకు జీతెలుగు వారి పెళ్లిసందడి కార్యక్రమం ఈ ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నామన్నారు.

# ఘనంగా పొట్టి శ్రీరాముల వర్ధంతి వేడుకలు


**బాపట్ల, డిసెంబర్13, ప్రభాతవార్త :** అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా బాపట్ల పట్టణంలోని రైల్వే స్టేషన్ వద్దగల ప్రభుత్వ ఏరియా వైద్యశాల నందు గల అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్, బాపట్ల జిల్లా వారి అధ్యక్షతన పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# ఘనంగా మిలాప్ సమావేశం

**విజయవాడ, డిసెంబర్ 13, ప్రభాతవార్త :** విజయవాడలో రిటైలర్ మిలాప్ శుక్రవారం ఘనంగా నిర్వహించారు. విజయవాడ ప్రాంతంలోని రిటైలర్లను కలిసి వారితో సంభాషించి, పరస్పర అవగాహన పొందటానికి ఈ సమావేశం నిర్వహించామని ఈ సందర్భంగా జిందాల్ న్యూకోలర్ పూతవేసిన ప్రీమియ శ్రేణి షీట్లను ఆవిష్కరించినట్లు నిర్వహకులు జిందాల్ సంస్థ సేల్స్‌హెడ్, షీట్స్ డివిజన్ రాజీవ్‌శుక్లా, స్టేట్‌హెడ్ నవీన్ వల్లం వెల్లడించారు.

# స్వర్ణాంధ్ర 2047విజన్‌లో భాగస్వాములవుద్దాం

**బాపట్ల, డిసెంబర్13, ప్రభాతవార్త :** స్వర్ణాంధ్ర 2047విజన్‌లో మేమంతా భాగస్వాములవుతామని జిల్లా అధికారులంతా ప్రతిజ్ఞ చేశారు. స్వర్ణాంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్ ప్రారంభ కార్యక్రమం స్థానిక కలెక్టరేట్‌లో ప్రత్యేక్ష ప్రసారం అయ్యేలా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్ శుక్ర వారం ఏర్పాట్లు చేశారు. రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించిన డాక్యుమెంటరీ కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం



చేయగా జిల్లా అధికారు లంతా తిలకించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలలో మేమంతా చిత్తశుద్ధితో పాల్గొంటామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా హోలీ లార్డ్ పెంటతెకోస్తు చర్చి 33వ వార్షికోత్సవం

**-అధికసంఖ్యలోపాల్గొన్న క్రైస్తవ విశ్వాసులు**


**మంగళగిరి, డిసెంబర్ 13, ప్రభాతవార్త :** స్థానిక పార్కురోడ్డు 5వ లైన్‌లో గల హోలీ పెంతెకోస్తు చర్చి 33వ వార్షికోత్సవం నిడమర్రు రోడ్డులో గల అరవింద హైస్కూల్ గ్రౌండ్‌లో గురువారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన ప్రత్యేక ప్రార్ధనలో ప్రముఖ దైవ సేవకులు బర్నబాస్ సజ్జా పాల్గొని దైవ సందేశాన్ని అందించారు. గత 33 సంవత్సరాలుగా చర్చి అభివృద్ధి చెందుతూ వస్తున్న తీరును సంఘ పాస్టర్ పి.తిమోతి



వివరించారు. ముఖ్యఅతిధులకు ఆయన స్వాగతం పలికారు. గాయకులు కె.లాజర్, సురేష్. జాయ్ నిస్సి ఆలాపించిన గీతాలు ఆకట్టుకున్నాయి. వార్షికోత్సవ ప్రార్ధన అనంతరం సంఘ సభ్యులు విందు ఏర్పాటు చేశారు. జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ ఇన్‌చార్జీ ఏపి మెడికల్ సర్వీసెస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, పాస్టర్ పి.కొర్నేలి అన్న, పాస్టర్స్ అసోసియేషన్ ప్రతినిధులు ఎవిఎస్ మణీ, జాన్ లూయిస్, పాతూరి అరుణ్‌కుమార్, జి.శామ్యూల్ ప్రసాద్, ప్రభుకుమార్, మహేష్, జోసెఫ్, పాస్టర్ జాయ్ ఫిలిప్, బి.తిమోతి, బి.దేవరాజు తదితరులు పాల్గొనగా మైఖేల్ పాల్ వందన సమర్పణ చేశారు. క్రైస్తవ విశ్వాసులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

# రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన ఉప్పలపాడు జెడ్పీ పాఠశాల విద్యార్థి

**నరసరావుపేట టౌన్, డిసెంబర్ 13 ప్రభాతవార్త :** రాష్ట్రస్థాయి కౌన్సిల్ పోటీలకు ఉప్పలపాడు జెడ్పీ పాఠశాల విద్యార్థి టి.వెంకట్ కళ్యాణ్ ఎంపికయ్యారు. క్విజ్ పోటీలకు ఎంపికైన విద్యార్థి కళ్యాణ్‌ను పాఠశాల హెచ్‌ఎం కె.శ్రీనివాసరావు, సైన్స్ ఉపాధ్యాయులు ఏఏ మధుకుమార్, జి.సుధాకర్‌రెడ్డి, జోనతన్, రాజ్యలక్ష్మి, ఉషారాణి, కృష్ణ, నాగప్రసాద్‌లు అభినందించారు. డిసెంబర్ 29,30 తేదీలలో



విజయవాడలో జరిగే రాష్ట్రస్థాయి క్విజ్ పోటీల విజేతలకు అందించే మెమోంటో, ప్రశంసాపత్రం, నగదు బహుమతులను వెంకట్ కళ్యాణ్ అందుకుంటారని వారు తెలియజేశారు.

# ఎంఏఎం ఫార్మసీ విద్యార్థుల రక్తదానం

**రొంపిచర్ల, డిసెంబర్ 13 ప్రభాతవార్త :** ఎంఏఎం ఫార్మసీ కళాశాల విద్యార్థులు శుక్రవారం రక్తదానం నిర్వహించారు. కళాశాల ఛైర్మన్ ఎం.ఆర్.శేషగిరిరావు రక్తదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు రక్తదానం చేయడాన్ని ఆయన అభినందించారు. ఇటువంటి కార్యక్రమాల వలన శరీరంలోని చెడు రక్తం పోయి మంచి రక్తం తయారవుతుందన్నారు. రక్తదానం చేసిన వ్యక్తి శరీరంలో కొత్త రక్తకణాల పెరుగుదల ఉంటుందన్నారు. క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించి గుండె, కాలయ ఆరోగ్యాలను మెరుగుపరుస్తుందని ఛైర్మన్ ఎం.ఆర్.శేషగిరిరావు తెలిపారు.

## ఇంధనపొదుపు వారోత్సవాలను ప్రారంభించిన జిల్లా ఇన్‌చార్జిమంత్రి గొట్టిపాటి, ఎమ్మెల్యే అరవింద్‌బాబు

**నరసరావుపేట, డిసెంబర్ 13 ప్రభాతవార్త :** ఇంధనపొదుపు వారోత్సవాలను శుక్రవారం జిల్లా ఇన్‌చార్జిమంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎమ్మెల్యే అరవింద్‌బాబులు ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన గోడ పత్రికల ఆవిష్కరణకు విద్యుత్‌శాఖ ఎస్.ఈ. పత్తిపాటి విజయ్‌కుమార్ అధ్యక్షత వహించారు. మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషెన్సీ స్టార్ రేటింగ్ కలిగిన గృహోపకరణాలను వాడాలన్నారు. సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలను విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో విద్యుత్‌శాఖ



అధికారులు రాంబొట్లు, ఆర్.బంగారయ్య, సిబ్బంది, వినియోగదారులు పాల్గొన్నారు.

## రెవిన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే కన్నా

**సత్తెనపల్లి, డిసెంబర్ 13 ప్రభాతవార్త :** రెవిన్యూ సదస్సులను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. శుక్రవారం ముప్పాళ్ళ మండలం ముప్పాళ్ల గ్రామంలో ఏర్పాటు చేసిన రెవిన్యూ సదస్సుకు ఆయన ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కన్నా మాట్లాడుతూ గ్రామ సభల ద్వారా రెవిన్యూ సమస్యలను పరిష్కరించుకోవచ్చన్నారు. మన భూముల మీద అప్పటి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఫోటో వేసుకొని మరీ కబ్జాలు చేశారన్నారు. ఇప్పుడు కూటమి



ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆ బొమ్మ తొలగించి రాజముద్ర వేయడం జరిగిందన్నారు. ప్రజల సమస్యల పరిష్కారం దిశగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలలో ఉన్న పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

## శిశుగృహ, సఖీ-1 స్టాప్ సెంటర్లను ఆకస్మిక తనిఖీ చేసిన రాష్ట్ర బాలల హక్కుల కమిషన్‌సభ్యులు

**నరసరావుపేట టౌన్, డిసెంబర్ 13 ప్రభాతవార్త :** జిల్లా కేంద్రంలో ఉన్న శిశుగృహ, సఖీ-1 స్టాప్ సెంటర్లను శుక్రవారం రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్‌సభ్యులు బత్తుల పద్మావతి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. విలేకర్లతో మాట్లాడుతూ బాలల రక్షణకు సంబంధించిన



చట్టాలను అందరికీ తెలపాలన్నారు. చైల్డ్ హెల్ప్‌లైన్ నెంబర్ 1098కి, 112కి ఫోన్ చేసి సమాచారం ఇచ్చి సహాయం పొందవచ్చన్నారు. కార్యక్రమంలో కమిషన్ సభ్యులు పద్మావతితో పాటు మహిళా శిశు సంక్షేమశాఖ పి.డి. ఉమారాణి, పోలీస్‌శాఖ అధికారులు పాల్గొన్నారు.

## సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే అరవింద్‌బాబు

**రొంపిచర్ల, డిసెంబర్ 13 ప్రభాతవార్త :** రొంపిచర్ల మండలంలో గ్రేస్ పాస్టర్స్ ఫెలోషిప్



ఆధ్వర్యంలో నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో శుక్రవారం ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు పాల్గొన్నారు. ఆంధ్ర ఎమ్మార్పీయస్ అధ్యక్షులు కాల్వ రవి కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. కేక్ కట్‌చేసి మిఠాయిలను పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు, కాల్వ రవి మాట్లాడారు. క్రిస్మస్ శుభాకాంక్షలను తెలియజేశారు. ప్రజల కోసమే ఏసు జన్మించాడని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఏసు ప్రకటించిన శాంతి, కరుణ, దయతో జీవించాలన్నారు. భక్తి శ్రద్ధలతో భగవంతుణ్ణి ప్రార్ధించడం వలనే మంచి జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నూతన సంవత్సర క్యాలెండర్లను ఆవిష్కరించారు. పాస్టర్స్ అధ్యక్షులు ఏసుపాదం, నాయకులు పాల్గొన్నారు.

## కరాటే ఛాంపియన్‌షిప్ పోటీలలో స్మార్ట్ కిడ్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థుల ప్రతిభ

**నరసరావుపేట టౌన్, డిసెంబర్ 13 ప్రభాతవార్త :** కరాటే ఛాంపియన్‌షిప్ పోటీలలో స్మార్ట్ కిడ్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు ప్రతిభను కనపరిచారు. వివరాలను స్కూల్ డైరెక్టర్ పి.హేమలత శుక్రవారం తెలియజేశారు. 42 ఎన్‌డిబికెఐ నేషనల్ కరాటే ఛాంపియన్‌షిప్ -2024 పోటీలలో స్మార్ట్ కిడ్స్ స్కూల్ విద్యార్థులు పాల్గొన్నట్లు తెలిపారు. కర్ణాటక రాష్ట్రంలోని పుత్తూరు పట్టణంలో ఈనెల 6 నుండి 8వతేదీ వరకు బూడోకాన్ కరాటే పోటీలలో తమ విద్యార్థులు పాల్గొని స్వర్ణ, రజిత పతకాలను సాధించారన్నారు. పాఠశాలకు చెందిన సిరికొండ గౌతమ్‌కుమార్, సాకి రాజేశ్వరిదేవిలు తమ ప్రతిభతో పతకాలు సాధించినట్లు డైరెక్టర్ హేమలత తెలిపారు.

## నకరికల్లులో శిక్షణా తరగతులు

**నకరికల్లు, డిసెంబర్ 13 ప్రభాతవార్త :** నకరికల్లులో శిక్షణా తరగతులను స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో శుక్రవారం నిర్వహించారు. ఎంపిడిఓ కాశయ్య కోర్సు డైరెక్టర్‌గా వ్యవహరించారు. ఈవోపిఆర్‌డి కె.వి.శివప్రసాద్, షేక్.తస్లీమా, ఆయాశాఖల అధికారులు శ్రీనివాసరావు, ఆనందకుమారి, సమాధానం, ఎన్.మమత, కార్యదర్శి కె.అప్పారావులు పాల్గొన్నారు. గ్రామీణ ప్రాంతాలలో సుస్థిర అభివృద్ధి, లక్ష్యాల సాధనపై శిక్షణ నిర్వహించారు. గ్రామాలను అభివృద్ధి చేసేందుకు కేంద్రం ఇచ్చిన శిక్షణా పిలుపును విజయవంతం చేస్తున్నామని ఎంపిడిఓ కాశయ్య తెలిపారు.

## మాలల మహా గర్జన సభను జయప్రదం చేయాలి

**తెనాలి, డిసెంబర్ 13 (ప్రభాతవార్త) :** గత ముప్పై ఏళ్ళుగా ఎస్సీల రాజ్యాంగ ఫలాలను మాలలే అనుభవిస్తున్నారని విష ప్రచారం చేస్తున్న మంద కృష్ణ మాదిగకు మతి భ్రమించిందని అఖిలభారత మాల సంఘాల జెఏసి వ్యవస్థాపక అధ్యక్షులు అన్నవరపు కిషోర్ అన్నారు. పట్టణంలోని స్థానిక ఐతానగర్ మాలల మహాగర్జన జెఏసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. అఖిలభారత మాల సంఘాల జెఏసి రాష్ట్ర కన్వీనర్ బొనిగల ప్రదీన్ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేఖర్ల సమావేశంలో అన్నవరపు కిషోర్ మాట్లాడుతూ రేపు సాయంత్రం నాలుగు గంటలకు గుంటూరు సీతారామ టౌన్ షిప్ ఎదురుగా నిర్వహించనున్న మాలల మహా గర్జన సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఎస్సీ, ఎస్టీ వర్గీకరణపై సుప్రీం కోర్టు చేసిన సూచనలను వక్రీకరించి చూడటం సరికాదన్నారు. జడ్జిమెంట్ ఆధారంగా వర్గీకరణ పేరుతో మాలలపై రాష్ట్ర ప్రభుత్వం ఏకపక్ష కమీషన్ వేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. గత ముప్పై ఏళ్ళుగా రాజ్యాంగ ఫలాలను మాలలే అనుభవిస్తున్నారని విష ప్రచారం చేస్తున్న మంద కృష్ణ మాదిగకు మతి భ్రమించిందని అన్నారు. అనంతరం సభాధ్యక్షత వహించిన రాష్ట్ర దళిత నాయకుడు అంబేద్కరైట్ యంద్రపాటి అశోక్‌కుమార్ మాట్లాడుతూ అన్నదమ్ములుగా వ్యవహరిస్తున్న మాల, మాదిగలను వేరు చేయడానికి చేస్తున్న కుట్రను మహాగర్జన సభ ద్వారా బహిర్గతం చేస్తామన్నారు. మాలలు మనువాదులుగా, మాదిగలకు శత్రువులుగా ప్రకటిస్తున్న మంద కృష్ణ చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఆర్టికల్ 341ను వ్యతిరేకంగా సుప్రీమ్ కోర్టు వెలువరించిన తీర్పు రాజ్యాంగ విరుద్ధమన్నారు. రాష్ట్రంలో వన్‌మెన్ ఆర్ ఆర్



మిశ్రా కమీషన్‌ను రద్దు చేయాలని అన్నారు. రేపు నిర్వహించే సభకు మాల ఎమ్మెల్యే, ఎంపిలు విద్యాధికులు, రాజకీయ సామాజిక, ప్రజాస్వామ్య రాజ్యాంగ పరిరక్షకులు, మాల ఉద్యమకారులు, యువత పెద్దఎత్తున కదలి రావాలన్నారు. తెనాలి జెఏసి దళిత నాయకులు బండికళ్ళ బుల్లయ్య మాట్లాడుతూ దళితులు ఏకమైతే రాజకీయం అధికారం కైవసం చేసుకుంటారన్న భయంతో విభజించు పాలించు అన్నట్లుగా ఐకమత్యంగా మెలుగుతున్న కులాల మధ్య చిచ్చు పెడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది కంచర్ల కోటేశ్వరరావు, గెడ్డటి సుందర సునీల్, డాక్టర్ కారుమంచి రవికుమార్, కారుమంచి సునీల్ సందీప్, కిరణ్ జో్యతుల బాబి, గుమ్మడి అనిల్, యనమద్రి శ్యామ్, పిల్లి తిమోతి, పిల్లి ప్రేమ్‌కుమార్, కొల్లూరు కిరణ్‌కుమార్, పిల్లి తిమోతి తదితరులు పాల్గొన్నారు.

### సుగ్గునలంక పీఠర్‌పై ఉన్న గ్రామాలకు విద్యుత్‌కు అంతరాయం

**కొల్లూరు, డిసెంబర్ 13 (ప్రభాతవార్త) :** విద్యుత్ లైన్ల మరమ్మత్తులు కారణంగా శనివారం ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు కొల్లూరు మండల పరిధిలోని సుగ్గునలంక పీఠర్‌పై ఉన్న గ్రామాలు చిలుమూరు లంక, సుగ్గున లంక, అన్నవరపు లంక, కనిగిరిలంక, కొత్తూరు లంక, గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని వినియోగదారులు గమనించి సహకరించగలరని కొల్లూరు విద్యుత్ అధికారి శుక్రవారం తెలియజేశారు.

## సిఎం చంద్రబాబునాయుడు సభకు హాజరైన స్వచ్ఛంధ సంస్థ ప్రతినిధులు

**రాజుపాలెం, డిసెంబర్ 13 ప్రభాతవార్త :** స్వర్ణాంధ్ర 2047 విజన్‌కు సంబంధించి విజయవాడలోని ఇందిరాగాంధీ స్టేడియంలో నిర్వహించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సభకు స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులు హాజరయ్యారు. జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ కృష్ణారెడ్డి, దీనమ్మ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ ఛైర్మన్ గరికపాటి శంకరరావు, రాఘవేంద్ర ఛారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ కృష్ణకుమారి, జోసఫ్ ఆంథోనికుమార్, నీడ్స్ సేవా సంస్థ డైరెక్టర్ ప్రేమానందం, సిస్టర్ విన్నరసి పాల్గొన్నారు.



## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**సత్తెనపల్లి, డిసెంబర్ 13 ప్రభాతవార్త :** పట్టణంలో విద్యుత్ సబ్‌స్టేషన్ల మరమ్మత్తుల నిమిత్తం రెండవ శనివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని విద్యుత్‌శాఖ ఏఈ శుక్రవారం తెలియజేశారు. ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందన్నారు. వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

## పెంచిన విద్యుత్ ఛార్జీలను తగ్గించాలని సిపిఎం ఆందోళన

**సత్తెనపల్లి, డిసెంబర్ 13 ప్రభాతవార్త :** పెంచిన విద్యుత్ ఛార్జీలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం నాయకులు శుక్రవారం ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్‌కుమార్ మాట్లాడుతూ చార్జీలను తగ్గించే వరకు పోరాటం చేస్తామన్నారు. విద్యుత్ వినియోగదారులతో సమావేశం నిర్వహించారు. గతంలో వందల్లో బిల్లులు వస్తే ఇప్పుడు వేలల్లోకి ఆ బిల్లులు మారాయన్నారు. స్మార్ట్



మీటర్లు పెడితే ప్రజలపై భారాలు పెరుగుతాయన్నారు. రూ.18 వేల కోట్లు ప్రజల నుండి వసూలు చేసేందుకు ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలను పెంచిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు విమల, వెంకటేశ్వర్లు, పుల్లారావు, సైదులు, సుధారాణి, రాజ్‌కుమార్, శివపార్వతీ పాల్గొన్నారు.

## హాజీమున్నిసా చిత్రపటానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**చిలకలూరిపేట, డిసెంబర్13, ప్రభాతవార్త:** పట్టణంలోని24వ వార్డుకు చెందిన జహిరుద్దిన్ భాషా తల్లి హాజీమున్నిసా ఇటీవల మరణించారు. శుక్రవారం మాజీమంత్రి, నియోజకవర్గ శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు 24వ వార్డులోని వారి నివాసానికి వెళ్లి హాజీమున్నిసా చిత్రపటానికి నివాళులు అర్పించారు. అనంతరం జహిరుద్దిన్‌ను, వారి కుటుంబ సభ్యులను



పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాటితో పాటు జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త తోట రాజారమేష్, తదితర టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## అబ్దుల్‌కలాం భౌతికకాయానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**చిలకలూరిపేటటౌన్, డిసెంబర్13, ప్రభాతవార్త:** పట్టణానికి చెందిన సీనియర్ పాత్రికేయుడు అల్లాభక్షు తండ్రి అబ్దుల్‌కలాం మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీమంత్రి, నియోజకవర్గ శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు శుక్రవారం సలాంతోటలో గల వారి నివాసానికి వెళ్లి అబ్దుల్‌కలాం భౌతికకాయాన్ని సందర్శించి నివాళులు



అర్పించారు. అనంతరం అల్లాభక్షును, వారి కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త తోట రాజారమేష్ తదితర టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## లైట్ మోటార్ ఓనర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ కార్యకలాపాలకు అన్నివిధాల సహకారం : ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**చిలకలూరిపేట, డిసెంబర్13, ప్రభాతవార్త:** లైట్ మోటార్ ఓనర్స్ అండ్ వర్కర్స్ యూనియన్‌కు అన్నివిధాలుగా సహకారం అందిస్తానని మాజీమంత్రి, నియోజకవర్గ శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. సోమవారం జాతీయరహదారి సర్వీస్ రోడ్‌నందు నూతనంగా ఏర్పాటుచేసిన జీప్ స్టాండును ప్రత్తిపాటి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభా కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోనే పేరుగాంచిన జీపుల తయారి పరిశ్రమ చిలకలూరిపేట పట్టణంలో ఉన్నదని, ఈ రంగంలో ఉన్న కార్మికులు, డ్రైవర్లు, యజమానులకు ఉన్న కష్టాలు తనకు బాగా తెలుసునని ప్రత్తిపాటి తెలిపారు. 2004వ సంవత్సరంలో ప్రభుత్వం మోటార్ వెహికల్ రంగంపై విధించిన ఆంక్షలను నిలుపుదల చేయాలని నాటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టికి అప్పట్లోనే ఈ సమస్యను తీసుకువెళ్లినట్లు గుర్తుచేశారు. యూనియన్‌లో ఉన్న వారికి, ఇళ్లు లేని నిరుపేదలకు టిడ్కో గృహ సముదాయంలో ఇళ్ల ఏర్పాటు చేయిస్తానని, అలా ఎక్కువమంది ఇళ్లు కావలసిన వారు ఉంటే ఒక బ్లాక్ ఇప్పిస్తానని ప్రత్తిపాటి వారికి హామీ ఇచ్చారు.

## అభివృద్ధి లక్ష్యాల సాధనపై అధికారులకు శిక్షణ

**కారంపూడి, డిసెంబరు 13 ప్రభాతవార్త:** మండల పరిధిలోని అధికారులకు, సర్పంచులకు,



కార్యదర్శులకు మండలస్థాయి శిక్షణ కార్యక్రమం 12, 13 తేదీల్లో నిర్వహించారు. ప్రత్యేకాధికారి, డివిజనల్ పంచాయతీ అభివృద్ధి అధికారి గబ్బునాయక్ సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనలో భాగంగా తొమ్మిది అంశాలపై అవగాహన కల్పించారు. మహిళా స్నేహపూర్వక గ్రామాలు, బాలహిత పంచాయతీలు, బాల్యవివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ, గ్రామాల్లో నీటి సరఫరా, పారిశుధ్యం, స్వచ్ఛభారత్ వంటి కార్యక్రమాలకు సంబంధించిన విషయాలపై చర్చించారు. ఈ శిక్షణ కార్యక్రమాల్లో ఎంపీడీఓ శ్రీనివాసరెడ్డి, ఈవోపీఆర్డీ కసిన్యానాయక్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ నాగేశ్వరరావు, వెంటర్నరీ డాక్టర్ దిలీప్, మండల కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ మల్లయ్య, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఏపీఓ కోటిరెడ్డి, స్వచ్ఛభారత్ మండల కోఆర్డినేటర్ సుబ్బారావు, పంచాయతీ కార్యదర్శులు శివకుమార్, రామరాజు తదితరులు పాల్గొన్నారు.

## వరికొయ్యలను కాల్చడం భూసారానికి ముప్పు

**కారంపూడి, డిసెంబరు 13 ప్రభాతవార్త:** మండల పరిధిలోని వరి వేసిన రైతులు అవగాహనా రాహిత్యంతో వరి కోసిన తర్వాత వాటిని కాల్చకూడదని వ్యవసాయాధికారులు పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కారంపూడిలో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వరికోతల తర్వాత, వరికొయ్యలను కాల్చడం వల్ల కాలుష్యం పెరుగుతుంది. అంతేకాకుండా భూసారం దెబ్బతింటుంది. పొలంలో కలియ దున్నితే అనేక ప్రయోజనాలు ఉంటాయన్నారు. మొక్కలకు కావలసిన నత్రజని, పాస్పరస్ లభిస్తుందన్నారు. ఏ విధంగా వాటిని కలియదున్నాలో రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## పిన్నెల్లిని కలిసిన వైకాపా నేతలు

కారంపూడి, డిసెంబరు 13 ప్రభాతవార్త: సార్వత్రిక ఎన్నికల నుండి దూరంగా ఉన్న మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని కలిసేందుకు వైకాపా నేతలు శుక్రవారం నరసరావుపేట వెళ్లి కలిశారు. ఎన్నికల అనంతరం పార్టీకి దూరంగా ఉన్న రామకృష్ణారెడ్డిని కలవడంతో పార్టీ కార్యకర్తల్లో ఉత్సాహం నెలకొంది. అన్నదాతకు అండగా నిలిచేందుకు చేపట్టిన కార్యక్రమంలో పాల్గొన్నారు. గత ఎనిమిది నెలలుగా పార్టీకి, కార్యకర్తలకు అందుబాటులో లేకపోవడంతో నిరుత్సాహం ఆవరించింది. పిన్నెల్లి రాకతో కార్యకర్తల్లో భరోసా నెలకొంది.



## నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

**కారంపూడి, డిసెంబరు 13 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కారంపూడి, గాదెవారిపల్లె సబ్‌స్టేషన్ పరిధిలోని 33 కేవీ, 11కేవీ, ఎల్‌టీ లైన్ల మరమ్మతుల దృష్ట్యా శనివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్తు శాఖ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు గొల్లపల్లి వీరాంజనేయులు శుక్రవారం తెలిపారు. రైతులు, వినియోగదారులు, ప్రజలు సహకరించాలని కోరారు.

## సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి : డీఎస్పీ జగదీష్

**మాచర్ల, డిసెంబరు 13 ప్రభాతవార్త:** సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు గురజాల డీఎస్పీ జగదీష్ అన్నారు. శుక్రవారం మాచర్ల రూరల్ పోలీసు స్టేషన్‌ను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ జగదీష్ మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని పలు సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు పేర్కొన్నారు. గ్రామాల్లో శాంతి భద్రతలపై ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నట్లు తెలిపారు. సాధారణ తనిఖీల్లో భాగంగా పోలీసు స్టేషన్‌ను సందర్శించినట్లు చెప్పారు. పోలీసు స్టేషన్లోని రికార్డులను



పరిశీలించారు. పెండింగ్‌లో ఉన్న కేసుల గురించి ఎస్సై నారాయణస్వామిని అడిగి తెలుసుకున్నారు. డీఎస్పీ వెంట రూరల్ సీఐ నజీర్‌బాషా, పోలీసులు ఉన్నారు.

## విద్యార్థులు మనోభావాన్ని పెంపొందించుకోవాలి

**సత్తెనపల్లి, డిసెంబర్ 13 ప్రభాతవార్త :** విద్యార్థులు మనోభావాన్ని పెంపొందించుకోవాలని ఆంధ్రప్రదేశ్ బెటాలియన్ కమాండర్ బల్‌బీర్‌సింగ్ అన్నారు. ఎన్‌సిసి క్యాడెట్లు జట్టుగా పని చేసి ముందుకు వెళ్లాలన్నారు. విద్యార్థి దశ నుండే క్రమశిక్షణ, శారీరక దృఢత్వం కలిగి ఉండాలన్నారు. ఎన్‌సిసి శిక్షణా శిబిరంలో ప్రిన్సిపాల్ జె.కె.గుప్తా, కిరణ్‌రెడ్డి, రోహిత్ పాల్గొన్నారు.

## బాధితునికి సీఎం సహాయనిధి అందజేత

**రెంటచింతల, డిసెంబరు 13 ప్రభాతవార్త:** సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మండల కేంద్రమైన రెంటచింతలకు చెందిన బాధితునికి ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి సాయమందించారు. రెంటచింతలకు చెందిన శీలం చిన్నరత్నం అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నాడు. చికిత్స కోసం సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకున్నారు. స్థానిక తెదేపా



నేతలు బాధితునికి సహకారం అందించి ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడంతో చిన్నరత్నానికి రూ.90 వేల చెక్కును ఎమ్మెల్యే శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా నేతలు సుమంత్‌రెడ్డి, బోడపాటి రామకృష్ణ, సిద్ధయ్య, ఒరుగంటి ఇన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రైతుల గురించి మాట్లాడే అర్హత వైకాపాకు లేదు

### - జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి పులిహరి

**మాచర్ల, డిసెంబరు 13 ప్రభాతవార్త:** రైతుల గురించి మాట్లాడే అర్హత వైకాపాకు లేదని జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి పులి హరి అన్నారు.



శుక్రవారం మాచర్ల జనసేన పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హరి మాట్లాడుతూ ఎన్నికలు జరిగిన ఆరు నెలల కాలంలోనే కూటమి ప్రభుత్వం ప్రజల మన్ననలు పొందుకుందన్నారు. మంచి పరిపాలన అందిస్తున్న తరుణంలో వైకాపా నాయకులను ప్రజలు మర్చిపోతారేమోనని, తమ ఉనికిని కాపాడుకునేందుకు రైతుల గురించి మాట్లాడుతున్నారన్నారు. గత ఐదేళ్ల అధికార మత్తులో అరాచక పాలన చేశారన్నారు. రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరాన్ని నాశనం చేసి రైతులకు తీవ్ర అన్యాయం చేశారన్నారు. రైతులకు సబ్సిడీపై రావాల్సిన వ్యవసాయ పరికరాలను అందకుండా చేశారన్నారు. వరికపూడిసెల శంకుస్థాపనకే పరిమితం చేశారు. ధర్మవరం ఎత్తిపోతల పథకం పనులు నిలిపివేశారన్నారు. వైకాపా అయిదేళ్ల పాలనలో రాష్ట్రవ్యాప్తంగా కౌలు రైతులు 3000 మంది ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. జనసేన పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ తన సొంత డబ్బుతో రైతాంగాన్ని ఆదుకున్నారన్నారు. మాచర్ల నియోజకవర్గంలో 40 కుటుంబాలకు సాయం చేశారన్నారు. కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌లు ప్రధాని మోడీ సహకారంతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లడానికి కంకణం కట్టుకుని ఒక యజ్ఞంలా పని చేస్తున్నారన్నారు. ఈ యజ్ఞాన్ని వైకాపా రాక్షసులు ఏమీ చేయలేరన్నారు. ఈ కార్యక్రమంలో మాచర్ల నియోజకవర్గ అధికార ప్రతినిధి నక్షత్ర ప్రసాద్, మండల అధ్యక్షులు గుండెబోయిన సాంబశివరావు, గంధం మల్లయ్య, కేసానుపల్లి కృష్ణబాబు, కొమెర లీల, కొప్పుల వెంకటరమణ, వినోద్, ఆకుల జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## ధూళిపాళ్ళకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కన్నా

**సత్తెనపల్లి, డిసెంబర్ 13 ప్రభాతవార్త :** పొన్నూరు శాసనసభ్యులు ధూళిపాళ్ళ నరేంద్రకుమార్‌కు ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ శుక్రవారం శుభాకాంక్షలను తెలియజేశారు. ధూళిపాళ్ళ ప్రత్యక్ష రాజకీయాలలో 30 సవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆయనను ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యేగా, సంగం డైరీ ఛైర్మన్‌గా ప్రజలకు సేవలు అందిస్తున్నారన్నారు. ప్రత్యక్షంగా, పరోక్షంగా వందలాది కుటుంబాలకు ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అండగా నిలవడం సంతోషమని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ తెలిపారు.

## డయల్‌యువర్ డిఎంను సద్వినియోగం చేసుకోండి

**సత్తెనపల్లి, డిసెంబర్ 13 ప్రభాతవార్త :** డయల్‌యువర్ డిఎం కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని డిపో మేనేజర్ జి.ఎస్.వి.వి.కుమార్ శుక్రవారం విజ్ఞప్తి చేశారు. శనివారం ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు డయల్‌యువర్ డిఎం కార్యక్రమం జరుగుతుందన్నారు. సత్తెనపల్లి పట్టణ, పరిసర ప్రాంత ప్రజలు తమ సమస్యలను తెలిపేందుకు 9959225429 నెంబర్‌కు కాల్ చేయాలన్నారు.

## ఎన్నికలు సజావుగా నిర్వహించాలి

### - తహశీల్దార్ గుమ్మడి సిద్ధార్ధ

**కొల్లిపర, డిసెంబరు 13 ప్రభాతవార్త:** నీటి పంఘాల ఎన్నికలను సజావుగా నిర్వహించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని తహశీల్ధార్ గుమ్మడి సిద్ధార్ధ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని వల్లభాపురం పిఓలు, ఏపిఓలకు సాగునీటి ఉన్నికలపై సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిద్దార్ధ



మాట్లాడుతూ ఎన్నికల సమయంలో పొరపాట్లు జరిగితే తగిన చర్యలు తీసుకుంటామన్నారు. ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ఎన్నికలు నిర్వహించాలన్నారు. సాయంత్రం 3 గంటల నుంచి 5 గంటల వరకు అద్యక్షుడు, ఉపాద్యక్షుడులను ఎన్నుకోవటం జరుగుతుందన్నారు. సమావేశంలో ఎంపీడీఓ విజయలక్ష్మి, ఎఎస్ఓ మనోహర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు సాధించేందుకు కృషి చేయాలి

**కొల్లిపర, డిసెంబరు 13 ప్రభాతవార్త:** ప్రభుత్వ అధికారులందరూ గ్రామ పంచాయతీ సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు సాదించేందుకు కృషి చేయాలని ఎంపీడీఓ విజయలక్ష్మి అన్నారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై సర్పంచ్‌లకు. .కార్యదర్శులకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రసంగించారు. ఎంపిపి భీమవరపు పద్మావతి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో విజయలక్ష్మి మాట్లాడుతూ అన్నిశాఖల అధికారులు అందరూ సమన్వయంతో పనిచేయాలన్నారు. అనంతరం పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు పలు అంశాలపై సర్పంచ్‌లకు, కార్యదర్శులకు శిక్షణ నిర్వహించారు. కార్యక్రమంలో ఈవోపిఆర్‌డి భార్గవ్, పంచాయతీరాజ్ ఏఈ అవుతు సాంబిరెడ్డి ,సీనియర్ అసిస్టెంటు శ్రీనివాసమూర్తి, వివిధ శాఖాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కూటమి విజయం లక్ష్యంగా ఆలపాటిని గెలిపిద్దాం

### -పట్టభద్రుల సమావేశంలో వక్తల పిలుపు

**తెనాలి, డిసెంబర్ 13 (ప్రభాతవార్త) :** కృష్ణ, గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎన్నికలో అభ్యర్థి ఆలపాటి విజయం, కూటమి ప్రతిష్టకు దర్పణం కావాలని పట్టభద్రుల ఆత్మీయసమావేశంలో వక్తులు పిలుపునిచ్చారు. స్థానిక ఎన్వీఆర్ కన్వెన్షన్ హాల్లో శుక్రవారం సాయంత్రం తెనాలి, వేమూరు నియోజకవర్గాల పట్టభద్రుల ఆత్మీయ సమావేశం విజయానికి దిశా నిర్ధేశం చేసే తీరుగా కొనసాగింది. తొలుత తెలుగుదేశం వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రమారావు విగ్రహానికి పూలదండలు వేసి నివాళి అర్పించారు. అనంతరం సమావేశాన్ని ఉద్దేశించి వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు మాట్లాడుతూ కృష్ణ, గుంటూరు జిల్లాల పట్టభద్రుల అభ్యర్థిగా ఆలపాటి రాజేంద్రప్రసాద్ పోటీ చేసేందుకు దోహదపడిన అంశాలను విశ్లేషించారు. ప్రజల నాయకుడిగా ఆలపాటి చరిష్మా, తెనాలి, వేమూరు నియోజకవర్గాలతో పాటుగా ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా ప్రాధాన్యత సంతరించుకున్న విషయం అన్నారు. ఆలపాటి విజయం కూటమి ప్రతిష్టకు దర్పణం అని ఆ దిశగా సమిష్టి కృషి చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పట్టభద్రుల అభ్యర్థిగా ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను గెలిపించుకోవడం ద్వారా రెండు జిల్లాలలో పట్టభద్రులకు బలమైన నాయకుడి అండ లభిస్తుందన్నారు. మాజీ ఎమ్మెఈ్సు ఎస్ రామకృష్ణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కూటమి ప్రభుత్వం ద్వారా తీసుకునే నిర్ణయాలకు పట్టభద్రుల ఎమ్మెల్సీగా ఆలపాటి రాజేంద్రప్రసాద్ మెరుగైన విధానాలకు సారధిగా నిలుస్తారని అన్నారు. సమావేశాన్ని ఉద్దేవించి మాజీ మంత్రి, తెనాలి నియోజకవర్గ పార్టీ సమన్వయకర్త, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ తమ సుదీర్ఘ ప్రసంగంలో విజయ సోపానానికి దోహదపడే దిశ నిర్ధేశం అన్నారు. ఈ సమావేశంలో నాయకులు నాన్నకు నేను సుధాకర్, పట్టణ పార్టీ అధ్యక్షులు తాడిబోయిన హరిప్రసాద్, తెనాలి, వేమూరు నియోజకవర్గాల్లోని పార్టీ నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

14-12Pg5.qxd:14-12Pg5.qxd 01/01/01 9:18 AM Page 1



# 18వేల మంది భారతీయులకు డిపోర్టేషన్ ముప్పు?

## అక్రమ వలసదారుల జాబితా రూపొందిస్తున్న అధికారులు

**వాషింగ్టన్, డిసెంబరు 13:** అమెరికా అధ్యక్షుడుగా ఎన్నికయిన డొనాల్డ్‌ట్రంప్ అధికారం చేపట్టిన వెంటనే అక్రమ వలసదారులపై చర్యలుచేపడ తానని ముందే ప్రకటించిన సంగతి తెలిసిందే. అందుకు అనుగుణంగానే అధికారిక ఆదేశాలు ఇచ్చేందుకు యంత్రాంగం సిద్ధం అవుతోంది. అమెరికా ఇమ్మిగ్రేషన్ అధికారులు కూడా అటువంటి వారి జాబితారూపొందించే పనిలో నిమగ్నం అయ్యారు. ఈక్రమంలో 18 వేల మంది ప్రవాస భారతీయులు అమెరికా డిపోర్టే షన్ ముప్పు ఎదుర్కొంటున్నట్లు తెలుస్తోంది. అమెరికాలో అక్రమంగా నివసిస్తున్న వారికి సంబంధించి యుఎస్ ఇమ్మిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఇటీవల గణాంకాలు విడుదల చేసింది. మొత్తంగా 14.45 లక్షలమంది ఈజా బితాలో ఉండగా 2,61,651 మందితో హోండు రాస్ మొదటిస్థానంలో ఉంది. గ్వాటెమాలా నుంచి రెండున్నరలక్షలమంది మెక్సికో, ఎల్ సాల్వెడార్‌దేశాలకు చెందినవారు మరింత ఎక్కువ ఉన్నారు. ఈ జాబితాలో 17,940 మంది



భారతీయులు కూడా ఉన్నట్లు ఇవాస్ నివేదికలో వెల్లడించింది. సుమారు 37 వేలమంది చైని యులు కూడా ఈ ముప్పుతో ఉన్నారు. అమె రికాలో లక్షలాదిమంది భారతీయులు అనధికా రికంగా ఉంటున్నట్లు అంచనా. సరైన పత్రాలు లేని వీరంతా చట్టబద్ధతకోసం ప్రయ త్నిస్తున్నారు. ఐసియనుంచి క్లియరెన్స్ వచ్చేం దుకు ఏళ్ల సమయం పడుతున్నట్లు తెలుస్తోంది. ఇదే సమయంలో గత మూడేళ్లలో అక్రమ మార్గాల్లో అగ్రరాజ్యంలో అడుగుపెట్టేందుకు ప్రయత్నిస్తూ 90వేలమంది భారతీయులు పట్టు బడటం ఆందోళనకర విషయం. అక్రమ వలస దారులపై కఠినంగా వ్యవహరించేందుకు సిద్ధమ వుతున్న ట్రంప్ బాధ్యతలుచేపట్టిన వెంటనే భారీ స్థాయిలో డిపోర్టేషన్ ఆపరేషన్‌చేపడతానని స్పష్టంచేస్తున్నారు. ఈక్రమంలో భారత్‌వైపు నుంచి సహకారం అందడంలేదని అమెరికా అధి కారులు చెపుతున్నారు. ఈప్రక్రియను పరిష్కరిం చేందుకు భారత్, అమెరికా రెండూ కూడా దౌత్యపరంగా కృషిచేస్తున్నాయి. చట్టబద్ధంగా వలసవచ్చేవారికి మార్గం సులువుచేస్తానని కాబోయే అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ ఇటీవల పేర్కొన్న విషయం తెలిసిందే. అమెరికాకు అక్ర మంగా వలస వచ్చిన తల్లిదండ్రుల సంతానం (డ్రీమర్స్)లో చాలామంది ఇక్కడే పుట్టిపెరిగారని వారిలో అనేకమంది గొప్ప ఉద్యోగాలు వృత్తుల్లో ఉన్నారని ఒక ఇంటర్వ్యూలో వెల్లడించారు. వారి సమస్యను పట్టించుకుంటానని ట్రంప్ చెప్పడం భారతీయులకు కొంత ఉపశమనం కలిగిస్తోంది.



# రాజ్యాంగం అంటే సంఘ్ రూల్‌బుక్ కాదు..

## పార్లమెంట్‌లో ప్రియాంక గాంధీ ధ్వజం

**న్యూఢిల్లీ, డిసెంబరు 13:** రాజ్యాంగం అంటే సంఘ్ బుక్ కాదని దేశప్రజలకు దిశానిర్దేశంచేసే పవిత్ర గ్రంథం అని ప్రియాంక గాంధీ పేర్కొ న్నారు. రాజ్యాంగం ఆమోదించి 75 సంవత్స రాలు అయిన సందర్భంగా పార్లమెంటులో జరిగిన చర్చలో ప్రియాంక గాంధీ మాట్లాడుతూ బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్‌లపై విమర్శలుచేసారు. రాజ్యాంగం అంటే సంఘ్‌బుక్ కాదన్నారు. బిజెపి నిరంతరం గతం గురించే మాట్లాడు తుందని, దేశప్రగతికోసం ఇపుడేంచేస్తున్నారో మాట్లాడాలని దేశంలో జరిగే అన్నింటికీ నెహ్రూనే కారణమా, నెహ్రూపేరును, ఆయన ప్రసంగాలను మీరు పుస్తకాలనుంచి తొలగించ గలరేమోకానీ స్వాతంత్ర్య పోరాటంలో జాతి నిర్మాణంలో ఆయన పాత్రను చెరిపేయలేరని ప్రియాంక గాంధీ అన్నారు. 2017లో జరిగిన ఉన్నావ్ అత్యాచార ఘటనను ఆమెప్రస్తా వించారు. ఇలాంటి ఘటనల్లో బాధితులకు పోరాడే హక్కును రాజ్యాంగమే కల్పించిం దన్నారు. ఆదాని వ్యవహారంపై కాంగ్రెస్ ఎంపి పరోక్షంగా విమర్శలు చేసారు. ఒక్కరిని కాపాడ టంకోసం 142 కోట్లమంది భారతీయుల ప్రయో జనాలను విస్మరిస్తున్నారని, సంపద, రోడ్లు, పోర్టులు, గనులు అన్నీ ఆయనకే కట్టబెడుతు న్నారని మండిపడ్డారు. ప్రజల తరపున పోరాడే ప్రతిపక్షాల గళాన్ని అణచివేసేందుకు తప్పుడు కేసులు పెడుతున్నారని దుయ్యబట్టారు. దర్యాప్తు సంస్థలను దుర్వినియోగంచేసి విపక్షనే తలపై వేధింపులకు పాల్పడుతున్నారని ఆరోపిం చారు. ప్రపంచంలోని మరే దేశంలోను లేనివి ధంగా మన స్వాతంత్ర్య పోరాటానికి ఒక ప్రత్యేకత ఉందని సత్యం, అహింస అనే పునా దులపైనే మనం పోరాడామని మన స్వాతంత్ర్య ఉద్యమం ప్రజాస్వామ్యగళం అని దానినుంచి ఉద్భవించిందే రాజ్యాంగమని ఇది కేవలం డాక్యు మెంట్‌కాదని, అంబేద్కర్; మౌలానా ఆజాద్, రాజగోపాలాచారి, నెహ్రూ వంటి ఎంతోమంది నేతలు ఎన్నో ఏళ్లపాటు తమ జీవితాలను అంకితంచేసి దీన్ని రూపొందించారని అన్నారు. ప్రజా హక్కులు, ప్రభుత్వానికి వ్యతిరేకంగా గళమెత్తే శక్తిని రాజ్యాంగం మనకు కల్పించిం దన్నారు.

ఇది దేశ ప్రజలను కాపాడే సురక్షా కవచంలా ఉందని అయితే దీన్ని బద్దలుకొట్టేందుకు అధికార ఎన్డీయే ప్రభుత్వం ఎన్నో ప్రయత్నాలు చేసిందన్నారు. గడచిన పదేళ్లలో ఈరక్షణ కవచాన్ని బలహీనపరిచిందని, లేటరల్ ఎంట్రీ, ప్రైవేటీకరణ వంటి చరనయలతో రిజర్వేషన్లను బలహీనపరిచేందుకు కేంద్రం యత్నిస్తోం దన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో ఎక్కువ మెజార్టీ వచ్చి ఉరంటే రాజానయంగాన్ని మార్చాలని ఎన్డీయే భావించిందని, అది జరక్కపోవడంతో ఆ ప్రతిపాదనలపై వెనక్కి తగ్గిందన్నారు. ఇది సంవిధాన్, సంఘ్ రూల్‌బుక్ కాదని కాంగ్రెస్ ఎంపి దుయ్యబట్టారు. కులగణన జరగాలని దేశ ప్రజలంతా కోరుకుంటున్నారన్నారు.



మహిళా డాక్టర్‌పై హత్యాచార కేసు..

# ఆర్జీకర్ మెడికల్ కాలేజీ మాజీ ప్రిన్సిపాల్‌కు బెయిల్

**కోల్‌కతా, డిసెంబరు 13:** దేశవ్యాప్తంగా సంచల నం రేపిన లేడీ డాక్టర్ హత్యాచార కేసులో ఆర్జీ కర్ మెడికల్ కాలేజీ మాజీ ప్రిన్సిపాల్ సందీప్ ఘోష్‌కు కోర్టు బెయిల్ మంజూరు చేసింది. అయితే మెడికల్ కాలేజీలో ఆర్థిక అవకతవకలకు సంబంధించిన మరో కేసులో విచారణ ఎదు ర్కొంటున్న ఆయన జైలులోనే ఉండనున్నారు. పశ్చిమబెంగాల్ రాజధాని కోల్‌కతాలోని ఆర్జీ కర్ మెడికల్ కాలేజీ అండ్ హాస్పిటల్‌లో ఆగస్టు 9న నైట్‌డ్యూటీలో ఉన్న ట్రైనీ డాక్టర్‌పై అత్యాచారం, హత్య జరిగింది. కోల్‌కతా హైకోర్టు ఆదేశాలతో ఈ కేసు దర్యాప్తును సిబిఐ చేపట్టింది. మెడికల్ కాలేజీ మాజీ ప్రిన్సిపాల్ సందీప్ ఘోష్‌తోపాటు కేసు నమోదులో ఆలస్యం వహించిన పోలీసు అధికారి అభిజిత్ మోండల్‌ను సిబిఐ అరెస్టు చేసింది. కాగా, నాటి నుంచి రిమాండ్ నిమిత్తం జైలులో ఉన్న వీరిద్దరికి సీల్దా కోర్టు శుక్రవారం బెయిల్ మంజూరు చేసింది. 90 రోజుల వ్యవధిలో తప్పనిసరిగా చార్జిషీట్ దాఖలు చేయనందుకు కోర్టు బెయిల్ మంజూరు చేస నట్లు వారి తరుపు న్యాయవాదులు తెలిపారు. మరోవైపు ఆర్జీ కర్ మెడికల్ కాలేజీలో జరిగిన ఆర్థిక అవకతవకలకు సంబంధించిన మరో కేసులో సిబిఐ విచారణను మాజీ ప్రిన్సిపాల్ సందీప్ ఘోష్ ఎదుర్కొంటున్నారు. ఈ నేప థ్యంలో ట్రైనీ డాక్టర్ హత్యాచారం కేసులో బెయిల్ లభించినప్పటికీ ఆయన జైలులో ఉండనున్నారు.

# ఉక్రెయిన్‌పై భారీ వైమానిక డ్రోన్లతో రష్యా దాడి

**కీవ్, డిసెంబరు 13:** ఉక్రెయిన్ రాజధాని కీవ్ సహా పలు ప్రాంతాలపై రష్యా విరుచుకుపడింది. తాజాగా డజన్లకొద్దీ క్రూయిజ్ క్షిపణులు, వైమానిక డ్రోన్లతో కీవ్‌పై మాస్కో దాడులు కొనసాగిస్తోంది. శీతాకాలం కావడంతో ఉక్రెయిన్ వాసులను చలికి బలి చేయడానికే ఇక్కడి పవం గ్రిడ్‌ను లక్ష్యంగా చేసుకొని ఈ దాడులు చేస్తు న్నట్లు అధికారులు భావిస్తున్నారు. 'ఉక్రెయిన్‌పై శత్రువులు బీభత్సాన్ని కొనసాగిస్తున్నారు' అని ఆ దేశ ఇంధన మంత్రి హెర్మన్ హలుష్చెంకో పేర్కొ న్నారు. అర్ధరాత్రి దేశంలో పశ్చిమ ప్రాంతాలపై రష్యా వాయు ప్రయోగ బాలిస్టిక్ కింజాల్ క్షిపణులను కూడా ఉపయోగించిందని తెలిపారు. కాగా ఇటీవల వందలకొద్దీ గ్లైడ్ బాంబులను రష్యా తమ దేశంపై ప్రయోగించిందని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ వెల్లడించిన సంగతి తెలిసిందే. 800 కెవిబి శ్రేణికి చెందిన 1500



కిలోల బరువు ఉన్న బాంబులతో దాడులు చేసినట్లు తెలిపారు.

ఈ క్రమంలోనే మరోసారి రష్యా భారీగా డ్రోన్లను ప్రయోగించింది. ఇదిలా ఉండగా ఉక్రెయిన్‌పై ఆక్రమణకు పాల్పడిన రోజే తమ వద్ద ఉన్న అణ్వాయుధాలను యుద్ధంలో వాడేందుకు రష్యా సిద్ధంగా ఉందని రష్యా నుంచి పారిపోయిన ఓ సైనికుడు వెల్లడించాడు.

# టైమ్స్ పర్సన్ ఆఫ్‌ది ఇయర్‌గా 'ట్రంప్'



**వాషింగ్టన్, డిసెంబరు 13:** అమెరికా కొత్త అధ్య క్షుడు డొనాల్డ్‌ట్రంప్‌ను టైమ్ మ్యాగజైన్‌పర్సన్ ఆఫ్‌ది ఇయర్ అవార్డుకు ఎంపికచేసింది. 2024లో వార్తల్లో వ్యక్తిగా ఆయన నిలిచారని ఆ పత్రికి వివరించింది. 2016లో ఒకసారి ట్రంప్ పర్సన్ ఆఫ్‌ది ఇయర్‌గా నిలిచారు. ఆ తర్వాత 2019 అధ్యక్ష ఎన్నికల్లో విజయం సాధించిన జోబైడెన్; ఉపాధ్యక్షురాలు కమలా హ్యారిస్‌లకు ఆగౌరవం లభించింది. గత ఏడాది ఈ టైటిల్‌ను పాప్‌స్టార్ టేలర్ స్విఫ్ట్ అందుకున్నారు. ముం దురోజు న్యూయార్క్ స్టాక్ ఎక్ఛేంజిలో ఓపెనింగ్ బెల్‌ను ట్రంప్‌మోగించారు. ఉదయం 9.30 గం టలకు ఆయన ఈ కార్యక్రమంలో పాల్గొని కార్య కలాపాలు ప్రారంభించారు. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో విజయం సాధించిన డొనాల్డ్ ట్రంప్ జనవరిలో బాధ్యతలు స్వీకరిం చనున్నారు. ఈ క్రమంలోనే ట్రంప్ ప్రమాణ స్వీకారనిధికి భారీగా విరాళాలు అందుతు న్నాయి. తాజాగా ఫేస్‌బుక్ ఇన్‌స్టాగ్రామ్‌ల యాజమాన్య కంపెనీ మెటా ఈ నిధికి ఎనిమిది కోట్లు విరాళంగా అందిం చనున్నట్లు వెల్లడించింది.

# రాజ్యాంగ నిర్మాణ కృషిని ఉద్దేశపూర్వకంగానే విస్మరించారు

## రాజ్యాంగంపై చర్చను ప్రారంభిస్తూ రాజ్‌నాథ్‌సింగ్

**న్యూఢిల్లీ, డిసెంబరు 13:** భారత రాజ్యాంగం ఆమోదించి 75 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా పార్లమెంటులో జరుగుతున్న ప్రత్యేక చర్చను కేంద్ర ప్రభుత్వం తరపున రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌షింగ్ లోక్‌సభలో ప్రవేశపె ట్టారు. రాజ్యాంగ నిర్మాణానికి కృషిచేసిన కొంతమంది ప్రయత్నాలను ఉద్దేశపూర్వకంగానే విస్మరించారని మంత్రి వ్యాఖ్యలుచేసారు. రాజ్యాంగ రూపకల్పనలో కీలకపాత్రపోషించిన కొందరి పాత్ర విస్మరణకు గురయిందని, స్వాతంత్ర్య ఉద్యమ పోరాటస్ఫూర్తినుంచి ఈ రాజ్యాంగం ఉద్భవించిందని మంత్రి వెల్లడిం చారు. అపుడు రాజ్యాంగాన్ని రూపొందించేం దుకు ఏర్పాటయిన కమిటీలో భాగం కాక పో యినా ఈప్రక్రియలో కీలకపాత్ర పోషించారం టూ మదన్‌మోహన్ మాలవీయ, లాలాలజ్ పాత్‌రాయ్, భగత్‌సింగ్; వీర్ సావర్కర్ వంటి ప్రముఖుల పేర్లను ప్రస్తావించారు. ఒక పార్టీ



రాజ్యాంగాన్ని హైజాక్ చేసేందుకు ప్రయ త్నిం చిందని కాంగ్రెస్‌పై పరోక్ష విమర్శలు చేసారు. ఈ ప్రకటనతో దిగువసభలో తీవ్ర గం దరగోళం ఏర్పడింది. మంత్రి వ్యాఖ్యలను వ్యతిరేకిస్తూ విపక్ష సభ్యులు తీవ్ర నిరసన వ్యక్తం చేసారు. శనివారం వరకూ కొనసాగే ఈచర్చకు ముగిం పుగా ప్రధానిమోడీ లోక్‌సభలో వివరణ ఇస్తారు.

# ఢిల్లీలో మరో నాలుగు స్కూళ్లకు బాంబు బెదరింపు



**న్యూఢిల్లీ, డిసెంబరు 13:** దేశ రాజధాని ఢిల్లీలో మరోసారి పాఠశాలలకు బాంబు బెదిరింపులు రావడం తీవ్ర కలకలం రేపింది. పశ్చిమవిహార్ లోని ఢిల్లీ పబ్లిక్‌స్కూలు, కేంబ్రిడ్జ్ పాఠశాల సహా పలు విద్యాసంస్థలకు శుక్రవారం తెల్లవారు జామున బెదరింపు ఈమెయిల్స్ వచ్చాయి. అప్ర మత్తమైన యాజమాన్యం వెంటనే ఢిల్లీపోలీ సులకు ఫిర్యాదులు చేసింది. పోలీసులు, అగ్ని మాపక సిబ్బంది, బాంబు నిర్వీర్య దళంతో అక్కడకు చేరుకుని తనిఖీలు చేపట్టారు. ఇప్పట వరకూ ఎలాంటి పేలుడు పదార్థాలు లభించక పోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఈమెయిల్ ఎక్కడినుంచి వచ్చిందన్న దానిపై పోలీసులు ఆరాతీస్తున్నారు. మెయిల్ ఐపి అడ్రస్ ఎక్కడిదనే కోణంలోదర్యాప్తుచేస్తున్నారు. ఢిల్లీలో పాఠశాలలకు బెదిరింపులు రావడం వారంలో ఇది రెండోసారి. నాలుగురోజుల క్రితమే 40కిపైగా స్కూళ్లకు ఈ తరహా బెదిరింపులే వచ్చాయి. వాటిని పేల్చకుండా ఉండాలంటే 30వేల డార్లు ఇవ్వాలని ఆగంతకులు బెదిరిం చారు. అయితే అది నకిలీదని తర్వాత ప్రాథమిక దర్యాప్తులో తేలింది. ఈ ఏడాది ఆరంభంనుంచి ఢిల్లీఇతరప్రాంతాల్లో పాఠశాలలకు పలుమార్లు బాంబు బెదిరింపులు వచ్చిన సంగతి తెలిసిందే. ఇక అక్టోబరులో రోహిణి ప్రాంంలోని ఒక సిఆర్‌పిఎఫ్ స్కూలు బయట బాంబుపేలుడు చోటుచేసుకోవడం తీవ్ర కలకలం రేపింది.

# గగన్‌యాన్ కోసం మరో కీలక ఘట్టం

## సాలిడ్ మోటార్ సెగ్మెంట్ రూపకల్పన

## శ్రీహరికోటలో వేగంగా మానవ రహిత గగన్‌యాన్ ఏర్పాట్లు

**శ్రీహరికోట (తడ), డిసెంబరు 13 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ గగన్‌యాన్ పనుల్లో మరింత వేగం పెంచింది. ఇస్రో శాస్త్రవేత్తలు ఎప్పటికప్పుడు గగన్‌యాన్ కోసం ఏదో ఒక కార్యక్రమాన్ని చేపడుతున్నారు. తాజాగా గగన్‌యాన్ ప్రాజెక్టు కోసం రూపొం దిస్తున్న భారీ రాకెట్ ప్రయాణానికి సంబంధించి మొదటి సాలిడ్ మోటారును లాంచ్ కాంప్లెక్స్‌కు



అనుసంధాన భవనానికి గగన్‌యాన్ సాలిడ్ మోటారును తరలించిన దృశ్యం

తరలించారు. గతంలో ఎల్‌విఎం3గా నిర్మాణం జరుపుకున్న మన మార్క్3 రాకెట్లను గగన్‌యాన్ కోసం హెచ్‌ఎల్‌విఎం3 జి1గా రూపొందిస్తున్నారు. హెచ్ అంటే హ్యూమన్ జి1లో గగన్‌యాన్1 చేర్చి ఈ రాకెట్‌ను చకచకా రూపొందిస్తున్నారు. ఇందులో భాగంగా జనవరిలోనే మనుషులు లేకుండా గగన్‌యాన్‌ను ప్రయోగించడానికి శ్రీహరికోటలో రాకెట్ నిర్మాణం పనులు వేగం పుంజుకున్నాయి. ఈ రాకెట్‌కు మొదటి దశ అనుబంధంగా ఉండే సాలిడ్ మోటార్ సెగ్మెంట్‌ను హెచ్‌ఎంపిసి ప్రొడక్షన్ ప్లాంట్ నుంచి ఎఫ్ఇఎబి అనుసంధాన భవనానికి తరలించినట్లు ఇస్రో శుక్రవారం ప్రకటించింది. శ్రీహరికోటలోని షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్ జెండా ఊపి ఈ సెగ్మెంట్‌ను అనుసంధాన భవనానికి వెళ్లేందుకు అధికారికంగా ప్రారంభించారు.



# లోక్‌సభలో ప్రియాంక గాంధీ తొలి ప్రసంగంపై రాహుల్ ప్రశంస

**న్యూఢిల్లీ, డిసెంబరు 13:** వయనాడ్ ఎంపిగా గెలిచి లోక్‌సభలో తొలిసారి అడుగుపెట్టారు. కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ వాద్రా. తాజాగా రాజ్యాంగంపై జరిగిన చర్చ సందర్భంగా సభలో ఆమె తొలి ప్రసంగం చేశారు. దీనిపై ఆమె సోదరుడు, లోక్‌సభలో విపక్ష నేత రాహుల్‌గాంధీ స్పందించారు. తన తొలి ప్రసంగం కంటే ప్రియాంక స్పీచ్ బాగుందంటూ ప్రశంసలు కురిపించారు. చాలా విషయాలపై ఆమె అద్భుతంగా మాట్లాడారని అన్నారు. ప్రతి విషయాన్ని సమగ్రంగా వివరిం చారని అన్నారు. భారత రాజ్యాంగాన్ని ఆమో దించుకొని 75వ ఏడాదిలోకి అడుగుపెట్టిన సం దర్భంగా లోక్‌సభలో ప్రత్యేకచర్చ జరుగుతోంది. ఇందులో విపక్షాల తరఫున కాంగ్రెస్ నాయకు రాలు ప్రియాంక గాంధీ వాద్రా చర్చను ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆమె అధికార బిజెపి, ఆరెస్సెస్‌పై ఘాటు విమర్శలు గుప్పిం చారు. ఒక వ్యక్తి కోసం 142 కోట్ల మంది ప్రయోజనాలను విస్మరిస్తున్నారని మండిప డ్డారు. రాజ్యాంగాన్ని మార్చాలని బిజెపి ప్రయ త్నించిందని, కానీ లోక్‌సభ ఫలితాలతో ఆ నిర్ణ యంపై వెనక్కి తగ్గారని ఎద్దేవా చేశారు. రాజ్యాంగం అంటే సంఘ్ రూల్ బుక్ కాదని మండిపడ్డారు.

## ముగ్గురు శక్తిమంతమైన

# భారతీయ మహిళలు

### ఫోర్బ్స్ జాబితాలో వెల్లడి

**న్యూఢిల్లీ, డిసెంబరు 13:** ప్రపంచంలోని అత్యంత శక్తివంతమైన వంద మంది మహిళల జాబితాలో ముగ్గురు భారతీయ మహిళలు చేరారు. కేంద్ర ఆర్థికమంత్రి బిజెపి సీనియర్ నాయకురాలు నిర్మ లా సీతారామన్ ఈజాబితాలో 28వ స్థానంలో నిలిచారు. వాణిజ్యం, వినోదరంగం, రాజకీ యాలు, విధాన రూపకల్పన, భూరి విరాళాలప రంగా వీరిని ఎంపికచేసింది. ఈ ముగ్గురు మహి ళలు వారివారి రంగాల్లో అనితర సాధ్యమైన సేవలందించినట్లు ఫోర్బ్స్ ప్రకటించింది. ఇక ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ పరంగా కీల కమైన పోర్టుఫోలియోలను చేపట్టారు. నాలుగు లక్షలకోట్ల డాలర్ల ఆర్థికవ్యవస్థ ఉన్న భారత్‌కు ఆర్థికమంత్రిగా ఆమె మళ్లీ సారథ్యం వహిస్తు న్నారు. జపాన్, జర్మనీలను కూడా దాటేసేవి ధంగా జిడిపిని తీర్చిదిద్దే కృషిలో ఆమె కీలకంగా పనిచేసారు. 2027నాటికి మూడో అతిపెద్ద ఆర్థికవ్యవస్థ ఉన్న దేశంగా భారత్ ఉంటుందని ఫోర్బ్స్ అంచనా వేసింది. మహిళా సాధికార తపరంగా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడం, రుణపరపతి, ఆర్థిక అక్షరా స్యతను మహిళల్లో పెంపొందించే దిశగా ఆమె కృషిచేసింది. రాజకీయాల్లోకి రాకముందు సీతారామన్ యుకె, బిబిసి ప్రపంచ సేవల విభాగం లోను, బ్రిటన్‌లోని వ్యవసాయ ఇంజనీర్ల సం ఘంలో కూడా సేవలందించారు. జాతీయ మహి ళా కమిషన్‌కు సభ్యురాలిగా కూడా పనిచేసారు. ఇక ఫోర్బ్స్ జాబితాలో 81వ స్థానంలో రోష్ని నాడార్ మల్హోత్ర నిలిచారు. ఆమె ప్రస్తుతం హెచ్‌సిఎల్ టెక్నాలజీస్ ఛైర్‌పర్సన్‌గా ఉన్నారు. ఐటి సేవల సంస్థకు హెచ్‌సిఎల్ కార్పొరేషన్‌కు సిఇఒగా వ్యవహరిస్తున్నారు. 12బిలియన్ డాలర్ల సంస్థను ఆమె తండ్రి శివ్‌నాడార్ స్థాపించారు. కార్పొరేట్ లక్ష్యాలతోపాటు మల్హోత్రా శివనాడార్ ఫౌండేషన్‌కు ట్రస్టీగా కూడా ఉన్నారు. హ్యాబి టాట్స్ ట్రస్ట్ స్థాపించారు. జర్నలిజంలో కూడా ఆమెకు ప్రవేశం ఉంది. కెల్లాగ్‌స్కూల్ ఆఫ్ మేనే జ్‌మెంట్‌లో ఎంబిఎ డిగ్రీ తీసుకున్నారు. ఇక కిరణ్ మజుందార్ షా జాబితాలో 82వ స్థానం లో నిలిచారు. బయోటెక్నాలజీ రంగంలో ఆమె తనదైన ముద్ర వేసుకున్నారు. బయోకాన్ వ్యవ స్థాపకురాలుగాను, బయో ఫార్మాస్యూటికల్ కంపెనీని 1978లో స్థాపించారు. అంతర్జాతీయ మార్కెట్లకు విస్తరించారు. ఆసియాలోనే అతిపెద్ద ఇన్సులిన్ ఉత్పత్తి సంస్థగా ఎదిగిన బయోకాన్ మలేసియాలో కూడా ఉత్పత్తి కేంద్రాలున్నాయి. భారత్‌లో అత్యంత విజయవంతమైన మహిళా పారిశ్రామికవేత్తగా ఎదిగారు. ఆమె భర్త జాన్‌షా గ్లాస్కో యూనివర్సిటీకి 7.5 మిలియన్ డాల ర్లను విరాళం ఇచ్చారు. కరోనా వైరస్‌కు యాంటీ బాడీ థెరపీలపైనా కృషి జరుగుతోంది.

# దక్షిణ మధ్య రైల్వేకు రెండు ప్రతిభా పురస్కారాలు

### రైల్వే 69వ వారోత్సవాలు

**గుంతకల్లు రైల్వే,డిసెంబరు 13,ప్రభాతవార్త:** భారతీయ రైల్వే 69వ జాతీయస్థాయి వారోత్సవ వేడుకలను ఈ నెల 21న నిర్వహించనున్నట్లు రైల్వే బోర్డు సంయుక్త కార్యదర్శి ప్రకటించారు. రైల్వే శాఖలో 2023-24ఆర్థిక సంవత్సరంలో జాతీయ స్థాయిలో విశిష్ట ప్రతిభా సామర్థ్యాలను కనబరిచిన విభాగాలను గుర్తించి,ఎంపికైన విభా గాలకు ఈ నెల 21న న్యూఢిల్లీలోని ప్రగతి మైదానం,భారత్ మండపంలో జరిగే 69వ రైల్వే వారోత్సవ వేడుకలలో కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ విజేతలకు ప్రతిభా పురస్కారాలను ప్రధానం చేస్తారన్నారు.

**జాతీయ స్థాయి పురస్కారాలకు ఎంపికైన రైల్వేజోన్ విభాగాలు :** ఆరోగ్య సంరక్షణ సమగ్ర పురస్కారాన్ని సదరన్,నార్త్ వె ట్రన్ రైల్వే కైవసం చేసుకోగా సెక్యూరిటీ పురస్కారాన్ని సదరన్ రైల్వే,సివిల్ ఇంజనీరింగ్ షీల్డ్‌ను దక్షిణ మధ్య రైల్వే,పశ్చిమ,సదరన్ రైల్వే జోన్‌లు సంయుక్తంగా,రోలింగ్ స్టాక్ షీల్డ్‌ను సౌత్ ఈస్ట్ సెంట్రల్ రైల్వే,విద్యుత్ ఇంజనీరింగ్ షీల్డ్‌ను సెంట్రల్,తూరు ్ప కోస్తా రైల్వే జోన్‌లు సంయు క్తంగా, సిగ్నల్,టెలికాం షీల్డ్‌ను నార్థన్,సౌత్ ఈస్ట్ సెంట్రల్ రైల్వేలు సంయుక్తంగా, స్టోర్స్ ,ట్రాఫిక్ ట్రాన్స్‌పోర్టేషన్ షీల్డ్‌లను సెంట్రల్ రైల్వేలు,అకౌంట్స్ ,ఫైనాన్స్ మేనేజ్‌మెంట్ షీల్డ్‌ను వెస్ట్ సెంట్రల్ రైల్వే,కమర్షియల్ షీల్డ్‌ను ఈస్టర్న్ రైల్వే,సివిల్ ఇంజనీరింగ్ నిర్మాణాలు విభాగం షీల్డ్‌ను సెంట్రల్,దక్షిణ మధ్య రైల్వే, ఈస్ట్ సెంట్రల్ రైల్వే జోన్‌లు సంయుక్తంగాను, పర్సనల్ మేనేజ్‌మెంట్ షీల్డ్‌ను పశ్చిమ మధ్య రైల్వే,ఉత్తమ ఉత్పత్తి పురస్కారాన్ని ఆర్‌సిఎఫ్, సిఎల్‌డబ్ల్యూలు సంయుక్తంగా,పర్యావరణ, పరిశు భ్రత పరిరక్షణ షీల్డ్‌ను సెంట్రల్ రైల్వే, ఉత్తమ వర్క్‌షాప్ షీల్డ్‌ను సదరన్ రైల్వేలోని గోల్డెన్ రాక్ వర్క్‌షాప్,ఉత్తమ రన్నింగ్ రూమ్ పురస్కారాన్ని నార్త్ సెంట్రల్ రైల్వేలోని అల హాబాద్ రన్నింగ్ రూమ్‌కు,విక్రయ మేనేజ్‌మెంట్ షీల్డ్‌ను ఈస్టర్న్ రైల్వే,భద్రతాకు సంబంధించి లెవెల్ క్రాసింగ్,ఆర్‌ఓబి,ఆర్‌యుబి షీల్డ్‌ను పశ్చిమ రైల్వే,భద్రతా షీల్డ్‌ను ఈశాన్య రైల్వే, గోవింద్ వల్లభ్ పంత్ పురస్కారాన్ని ఈశాన్య ,సెంట్రల్ రైల్వేలు సంయుక్తంగా రైల్ మదత్ పురస్కారాన్ని ఈశాన్య రైల్వే,ఎన్ఎఫ్ఆర్ పుర స్కారాన్ని పశ్చిమ రైల్వే జోన్‌లు దక్కించుకు న్నాయి. జాతీయ స్థాయిలో అత్యంత ప్రతిష్టాత్మ కమైన ఈ పురస్కారాలను ఈ నెల 21న న్యూఢిల్లీలో నిర్వహించే ప్రత్యేక కార్యక్రమంలో రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఆయా రైల్వే జనరల్ మేనేజర్‌లకు, ఆయా విభాగాల సంబంధిత ప్రిన్సిపల్ ప్రధానాధికారులకు ప్రధానం చేస్తారు.

# టేస్ట్ అట్లాస్ వంటకాల్లో బట్టర్ చికెన్‌కు 12వ ర్యాంక్, హైదరాబాద్ బిర్యానీకి 31వ స్థానం

**న్యూఢిల్లీ, డిసెంబరు 13:** ప్రపంచ వ్యాప్తంగా టేస్ట్ అట్లాస్ అనే ఆహార రుచులు సర్వేచేసే సంస్థ ఎంపికచేసిన టాప్ 100 వంటకాల జాబితాలో భారత్ వంటకానికి 12వ స్థానం దక్కింది. ప్రపంచ వ్యాప్తంగా నోరూరించే హైదరాబాద్ బిర్యానీ ఈ జాబితాలో 31వ ర్యాంకును మాత్రమే సాధించింది. ప్రపంచంలో అత్యధి కశాతం ఎక్కువగా బట్టర్ చికెన్ ఇష్టపడతారు. టేస్ట్ అట్లాస్ అనే ట్రావల్‌గైడ్;ఫుడ్ టేస్టింగ్ సంస్థ 2024-25కుగాను టాప్ 100 వంటకాలను విడుదలచేసింది. ప్రపంచంలోని వంద వంట కాల్లో కొన్ని భారతీయ రుచులు కూడా ఈసారి చేరాయి. ముర్గ్ మఖాని 29వ ర్యాంకులోను, హైదరాబాద్ బిర్యాని 31వ ర్యాంకులోను, చికెన్ 65, కీమా వంటివి 97వ స్థానం, వందవ స్థా నంలో నిలిచాయి. భారత్ వంటకాన్ని 12వ స్థా నంలో ఉంచినా టేస్ట్ అట్లాస్ విభిన్న భారతీయ రుచులను కూడా ప్రస్తావించింది. అమృత్‌సర్ కుల్చా , బట్టర్ గార్లిక్ నాన్, ముర్గ్ మఖని, హైదరాబాద్ బిర్యానిలను ప్రత్యేకించి ప్రస్తావించింది. కొలంబియా డిష్ లెచోనాకు ఫస్ట్‌ర్యాంకు లభించింది. పందిమాంసంతోపాటు పచ్చబీన్స్, ఆకుపచ్చ ఆనియన్లు, మసాలాలు వేసి ఇటుకలు అమర్చిన పొయ్యిలో ఈ వంటకం చేస్తారు. కొన్ని గంటలపాటుచేసే ఈ వంటకానికి మొదటిస్థానం వచ్చింది. ఇటలీ పిజ్జా నాపోలే తానా,బ్రెజిల్ ఫిచాన్హా, అల్జీరియా రెచ్టా, థాయి



లాండ్ ఫానెంగ్ కూర, అర్జంటీనా అసాదో, టర్కీ కోకర్‌ట్‌మేకెబాబ్, ఇండోనేసియా రావాన్, టర్కీ కాగ్‌కెబాబ్, ఇథియోపియాకు చెందిన టిబ్స్ వంటివి టాప్ పది కూరల జాబితాల్లో చేరాయి.

14-12Pg6exHMNWJQE.qxd:14-12Pg6exHMNWJQE.qxd 01/01/01 10:27 AM Page 1



# సాగునీటి సంఘాల ఎన్నికలను బహిష్కరించిన వైఎస్సార్సీపీ

**విజయవాడ, డిసెంబరు 13,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో సాగునీటి సంఘాలకు జరుగుతున్న ఎన్నికలను అప్రజాస్వామికంగా నిర్వహిస్తున్న కూటమి ప్రభుత్వ వైఖరికి నిరసనగా, ఈ ఎన్నికలు బహిష్కరిస్తున్నట్లు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. పార్టీ అధినేత వైయస్ జగన్ ఆదేశాల మేరకు, పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి పార్టీ రీజనల్ కో–ఆర్డినేటర్లు, పార్టీ అన్ని జిల్లాల అధ్యక్షులతో పార్టీ స్టేట్ కో–ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఎన్నికల నిర్వహణలో ప్రభుత్వ తీరు దారుణంగా ఉందన్నారుసాగునీటి సంఘాల ఎన్నికల్లో ఆయా జిల్లాల్లో ప్రభుత్వ సూచనలతో అధికార యంత్రాంగం వ్యవహరించిన తీరును టెలి కాన్ఫరెన్స్‌లో సమీక్షించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లాల నేతల నుంచి వచ్చిన స్పందన, వారి అభిప్రాయాలను పార్టీ అధినేత దృష్టికి తీసుకెళ్లారు. అన్ని అంశాలను పరిగణలోకి తీసుకున్న పార్టీ అధ్యక్షుడు శ్రీ వైయస్ జగన్, ఈ సాగునీటి సంఘాల ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న అత్యంత దారుణ వైఖరికి నిరసనగా, ఎన్నికలు బహిష్కరించాలని నిర్ణయించారు. కాన్ఫరెన్స్‌లో నేతలు ఏం చెప్పారంటే సాగునీటి సంఘాల ఎన్నికల్లో వైయస్సార్‌సీపీ పోటీ చేస్తున్న చోట్ల రెవెన్యూ, పోలీస్ యంత్రాంగాన్ని ప్రయోగించి, కూటమి ప్రభుత్వం దారుణంగా అధికార దుర్వినియోగంకు పాల్పడుతోంది. ఎన్నికల నిబంధనల ప్రకారం సాగునీటి సంఘాలకు ఎన్నికలు జరగాల్సి ఉంది. అలాగే అడిగిన చోట్ల సీక్రెట్ బ్యాలెట్ ప్రకారం ఎన్నికలు జరపాల్సి ఉంటుంది. ఆ బాధ్యత ప్రభుత్వ యంత్రాగానిది. కానీ దానికి పూర్తి భిన్నంగా కూటమి ప్రభుత్వ ఆదేశాల మేరకు అధికారుల ఏకపక్షంగా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు. ఈ ఎన్నికల్లో పాల్గొనాలని నిర్ణయించిన వైయస్సార్‌సీపీ నేతలు, కార్యకర్తలపై దౌర్జన్యాలకు దిగుతున్నారు. పోలీసులను ప్రయోగించి తప్పుడు కేసులు పెడతామని బెదిరిస్తున్నారు. జిల్లాల్లో రెవెన్యూ అధికారులు ఎన్‌ఓసీలు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారు. దాన్ని ప్రశ్నించిన పార్టీ నాయకులను, ప్రజా ప్రతినిధులను హౌస్ అరెస్ట్‌లు చేయడం వంటి దుశ్చర్యలకు పాల్పడుతున్నారు. కూటమి పార్టీలకు చెందిన వారు, తమకు గెలిచే అవకాశం లేకపోయినా, దౌర్జన్యంతో అధికారాన్ని అడ్డం పెట్టుకుని ఎలాగైనా సరే గెలవాలనే ఉద్దేశంతో రౌడీయిజానికి కూడా దిగుతున్నారు. వాటిని వెలుగులోకి తీసుకు వచ్చేందుకు ప్రయత్నించిన మీడియాపైనా దాడులకు దిగడం ద్వారా కూటమి ప్రభుత్వం అప్రజాస్వామిక విధానాలకు తెగబడుతోంది.



# విధ్వంసం నుంచి వికాసం వైపు
## ముఖ్యమంత్రి చంద్రబాబు

**విజయవాడ,డిసెంబరు 13,ప్రభాతవార్త :** ఆరు నెలల్లో విధ్వంసం నుంచి వికాసం వైపు ప్రయాణం చేస్తున్నామని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు. రెండు రోజుల పాటు జరిగిన జిల్లా కలెక్టర్ల సదస్సు ముగిసిన సందర్భంగా ఆయన "ఎక్స్" వేదికగా స్పందించారు. ప్రభుత్వ పరిపాలనా లక్ష్యాలకు అనుగుణంగా నడిపే దిశలో అధికారులు మరింత పట్టుదలతో వ్యవహరించాలని అధికారులకు సూచించినట్లు చంద్రబాబు తెలిపారు. రాష్ట్రం పునర్నిర్మాణంలో ఉద్యోగుల పాత్ర చాలా ఎక్కువగా ఉంటుంది. స్పీడ్ అప్ డూయింగ్ గవర్నర్సె పెరగాలి. మార్పు అనేది స్పష్టంగా కనపడాలి. మొదటి నుంచి హంగు ఆర్భాటాలు లేవు. రెడ్, గ్రీన్ కార్పెట్లు లేవు. ఎంత సింపుల్‌గా ఉంటే ప్రజలు అంత అభినందిస్తారు. ప్రజా సమస్యలపై తక్షణమే స్పందన ఉండాలి. సమస్యల పరిష్కారమే ముఖ్యం. సవాళ్లను అవకాశాలుగా మార్చుకోవాలి. ప్రజలు సమస్యలతో మీ దగ్గరకు వస్తున్నారంటే ఎక్కడో మన పరిపాలనలో లోపాలు ఉన్నాయి. నాన్ ఫైనాన్షియల్ సమస్యల్ని పరిష్కారం అవ్వాలి. ఒక వేళ పరిష్కారం కాకపోతే ఎందుకు అవ్వలేదో రికార్డులో పెట్టాలి. నిజమైన అర్హులకు ఫైనాన్షియల్ సమస్యలు పరిష్కారం అవ్వాలి. అన్ని కార్యక్రమాలకు నిధులు అవసరం లేదు...సంకల్పం ముఖ్యంప్రభుత్వంలో ఇంకా గుక్క తిప్పుకోలేని ఇబ్బందులు ఉన్నాయి. కాని మనకు ఆత్మస్థైర్యం ఉంది. సూపర్ సిక్స్ లో కొన్ని అమలు చేశాం. ఇంకా కొన్ని అమలు చేయాల్సి ఉంది. విధుల్లో వినూత్నంగా ఆలోచన చెయ్యాలి...ఇన్నోవేషన్ కనిపించాలి. అన్న క్యాంటీన్, పెన్షన్లు, దీపం, డీఎస్సీలు అమలు చేశాం. పనులు చేయడం ఒక ఎత్తు అయితే దానిని ప్రజల్లోకి తీసుకోవాలి. మీ దగ్గరకు ఎవరు వచ్చినా కలిసిలే రిసెప్షన్ సెంటర్ పెట్టాలి. మనం ప్రజా సేవకులమే గాని పెత్తందారులు కాదు. ప్రతి నెల మొదటి తారీఖుకున ప్రజల సేవలో కార్యక్రమం పెట్టాం. మూడో శనివారం స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని పెట్టుకున్నాం. 25 పాలసీలు ఇప్పటికే ఇచ్చాం. అవసరమైతే మరో 5 పాలసీలు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నాం. వాట్సప్ గవర్నెన్స్ పటిష్టంగా అమలు చేద్దాం. సాంకేతికతను ఉపయోగించుకొని మెరుగైన ఆలోచనలు చేయాలి. ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి. తప్పు చేసిన వాళ్ల మళ్లీ తప్పు చేయాలంటే భయపడేలా చేసి రెవిన్యూ సమస్యలన్నింటిని పరిష్కరించాలి. లా అండ్ ఆర్డర్ కు అధిక ప్రాధాన్యం ఇవ్వాలి. మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తే ఎవ్వరిని వదిలి పెట్టకూడదు. మద్యం, శాండ్ పాలసీలో చాలా స్పష్టత ఇచ్చాం. గంజాయిని అరికట్టేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నాం. వైద్య రంగంలో రియల్ టైం మానిటరింగ్ చేస్తున్నాం. రేషన్ బియ్యం అక్రమ రవాణాకు ఎట్టిపరిస్థితుల్లో చెక్ పెట్టాలి. స్మగ్లర్లు ఎంత పెద్ద వాళ్లు ఉన్నా ప్రక్షాళన జరగాలి. అగ్రికల్చర్ కు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలి. రైతులకు ఏ ఒక్క సమస్య రానివ్వకుండా చూడాలి. ఇరిగేషన్ ప్రాజెక్టుల్నింటిని పూర్తి చేస్తాం. వంశధార పోలవరానికి కనెక్టవిటీ ఇస్తే గేమ్ ఛేంజర్ అవుతుంది. గోదావరి నుంచి బనకచర్లకు నీళ్ల తీసుకువెళతామని తెలిపారన్నారు.

# నాకు అలాంటి మిత్రుడు ఉండటం సంతోషం : సీఎం చంద్రబాబు
## - పవన్ మాటలను జీవితంలో మర్చిపోలేను..

**విజయవాడ, డిసెంబరు 13,ప్రభాతవార్త ప్రతినిధి:** డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను జీవితంలో ఎన్నటికి మరిచిపోలేనన్నారు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు. అటువంటి మిత్రుడు తనకు ఉండటం అత్యంత సంతోషం కలిగించే విషయం అన్నారు. విజయవాడలో నిర్వహించిన స్వర్ణాంధ్ర–2047 విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. విజన్ డాక్యుమెంట ఆవిష్కరించిన అనంతరం ప్రసంగించిన సందర్భంలో ఆయన పవన్ గురించి ప్రత్యేకంగా ప్రసంశించారు. నాకేం వస్తుంది అని కాకుండా రాష్ట్రానికి ఏం మేలు జరుగుతుంది అని ఆలోచించి పవన్‌కళ్యాణ్ నాకు మొన్నటి సార్వత్రిక ఎన్నికల్లో పూర్తిగా సహకరించారు. ఇలాంటి ఒక మంచి మిత్రుడు ఉండటం చాలా సంతోషదాయకం. నేను చాలా ఎన్నికలు చూశాను కాని...2024 ఎన్నికలకు ఒక ప్రత్యేకత ఉంది. 1978 నుండి నేను ప్రత్యక్షంగా ఎన్నికల్లో భాగస్వామినయ్యాను. అనేక ఎన్నికల్లో పోటీ చేశాను. కాని 2024లో 93 శాతం సక్సెస్ రేటుతో, 57 శాతం ఓట్లు పడిన ఏకైక ఎన్నికలు నా జీవితంలో మొదటిసారి చూసాను. ప్రజల్లో ఆనాడు ఉన్న వాస్తవ పరిస్థితులను పవన్ కళ్యాణ్ అప్పుడే గమనించి ఒక మాటన్నారు. ఆ మాట నేనెప్పుడూ కూడ మర్చిపోలేను. ఎట్టి పరిస్థితుల్లోనూ వ్యతిరేక ఓట్లు చీలడానికి వీల్లేదు. కలిసి ఉంటే బలముంటుంది. కలిసి పనిచేద్దాం అని స్పష్టమైన వైఖరి ప్రదర్శించి, ఆ మేరకు కలిసి నడిచిన వ్యక్తి పవన్ కళ్యాణ్. 2014 లోనూ, 2024 లోనూ చూశాను. రాజకీయాల్లో నాకు ఎంతో అనుభవం ఉంది. నాలుగోసారి ముఖ్యమంత్రిని. చేస్తున్నాను, అయినప్పటికి గత ప్రభుత్వ హయాంలో ఎందుకంత విధ్వంసం జరిగిందో నాకు అర్థం కాలేదు. అన్ని ఇబ్బందులు ఎదుర్కొని, ఒక్కొక్క అడుగు వేస్తూ రాష్ట్ర పునర్నిర్మాణం చేస్తున్నాం. కూటమి పాలనకు ఆర్నెల్లు పూర్తయిన వెంటనే...విజన్ 2047 డాక్యుమెంట్నుఉ తీసుకువచ్చి తెలుగుజాతిని భారతదేశానికి అంకితం చేశామంటే అది మా



అకుంఠిత దీక్షకు నిదర్శనం. ఇవాళ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతదేశం ప్రపంచంలోనే ఒక శక్తివంతమైన దేశంగా తయారవుతోంది. 2047లో మనం 100 ఏళ్ళ స్వాతంత్ర్య దినోత్సవ వేడులకు జరుపుకుంటుంది. అప్పటికల్లా మన దేశం ప్రపంచంలో ఒక అగ్రదేశంగా ఉండాలన్న ఉద్దేశ్యంతో వికసిత భారత్–2047 కార్యాచరణను ప్రధాని మోడీ రూపొందించారు. ఆ మేరకు లక్ష్యాలను నిర్థేశించుకొని ముందుకు పోతున్నారు. అందులో భాగంగానే మనం ఈ రోజు స్వర్ణాంధ్ర–2047 విజన్ డాక్యుమెంట తీసుకువచ్చాం. మోడీ, మనందరి ఆలోచన భారత్ ప్రపంచంలోనే నెంబర్‌వన్‌గా ఉండాలి.

# కుమారుడి ఆత్మహత్యకు కారణమైన వైఎస్సార్సీనేతలపై చర్యలు తీసుకోవాలి
## - మంత్రి లోకేష్ ప్రజాదర్బార్‌లో ప్రజల విన్నపాలు

**మంగళగిరి,డిసెంబర్ 13,ప్రభాతవార్త :** పెన్షన్ మంజూరు చేయాలని, ఉద్యోగ, ఉపాధి అవకాశం కల్పించాలని, వైద్య సాయం అందించాలని, కబ్జాదారుల నుండి తమ భూములను కాపాడాలంటూ విద్య, ఐటిశాఖల మంత్రి నారా లోకేష్‌ను కలసి ప్రజలు విజ్ఞప్తి చేశారు. ఉండవల్లిలోని నివాసంలో 51వ రోజు మంత్రి నారా లోకేష్ ప్రజాదర్బార్‌కు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు తరలివచ్చారు. మంత్రి లోకేష్‌ను స్వయంగా కలసి తమ సమస్యలు విన్నవించారు. ప్రతి ఒక్కరి విజ్ఞప్తిని పరిశీలించిన మంత్రి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని హామీ ఇచ్చారు. వేధింపులతో తన కుమారుడి ఆత్మహత్యకు కారణమైన వైసిపి నాయకులపై చర్యలు తీసుకొని, తనకు న్యాయం చేయాలని శ్రీసత్యసాయి జిల్లా బుక్కపట్నానికి చెందిన ఎం.ఓబులమ్మ మంత్రి నారా లోకేష్‌ను కలసి విజ్ఞప్తిచేశారు. వైసీపీ నాయకుడు ఈదరపల్లి రామ్మోహన్ వేదింపుల కారణంగా తన కుమారుడు మేకల గౌతమ్ ఆత్మహత్యకు పాల్పడ్డాడు. నిందితుడిపై బుక్కపట్నం పోలీస్టేషన్‌లో ఫిర్యాదు చేశాం, అయితే కేసు ఉపసంహరించుకోవాలని లేనిపక్షంలో కుటుంబ సభ్యులను అంతమొందిస్తామంటూ రామ్మోహన్ బెదిరింపులకు పాల్పడుతున్నాడు. పోలీసుల దృష్టికి తీస్కెళ్ళగా...నామమాత్రపు చర్యలతో సరిపెడుతున్నారు. వైసీపీ హాయాంలో ప్రభుత్వ ఉద్యోగం ఇప్పిస్తానంటూ రూ.5లక్షల వసూలు చేసి మోసం చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకుని న్యాయం చేయాలంటూ ఎన్టీఆర్ జిల్లా ఏ.కొండూరు మండలం గోపాలపురానికి చెందిన ఒర్సు జగదీష్ కుమార్ విజ్ఞప్తి చేశారు. కోవిడ్ సోకిన తన తండ్రికి వైద్యఖర్చులకోసం ఉన్న భూమిని విక్రయించి ఆయనను బతికించుకున్నామని, ఏ ఆధారంల లేని తనకు తిరువూరు మండలం చౌటుపల్లికి చెందిన కొంగల ప్రసాద్ అనే వ్యక్తి ప్రభుత్వ ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించడంతో అప్పుచేసి రూ.5లక్షల చెల్లించానని ఆవేదన వ్యక్తంచేశారు. మంగళగిరి నియోజకవర్గం ఆత్మకూరు పరిధిలోని జగనన్నకాలనీకి బైపాస్ కనెక్టివిటీ రోడ్డు నిర్మాణంతో పాటు స్మశాన వాటికకు స్థలం కేటాయించాలని కాలనీవాసులు మంత్రి నారా లోకేష్‌ను కలసి విజ్ఞప్తి చేశారు. కాలనీకి సరైన రహదారి లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, సకాలంలో వైద్యం కూడా అందక ఇటీవల ముగ్గురు వ్యక్తులు మరణించిన విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. తాగునీటి సరఫరాతో పాటు కాలనీలో అంతర్గత రహదారులు, డ్రైనేజీ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరారు. పరిశీలించి కాలనీలో తగిన మౌలిక వసతులు కల్పిస్తామని మంత్రి భరోసా ఇచ్చారు.

# రైతులను గాలికి వదిలేసిన కూటమి ప్రభుత్వం
## విధానమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ

**విశాఖపట్నం, డిసెంబర్ 13, ప్రభాతవార్త:** రాష్ట్రంలో జరుగుతున్న నీటి సంఘాల ఎన్నికలను బహిష్కరిస్తున్నట్లు విధానమండలి ప్రతిపక్ష నాయకుడు బొత్స సత్యనారాయణ తెలియజేశారు. శుక్రవారం ఆయన ఇక్కడ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నీటి సంఘాల ఎన్నికలు ప్రజాస్వామ్య బద్ధంగా జరగడంలేదని ఆరోపించారు. ఎన్నికల్లో పోటీ చేసేవారు విధిగా నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ పొందుపరచాలని, ఈ సర్టిఫికెట్లను వైసీపీ అభ్యర్థులకు ప్రభుత్వం ఇవ్వడం లేదని ఆయన అన్నారు . ఈ ఎన్నికలు ఏకపక్షంగా జరుగుతున్నాయని బొత్స ఆరోపించారు. ఈ ఎన్నికల్లో పోలీసులు ఎందుకు జోక్యం చేసుకుంటున్నారని ఆయన ప్రశ్నించారు. ఎన్నికలను కూటమి ప్రభుత్వం అపహాస్యం చేస్తున్ననందు వలన ఈ ఎన్నికలను తాము బహిష్కరిస్తున్నామని బొత్స వెల్లడించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరు నెలల అయినప్పటికీ రైతుల సమస్యలను పట్టించుకోలేదని ఆయన అన్నారు. రైతులకు ఇప్పటివరకు గిట్టుబాటు ధర ప్రకటించలేదని, భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం చెల్లించలేదని, రైతులకు ఎటువంటి భరోసా కూడా ఇవ్వలేకపోయిందని ఆయన అన్నారు. ధాన్యం సేకరణలో ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని బొత్స విమర్శించారు. ధాన్యంలో తేమ శాతం ఎక్కువగా ఉందన్న సాకుతో మిల్లర్లు తక్కువ ధరకుకు కొంటున్నారని, దీనివలన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నప్పటికీ ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా లేదని అన్నారు. రైతులకు పెట్టుబడి సాయం ఇచ్చే విషయంలో ప్రభుత్వం ఎందుకు తాత్సారం చేస్తోందని ఆయన ప్రశ్నించారు. తమ ప్రభుత్వ హయాంలో రైతుల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని వారికి అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించమని, ఈ ప్రభుత్వం రైతులను గాలికి వదిలేసిందని ఆయన విమర్శించారు. తమ ప్రభుత్వంలో రైతులకు క్రాప్ ఇన్సూరెన్స్ ప్రభుత్వమే చెల్లించేదని, కూటమి ప్రభుత్వం మాత్రం క్రాప్ ఇన్సూరెన్స్ రైతులే భరించుకోవాలని చెప్పటం శోచనీయమని బొత్స అన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసి ధాన్యం సేకరణకు పకడ్బందీ చర్యలు తీసుకుందని ఆయన చెప్పారు. రైతు సమస్యలపై శుక్రవారం తమ పార్టీ నిర్వహించిన ఆందోళన కార్యక్రమాలు రాష్ట్ర వ్యాప్తంగా విజయవంతం అయ్యాయని, ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి రైతులను ఆదుకోవాలని బొత్స డిమాండ్ చేశారు. ఖిఅవంతికిఖి ఏ అవసరం ఉందో పార్టీ మారారు!మాజీ ఎమ్మెల్యే అవంతి శ్రీనివాసరావు పార్టీ మారిన అంశాన్ని విలేకరులు ఈ సందర్భంగా ప్రస్తావించగా ఆయన తన అవసరాల కోసం పార్టీ మారి ఉంటారని బొత్స సత్యనారాయణ అన్నారు.

వైసిపి పార్టీలో కార్యకర్తలకు స్వేచ్ఛ లేదని అవంతి చేసిన వ్యాఖ్యలపై బొత్స స్పందిస్తూ మూడు రోజుల కిందట వరకు పార్టీలో ఉన్న స్వేచ్ఛ, పార్టీ మారగానే స్వేచ్ఛ లేదని వ్యాఖ్యానించటం సరికాదని బొత్స సత్యనారాయణ హితవు పలికారు. అల్లు అర్జున్ అరెస్టు తొందరపాటు చ!!అల్లు అర్జున్ అరెస్టుపై బొత్స సత్యనారాయణ స్పందించారు. ఆయన అరెస్టుపై తెలంగాణ ప్రభుత్వం తొందరపాటు చర్యలు తీసుకుందని, ఈ విషయంలో ప్రభుత్వం పెద్దలు సంయమనం పాటించాల్సిందని అన్నారు. ఏదైనాప్పటికీ అల్లు అర్జున్ అరెస్టును తాను తీవ్రంగా ఖండిస్తున్నామని బొత్స పేర్కొన్నారు. ఈ విలేకరుల సమావేశంలో పార్టీ అధ్యక్షుడు గుడివాడ అమర్నాథ్, ఎమ్మెల్యే ధర్మ శ్రీ పాల్గొన్నారు.

# అధికారుల నిర్లక్ష్యం కారణంగా రైతు వినోద్‌కుమార్ మృతి

**గుడ్లూరు, (నెల్లూరు)డిసెంబర్ 13, ప్రభాతవార్త** మండల పరిధిలోని చేవూరు గ్రామంలో పరిశ్రమల శాఖ డిప్యూటీ కలెక్టర్ టి.పద్మావతి నిర్లక్ష్యం కారణంగా తమ భర్త మృతి చెందారని మృతుని భార్య మౌనిక ఆరోపించారు. వివరాలు ప్రకారం రామాయపట్నం పోర్టు అనుసంధానంగా పరిశ్రమల అభివృద్ధి కోసం చేవూరు రైతుల వద్ద నుండి భూములు ప్రభుత్వం 3 సంవత్సరాల నుండి సేకరించింది. ఇందులో భాగంగా చేవూరు గ్రామానికి చెందిన నక్కల వినోద్ కుమార్(35) తన భూమిని 5.47 సెంట్లు



ప్రభుత్వానికి ఇవ్వడానికి ఒప్పుకున్నారు. 2.22 సెంట్లు భూమికి నష్టపరిహారం చెల్లించారు. ఈ పక్రియ జరిగేటప్పుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికలు వచ్చారు. దీనిలో చేవూరు గ్రామంలోని లోకల్ నాయకుల వ్యతిరేకత వలన నక్కల వినోద్ కుమార్ ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో తెలుగుదేశం జెండా కప్పుకున్నారు. దీంతో అప్పుడు ప్రజాప్రతినిధులు తమ భూములుకి సంబంధించిన నష్టపరిహారం ఇవ్వకుండా డిప్యూటీ కలెక్టర్ టి.పద్మావతి మీ ఒత్తిడి తేవడంతో ఆమె వినోద్ కుమార్ భూములకు నష్టపరిహారం ఇవ్వలేదని వినోద్ కుమార్ వాట్సప్ గ్రూపుల్లో తన చావుకి జాయింట్ కలెక్టర్ పద్మావతి కారణమని వాట్సప్ గ్రూపుల్లో గత 15 రోజుల నుండి వైరల్ అవుతూనే ఉంది. అయితే ఏ అధికారి గానీ, ఏ ప్రజా ప్రతినిధులు కాని ఈ విషయంపై పట్టించుకోలేదు. దీంతో వినోద్ కుమార్ మనస్థాపానికి గురై తన పరిస్థితి ఇంతేనేమోనని శుక్రవారం తెల్లవారుజామున ఉరి వేసుకుని మృతి చెందారు. ఇతనికి భార్య, ఒక కుమార్తె, కుమారుడు ఉన్నారు. ఈ విషయం తెలుసుకున్న కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ చేవూరు వినోద్ కుమార్ గృహానికి చేరుకుని వినోద్ కుమార్ మృతదేహానికి నివాళులర్పించారు. పరిశ్రమల కోసం భూములు ఇస్తే పరిహారం ఇవ్వలేదంటూ మనస్థాపంతో మృతి చెందిన నక్కల వినోద్ కుటుంబానికి అండగా ఉంటామని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. వినోద్ మృతదేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులతో మాట్లాడారు. కుమార్తె లాస్య, కుమారుడు మోహన్ కృష్ణలను ఎన్టీఆర్ స్కూల్లో చేర్పించేందుకు కృషి చేస్తానన్నారు. ప్రభుత్వ పరంగా రావాల్సిన నష్టపరిహారాన్ని అందజేస్తామన్నారు. అధికారులు తప్పిదం ఉంటే చర్యలు తీసుకుంటామని ఈ విషయాన్ని సీఎం చంద్రబాబు లోకేష్ దృష్టికి తెలియజేశామని అంతే కాకుండా పార్టీ కూడా అండగా ఉంటుందన్నారు.

# స్వర్ణాంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరణ మహోత్సవాన్ని పురస్కరించుకుని సాంస్కృతిక ఉత్సవాలు

**విజయవాడ,డిసెంబరు 13,ప్రభాతవార్త ప్రతినిధి:** స్వర్ణాంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరణ మహోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో విజయవాడ నడిబొడ్డున ఉన్న ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియం ఆవరణలో ఏర్పాటు చేసిన స్వర్ణాంధ్ర 2047 విజన్ శుక్రవారం అంగరంగవైభవంగా జరిగింది. రాష్ట్రంలోని నలుమూలల నుంచి వేల సంఖ్యలో ప్రజలు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భాంగా సభా కార్యక్రమానికి ముందుగా వీక్షకులను ఉత్సాహపరచడానికి రాష్ట్ర సృజనాత్మకత మరియు సంస్కృతి సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. కళకారులు ప్రదర్శించిన ప్రదర్శనలు వీక్షకుల మనస్సులను దోచాయి. గణేష్ వందనం కూచిపూడి నృత్యంతో ప్రారంభమైన సాంస్కృతిక ప్రదర్శనలు దాదాపు 2గంటలకు పైగా సాగాయి. రమణ, రాజేష్ ల బృందం రూపొందించి ఆలపించన విజన్ 2047పై పాటలు ఆకట్టుకున్నాయి. అలాగే వ్యవసాయం థీమ్ తో పది మంది కూచిపూడి నృత్య కళాకారులు చేసిన కూచిపూడి నృత్యం ప్రేక్షకులను అలరించింది. ఇక పేదరికంపై 12 మంది బృంద సభ్యులు ప్రదర్శించిన కూచిపూడి నృత్యం వీక్షకులను అలరించింది. ఇక మిమిక్రీ బాబూరావు చేసిన మిమిక్రీకి ఆహుతుల చప్పట్లతో ప్రాంగణం మార్మోగిపోయింది.

# శ్రీకాళహస్తిలో శాస్త్రోక్తంగా కృత్తికా నక్షత్ర పూజలు

**శ్రీకాళహస్తి,డిసెంబర్ 13 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలోశుక్రవారం ఉదయం శాస్త్రోక్తంగా కృత్తికా నక్షత్ర పూజలను నిర్వహించారు. ఆలయ ఇఒ వి ఆదేశాలతో ఎఇఒ లోకేష్‌రెడ్డి హాజరు కాగా ఆలయ పౌరోహితులు అర్ధగిరి ప్రసాద్ పూజలు నిర్వహించారు. ప్రతిఏటా ఆలయంలో కృత్తిక నక్షత్రం సందర్భంగా జ్వాలా తోరణం నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో శుక్రవారం ఆలయంలో ఉదయం నుంచి నిరంతర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. రాత్రి ఆలయంలో శాస్త్రోక్తంగా, స్థానిక సంప్రదాయ ఆచారాల మేరకు అమ్మవారి గర్భగుడి ఎదురుగా బాల దీపాలు నిర్వహించారు. హోమాలు జరిపి ఆలయంలో ఊరేగింపు జరిపి దీపాలను అమ్మవారి ఆలయంలో భద్రపరచారు. ఆ దీపాలతో రాత్రి ఆలయంలో జ్వాలా తోరణాన్ని వెలిగించారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే జ్వాలాతోరణానికి సంబందించిన పూజలు శుక్రవారం ఉదయం ఆలయంలోని నంది మండపం ఎదురుగా నిర్వహించారు. ఓ వైపు అధికారులు, అభిషేక గురుకుల్ వరదా గురుకుల్, ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్, నిరంజన్ గురుకుల్ సారధ్యంలో పూజలు నిర్వహించారు. తమిళనాడుకు సరిహద్దుల్లో ఉన్న శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఆ రాష్ట్రానికి సంబంధించిన కొన్ని సంప్రదాయాలు ఆచారాలు అమలు చేస్తుంటారు. శివయ్యను జ్వాలాతోరణంగా ఏర్పాటు చేసి అగ్గితో ఆరాధించే ఒక సంప్రదాయం ఉంది.

# బీజాపూర్‌లో ఎదురుకాల్పులు
## ఇద్దరు మావోయిస్టులు మృతి

**చర్ల, డిసెంబరు 13, ప్రభాతవార్త :** ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లా బాసగూడ పోలీస్ స్టేషన్ పరిధిలోని నేడ్ర అటవి ప్రాంతంలో పోలీసులకు మావోయిస్టులకు మధ్య ఎదురు కాల్పులు జరిగాయి. ఈ ఎదురుకాల్పుల్లో ఇద్దరు మావోయిస్టులు మృతిచెందారని బీజాపూర్ జిల్లా ఎస్పీ జితేంద్ర యాదవ్ తెలిపారు. నేండ్ర అడవుల్లో పెద్ద సంఖ్యలో నక్సల్స్ ఉన్నట్లు నిఘా వర్గాలు బీజాపూర్ జిల్లా పోలీ సులకు సమాచారం అందించారు. దీంతో పోలీ సు అధికారులు సిఆర్ పిఎఫ్ బస్తర్ ఫైటర్స్ ఉమ్మడి బృందాన్ని సెర్చ్ ఆపరేషన్ కోసం పంపారు. కూబింగ్ ఆపరే షన్ చేపట్టిన భద్రతా బలగాలకు మావో యిస్టులు తారస పడటంతో ఇరువురి మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ప్రాంతంలో



అడపదడపా కాల్పులు జరుగుతున్నాయని ఎస్పీ తెలిపారు. ఎదురుకాల్పుల్లో మృతిచెందిన కవ్వాసి హంగా సొమద కల్ములపై బాసగూడ పోలీస్‌స్టేషన్‌లో మూడు కేసులు నమోదయ్యాయన్నారు. సొమదా కల్ముపై ఆవుపల్లి పోలీసుస్టేషన్‌లో శాశ్వత వారెంట్ పెండింగ్‌లో ఉండగా అతనిపై లక్ష రివార్డు ఉందని కాగా తిమ్మాపూర్ అంగన్‌వాడీ కార్యకర్త హత్య ఘటనలో ప్రవేయం ఉందన్నారు. ఎన్‌కౌంటర్ అనంతర ఆ ప్రాంతంలో గాలించిన భద్రతా బలగాలకు 12 బోర్ సింగిల్ షాట్‌గన్ కంట్రీమేట్ గన్ 5 కిలోల టిఫిన్ బాంబ్ ప్రింటర్ పర్స్ మావోయిస్టు యూనిఫాం వైర్‌లెస్ సెట్ బ్యాటరీలు సాహిత్య పుస్తకాలు ఇతర వస్తువులు లభించినట్లు ఆయన తెలిపారు.

# వలస కార్మికుల ఆస్తిపై కేటుగాళ్ల కన్ను
## చనిపోయినట్టు నకిలీ ధ్రువపత్రం సృష్టి
## దర్జాగా ఫోర్జరీ డాక్యుమెంట్లు
## హైదరాబాద్ ముఠాను అరెస్టుచేసి రిమాండుకు తరలించిన పోలీసులు

**షాద్‌నగర్, ప్రభాతవార్త, డిసెంబరు 13 :** వలస కార్మికుల ఆస్తిపై కన్నేసిన ఆ కేటుగాళ్లు ఎలాగైనా దానిని స్వాధీనం చేసుకోవాలనుకున్నారు. ఆన్‌లైన్‌లో రికార్డులు చూసి ఇతర రాష్ట్రాలకు చెందిన వారు కావడంతో వారిపని సులువుగా జరిగిపోతుందని భావించారు. ఇంకేముంది పథకం ప్రకారం తమ ప్లాన్‌ను అమలుచేసి ఆస్తిని కొల్లగొట్టే ప్రయత్నంలో సఫలీకృతమయ్యారు. ఇందుకు బ్రతికున్న వ్యక్తి చనిపోయినట్లు నకిలీ ధృవపత్రం తయారు చేశారు. అంతేకాదు వారసత్వపు ధృవపత్రాన్ని తయారుచేసి దర్జాగా రిజిష్టరు చేసుకున్నారు. ఏళ్ళ తరువాత అసలు యజమానికి విషయం తెలిసి పోలీసులను ఆశ్రయించడంతో నిందితులు కటకటాల పాలైన సంఘటన షాద్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. శుక్రవారం షాద్‌నగర్ పట్టణ సి.ఐ విజయ్ కుమార్ ఈ కేసుకు సంబంధించి వివరాలు వెల్లడించారు. బిహార్ రాష్ట్రానికి చెందిన కిరణ్ తివారి అనే మహిళ తన భర్త, కుమారునితో కలసి ఫ్యాక్టరీలలో పనిచేస్తూ పట్టణంలోని ఆర్.టి.సి కాలనీలో నివాసం ఉంటుంది. కష్టపడి పనిచేసి సంపాదించిన సొమ్ముతో 2013 సంవత్సరంలో ఫరూఖ్‌నగర్ మండలంలోని కమ్మదనంలో గల బిల్డింగ్ బ్లాక్స్ వెంచర్‌లో 133 గజాల ప్లాట్ కొనుగోలు చేసింది. అయితే ఆన్‌లైన్‌లో రికార్డులు తనిఖీ చేసిన కాళీకమాన్, చార్మినార్ ప్రాంతానికి చెందిన నిరుడ గోపాల్ ఎలాగైనా ఆ ఆస్తిని కాజేయాలనుకున్నాడు. వెంటనే కిరణ్ తివారి మరణించినట్లు నకిలీ డెత్ సర్టిఫికెట్ తయారు చేయించాడు. అంతే కాకుండా కిరణ్ తివారి అనే మహిళకు వారసులు లేరని వారసత్వపు హక్కు తన భర్త దీపక్ కుమార్ తివారి చెందుతాయని లీగల్ హేర్ సర్టిఫికెట్‌ను సంపాదించాడు. ఇక ప్లాట్‌కు సంబంధించి ఒరిజినల్ డాక్యుమెంట్లు పోయాయని మీసేవలో ధరఖాస్తు చేసిన రశీదును చూపిస్తూ 2021లో అశోక్ అలియాస్ టిల్లు అనేవ్యక్తిని దీపక్ కుమార్ తివారిగా చూపిస్తూ అతను అమ్మినట్లుగా నిరుఢ గోపాల్ తన పేరుపై ప్లాట్‌ను సేల్‌డీడ్ చేసు కున్నారు. ఆ తరువాత 2022లో నిరుఢ గోపాల్ తన అనుచరుడైన చార్మినార్ ప్రాంతానికి చెందిన దర్గా గోపేశ్వర్ పేరుపై మరోసారి ప్లాటు రిజిష్టరు చేశాడు.

కుటుంబ అవసరాల నిమిత్తం ప్లాటు అమ్మకం చేయాలని బావించిన బాధితురాలు కిరణ్ తివారి విషయాన్ని ఆలస్యంగా తెలుసుకుని 2023 సెప్టెంబర్ నెలలో షాద్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. బాధితురాలి పిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసి విచారణ చేపట్టిన పోలీసులు నిందితులను గుర్తించారు. ఈ నెల 5వ తేదిన నిరుఢ గోపాల్‌ను అరెస్టు చేయడం జరిగిందని, అతడు ఇచ్చిన సమాచారం మేరకు అతని అనుచరుడైన గోపేశ్వర్‌ను గురువారం అరెస్టు చేయగా టిల్లు ఆచూకీ లభించలేదన్నారు.

14-12P g7exHMNWJQE.qxd:14-12P g7exHMNWJQE.qxd 01/01/01 10:25 AM Page 1





## సచివాలయ చర్చిలో క్రిస్మస్ వేడుకలు

### పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్, డిసెంబరు 13, ప్రభాతవార్త :** సచివాలయ ఉద్యోగుల ఆధ్వర్యంలో శుక్రవారం సెక్రటేరియట్ చర్చిలో గ్రాండ్ క్రిస్మస్ వేడుకలు జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిధిగా రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో బ్రదర్ అనిల్, క్రిస్టియన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్, క్రిస్టియన్ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బ్రదర్ అనిల్ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ఆశీర్వచనం ఇచ్చి ప్రత్యేక ప్రార్థనలు చేయించారు. అనంతరం మంత్రి పొన్నం మాట్లాడుతూ లోక కల్యాణం కోసం అందరూ సుఖంగా ఉండాలనీ, ఏసు ప్రభువు కీర్తనలు ప్రవచనాలు, ఆలోచనలతో ముందుకు పోవాలని ఆకాంక్షించారు. త్యాగానికి మారుపేరుగా సమాజంలో క్షమాగుణం ఉండాలి అందరికీ మారుపేరుగా ఏసు ప్రభువు నిలిచారని పేర్కొన్నారు. ప్రార్థనా మందిరాల దేవాలయాలు వాళ్ల భావాలకు స్వేచ్ఛగా అందరినీ సమానంగా చూసుకునే సెక్యులర్ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమనీ, పేర్కొన్నారు. ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా ప్రజా పాలన ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. రైతులు పాడి పంటలతో ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో సస్యశ్యామలంగా ఉండాలని ఈ సందర్భంగా మంత్రి పొన్నం ఆకాంక్షించారు.

## ప్రభుత్వం ఆధ్వర్యంలో 26న ఆంగ్లో ఇండియన్ క్రిస్మస్ వేడుకలు

**హైదరాబాద్, డిసెంబరు 13, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం ఆంగ్లో ఇండియన్ సంక్షేమ అసోసియేషన్ సంయుక్తంగా డిసెంబరు 26న క్రిస్మస్ వేడుకలు నిర్వహించబోతున్నట్లు అసోసియేషన్ నాయకులు ఐక్రిస్టీన్ లాజరెస్, కార్మెల్ తెలిపారు. గాంధీభవన్‌లో శుక్రవారం ఆ ప్రతినిధులు మాట్లాడుతూ వేడుకలు జరుపుకోవడానికి సహకరిస్తున్నం దుకు సిఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సిఎం భట్టివిక్రమార్క ఐఎసిసిసి మైనార్టీ సెల్‌వైస్ చైర్మన్ అనిల్ థామస్ క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్‌జాన్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రామిక మహిళ అంటే అంత చులకనా?

### తెలంగాణతల్లి రూపాన్ని మార్చింది మీరే

### రాష్ట్ర మహిళా అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ బండ్రు శోభారాణి

**హైదరాబాద్, డిసెంబరు 13, ప్రభాతవార్త:** ఢిల్లీలో లిక్కర్ దందాచేసి తెలంగాణ మహిళల ఆత్మగౌరవాన్ని తాకట్టుపెట్టిన కల్వకుంట్ల కవిత తెలం గాణ తల్లి రూపం విషయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై విమర్శలు చేయడం సిగ్గుచేటని రాష్ట్ర మహిళా అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ బండ్రు శోభారాణి అన్నారు. తెలంగాణ కోసం ఎంతోమంది ప్రాణాలు కోల్పోతే వచ్చిన తెలంగాణలో రాజబోగాలు అనుభవించినది కెసిఆర్ కుటుంబం కదా అని ఆమె ప్రశించారు. శుక్రవారం ఆమె మీడియాతో మాట్లాడారు. జాగృతి పేరుతో మీటింగ్‌పెట్టి ప్రభుత్వంపై కవిత చేస్తున్న విమర్శలు చూస్తే గురువింద సామెత గుర్తొస్తుందని విమర్శించారు. నీలాగా బతుక మ్మను రాజకీయ బతుకుదెరువు కోసం వాడుకోవటం లేదని ఎద్దేవా చేశారు. తెలంగాణ కోసం ఆత్మ బలిదానాలు చేసుకున్న అమరుల కుటుంబాలను ఏనాడైనా పరామర్శించారా? అని శోభరాణి ప్రశ్నించారు. సగటు తెలంగాణ శ్రామిక మహిళ రూపంలో ఉన్న తెలంగాణ తల్లిని అవమానిస్తున్నారా? అని ధ్వజమెత్తారు. శ్రామికరూపం అంటే ఎందుకంత చులకనా అని ఆమె ప్రశ్నించారు. మొదట తెలంగాణ తల్లి రూపాన్ని మార్చింది బిఆర్ఎస్ నాయకులే అని ఆమె అన్నారు. తెలంగాణ గడీల ముందు బహుజనులను బతుకమ్మను ఆడించిన చరిత్ర మీది అని కవితపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ఉపాధ్యాయుడిపై ఫోక్సో కేసు నమోదు

### విద్యార్థినులపై అసభ్య ప్రవర్తన.. పోలీసులకు ఫిర్యాదు



కిష్టయ్య (ఫైల్)

**ధారూరు, డిసెంబరు 13, ప్రభాతవార్త:** విద్యార్థినులతో అసభ్యంగా ప్రవర్తించిన ఉపాధ్యాయుడు విషయం పాఠకులకు విదితమే. ఈ విషయమై విద్యార్థినుల తల్లిదండ్రులు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం ఫిర్యాదు చేశారు. తల్లి దండ్రులు ఫిర్యాదులో తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మండల పరిధిలోని స్టేషన్ ధారూర్ గ్రామంలో మంగళవారం ప్రాథమిక ఉన్నత పాఠశాలకు వెళ్లేందుకు విద్యార్థినులను తయారుచేస్తుండగా తాము స్కూలుకు వెళ్లమని భీష్మించుకు కూర్చున్నారు.

ఎందుకు పాఠశాలకు వెళ్లరని తల్లిదండ్రులు ఆరా తీశారు. పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడుగా విధులు నిర్వహిస్తున్న గొల్ల కిష్టయ్య మద్యం సేవించి, స్కూల్‌కు వచ్చి విద్యార్థినులతో అసభ్యంగా ప్రవర్తి స్తున్నాడని, విద్యార్థినులపై ఎక్కడపడితే అక్కడ చెయ్యి వేయడం, పలురకాలుగా ఇబ్బందులు పెట్టేవాడని తల్లిదండ్రులకు తెలియజేశారు. ఈ విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు పాఠశాలకు వెళ్లగా, అక్కడి నుంచి కిష్టయ్య వెళ్లిపోయాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు ఇచ్చారు. తల్లి దండ్రుల ఫిర్యాదు మేరకు ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేసినట్లు ఎస్సై వేణుగోపాల్‌గౌడ్ తెలిపారు. ఉపాధ్యాయుడు ఇంకా ఎవరైనా విద్యార్థులతో అసభ్యంగా ప్రవర్తించాడా..అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ప్రస్తుతం ఉపాధ్యాయుడు గురించి పోలీసులు గాలిస్తున్నారు.



ప్రజావాణిలో దరఖాస్తులు స్వీకరిస్తున్న ప్రజాపాలన ప్రత్యేక అధికారి దివ్య.

## ప్రజావాణికి అందిన దరఖాస్తులు 441

**హైదరాబాద్ (బేగంపేట) డిసెంబరు 13, ప్రభాతవార్త:** మహాత్మా జ్యోతిబా ఫులే ప్రజాభవన్‌లో శుక్రవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 441 దరఖాస్తులు అందాయి. వీటిలో పంచాయతీరాజ్, గ్రామీణా భివృద్ధి శాఖకు సంబంధించి 110 దరఖాస్తులు, మైనార్టీ సంక్షేమ శాఖకు సంబంధించి 76, రెవెన్యూ సమస్యలకు సంబంధించి 71, విద్యుత్ శాఖకు సంబంధించి 57, హోంశాఖకు సంబంధించి 23, ఇతర శాఖలకు సంబంధించి 104 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. ప్రజాపాలన ప్రత్యేక అధికారి దివ్య ఈ కార్యక్రమంలో పాల్గొని దరఖాస్తులు స్వీకరించారు. ప్రజాభవన్‌కు వచ్చిన వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

## గాలి నాణ్యత క్షీణిస్తే ఆరోగ్య సమస్యలు

### కాలుష్య నియంత్రణకు అన్ని శాఖలు సహకరించాలి

### మంత్రి కొండా సురేఖ పిలుపు

**హైదరాబాద్ డిసెంబరు 13, ప్రభాతవార్త:** తెలంగాణలో కాలుష్య నియంత్రణ మండలి చేపట్టే కార్యక్రమాలకు సంబంధిత అన్ని శాఖలు సహకరించాలని రాష్ట్ర దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ సూచించారు. శుక్రవారం తెలంగాణ సచివాలయంలోని అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రామ్‌పై సుదీర్ఘ సమీక్ష సమావేశం జరిగింది.

ఈ సమావేశంలో అటవీ శాఖ ముఖ్య కార్యదర్శి అహ్మద్ నదీమ్, టిజి పిసిబి మెంబర్ సెక్రటరి రవి, సిఈఈ రఘు, జెసిఈఎస్ సత్యనారాయణతో పాటు పలు శాఖలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సమాజంలోని ప్రతి వ్యక్తికి ఆరోగ్యంగా జీవించే హక్కు ఉన్నదనీ, రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి అనేక కార్యక్రమాలను చేపడుతున్నదని చెప్పారు. దేశవ్యాప్తంగా 131 అత్యంత కాలుష్య నగరాలను గుర్తించగా, తెలంగాణ నుంచి హైదరాబాద్, నల్గొండ, సంగారెడ్డిలను గుర్తించారని అధికారులు మంత్రికి వివరించారు. పీఎమ్ 10 ప్రమాణాలను వరుసగా 5 సంవత్సరాల పాటు మించి పోయినందున తెలంగాణ నుంచి ఈ నగరాలను నాన్ అట్టెయిన్‌మెంట్ నగరాల జాబితాలో చేర్చినట్లు అధికారులు స్పష్టం చేశారు.

పిఎం 10 లెవల్స్‌ను 30 నుంచి 40 శాతానికి తగ్గించే లేదా జాతీయ ప్రమాణాల ప్రకారం 60 మైక్రోగ్రామ్ క్యూబిక్ మీటర్ సాధించే దిశగా చర్యలు చేపడుతున్నట్లు మంత్రికి వివరించారు. ఎక్కడ పడితే అక్కడ చెత్తచెదారాన్ని ఇష్టం వచ్చినట్లు కాలుస్తుండటం వల్ల గాలి నాణ్యత దెబ్బతిని ఊపిరితిత్తులకు తీవ్రమైన హాని జరుగుతున్నదని మంత్రి సురేఖ ఆందోళన వ్యక్తం చేశారు. ఓపెన్ బర్నింగ్‌ను చూడటానికి చిన్న విషయంగా కనిపించినా ఇది కలుగజేసే కీడు తీవ్రమైందని పేర్కొన్నారు.

జీహెచ్ఎంసి పరిధిలో ఈ సమస్యను చాలా తీవ్రంగా పరిగణించాలనీ, చలికాలంలో జరిగే బర్నింగ్ సమస్య వల్ల కాలుష్య సమస్య మరింత తీవ్రమవుతుందన్నారు. ముఖ్యంగా గాలిలో నాణ్యత క్షీణిస్తున్న కారణంగా ఓపెన్ బర్నింగ్‌ను పూర్తి స్థాయిలో నివారించే దిశగా కార్యాచరణను అమలు చేయాలని ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు.

## నామినేటెడ్ పదవుల్లో బిసిలకు 50 శాతం ఇవ్వాలి

### దీనిపై అసెంబ్లీలో చట్టం చేయాలి

### పిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్‌కు బిసి సంక్షేమ సంఘం విజ్ఞప్తి

**హైదరాబాద్, డిసెంబరు 13, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం నియమిస్తున్న నామినేటెడ్ పదవులు, మార్కెట్ కమిటీ చైర్మన్‌లు, పాలన విభాగాలలో బీసీలకు జనాభా దామాషా ప్రకారం 50 శాతం వాటా కల్పించాలని బీసీ సంక్షేమ సంఘం డిమాండ్ చేసింది. ఇందుకోసం ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లోనే ప్రత్యేకంగా చట్టం తీసుకురావాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ శుక్రవారం హైదరాబాదులోని టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌కి విజ్ఞప్తి చేశారు. ఆయన క్యాంప్ కార్యాలయంలో బీసీ ప్రతినిధుల బృందం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ కుల సంఘాల జేఏసీ కన్వీనర్ బాలగోని బాలరాజు నాయకులు తాటికొండ విక్రమ్, ఐలి వెంకన్న, ఎలికట్టె విజయ్ కుమార్, ఇంద్రరజక, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు. మంత్రివర్గంలో, నామినేటెడ్ పోస్టులు, మార్కెట్ కమిటీ చైర్మన్‌లు, ఇతర పరిపాలన విభాగాలలో అధికారిక పోస్టుల్లో బీసీలకు జనాభా ప్రకారం వాట కల్పించడం లేదని, ఒకటి, రెండు సామాజిక వర్గాలకు పెద్ద పీట వేస్తూ మెజార్టీగా ఉన్న బీసీలను విస్మరిస్తున్నారని జాజుల టీపీసీసీ అధ్యక్షుడి దృష్టికి తీసుకెళ్లారు. ప్రభుత్వం నియమించే నామినేటెడ్ పోస్టుల్లో బీసీలకు 50 శాతం తప్పని సరిగా ఉండేలా.. ప్రస్తుతం జరిగే అసెంబ్లీలో చట్టం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే సమగ్ర కులగణనలో నేటి వరకు పాల్గొనలేకపోయిన వారికి మళ్లీ అవకాశం కల్పించడానికి ప్రత్యేకంగా వారం రోజులపాటు స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని కోరారు.. హైదరాబాదు లాంటి మహానగరంలో ఇప్పటికీ సంపూర్ణంగా సమగ్ర కులగణన సర్వే జరగలేదని .. ఇలాంటి సమయంలో వందకు 100 శాతం సమగ్ర కులగణన జరగాలంటే తక్షణమే స్పెషల్ డ్రైవ్ నిర్వహించి సంపూర్ణంగా సమగ్ర కుటుంబ సర్వే విజయవంతం చేసేలా ప్రభుత్వంతో మాట్లాడి ఒప్పించాలని జాజుల శ్రీనివాస్ గౌడ్ కోరారు.

## ధాన్యం దారిమళ్లితే ఉపేక్షించం.. కఠినంగా వ్యవహరిస్తాం

### రైసుమిల్లుల్లో నిల్వలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ స్పెషల్‌డ్రైవ్

### 4 రోజుల్లో 11 మందిపై క్రిమినల్ కేసులు నమోదు

### పౌర సరఫరాల శాఖ ముఖ్య కార్యదర్శి డి.ఎస్.చవాన్

**హైదరాబాద్ డిసెంబరు 13, ప్రభాతవార్త:** సిఎంఆర్ కోసం ఇచ్చిన ధాన్యంను దారిమళ్లిస్తే ఎంత మాత్రం ఉపేక్షించబోమని రాష్ట్ర పౌర సరఫ రాల శాఖ ముఖ్య కార్యదర్శి, కమిషనర్ డి.ఎస్.చౌహాన్ హెచ్చరించారు. అటువంటి సంఘటనలు ఉత్పన్న మయితే చర్యలు కఠినాతి కఠినంగా ఉంటాయని అన్నారు. .శుక్రవారం ఆయన మాట్లాడుతూ రైస్ మిల్లర్ల వద్దకు చేరిన ధాన్యం నిలువలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ ద్వారా స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు.నాలుగు రోజుల వ్యవధిలోనే 11 మంది పై క్రిమినల్ కేసులు నమోదు అయ్యాయని ఆయన తెలిపారు.అంతే గాకుండా పలువురిని అరెస్ట్ చేసినట్లు చౌహాన్ పేర్కొన్నారు.ధాన్యం కొనుగోలులో ప్రభుత్వం పారదర్శకంగా వ్యహరిస్తూన్నామన్నారు. ముందు ముందు గానే డిఫాల్టర్ లుగా ముద్ర పడిన వారిని దూరం పెట్టిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. పైగా ధాన్యం దారి మళ్లింపుకు అవకాశం ఉండదని రాష్ట్ర రైస్ మిల్లర్స్ అసోసియేషన్ తో పాటు ఆయా జిల్లాల అసోసియేషన్లు ప్రభుత్వానికి మాట ఇచ్చామన్నారు.ధాన్యం మిల్లింగ్ తో పాటు సి.యం.ఆర్ బియ్యం డెలివరీ లతో ఇటు కార్పొరేషన్ అటు మిల్లర్లు పరస్పరం లబ్ది పొందవచ్చన్నారు.అయితే అందుకు భిన్నంగా కొందరు రైస్ మిల్లర్లు మాత్రం ఈ తరహా అవకతవకలకు పాల్పడుతూ దారి మళ్లిస్తున్నారన్నారు.అటువంటి వారిపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందన్నారు.

## ఎక్సైజ్ శాఖ అభివృద్ధికి నిబద్ధతతో కృషి చేయాలి

### సమీక్షలో మంత్రి జూపల్లి కృష్ణారావు

**హైదరాబాద్, డిసెంబరు 13, ప్రభాతవార్త :** ఎక్సైజ్ శాఖ అభివృద్ధికి అధికారులు సమిష్టిగా పని చేసి మంచి ఫలితాలు సాధించాలని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. శుక్రవారం ఆబ్కారీ భవన్‌లోని సమావేశ మందిరంలో ఆ శాఖ ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో ఎక్సైజ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్ఏఎం రిజ్వి, ఎక్సైజ్ శాఖ డైరెక్టర్ చెవ్వూరు హరికిరణ్, ఓఎస్‌డి రాజేందర్ ఉన్నారు. ఈ సందర్భంగా జూపల్లి మాట్లాడుతూ ప్రభుత్వ శాఖలన్నింటిలో ఎక్సైజ్ శాఖ కీలకమనీ, ముఖ్యంగా ప్రభుత్వానికి ఆదాయం సమకూర్చే దిశగా ఎంతో ముఖ్యమైందని పేర్కొన్నారు . ఉద్యోగులు ఎంత నిబద్ధతతో పనిచేస్తే అంత వేగంగా ఎక్సైజ్ శాఖ అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు.

ఉద్యోగుల ప్రమోషన్లు బదిలీలు ఇతర అంశాలపై ఎక్సైజ్ అడిషనల్ కమిషనర్ అజయ్ రావు, ఐఎంఎల్ సెల్స్ వ్యవహారాలపై జాయింట్ కమిషనర్ హెడ్‌క్వార్టర్స్ కెవిబి శాస్త్రి,తో మద్యం తయారీ కంపెనీల వ్యవహారంపై జాయింట్ కమిషనర్ డిస్టిలరీస్ మద్యం అమ్మకాలు మద్యం నిల్వలపై బేవరీస్ కార్పొరేషన్ జనరల్ మేనేజర్ అబ్రహం, ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ పురోగతిపై జాయింట్ కమిషనర్ ప్రణవిలతో విడివిడిగా సమావేశమయ్యారు.

## ప్రైవేటు స్కూళ్లు రెండో శనివారం సెలవు ఇవ్వాలి

### పాఠశాల విద్య డైరెక్టర్‌కు ఎస్ఎఫ్ఐ, టిపిటిఎల్ఎఫ్, డివైఎఫ్ఐ విజ్ఞప్తి

**హైదరాబాద్, డిసెంబరు 13, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రైవేట్, కార్పొరేట్ స్కూల్స్ రెండవ శనివారం తప్పక సెలవు ఇవ్వాలని తెలంగాణ ప్రైవేట్ టీచర్స్, లెక్చరర్స్ ఫెడరేషన్ (టీపీటీ ఎల్ఎఫ్), స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ఎఫ్ఐ), డెమొక్రటిక్ యూత్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ( డీవైఎఫ్ఐ) సంఘాలు డిమాండ్ చేశాయి. ఈ మేరకు సంఘాల నేతలు శుక్రవారం పాఠశాల విద్య డైరెక్టర్ ఈవీ నర్సింహారెడ్డికి వినతిపత్రం సమర్పించారు. టీపీటీఎల్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ ఏ విజయ్ కుమార్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి నాగరాజు, డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి అనగంటి వెంకటేష్‌లు మాట్లాడుతూ తెలంగాణలో చాలా ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు ప్రతి నెల రెండవ శనివారం సెలవు ఇవ్వాలని ప్రభుత్వ ఉత్తర్వులు ఉన్నాయని.. అయినప్పటికీ ప్రైవేట్ స్కూల్స్ సెలవు ఇవ్వడం లేదని మండిపడ్డారు. సీబీఎస్ఈ, ఐసీఎస్ఈ, స్టేట్ సిలబస్ పేరుతో నడుస్తున్న ప్రైవేటు, కార్పొరేట్ స్కూల్స్ రెండవ శనివారం సెలవు ఇవ్వకుండా.. అటు విద్యార్థులను, ఇటు టీచర్లను వేధిస్తున్న పరిస్థితి ఉందన్నారు. ఆ ఒక్కరోజే ఏదో సమయం సరిపోనట్లు యాజమాన్యాలు నటిస్తున్నాయని విమర్శించారు. రాష్ట్రంలోని ప్రైవేట్ స్కూల్స్ ప్రభుత్వ ఉత్తర్వులు పాటించవా? తెలంగాణ విద్యాశాఖ ఆదేశాలను అమలు చేయవా? అవి తెలంగాణ ఎడ్యుకేషన్ డిపార్ట్ మెంట్ కింద పని చేయడం లేదా? వారికి సెపరేట్ బోర్డు ఉందా?అంటూ నాయకులు మండిపడ్డారు. వారికి ప్రత్యేక రూల్స్ ఏమైనా ఇచ్చారా? అని ప్రశ్నించారు. తెలంగాణ ప్రభుత్వ పరిధిలో ఉండి.. ప్రభుత్వ నిబంధనలు పాటించాలని, లేకపోతే తెలంగాణలోనీ విద్యార్థులను చేర్చుకోవద్దని వారు ప్రైవేట్ స్కూల్స్‌నీ డిమాండ్ చేశారు. ప్రైవేట్ స్కూల్స్ లో పని చేసే టీచర్స్ ప్రతీ రోజు 8 గంటల నుండి 9, 10 గంటలు విరామం లేకుండా పనిచేస్తున్నారని.. అంతే కాక పరీక్ష పేపర్స్, ఇతర వర్క్ కోసం ఇంటి వద్ద కొంత పని చేస్తూనే ఉంటున్నారని.. ఎంతో పని వత్తిడితో ప్రతీ టీచర్ పనిచేస్తుండగా వారికి దొరికిన ఒక్క రెండు సెలవులు కూడా ఇవ్వకుండా పిండి పిప్పి చేయడం అన్యాయమన్నారు. కాబట్టి ప్రైవేట్ పాఠశాలలు రెండవ శనివారం తప్పకుండా సెలవులు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. డైరెక్టర్ సానుకూలంగా స్పందించి వెంటనే ఆర్డర్స్ ఇస్తామని నాయకులకు తెలిపారు.

## భార్యపై అనుమానమే ముగ్గురి ఉసురు తీసింది!

### ఆమెను, చిన్నకుమారుడిని హతమార్చి ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన భర్త!

### నాలుగేళ్ల కుమారుడు సురక్షితం





**హైదరాబాద్ (బేగంబజార్), డిసెంబరు 13, ప్రభాతవార్త:** భార్యపై అనుమానంతో భర్త ఏకంగా కట్టుకున్న భార్యతోపాటు కుమారుడ్ని హత్య చేసి భర్త కూడా ఆత్మహత్యకు పాల్పడిన దారుణ సంఘటన శుక్రవారం తెల్లవారుజామున బేగంబజార్ పోలీస్‌స్టేషన్‌లో పరిధిలో చోటుచేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలను ఇన్‌స్పెక్టర్ విజయ్‌కుమార్ కథనం ప్రకారం.. ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఎండి.సిరాజ్ (38), కొన్నేళ్లుగా క్రితమే ఉపాధి నిమిత్తం నగరానికి వలసవచ్చాడు. బేగం బజార్ తోప్‌ఖానాలో అద్దె ఇంట్లో ఉంటూ గాజుల దుకాణంలో పని చేస్తున్నాడు.

రెండు రోజుల క్రితమే ఇంటి ఖాళీ చేసి సమీపంలోనే గదిని అద్దెకు తీసుకుని నివాసం ఉంటున్నారు. గురువారం రాత్రి నుంచి భార్యపై అనుమానంతో భర్త, భార్యలు గొడవ పడుతున్నారు. కోపోద్రిక్తుడైన సిరాజ్ కత్తితో భార్య హేలియా (35), గొంతు కోసి హత్య చేశాడు. అక్కడే ఉన్న చిన్న కుమారుడు హైజాన్(3)ను గొంతు నులిమి హత్య చేశాడు. తండ్రి, తమ్ముడిని చంపుతున్న సమ యంలో భయంతో అరుస్తూ నాలుగేళ్ల వయస్సు ఉన్న పెద్ద కుమారుడు ఆమెజాన్ వదిలి వేశాడు. నిద్రనుంచి లేచి చూసేసరికి బయటకు వెళ్లిపోయాడు.

స్థానికులు చూసేసరికి సిరాజ్ ఉరివేసుకున్న సమయంలో భయంతో అరుపులు వేస్తూ, నాలుగేళ్ల వయస్సు ఉన్న పెద్ద కుమారుడు బయటకు వెళ్లిపోయారు. స్థానికులు వచ్చి చూసేసరికి సిరాజ్ ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఇతని భార్య కుమారుడు చనిపోయి విగత జీవులుగా పడి ఉన్నారు. స్థానికులు 100 డయల్ ఫోన్‌చేసి సమాచారం అందిం చారు. బేగంబజార్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని క్లూస్‌టీం ఘటనాస్థలానికి చేరు కున్నారు. మృతదేహాలను పోలీసులు ఉస్మానియా మార్చురీకి తరలించారు. మృతదేహాలకు పోస్టుమార్టం నిర్వ హించారు. అనంతరం మృతదేహాలను ఉత్తర ప్రదేశ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. సూసైడ్ నోటిసును స్వాధీనం చేసుకున్నారు. ఈ సంఘటనా స్థలానికి అబిడ్స్ ఎసిపి చంద్రశేఖర్ కూడా పరిశీలించారు. ఈ కేసును బేగంబజార్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## కాంట్రాక్ట్ ఎఎన్ఎంలకు ఉద్యోగ భరోసా

### అదనంగా మరో 323 పోస్టులు పెంపు

### వెయిటేజీ కింద 30 మార్కులు కొనసాగింపు

### మంత్రి దామోదర రాజనర్సింహ హామీ



**హైదరాబాద్ డిసెంబరు 13, ప్రభాతవార్త:** కాంట్రాక్ట్ ఏఎన్ఎంల ఉద్యోగాలకు ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ భరోసా ఇచ్చారు. రెగ్యులర్ ఎంప్లాయిస్ వచ్చినప్పటికీ కాంట్రాక్ట్ ఏఎన్ఎంలను ఉద్యోగం నుంచి తొలగించబోమని స్పష్టం చేశారు. ఈమేరకు శుక్రవారం మినిస్టర్స్ క్వార్టర్స్ లో తనను కలిసిన ఏఎన్ఎంలతో మంత్రి సుదీర్ఘంగా చర్చించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తమ ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయాలని కాంట్రాక్ట్ ఏఎన్ఎంలు కోరగా, ఆ అంశం కోర్టు పరిధిలో ఉందని వివరించారు. ఏఎన్ఎం రెగ్యులర్ పోస్టుల భర్తీకి ఈనెల 29న జరుగుతున్న పరీక్ష యథావిధిగా నిర్వహిస్తామని మంత్రి స్పష్టం చేశారు. కాంట్రాక్ట్ ఏఎన్ఎంలకు 30 మార్కులు వెయిటేజీ ఇస్తున్నామనీ, ఎగ్జామ్‌కు ప్రిపేర్ కావాలని సూచించారు. పోస్టుల సంఖ్యను పెంచాలని ఏఎన్ఎంలు కోరగా, సానుకూలంగా స్పందించిన మంత్రి ప్రస్తుతం నోటిఫికేషన్ ఇచ్చిన 1931 పోస్టులకు అదనంగా మరో 323 పోస్టులను కూడా ఇదే నోటిఫికేషన్‌లో భర్తీ చేస్తామన్నారు. రెగ్యులర్ ఉద్యోగం రాని వారిని చివరి వరకూ కాంట్రాక్ట్ ఉద్యోగంలో కొనసాగిస్తామని స్పష్టం చేశారు. అలాగే, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని ఏఎన్ఎంలు కోరగా సీఎం రేవంత్ రెడ్డితో చర్చించి సానుకూల నిర్ణయం తీసుకుంటామన్నారు.

## సుగంధ ద్రవ్యాల సాగులో వెనుకబడిన రాష్ట్రం

**హైదరాబాద్, డిసెంబరు 13, ప్రభాతవార్త :** సుగంధ ద్రవ్యాల సాగులో తెలంగాణ వెనుకబడిపోయింది. చింతపండు, అల్లం, వెల్లుల్లి, ధనియాలు, జీలకర్ర తదితర 11 రకాల మసాలా దినుసులకు తెలంగాణలో కొరత ఏర్పడింది. రాష్ట్రంలో లవంగాలు, యాలకులు, దాల్చిన చెక్క, జాపత్రి, జీలకర్ర వంటి విలువైన సుగంధ ద్రవ్యా లను ఇతర దేశాల నుండి దిగుమతి చేసుకుటున్నారు. అయితే చింతపండు, అల్లం, వెల్లుల్లి కూడా ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకోక తప్పని పరిస్థితి ఏర్పడింది. రాష్ట్రంలోని నిజామాబాద్, జగిత్యాల, నిర్మల్, వరంగల్ రూరల్, మహబూబాబాద్ జిల్లాల్లో పసుపు ఎక్కువగా సాగవుతోంది. మొత్తంగా రాష్ట్రంలో 56 వేల ఎకరాల్లో 1.74 లక్షల టన్నుల పసుపు ఉత్పత్తి అవుతున్నట్లు ఉద్యానవన శాఖ లెక్కలను వెల్లడిస్తున్నాయి. ఇక రాష్ట్రం లో రోజు వారీగా పసుపు వినియోగం 56.25 టన్నులు కాగా, ఏటా రాష్ట్ర అవసరాలకు 23 వేల టన్నులు సరిపోతుందని అంచనా. మిగిలిన పసుపు ఎగుమతి అవుతోంది. అలాగే రాష్ట్రంలో సుమారు 2.78 లక్షల ఎకరాల్లో మిర్చి సాగు చేస్తున్నారు. తద్వారా ఏటా 5.73 టన్నుల ఎండు మిరప ఉత్పత్తి అవుతోంది. మిరప ఉత్పత్తిలో ఆంధ్రప్రదేశ్ తర్వాత తెలంగాణ రెండో స్థానంలో ఉంది. రాష్ట్రంలో రోజు వారీగా కారం వినియోగం 93 టన్నులు కాగా, ఏటా రాష్ట్ర అవసరాలకు వాడేది 39 వేల టన్నులు పోను మిగిలిన 5.34 లక్షల టన్నులు ఎగుమతి చేస్తున్నారు. మరోపక్క ఏటా 61,564 టన్నుల చింతపండు, 47,930 టన్నుల అల్లం, 39,417 టన్నుల వెల్లుల్లి, 10 వేల టన్నుల ధనియాలను దిగుమతి చేసుకుంటున్నారు.

## 40 శాతం ఫిట్‌మెంట్‌తో పిఆర్‌సి అమలుచేయాలి

### పాత పెన్షన్ స్కీమ్‌ను కొనసాగించాలి

### తెలంగాణ ఎంప్లాయీస్ అసోసియేషన్

### రాష్ట్ర కార్యవర్గం తీర్మానం

**హైదరాబాద్, డిసెంబరు 13, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఉద్యోగులకి 40 శాతం ఫిట్‌మెంట్‌తో పీఆర్‌సీని అమలు చేయాలని.. అలాగే పాత పెన్షన్ స్కీమ్‌ను అమలు చేయాలని తెలంగాణ ఎంప్లాయిస్ అసోసి యేషన్(టీఈఏ) డిమాండ్ చేసింది. అసోసియేషన్ అత్యవసర రాష్ట్ర కార్యవర్గ సమావేశం శుక్రవారం రాష్ట్ర అధ్యక్షురాలు జి నిర్మల అధ్యక్షతన హైదరాబాద్‌లో జరిగింది. అత్యవసర కార్యవర్గ సమావేశంలో అసోసియేషన్ చైర్మన్ చిలగాని సంపత్ కుమార స్వామి, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఏజే సుగంధిని, వాస సత్యనారాయణ, కొంకటి మల్లేష్, వెంకటయ్య లోకాయుక్త, గౌతమ్ తత్వనంద చారి, శ్రీనివాస్, మురళీ తదితరులు పాల్గొన్నారు. పాత పెన్షన్ పథకం అమలు చేయాలని సమావేశం తీర్మానం చేసినట్టు తెలిపారు. జీ ఓ 317 బాధితులకు ముచువల్ మరియు స్పౌస్ కేసెస్‌కి అనుమతి ఇచ్చినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. స్థానికత నష్ట పోకుండా చూడాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న డిఎలు విడుదల చేయాలని.. ఎంప్లాయీస్‌కు అన్నీ హాస్పిటల్స్‌లో నగదు రహితంగా పనిచేసే విధంగా హెల్త్ కార్డులు మంజూరు చేయాలని కోరారు. జలమండలి చీఫ్ జనరల్ మేనేజర్ రవీందర్‌రెడ్డిని అసోసియేషన్ రాష్ట్ర క్రీడాకార్యదర్శిగా నియమించినట్టు తెలిపారు.



శుక్రవారం ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న రంగసాయి, జంపాల రాజేష్, రఘురామ్ తదితరులు

## అధికారుల అలసత్వం.. రాష్ట్ర శకటం ప్రదర్శనకు దూరం

### విశ్రాంత ఐఅండ్‌పిఆర్ డిప్యూటీ డైరెక్టర్ రంగసాయి బట్

**హైదరాబాద్, డిసెంబరు 13, ప్రభాతవార్త:** అధికారుల అలసత్వంతో గణతంత్ర వేడుకల సందర్భంగా దేశ రాజధాని ఢిల్లీలో రాష్ట్ర శకటం ప్రదర్శ నకు అవకాశం లేకుండా పోయిందని విశ్రాంత ఐఅండ్‌పిఆర్ డిప్యూటీ డైరెక్టర్ రంగసాయి బట్ అన్నారు. ఈమేరకు శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రంగ సాయి బట్ రాష్ట్ర అధికారుల తీరుపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిష్టాత్మక గణతంత్ర వేడుకల్లో రాష్ట్ర తరపున ఒక్క శకటం కూడా పాల్గొనకపోవడం తమను తీవ్రంగా కలిసి వేస్తుందని అన్నారు. 2025 గణతంత్ర వేడుకల కోసం ఆరు నమూనాలను తయారు చేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అందజేసినట్లు చెప్పారు. తాను రూపొందించిన రామప్ప దేవాలయ నమూనా మొదట అనుమతి లభించిందని ప్రస్తుత సమాచార పౌర సంబందాల శాఖ డైరెక్టర్ నిర్లక్ష్యం కారణంగా ఆ ఫైల్ సీఎం వద్దకు చేరలేదని అనంతరం దాన్ని కూడా నిరాకరించినట్లు తెలిసి ఆశ్చర్యపోయినట్లు చెప్పారు. సమాచార శాఖ అధికారులు ఏ స్థాయిలో నిర్లక్ష్యంగా వ్యవహరించారన్నదానికి ఇది నిదర్శనం అని అన్నారు.కావున నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై చర్యలు తీసుకోవడంతో పాటు ఈసారి అవకాశం వచ్చే విధంగా కేంద్ర ప్రభుత్వంతో ముఖ్యమంత్రి చర్చలు జరపాలని కోరారు. ఈ సమావేశంలో తెలంగాణ స్టూడెంట్ ఫెడరేషన్ అధ్యక్షులు డాక్టర్ జంపాల రాజేష్, జర్నలిస్ట్ రఘురామ్ పాల్గొన్నారు.

# వణికించే పేస్ బౌలర్లు



బుమ్రా



రబడా



హర్షల్



దీపక్ చాహర్

## టైటిల్‌పైనే ఫ్రాంచైజీల లుక్

## ఐపిఎల్ కోసం పేస్ బౌలింగ్ బలోపేతం

**న్యూ ఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపిఎల్)-2025 టైటిల్ సాధించే దిశగా ఫ్రాంచైజీలు కసరత్తు చేస్తున్నాయి. ఇందులో భాగంగా పేస్ బౌలింగ్‌పైనే దృష్టిసారించాయి. 2025 సీజన్‌కు సిద్ధమైన జట్లు తమ బలహీనతలను తగ్గించుకునేందుకు ప్రత్యేకంగా కృషి చేస్తున్నాయి. అయితే, కొన్ని జట్లు ప్రత్యేకంగా పేస్ బౌలింగ్ విభాగాన్ని బలోపేతం చేయడంలో సఫలమయ్యాయి. పేస్ బౌలర్లు భాగస్వామ్యాలను విడదీయడం, డెత్ ఓవర్లలో నియంత్రణను కల్పించడం వంటి కీలక బాధ్యతలు నిర్వర్తిస్తారు. ఈ కారణంగా పేస్ అటాక్ పటిష్ఠత ఐపీఎల్ విజయానికి ఎంతో కీలకం కానుంది. ఐపీఎల్-2025 సీజన్‌కు గుజరాత్ టైటాన్స్, ముంబై ఇండియన్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్లు తమ పేస్ బౌలింగ్ విభాగాలను గణనీయంగా బలోపేతం చేశాయి. గుజరాత్ సిరాజ్, రబడా, కృష్ణలతో ముందడుగు వేసింది. ముంబై, బుమ్రా, బౌల్ట్, చాహర్‌లతో పటిష్ఠతను అందుకుంది. హైదరాబాద్ కమిన్స్, షమీ, హర్షల్‌లతో తమ దాడిని సమతుల్యంగా ఉంచింది. వచ్చే ఐపీఎల్ టోర్నమెంట్‌లో వీరి ప్రదర్శన కీలకంగా మారనుంది. గుజరాత్ ఈ సీజన్‌లో పేస్ విభాగాన్ని గణనీయంగా మెరుగుపరిచింది. గత సీజన్‌లో వారి పేస్ బౌలింగ్ విభాగం బలహీనంగా కనిపించగా, ఈసారి మహ్మద్ సిరాజ్, కగిసో రబడా, ప్రసిద్ధ్ కృష్ణల చేరికతో దాన్ని బలపరిచింది. అదనంగా గెరాల్డ్ కోయెట్జీ, ఇషాంత్ శర్మ, అర్షద్ ఖాన్‌లను బ్యాకప్‌లుగా తీసుకుని మరింత దృఢంగా కనిపిస్తోంది. సిరాజ్, రబడా పవర్‌ప్లేలో ముమ్మర దాడిని ప్రారంభిస్తే, కృష్ణ మద్దతుగా నిలుస్తారు. డెత్ ఓవర్లలో కూడా ఈత్రయం బాగా రాణించగలదు, అందువల్ల గుజరాత్ పేస్ దాడి సమతుల్యంగా ఉంటుంది. అలాగే గతంలో జస్ప్రీత్ బుమ్రాపై ఎక్కువగా ఆధారపడ్డ ముంబై, ఈసారి ట్రెంట్ బౌల్ట్, దీపక్ చాహర్‌లను జట్టులో చేర్చింది.

హార్దిక్ పాండ్యా కూడా పేస్ విభాగానికి సమతుల్యతను అందించి, బలాన్ని పెంచాడు. రీస్ టోప్లీ, లిజాడ్ విలియమ్స్ వంటి బ్యాకప్‌లతో జట్టు మరింత పటిష్ఠంగా ఉంది. బుమ్రా, బౌల్ట్, చాహర్ పవర్‌ప్లేలో అద్భుతంగా రాణించగలరు, ఇక డెత్ ఓవర్లలోకూడా వారి ప్రదర్శన విశ్వసనీయంగా ఉంటుంది. సన్‌రైజర్స్ హైదరాబాద్ విషయానికి వస్తే ఐపిఎల్‌లో బౌలింగ్ ఎటాక్ అనగానే గుర్తొచ్చే మొదటి పేరు హైదరాబాద్. ఈ సీజన్‌లో దూకుడు బ్యాటింగ్ లైనప్‌తో పాటు గట్టి పేస్ అటాక్‌ను రూపొందించింది. పాట్ కమిన్స్‌ను నిలుపుకుని, మహ్మద్ షమీ, హర్షల్ పటేల్‌లను జట్టులో చేర్చింది. షమీ, కమ్మిన్స్ పవర్‌ప్లేలో కీలక పాత్ర పోషిస్తే, డెత్ ఓవర్లలో హర్షల్ పటేల్ కీలకంగా వ్యవహరిస్తారు. షమీ, హర్షల్ ఇద్దరూ గతంలో పర్పుల్ క్యాప్ విజేతలు కావడం, జట్టుకు గొప్ప అనుభవాన్ని తెచ్చిపెట్టింది.

బ్రైడాన్ కార్సే, జయదేవ్ ఉనద్కట్, సిమర్‌జీత్ సింగ్ వంటి బ్యాకప్‌లతో సన్‌రైజర్స్ పేస్ అటాక్ మరింత బలంగా కనిపిస్తోంది. ఈ మూడు జట్లు తమ పేస్ బౌలింగ్ విభాగాలను పటిష్టం చేయడం ద్వారా ఐపీఎల్ 2025లో విజయవంతమైన ప్రదర్శన కోసం సిద్ధంగా ఉన్నాయి. టోర్నమెంట్‌లో ఈజట్ల పేస్ బౌలింగ్ ఎలా ప్రభావం చూపుతుందో చూడటం ఆసక్తికరంగా ఉంటుంది.



## జూనియర్ మహిళల ఆసియా కప్

# భారత్ జట్టు ఖరారు

### తెలంగాణ, ఆంధ్ర అమ్మాయిలకు చోటు

### 15న తొలి పోరులో పాకిస్థాన్‌తో ఢీ

**న్యూ ఢిల్లీ:** జూనియర్ మహిళల ఆసియా కప్‌లో పాల్గొననున్న భారత అండర్-19 జట్టును ఖరారు చేస్తూ భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు సెలక్టర్లు నిర్ణయం తీసుకున్నారు. కౌలాలంపూర్ వేదికగా ఈ నెల 15 నుంచి 22 వరకు జూనియర్ మహిళల ఆసియా కప్ జరగనుంది. ఈ జట్టులో తెలంగాణకు చెందిన గొంగడి త్రిష, కేసరి ధృతి, ఆంధ్రప్రదేశ్ అమ్మాయి షబ్నమ్ చోటు దక్కించుకున్నారు. సెలెక్షన్ కమిటీ 15 మందితో కూడిన జట్టును ప్రకటించింది. నికీప్రసాద్ భారత జట్టుకు సారథ్యం వహించనుండగా, తసనికా చాల్కె వైస్ కెప్టెన్‌గా వ్యవహరించనుంది. అండర్-19 ప్రపంచ కప్‌లో ఆడిన అనుభవం ఉన్న త్రిషతో పాటు మహిళల ఐపిఎల్లో గుజరాత్ జెయింట్స్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న షబ్నమ్ ఇందులో చోటు దక్కించుకున్నారు. కాగా బంగ్లాదేశ్, శ్రీలంక, మలేసియా గ్రూప్-బిలో ఉన్నాయి. టోర్నీ ఆరంభ పోరులో ఆదివారం చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌తో భారత జట్టు తలపడుతుంది. గ్రూప్ దశలో అగ్రస్థానంలో నిలిచిన రెండేసి జట్లు సూపర్-4కు అర్హత సాధించనున్నాయి. అందులో తొలి రెండు స్థానాల్లో నిలిచిన జట్లు ఈ నెల 22 జరగనున్న ఫైనల్లో తలపడనున్నాయి. ఇక భారత జట్టులో నికీప్రసాద్ (కెప్టెన్), సనికా చాల్కె (వైస్ కెపెన్ట్), గొంగడి త్రిష, కమలిని, భావిక అహిరె, ఈశ్వరి అవాసరె, మిథిలా వినోద్, జోషిత, సోనమ్ యాదవ్, పరుణిక సిసోడియా, కేసరి ధృతి, ఆయుషి శుక్లా, అనందిత కిషోర్, షబ్నమ్, నందన. స్టాండ్‌బైలుగా హర్లీగాలా, హ్యాపీ కుమారి, గగులోత్ కావ్యశ్రీ, గాయత్రి ఉన్నారు.

## జనవరిలో ఐఎస్‌పిఎల్ సీజన్ 2

### వేలంలో 20.50 లక్షలతో అభిషేక్ ముంబై సొంతం



**న్యూ ఢిల్లీ:** ఇండియన్ స్ట్రీట్ ప్రీమియర్ లీగ్ (ఐఎస్‌పిఎల్)-2025, రెండో సీజన్‌కు రంగం సిద్ధమైంది. వచ్చే జనవరి 26 నుంచి ఫిబ్రవరి 15వతేదీ వరకు జరిగే టోర్నీ కోసం ముంబైలో ఆటగాళ్ల వేలంపాట నిర్వహించారు. ఇందులో లుధియానాకు చెందిన అభిషేక్ కుమార్ దాల్వోర్‌ను రికార్డు స్థాయిలో 20.50 లక్షల రూపాయలకు ముంబై మాజీ జట్టు సొంతం చేసుకుంది. లీగ్‌కు ఎంపికైన అతి పిన్న వయసు (15 ఏండ్లు) ప్లేయర్‌గా శ్రీనగర్‌కు చెందిన షరిక్ యాసిర్ నిలిచాడు. దేశంలోని 55 నగరాల నుంచి దాదాపు 30 లక్షలకు పైగా ప్లేయర్లు దరఖాస్తు చేసుకోగా, 350 మందికి వేలంలో అవవకాశం లభించింది. ఇందులో నుంచి 96 మంది ప్లేయర్లను ఆయా ఫ్రాంచైజీలు ఎంపిక చేసుకున్నాయి. హైదరాబాద్ నుంచి ప్రముఖ సినీ నటుడు రామ్‌చరణ్ యాజమాన్యంలో ఫాల్కన్ రైజర్స్ హైదరాబాద్ పోటీపడుతున్నది.



## గెలిచి నిలిచిన గాయత్రి-ట్రెసా జోడీ

**న్యూ ఢిల్లీ:** బ్యాడ్మింటన్ సీజన్ ముగింపు టోర్నమెంట్ వరల్డ్ టూర్ ఫైనల్స్‌లో భారత్ జోడీ పుల్లెల గాయత్రి-ట్రెసా జాలీ తొలి విజయం నమోదు చేసుకుంది. మొదటిసారి ఈ టోర్నీకి అర్హత సాధించిన గాయత్రి-ట్రెసా జంట తొలి లీగ్ మ్యాచ్‌లో ప్రపంచ నంబర్ జోడీ చేతిలో ఓడినా, రెండో మ్యాచ్‌లో తిరిగి పుంజుకుంది. గ్రూప్ ఎలో భాగంగా చైనాలోని హాంగ్జౌలో జరిగిన పోరులో గాయత్రి-ట్రెసా ద్వయం 21-19, 21-19తో ప్రపంచ ఆరో ర్యాంకర్, మలేసియాకు చెందిన పియర్లీటాన్-థీనా మరళీధరన్ జంటపై గెలుపొందింది. 46 నిమిషాల పాటు సాగిన ఈ పోరులో మలేసియా జోడీ ఒకదశలో వరుసగా 6 పాయింట్లు సాధించి ఆధిక్యం కనపర్చే ప్రయత్నం చేయగా, భారత్ జంట కీలక సమయాల్లో విజృంభించి గేమును సొంతం చేసుకుంది. అలాగే రెండో గేమ్‌లోనూ ఆధిక్యం చేతులు మారుతూ సాగినా, చివరకు గాయత్రి-ట్రెసా జంటనే విజయం వరించింది

## ప్రో కబడ్డీలో తెలుగు టైటాన్స్ ఓటమి



### 27-33 తేడాతో దబంగ్ ఢిల్లీ గెలుపు

**న్యూ ఢిల్లీ:** ప్రో కబడ్డీ లీగ్ (పీకేఎల్) 11వ సీజన్లో తెలుగు టైటాన్స్ జట్టు ఖాతాలో మరో పరాజయం చేరింది. పూణేలో జరిగిన పోరులో తెలుగు టైటాన్స్ 27-33 పాయింట్ల తేడాతో దబంగ్ ఢిల్లీ చేతిలో ఓటమిపాలైంది. టైటాన్స్ తరఫున విజయ్ మలిక్ 10 పాయింట్లు, ఆశిష్ నర్వాల్ 8 పాయింట్లు సాధించారు. దబంగ్ ఢిల్లీ తరఫున స్టార్ రెయిడర్ నవీన్ కుమార్ 11 పాయింట్లతో రాణించగా, ఆశు మలిక్ 9 పాయింట్లతో అతడికి సహకరించాడు. ఓవరాల్‌గా ఈ మ్యాచ్‌లోన ఢిల్లీ 21 రెయిడ్ పాయింట్లు సాధించగా, టైటాన్స్ 20 రెయిడ్ పాయింట్లు సాధించింది.

అయితే టైటాన్స్ రెండుసార్లు ఆలౌటై ప్రత్యర్థికి 4 పాయింట్లు సమర్పించుకోగా ఢిల్లీ జట్టు ఒకేసారి ఆలౌటైంది. తాజా సీజన్లో 19 మ్యాచ్ ఆడిన టైటాన్స్ 10 విజయాలు, 9 పరాజయాలతో 55 పాయింట్లు ఖాతా లో వేసుకొని ఆరో స్థానంలో నిలిచింది. ఇక దబంగ్ ఢిల్లీ 18 మ్యాచ్‌లు ఆడగా, 9 విజయాలు, 5 పరాజయాలు, 4 టైలతో 61 పాయింట్లు సాధించి రెండో స్థానానికి ఎగబాకింది.

కాగా యూపీయోధాస్, బెంగాల్ వారియర్స్ మధ్య జరిగిన మరో మ్యాచ్ 31-31 పాయింట్లతో టైగా ముగిసింది. యూపీ యోధాస్ తరఫున గగన్ గౌడ 11 పాయింట్లతో రాణించగా, బెంగాల్ వారియర్స్ తరఫున ప్రణయ్ 10 పాయింట్లతో సత్తాచాటాడు. పాయింట్ల పట్టికలో యూపీ యోధాస్ 59 పాయింట్లతో నాలుగో స్థానానికి చేరగా, బెంగాల్ వారియర్స్ 40 పాయింట్లతో 9వ స్థానంలో ఉంది.

# ఆరోసారి ఫోర్బ్స్ జాబితాలో నిర్మలమ్మ

**న్యూఢిల్లీ, డిసెంబరు 13:** కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ మరోసారి అరుదైన గౌరవం దక్కించుకున్నారు. 2024 సంవత్సరానికి గానూ ప్రపంచంలోనే అత్యంతశక్తిమంతమైన మహిళల జాబితాను ఫోర్బ్స్ తాజాగా ప్రకటించింది. ఇందులో వరుసగా ఆరోసారి నిర్మలమ్మకు చోటు లభించింది. భారత్ నుంచి మొత్తం ముగ్గురు మహిళలు ఈ జాబితాలో ఉండగా, వారిలో ఆర్థిక మంత్రి (నిర్మలా సీతారామన్) అగ్రస్థానంలో ఉండటం విశేషం. ప్రపంచవ్యాప్తంగా అత్యంత శక్తిమంతమైన 100 మంది మహిళల జాబితాలో నిర్మలా సీతారామన్ 28వ స్థానంలో నిలిచారు. ఆమె 32వ స్థానంలో ఉన్న సంగతి తెలిసిందే. ఇక, భారత్ నుంచి హెచ్‌సీఎల్ కార్పొరేషన్ చైర్పర్సన్ రోష్నీ నాడార్ మల్హోత్రా (రోష్నీ నాడార్ మల్హోత్రా) ఈ జాబితాలో 81వ స్థానం దక్కించుకున్నారు. ఈమె 60వ స్థానంలో ఉన్నారు. బయోకాన్ వ్యవస్థాపకురాలు కిరణ్ మజుందర్ షా తాజా జాబితాలో 82వ స్థానంలో నిలిచారు. ఆమె కూడా శక్తిమంతమైన మహిళగా చోటు దక్కించుకున్నారు. ఇక, ఈ జాబితా కమీషన్ చీఫ్ ఉర్సులా వాన్ డెర్ లెయెన్ మరోసారి అగ్ర స్థానం దక్కించుకున్నారు. యూరోపియన్ సెంట్రల్ బ్యాంక్ అధిపతి క్రిస్టినా లగార్డ్, ఇటలీ ప్రధాని జార్జియా మెలోని రెండు, మూడు స్థానాలను సొంతం చేసుకున్నారు. బిలేట్స్ మాజీ భార్య మిలిందా. ఫ్రెంచ్ గేట్స్ (8వ స్థానం), అమెజాన్ అధిపతి జెఫ్ బెజోస్ మాజీ సతీమణి స్కాట్ (3వ స్థానం), ప్రముఖ పాప్ గాయని టేలర్ స్విఫ్ట్ (23వ స్థానం) వంటి వారు ఈ జాబితాలో ఉన్నారు. భారత్‌ని తొలి, పూర్తిస్థాయి ఆర్థికమంత్రి అయిన నిర్మలా సీతారామన్, రాజకీయాల్లోకి రాక ముందు బ్రిటన్ అగ్రికల్చర్ ఇంజినీర్స్ అసోసియేషన్, బీబీసీ వరల్డ్ సర్వీస్‌లలో కీలక పదవులు నిర్వర్తించారు. హెచ్‌సీఎల్ వ్యవస్థాపకుడు శివన్‌దార్ కుమార్తె రోష్నీ నాడార్ మల్హోత్రా, జులై 2020లో హెచ్‌సీఎల్ ఛైర్‌పర్సన్‌గా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి వ్యూహాత్మక నిర్ణయాలతో కంపెనీని అగ్రపదంలో నడిపిస్తున్నారని ఫోర్బ్స్ ని ప్రకటించింది.1978లో కిరణ్ మజుందర్ షా బయోకాన్ను నెలకొల్పారు. ఆ తర్వాత కాలంలో ఆమె భారత్‌లో అత్యంత సంపన్న మహిళల్లో ఒకరుగా ఎదిగారు. బయోకాన్కు మలేషియాలోని జోహర్‌లో ఆసియాలోనే అతిపెద్ద ఇన్సులిన్ పరిశ్రమ ఉంది.



## మహిళల కోసం 'ఉబేర్ మోటో ఉమెన్'

**వాషింగ్టన్, డిసెంబరు 13:** అమెరికన్ కంపెనీ ఉబేర్ తాజాగా మహిళలకు ఒక గుడ్ న్యూస్ అందించింది. బెంగళూరులో మహిళలకు మాత్రమే బైక్ రైడ్స్ అందించడం ఇదే తొలి సారి. ఉబేర్ ఒక ప్రకటనలో ఈఆన్‌డిమాండ్ టూవీలర్ సర్వీస్ తెలిపింది. ఉబేర్ మోటో ఉమెన్ అనేది మహిళా డ్రైవర్‌లతో ప్రయాణించడానికి ఇష్టపడే మహిళలకు సురక్షితమైన, అనుకూలమైన అప్షన్. ఉబేర్ ఇండియా అండ్ దక్షిణా సియా రీజినల్ బిజినెస్ ఆపరేషన్స్ హెడ్ అభిషేక్ పాధ్యే మాట్లాడుతూ ఉబేర్ మోటో ఉమెన్‌తో మేము మహిళలకుసురక్షితమైన ఇంకా సౌకర్యవంతమైన రైడ్ అప్షన్ అందించడమేకాకుండా భారతదేశం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న

మహిళలను మహిళా డ్రైవర్లతో కలుపుతుందని ఇంకా మహిళల భద్రత అలాగే అవసరాలను తీర్చడానికి రూపొందించారు. దీనితో పాటు మహిళా విభాగంలో పోటీపడేలా మహిళా డ్రైవర్‌లకు అవకాశం కల్పిస్తున్నాము. అలాగే మొబిలిటీసెగ్మెంట్లలో డబ్బు సంపాదించే అవకాశాన్ని కూడా అందిస్తోందని అన్నారు. బెంగళూరులోని అన్ని ప్రముఖప్రాంతాల్లో 'ఉబేర్ మోటో ఉమెన్' అందుబాటులో ఉంటుందని కంపెనీ తెలిపింది. ఉబర్‌రైడర్స్ ప్రయాణ వివరాలను రియల్‌టైం ట్రాకింగ్ చేసేందుకు ఐదు కాంటాక్ట్స్‌కి షేర్ చేయవచ్చు. అయితే యూజర్ ప్రైవసీ రక్షించడానికి ఫోన్ నంబర్స్ అలాగే డ్రాప్‌ఆఫ్ లొకేషన్‌లు గుర్తించకుండా చేస్తుంది. ఉబేర్ ప్రోయాక్టివ్ సెక్యూరిటీ రైట్ చెక్స్, లాంగ్ స్టెప్స్, మిడ్‌వే డ్రాప్స్ లేదా రూట్ చేంజెస్ వంటి సమస్యలని మాని టర్ చేస్తుంది అలాగే అవసరమైనప్పుడు సహాయం అందిస్తుంది. మహిళా రైడర్లు ఇంకా డ్రైవర్లు ఉబేర్ 24/7 సేఫ్టీ హెల్ప్‌లైన్ కు యాక్సెస్ పొందుతారు, ఇంకా అవసర మైతే మహిళలకు అత్యవసర సహాయాన్ని కూడా అందిస్తుంది. మరోవైపు ఢిల్లీ, ముంబై, కోల్‌కతా, చెన్నై సహా హైదరాబాద్ వంటి ఇతర ప్రముఖ నగరాల్లో కూడా ఈ సర్వీస్ తీసుకురావాలని కంపెనీ చూస్తుం ది. మహిళల భద్రత ఉబేర్ మోటో డ్రైవర్లకు డబ్బు సంపాదించడానికి ఒక అవకాశం కూడా లభిస్తుంది అని తెలిపింది. మహిళా రైడర్లు, డ్రైవర్ల నుండి వచ్చిన ఫీడ్‌బ్యాక్ ఆధారంగా ఈ సర్వీస్ ప్రారంభించినట్లు కంపెనీ



## భారీ లాభాల్లోకి స్టాక్ సూచీలు

**ముంబై, డిసెంబరు 13:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం లాభాల్లో ముగిసాయి. ఉదయం భారీ నష్టాల్లోకి జారుకున్న సూచీలు, మళ్లీ అంతే బలంగా పుంజుకొన్నాయి. ఉదయం 1100 పాయింట్లకుపైగా నష్టాల్లోకి జారుకున్న సెన్సెక్స్ చివరికి 840 పాయింట్లు పెరిగి 82,133.12 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ 219.60పాయింట్లు పెరిగి 24,768.30 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.84.79గా ఉంది. టాటా స్టీల్, ఇండస్ ఇండ్ బ్యాంకు, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, బజాజ్ ఫిన్‌సర్వ్ మినహా అన్ని షేర్లూ లాభాల్లో ముగిసాయి. భారతీ ఎయిర్ టెల్, ఐటిసి, కోటాక్ మహీంద్రా బ్యాంకు, హిందుస్థాన్ యూనిలీవర్, టైటాన్ వంటి షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్‌ధర 73.94డాలర్లు, బంగారంఔన్సు 2,688డాలర్ల వద్ద కొనసాగింది.



## అమెజాన్ రూ.8.3 కోట్లు విరాళం

## వాణిజ్యం

**వాషింగ్టన్, డిసెంబరు 13:** కొద్ది రోజుల్లో అమెరికా అధ్యక్ష పీఠాన్ని అధిరోహించనున్న డొనాల్డ్ ట్రంప్ ప్రమాణ స్వీకార నిధికి అమెజాన్ ఒక మిలియన్ డాలర్ల(రూ.8.3 కోట్లు) విరాళంగా ఇవ్వాలని యోచిస్తోంది. తన ప్రైమ్ వీడియో సర్వీస్లో ట్రంప్ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని కూడా ప్రసారం చేయనుందని కంపెనీ ప్రతినిధి ఇప్పటికీ ధ్రువీకరించారు. ఇందు కోసం అమెజాన్ మరో రూ.8.3 కోట్లు ఖర్చు చేయనుంది. ఈ నేపథ్యంలో త్వరలో దికోస్ ట్రంపును కలవబోతున్నట్లు కూడా వార్తలొస్తున్నాయి. ఇప్పటికి చైర్మన్ మార్క్ జూకర్‌బర్గ్ ఇటీవల ట్రంప్ నివాసంలో కలిసి తన ప్రమాణ స్వీకార నిధికి ఒక మిలియన్ డాలర్లను విరాళంగా ఇస్తున్నట్లు ప్రకటించారు. కాబోయే అధ్యకుడితో తమ సంబంధాలను మెరుగుపరుచుకునేందుకు ప్రధాన టెక్ కంపెనీలు ప్రయత్నిస్తున్నట్లు తెలిస్తుంది. కాగా, ట్రంప్ తన మొదటి పదవీకాలంలో అమెజాన్ను విమర్శించారు. గతంలో బెజోస్కు చెందిన వాషింగ్టన్ పోస్ట రాజకీయ కవరేజీపై ట్రంప్ తీవ్రంగా విరుచుకుపడ్డారు. 2019లో ట్రంప్ మొదటి హయాంలో పెంటగాన్ కాంట్రాక్టుకు సంబంధించి అమెజాను విరుద్ధంగా వ్యవహరించారనే వాదనలున్నాయి. ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాత బిజోస్ న్యూయార్క్‌లో జరిగిన డీల్ బుక్ సమ్మిట్లో మాట్లాడుతూ ట్రంప్ రెండోసారి అధికారంలోకి రావడంపై సంతోషంగా ఉన్నానని చెప్పారు. ప్రస్తుతం ఆయన అనుసరిస్తున్న ప్రణాళికలను సమర్థిస్తున్నట్టు తెలిపారు. 2021జనవరి 6న అమెరికా కేపిటల్ భవనంపై జరిగిన దాడి తర్వాత ట్రంప్ ఫేస్ బుక్ ఖాతాను నిలిపేస్తున్నట్లు మెటా ప్రకటించింది. 2023 ప్రారంభంలో కంపెనీ తన ఖాతాను పునరుద్ధరించింది.



## ఐదేళ్లలో 8వేల మారుతి సర్వీసింగ్ కేంద్రాలు

**ముంబై, డిసెంబరు 13:** వాహన తయారీ దిగ్గజం మారుతీ సుజుకీ ఇండియా దేశవ్యాప్తంగా సర్వీసింగ్ కేంద్రాలను విస్తరిస్తోంది. 2030-31 నాటికి మొత్తం 8,000 టచ్ పాయింట్లు అందుబాటులోకి తేవాలని లక్ష్యంగా చేసుకున్నట్టు సంస్థ ఎండీ, సీఈవో హిసాటీ టాకేయూచీ తెలి పారు. నెక్సా 500వ టచ్ పాయింట్‌ను కంపెనీ తాజాగా ప్రారంభిం చింది. సెక్సా, అరీనా బ్రాండ్లలో మారుతీ సుజుకీ ఇండియాకు ప్రస్తుతం దేశ వ్యాప్తంగా 5,240 సర్వీసింగ్ కేంద్రాలు ఉన్నాయి. కస్టమర్లకు సౌలభ్యం, ఉత్తమ కారు యాజమాన్య అనుభవాన్ని స్థిరంగా అందించడమే మా లక్ష్యం. వినియోగదార్లకు దగ్గరవ్వాలి. అక్కడ మారుతీ సుజుకీ సర్వీస్ టచ్‌పాయింటిని కనుగొనగలమన్న భరోసా వారికి ఉంటుంది. వార్షిక తయారీ పథకం, అమ్మకాలను ప్రణాళికలు పెంచడానికి ప్రణాళిక చేస్తున్నందున సర్వీస్ నెట్‌వర్కు ఏకకాలంలో బలోపేతం చేస్తాం అని టాకీయూచీ వివరించారు.మారుతీ సుజుకీ తన మొదటి నెక్సా సర్వీస్ సెంటర్‌ను 2017 జూలైలో ప్రారంభించింది. 2023-24లో 90 కేంద్రాలను ఏర్పాటు చేసింది. ఒక సంవత్సరంలో ఇదే అత్యధికం. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు కంపెనీ కొత్తగా 78 సెక్సా సర్వీస్ టచ్‌పాయింట్లను తెరిచింది. 500ల సర్వీస్ టప్పాయింట్ల మైలురాయిని 7 సంవత్సరాల 5 నెలల వ్యవధిలో చేరుకుంది.



## ఆర్‌బిఐకి బాంబు బెదరింపులు

**న్యూఢిల్లీ, డిసెంబరు 13:** రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా మరోసారి బాంబు బెదరింపులు రావడం తీవ్ర కలకలం రేపింది. ఇ-మెయిల్ ద్వారా బాంబు బెదరింపులు వచ్చాయి. మెయిల్‌లోని సందేశం మొత్తం రష్యన్ భాషలో ఉందని ఆర్‌బిఐ తెలిపింది. నెల వ్యవధిలో ఇలాంటి సంఘటన జరగడం ఇది రెండోసారి. బెదరింపులకు పాల్పడిన వ్యక్తిపై ముంబైలోని మాతా రమాబాయి మార్గ్ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదైంది. ఈ విషయంపై పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేశారు. నిందితుడిని పట్టుకొనేందుకు పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారని బ్యాంకు అధికారులు తెలిపారు. ఇదిలా ఉండగా, ఈ యేడాది నవంబరు 16న ఆర్‌బిఐకి కస్టమర్ కేర్ నంబర్‌కు బాంబు బెదరింపు కాల్ వచ్చింది. ఆ సమయంలో కాల్ చేసిన వ్యక్తి లష్కరే తోయిబా సిఇఒగా తనను తాను పేర్కొన్నారు. బెదరించే ముందు ఫోన్‌లో పాట పాడినట్లు తెలిసింది. లష్కరే తోయిబా ఉగ్రవాద సంస్థ 2008లో ముంబైలో దాడులకు పాల్పడిన విషయం విదితమే. ఇది భారత్‌లోనే అత్యంత ఘోరమైన ఉగ్రవాద దాడుల్లో ఒకటి.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy.No.658/A, NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14